ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
11-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 313 పేజీలు: 16 వెల: 6.50

పార్లమెంటులో అవే నిరసనలు, వాగ్వాదాలున

కర్ణాటక మాజీ సిఎం ఎస్‌ఎం కృష్ణ కన్నుమూత

5లో

# రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాసం నోటీసు



జగదీప్ ధన్‌ఖడ్

## ఇండియా కూటమి పార్టీల్లో 50 మందికిపైగా సంతకాలు

## బాధాకరమే.. తప్పడం లేదు: జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టింది. ఛైర్మన్‌పై ఇచ్చిన అవిశ్వాసం నోటీసుపై 50 మందికిపైగా సంతకాలుచేసారు. కాంగ్రెస్, బెంగాల్ టిఎంసి, ఆమ్ ఆద్మీపార్టీ అరవింద్‌కేజ్రీవాల్, అఖిలేష్‌యాదవ్ సమాజ్‌వాదిపార్టీ, తమిళనాడు డిఎంకె, ఆర్జెడిలకు చెందిన ఎంపిలు సంతకాలుచేసిన నోటీసును రాజ్యసభ సెక్రటేరియట్‌కు పంపించారు. ఇండియా కూటమిలోని అన్ని పార్టీలకు మరో ప్రత్యామ్నాయం లేకనే నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని కాంగ్రెస ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. ఈ నిర్ణయం ఎంతో బాధాకరమే అయినా కూడా తప్పనిపరిస్థితుల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పరిరక్షణకోసం ఈ చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. టిఎంసి ఎంపి సాగరికఘోష్ మాట్లాడుతూ పార్లమెంటును ప్రస్తుత ప్రభుత్వం ఖూనీచేస్తోందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకోసమే అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు. అయితే ప్రతిపక్షానికి తగినంతమంది సభ్యులు లేరని టిఎంసి వర్గీయులు చెపుతున్నారు. లోక్‌సభలో వలే కాకుండా ఇక్కడ అంతమంది లేరని, ఉన్నా మరికొందరు విభేదిస్తారని అందువల్ల ఈ తీర్మానం వీగిపోవచ్చన్న అంచనాలుకూడా ఉన్నాయి. ధన్‌కర్‌పై అవిశ్వాస తీర్మానం ముందుకుపోవాలంటే 50శాతంకుపైగా ఒక్కరయినా ఎక్కువ ఉండాలి. లోక్‌సభలో కూడా ఇదే మెజార్టీతో ఆమోదం పొందుతుంది. విపక్షానికి తగినంత మెజార్టీ లేనంతకాలంధన్‌కర్‌ను తొలగించే వీలుండదని అన్నారు. ఇదిలా ఉంటే జార్జిసోరోస్, సోనియా గాంధీకి సన్నిహిత >>2

# మరో 1000 సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు

## జనన మరణాల నమోదుకు కొత్త పోర్టల్

**విజయవాడ, డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** సమర్థవంతమైన పాలన అందించేలా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రియల్‌టైమ్‌లో సమాచారాన్ని సేకరించి మిగిలిన శాఖలతో అనుసంధానం కావాలన్నారు. అన్ని శాఖల సమాచారాన్ని ఆర్టీజీఎస్ సమీకృతం చేసి, మొత్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని చెప్పారు. మొదటగా ప్రతిశాఖలో సమాచార సేకరణ జరగాలని, తర్వాత ఆ సమాచారాన్ని సమీకృతం చేసుకోవాలని.. అంతిమంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలో సీఎంవోతో సహా ఆర్టీజీఎస్‌కు చెందిన అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇకపై వాట్సప్ వేదికగా సరికొత్త వ్యవస్థను తీసుకుని రావాలనుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరికి ప్రయోజనవంతంగా ఈ వ్యవస్థ ఉంటుందన్నారు. కుల ధృవీకరణ దగ్గర నుంచి ఆదాయ ధృవీకరణ పత్రం, ఇతర ధృవపత్రాలను పొందేందుకు వాట్సప్‌ను వేదిక చేసుకునేలా వ్యవస్థను రూపొందించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వేగంగా పరిష్కరించాలని సూచించారు. వినతుల పరిష్కార విధానం, ప్రజల సంతృప్తి స్థాయి కూడా ఆర్టీజీఎస్ పరిశీలించాలని అన్నారు. విజువల్స్ ఇంటిగ్రేషన్ విధానాన్ని మంచి ప్రయోజనకరంగా మనం వినియోగించుకోవాలన్నారు. ఈ దిశలోనే మనం డ్రోన్లు, సీసీ కెమేరాలు, శాటిలైట్లు, ఐవోటీ డివైజ్‌ల ద్వారా సేకరిస్తున్న విజువల్స్‌ను కూడా సమీకృతం చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇటీవల గూగుల్ మ్యాప్‌ల ద్వారా గుర్తించిన గంజాయి తోటలను డ్రోన్ల సాయంతో ధృవీకరించుకోవడం జరిగిందన్నారు. దీని వలన మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణకు అత్యంత ఉపయుక్తమవుతుందన్నారు. డ్రోన్లు అన్నిరంగాల్లో మనం వినియోగించుకోవాలనుకుంటున్నాం, ఆ దిశలో మన కార్యచరణ ఉందన్నారు. ఇక రానున్న రోజుల్లో పంట తెగుళ్లను గుర్తించి, రైతులను అప్రమత్తం చేసేందుకు డ్రోన్లు వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వ్యవసాయరంగంలో మనం ఫలితాలు సాధిస్తామన్నారు. తెగుళ్ళ నివారణతో మనం వ్యవసాయ ఉత్పత్తిరంగంలో మంచి ఫలితాలను సాధిస్తామన్నారు. రాష్ట్రంలోని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను అన్వేషించేందుకు డ్రోన్ల ద్వారా ప్రమాద స్థలాలను గుర్తించి పరిష్కరించాలన్నారు.



## వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్

## విభాగాల వారీగా రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు

## ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

**ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి** రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఐవీఆర్‌ఎస్ ద్వారా చేపట్టిన అభిప్రాయ సేకరణలో నాణ్యతకు తగ్గ ధర, 48గంటల్లో డబ్బులు జమ చేయడం, రవాణా సౌకర్యం, గోనె సంచుల లభ్యతపై 90 శాతానికి పైగా రైతులు తమ సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. సంతృప్తి స్థాయి తెలుసుకోవడం ద్వారా మరింత మెరుగ్గా సేవలు అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. ఒకవేళ ఎక్కడైనా అసంతృప్తి ఉంటే ఎందుకు వ్యక్తమవుతోందనే దానిని పరిశీలించి తక్షణం ఆ >>2



మంగళవారం రాజ్యసభకు నామినేషన్లు దాఖలు చేస్తున్న టీడీపీ అభ్యర్థులు సానా సతీష్, బీదా మస్తాన్‌రావు, బిజెపి అభ్యర్థి ఆర్.కృష్ణయ్య

# మూడు రాజ్యసభ సీట్లకు ముగ్గురి నామినేషన్లు

## టిడిపి అభ్యర్థులుగా సానా సతీష్, బీదా మస్తాన్‌రావు, బిజెపి తరఫున ఆర్.కృష్ణయ్య

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభలో ఖాళీ అయిన మూడు ఎంపి స్థానాల భర్తీకి సంబంధించి టిడిపి అభ్యర్థులుగా బీద మస్తాన్ రావు, సానా సతీష్ బాబు, బిజెపి తరుపువ ఆర్. కృష్ణయ్యలు నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం అసెంబ్లీ భవనంలో రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వనితారాణి వద్ద రాజ్యసభ ఎంపి అభ్యర్థులుగా వారు నామినేషన్లను దాఖలు చేశారు. మూడు రాజ్యసభ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులే నామినేషన్ల దాఖలు చేయడంతో నామినేషన్ల పరిశీలన, ఉప సంహారణల గడువు అనంతరం వారి ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

ఈనామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు తరపున ఆయా పార్టీల ప్రతినిధులుగా రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహార్, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కె.అచ్చన్నాయుడు, పి.నారాయణ, పలువురు ఎంఎల్‌ఏలు తదితరులు పాల్గొన్నారు. ఇక నామినేషన్ల దాఖలు అనంతరం బీదా మస్తాన్ రావు, సానా సతీశ్, ఆర్. కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని >>2



# ముఖ్యమంత్రితో వంగవీటి రాధా భేటీ

**విజయవాడ, డిసెంబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎంవో నుంచి మాజీ ఎంఎల్‌ఏ, టీడీపీ నేత వంగవీటి రాధాకృష్ణ(రాధా)కు పిలుపు వచ్చింది. దాంతో వెలగపూడి సచివాలయంలోని సీఎంవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనతో సీఎం చంద్రబాబుతో రాధా ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అయితే ఈ సమావేశ వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. వంగవీటి రాధా రెండు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2019, 2024 ఎన్నికల్లో ఆయన టీడీపీకి విస్తృత ప్రచారం చేసారు. రాధా టీడీపీలో స్థిరమైన నాయకునిగా ఉన్నారు. ఇటీవల ఆయనకు అస్వస్థతకు గురైన సందర్భంలో సీఎం చంద్రబాబు ఆయనను పరామర్శించారు. నారా లోకేష్ నేరుగా ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. రాధాకు టీడీపీ అధిష్టానం గతంలో రెండుపర్యాయాలు శాసనమండలి పదవి ఇవ్వడానికి ఆసక్తి చూపినా ఆయన అంగీకరించలేదుంటున్నారు. అయితే ఇటీవల రాజ్యసభ టిక్కెట్టు ఆయనకు ఇస్తు >>2

# 17న రాష్ట్రపతి రాక

## విస్తృత ఏర్పాట్లకు సిఎస్ ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17వ తేదీన రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ దుకు ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏ చిన్నపాటి పొరపాట్లకు ఆస్కారంలేని రీతిలో కటుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి వివిధశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటన విజయవంతానికి చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎయిమ్స్ మంగళగిరిలో ఉంది. ఇక్కడి రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సిఎస్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ దేశప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి రాష్ట్రపర్యటన విజయవంతం చేసేం

తాత్కాలిక కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17వ తేదీన ఉ.11.20 గం.లకు భారత వాయుసేన విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. తదుపరి అక్కడి నుండి రోడ్డుమార్గంలో బయలుదేరి >>2



మంగళవారం అధికారులతో ఉన్నతస్థాయి సమావేశంలో గృహ నిర్మాణశాఖ పురోగతిపై సమీక్షిస్తున్న మంత్రి పార్థసారధి

# ప్రతి నియోజకవర్గానికి ఒక 'మోడల్ కాలనీ'

## శ్వాశత సదుపాయాలకు అధిక ప్రాధాన్యం: మంత్రి పార్థసారధి

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక మోడల్ కాలనీగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణాలపై మంగళవారం సచివాలయంలో మంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న కాల నీలలో శ్వాసిత మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రహదారులు, మంచినీరు విద్యుత్, డ్రైనేజీ తదితర సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మోడల్ కాలనీలలో ఏర్పాటు చేయవలసిన మౌలిక సదుపాయాలు కల్పనకు >>2

# వీధికెక్కిన 'మంచు' జగడం

**హైదరాబాద్, (సరూర్‌నగర్) డిసెంబరు 10, ప్రభాతవార్త:** టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు ఇంట్లో ఏర్పడ్డ గొడవలు మరింత ముదిరాయి. సోమవారం వ రకు పోలీసుల ఫిర్యాదుల వరకే పరిమితమైన మోహన్ బాబు ఆయన తనయుడు మనోజ్‌లు మంగళవారం వీధి పోరాటానికి దిగారు. శివార్లలోని జల్‌పల్లిలో గల మో హన్ బాబు ఫాం హౌజ్‌లో రెండు రోజులుగా జరుగుతున్న గొడవలు మంగళవారం రాత్రి అనూహ్యంగా ఒకరిపై మరొకరు దాడిచేసుకునే వరకు వెళ్లాయి. మరోవైపు అ టు మోహన్ బాబు, ఇటు మనోజ్ తమకు భద్రత కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. ఇంకోవైపు మోహన్ బాబు ఆయన తనయుడు విష్ణుల గన్ లైసెన్స్‌లను వెంటనే జప్తు చేసి, తుపాకులను స్వాధీనం చేసుకోవాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు సిటీ పోలీసులకు సిఫార్సు చేశారు. ఈ ఆదేశాల నేపథ్య ంలో సిటీ పోలీసులు మోహన్ బాబు, విష్ణులకు ఫోన్ చేసి వెంటనే ఆయుధాలను స్వాధీనం చేయాలని ఆదేశించారు. కాగా జల్‌పల్లిలోని తన ఫాం హౌస్ వద్ద గొడవ ల వివరాలను సేకరించేందుకు వచ్చిన మీడియా సిబ్బందిపై మోహన్ బాబు ధూషణలకు పాల్పడుతూ దాడికి దిగారు.


## మోహన్‌బాబు, మనోజ్‌లపై కేసులు నమోదు

## నేడు తమ ఎదుట హాజరుకావాలని మోహన్‌బాబుకు రాచకొండపోలీసుల ఆదేశం

## దూషణలతో మీడియాపై దాడి చేసిన వైనంన

## జల్‌పల్లిలోని ఫామ్‌హౌస్ వద్ద సడలని ఉద్రిక్తత

## తుపాకులు సరెండర్ చేయాలని మోహన్, విష్ణుకు సిటీ పోలీసులు ఆదేశం



మంగళవారం మీడియాపై దాడి చేస్తున్న నటుడు మోహన్‌బాబు

మోహన్ బాబు ప్రవర్తనను నిరసిస్తూ జూబ్లీహి ల్స్‌లోని ఆయన ఇంటి వద్ద మంగళవారం రాత్ర మీడియా సిబ్బంది ధర్నాకు దిగారు. ఇంకోవైపు మోహన్ బాబును బుధవారం ఉదయం తమ ఎదుట హాజరు కావాలని రాచకొండ పోలీసులు ఆదేశించారు. టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్‌బాబు కుటుంబ గొడవలు ముదురుతున్నాయి. సోమవారం నాడు ఫిర్యాదుల వరకు వున్న ఇరువర్గాలు మంగళవారం దాడుల వరకు వెళ్లాయి. సోమవారం సాయంత్రం ఇరువర్గాల మధ్య గొడవలు శాంతించేలా >>2



# ఆర్జీవీకి ముందస్తు బెయిలు

**విజయవాడ, డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాంగోపాల్‌వర్మకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాగా దర్యాప్తునకు సహకరించాలని, పోలీసులు కోరినప్పుడు విచారణకు హాజరుకావాలని రాంగోపాల్‌వర్మను ఆదేశించింది. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్, లోకేశ్‌పై అసభ్యకర పోస్టులపై కేసుకు సంబంధించిన పిటిషన్ పై ఏపీ హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు వర్మకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాంట్రవర్సీలకు కేరాఫ్ రామ్ గోపాల్ వర్మకు ముందస్తు బెయిల్‌తో భారీ ఊరట దొరికిందని చెప్పుకొవచ్చు. గతంలో ఆయన తీసిన వ్యూహాం అనే సినిమాను తీసారు. తర్వాత చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ఆయన సతీమణిలను కించపర్చే విధంగా పోస్టులను పెట్టారని ఇటీవల ఏపీలో పలు పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో పోలీసులు కేసుల్ని నమోదు చేసి విచారణకు రావాల్సిందిగా పోలీసులు నోటీసులు జారీ చేశారు. కానీ ఆర్జీవీ మాత్రం పోలీసులకు చిక్కకుండా తనకు టైమ్ కావాలని, సినిమాల్లో బిజీగా ఉన్నానని రిక్వెస్ట్ లెటర్ సైతం పంపించారు. మరోవైపు ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కూడా పిటిషన్ దాఖలు >>2

# సజ్జలపై తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ అగ్రనేత సజ్జల రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. సజ్జల రామ కృష్ణారెడ్డిపై మరో రెండువారాలపాటు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పోలీసులను ఆదే శించింది. ఈ కేసులో సజ్జల ముందస్తు బెయిల్ కోరుతూ ఇటీవల పిటిషన్ >>2

# ఎన్‌హెచ్30పై కారు దగ్ధం



## పోలీసుబలగాల హైఅలర్ట్

## ముగిసిన మావోయిస్టు వారోత్సవాలు

**చింతూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త :** చింతూరు మండలం సర్వేల గ్రామం సమీపంలో మావోయిస్టు మంగళవారం తెల్లవారుజామున కారును దగ్ధం చేశారు. అయితే కారులో ఉన్న వ్యక్తులను మావోయిస్టులు అపహరించారా? లేక భయంతో పారిపోయారా? తెలియాల్సి ఉంది. డిశంబర్ 2నుండి 8వరకు మావోయిస్టుల >>2



బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులకు నిరసనగా ప్రదర్శన జరిపిన హిందూ సంస్థల సభ్యులు

# ఆధార్ కేంద్రాలు

>> సమస్యను పరిష్కరించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచార ప్రామాణికతను విశ్లేషించి, అవసరమైతే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**95 శాతం దాటిన హౌస్‌హోల్డ్ ట్యాగింగ్ :** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్ చివరి దశకు వచ్చిందని, ఇప్పటికే 95 శాతం కుటుంబాల జియో ట్యాగింగ్ పూర్తిచేశామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ట్యాగింగ్ సక్రమంగా జరిగిందా, లేదా అనేది సరిచూసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. **రూ.20 కోట్లతో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలు :** ఆధార్ సంబంధిత సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన మరో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలుకు సంబంధించిన రూ.20కోట్ల నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి అనుమతిచ్చారు. వీలైనంత త్వరగా గ్రామ-వార్డు సచివాలయాల్లో వెయ్యిఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. **ప్రత్యేక పోర్టల్ నందు భారీ ప్రాజెక్టుల ప్రగతి :** రాష్ట్రంలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒకే పోర్టల్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్‌డేట్ చేయాలని చెప్పారు. **జననమరణ ధ్రువ పత్రాలకు కొత్త పోర్టల్ :** రాష్ట్రంలో జనన - మరణ ధ్రువపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారంగా తీసుకుపస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. పంచాయతీ రాజ్ - పట్టణాభివృద్ధి శాఖల సమన్వయంతో ఈ పోర్టల్ కొనసాగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాసం నోటీసు

>> సంబంధాలున్నాయన్న వివాదంపై పార్లమెంటు మంగళవారం కూడా వాయిదాపడింది. బిజెపి ఎంపీలు సభలో ఒక్కసారిగా లేచి సభను సజావుగా సాగనీయడంలేదని ఆరోపించారు. విపక్ష ఎంపీలు ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌మసీదు సర్వే పరంగా తలెత్తిన హింస, రైతుల కనీసమద్దతుధర ఆందోళన, మణిపూర్ హింస వంటి వాటిపై చర్చించాలంటూ పట్టుబడుతుండటంతో మంగళవారంకూడా వాయిదా పడ్డాయి. ప్రతిరోజు కూడా చర్చజరగాలని మేం పట్టుబడుతూనే ఉన్నప్పటికీ ఇప్పటివరకూ తాములేవ నెత్తిన అంశాలపై చర్చజరగలేదని కాంగ్రెస్ సభ్యురాలుప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఇక బిజెపి పరంగా మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కపటనాటకం ఆడుతున్నారని, జార్జిసోరోస్‌తో సోనియాకు ఉన్న సంబంధాలపై ఎందుకు స్పష్టత నివ్వడంలేదంటూ విమర్శించారు. గడచిన రెండురోజులుగా సోరోస్ అంశం రాజ్యసభను కుదిపేస్తోంది. స్వతంత్రకాశ్మీర్ కావాలన్న వివాదాస్పదమైన వాదులూడటంతో ఈ లింకు భారత ప్రతిష్టకు మచ్చతెస్తోందని, దేశ భద్రత ఆందోళనకరం అవుతుందని అన్నారు. నడ్డా లేవనెత్తిన వివాదాన్ని మల్లికార్జున్‌ఖర్గే తూర్పారబట్టారు.దీనితో ఇరుపక్షాల ఎంపీలు లేచి నిరసనలు తెలపడంతో సభ వాయిదాపడుతూ వచ్చింది. రాజ్యసభ ఛైర్మన్ చర్యకు విముఖత ప్రకటించడంతో కాంగ్రెస్ ఆయనపై అవిశ్వాసం ప్రవేశపెట్టింది. జగదీప్‌ధన్‌కర్ సోనియాపై వచ్చిన అన్ని వ్యాఖ్యలను ఆమోదించారని, బిజెపి ఎంపిలు ఇచ్చిన 11 నోటీసులను అనుమతించారని, తాము లేవనెత్తిన అంశాలను మాత్రం తిరస్కరించారన్నారు. సభాపక్ష నాయకుడు జెబిద్దాల చెప్తున్నారని కాంగ్రెస్ ఎంపీలు ఆక్షేపించారు. అంతేకాకుండా రాహుల్‌గాంధీ దేశద్రోహి అని మాట్లాడుతూ సోరోస్‌తోపాటు కొనిన అమెరికా ఏజెన్సీ లమద్దతుతో భారత్‌ను నిర్వీర్యంచేసే కుట్రలుజరుగుతున్నాయన్నారు. అయితే అమెరికా ప్రభుత్వం మాత్రం బిజెపి చేస్తున్న వాదనలపై స్పందించింది. అవి ఎంతమాత్రం వాస్తవం కాదన్నారు. భారత్‌లోని అధికార పార్టీ ఇలాంటి ఆరోపణలుచేయడం తీవ్రఅసంతృప్తిని కలిగించిందని అన్నారు. ప్రభుత్వం స్వతంత్ర సంస్థ లతో కలిసి పనిచేస్తుందని వృత్తిపరమైన అభివృద్ధి, సామర్థ్య పెంపు వంటివాటికి ప్రోత్సాహం ఇస్తుం దన్నారు.అంతేకాకుండా సంపాదకీయనిర్ణయాల్లో ఎట్టిపరిస్థితుల్లోను జోక్యం చేసుకోదన్నారు.

## మూడు రాజ్యసభ సీట్లకు ముగ్గురి నామినేషన్లు

>> చెప్పారు. చంద్రబాబు ఆధ్వర్యంలో ఏపీ అన్ని రంగాల్లో ముందుకెళ్లేందుకు ప్రయత్నం జరుగుతుందని, వారికితోడు మేముకూడా తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. రాజ్యసభ సభ్యులుగా తమకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ తరుపున రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆర్. కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపార్టీలో ఉన్నా నేను బీసీల సంక్షేమంకోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. నేను ఏ పార్టీలోకి వెళ్లలేదు నన్ను పిలిచి సీటిచ్చారని పేర్కొన్నారు. బీజేపీయే తనను ఆహ్వానించి రాజ్యసభ సీటు ఇచ్చిందని ఆర్. కృష్ణయ్య తెలిపారు. తనను రాజ్యసభకు ఎంపిక చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి ఆర్. కృష్ణయ్య అభినందనలు తెలిపారు.

## సజ్జలపై తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు

>>దాఖలు చేశారు.కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక తమను వేధిస్తున్నారని సజ్జల ఆరోపించారు. ముఖ్యంగా, తనపై 41ఏ నోటీసులకు అవకాశం లేని సెక్షన్లతో కేసులు పెట్టి అరెస్ట్‌చేయాలని ప్రయత్నిస్తున్నారని వివరించారు.అందుకే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని సజ్జల కోర్టును కోరారు. ఈ పిటిషన్ పై ఉన్నతన్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు గతఆదేశాలను మరోరెండువారాలు పొడిగించింది.తదుపరివిచారణను రెండువారాలకు వాయిదా వేసింది.

## ఎన్‌హెచ్30పై కారు దగ్ధం

>> వార్తలు వాలు ఉండటంతో ఎటువంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా డిసంబర్1 నుంచే జాతీయ రహదారి ఎన్.హెచ్.30పై రాత్రి సమయంలో రాకపోకలను పోలీసులు పూర్తి స్థాయిలో నిలిపివేశారు.ఎటపాక మండలం నెల్లిపాక వద్ద పోలీసులు,సీఆర్‌పీఎఫ్ బలగాలు విధులు నిర్వహిస్తూ భద్రాచలం వైపు నుండి చింతూరు వచ్చే అన్ని వాహనాలను వయా కూనవరం వైపుగా మళ్లిస్తున్నారు.చింతూరు మండలం చట్టి సమీపంలో కూనవరం జంక్షన్ వద్ద చింతూరు పోలీసులు పికెట్ ఏర్పాటు చేసి చింతూరు వైపు నుండి జాతీయ రహదారిపై భద్రాచలం వైపు వెళ్ళే అన్ని వాహనాలను కూనవరం మీదుగా భద్రాచలం వెళ్ళవలసిందిగా సూచిస్తున్నారు.రాత్రి సమయంలో తిరిగే అన్ని బస్సు సర్వీసులను నిలిపివేశారు. అయినా చింతూరు మండలం సర్వేల వద్ద మావోయిస్టులు కారును దగ్ధం చేయటం,ఘటన స్థలం వద్ద ఎటువంటి లేక దొరకకపోవటం,కారుకు సంబంధించిన ఏ వ్యక్తులు కూడా ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం తెలియకపోవటం,ఘటన స్థలంలో కారు డీజిల్ ట్యాంక్ మూత తీసి అందులో డీజిల్‌తో కారును దగ్ధం చేసినట్లు స్పష్టం అవుతుంది.కారుకోసేసే రోడ్డు ప్రక్కన ఉండే మొద్దులు వేసి కారును దగ్ధం చేయటం సంచలనంగా మారింది.కారుకు సంబంధించిన ఎటువంటి ఆనవాళ్ళు అక్కడ లభించలేదు.మావోయిస్టులు కరపత్రాలను ఆ ప్రాంతంలో వెదజల్లారు.కాని సర్వేల వద్ద జరిగిన ఘటన స్థలంలో ఎటువంటి ఆనవాళ్ళు లభించలేదు. కారు నెంబర్ కాని,ఎటువంటి వివరాలు లేకపోవటంతో పోలీసులు ఇంజన్ నెంబర్ సహాయంతో చిరునామా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. చింతూరు వైపు నుంచి భద్రాచలం వెళ్ళే వాహనాలు జాతీయ రహదారిపై వెళ్ళ కుండా ,కూనవరం మీదుగా వెళ్లలని సూచి స్తున్నా ఈ ప్రాంతంలో రహస్య రహదారులపై అవగాహన ఉన్న కొందరు చట్టి వద్ద రెడ్‌క్రాస్ భవనం వెనకవైపు నుంచి ఉన్న రోడ్డు మీదుగా జాతీయ రహదారిపైకి సింగనగూడెం వద్ద ప్రవేశి స్తున్నారు.మరో రహదారి ఫ్లెక్సిఫ్‌డ్‌లోని కుంటకు సమీపంలో ఉన్న చిడుమూరు మీదుగా వయా బుర్కనకోట నుండి జాతీయ రహదారి మీదకు వచ్చి భద్రాచలం వైపు వెళ్తున్నారు. ఈ రెండు మార్గాల్లో వెళ్ళే వాళ్ళు పోలీసుల ఆదేశాలను దిక్కరించి ,కూనవరం మీదుగా వెళ్ల లేక,పోలీసుల కూనవరం చెక్‌పాయింట్‌ను సం బంధంలేని ప్రాంతం నుంచి ప్రయాణిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు ఎం `మంది. వాళ్ళు ఎక్కడ ఉన్నారు.భయంతో పారిపోయారా లేక కారును దగ్ధం చేసిన మావోయిస్టులు వారిని అపహరించారా?,కారు ఇన్సురెన్స్ కోసం ఏమైనా కారుకు సంబంధించిన వ్యక్తులే ఏమైనా దగ్ధం చేశారా? అనే అనుమానాలతో అనేక కోణాల్లోపోలీసులు కూపీలాగుతున్నారు. పోలీసు బలగాలు హై అలర్ట్ ప్రకటించాయి. సాయంత్రం 5గంటలనుంచే జాతీయ రహదారిపై వాహనాలు వెళ్లకుండా నిలిపివేశారు.నిత్యం వందలాది వాహనాలతో కళకళలాడే జాతీయ రహదారిపై ఒక్క వాహనం కూడా లేకపోవటంతో నిశబ్ద వాతవరణం నెలకొంది.ఇది తాజా పరిస్థితి.



మంగళవారం న్యూఢిల్లీలో మానవ హక్కుల దినోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## సచివాలయంలో ఆశ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

### ఎంఎల్‌హెచ్‌పి వేధింపులతో తీవ్ర మనస్థాపం

**ఉరవకొండ, డిసెంబరు 10 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని లక్ష్మినరసింహ కాలనీలోగల సచివాలయం-5 పరిధిలో పనిచేసే శర్మస్‌బీ అనే ఆశ కార్యకర్త మంగళవారం సచివాలయంలోనే ఆత్మహతా య్యత్నం చేయడం కలకలం రేపింది. సాయంత్రం సచివాలయంలో ఉద్యోగులందరూ చూస్తుండగానే ఆమె వివిధ రకాల మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నం చేసి కుప్పకూలిపోగా తోటి ఉద్యోగులు ఆమెను స్థానిక ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బీపీ మీటర్ కనబడకుండా పోయినప్పటి నుంచి అదే సచివాలయం పరిధిలో పనిచేసే ఎంఎల్‌హెచ్‌పీ శర్మస్‌బీను ఇష్టారాజ్యంగా తిడుతూ అందరి ముందు అవమానపర్చేలా వ్యవహరిస్తుండటం, మంగళవారం కూడా ఇదే విషయమై దూషించడంతో తీవ్ర మనస్థాపంతో ఆమె ఆత్మహత్యా యత్నం చేసినట్లు తోటి ఆశ కార్యకర్తలు మీడియాకు తెలిపారు. ఆత్మహత్యా యత్నం చేసిన శర్మస్‌బీ ప్రస్తుతం కోలుకొంటుండగా ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. పోలీసులు బాధితురాలి స్టేట్‌మెంట్ రికార్డు చేసినట్లు సమాచారం.

## నేడు,రేపు కలెక్టర్ల సమావేశం

### ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండో సారి

**విజయవాడ, డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది. వెలగపూడి సచివా లయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధ,గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్ధేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్ల ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అం శంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమా వేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహిస్తోంది.

## ముఖ్యమంత్రితో రాధా భేటీ

>> న్నారనే ప్రచారం జరిగింది.అనుహ్యాంగా ఆ సీటు ఆయనకు దక్కలేదు,ఈ క్రమంలో జనసేన రాజ్యసభ సీటుకు పోటీకి రాకపోవడంతో నాగేంద్రబాబు ఏపీ కేబినెట్‌లో బెర్తు ఖాయం చేసినట్లు చంద్రబాబు ప్రకటించారు.ఈ అంశంపై రాధా ఏ విధంగా స్పందించకపోగా, అధిష్టానం అవసరాన్ని బట్టి తనను వినియోగించుకుంటుందని ఈ విషయంలో తనకు ఎటువంటి ఇబ్బంది లేదని తెలికగా తీసివేసారు.అయితే రాధాకు ప్రభుత్వపరంగా బాధ్యత అప్పగించడం బాగుంటుందనే అభిప్రాయం మంత్రి నారా లోకేష్ సీఎం చంద్రబాబు వద్ద వ్యక్తం చేసినట్లు ఈ ఉదయం కథనాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి.ఈ పరిణామాలనడుమ రాధాను సీఎంవోకు పిలిపించడం రాధా వర్గీయుల్లో ఆశ్చర్యం కలిగిస్తోంది,ఆయనను ఎందుకు సీఎం పిలిపించి మాట్లాడారనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు.రాధా సేవలు పార్టీకి, ప్రభుత్వానికి అవసరమని చంద్రబాబు వారిద్దరి బేటీలో వ్యాఖ్యానించినట్లు కథనం.

## ఆర్జీవీకి ముందస్తు బెయిలు

>> చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఏపీ హైకోర్టు మాత్రం. కీలక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తొంది. ఆర్జీవీపై నమోదైన కేసులపై ముందస్తు బెయిల్ ఇస్తు ఏపీ హైకోర్టు తాజాగా, ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తొంది. అయితే అప్పుడెప్పుడో తాను మాట్లాడిన మాటలపై వారు స్పందించకుండా మరేవరో స్పందించి ఫిర్యాదులు చేయడం ఏంటని ఆర్జీవీ ఫైర్ అయ్యారు. దీని వెనకాల ఎవరో ఉన్నారని మండిపడ్డారు. అంతేకాకుండా తాను ఆన్‌లైన్ లో పోలీసుల ఎదుట హాజరవుతానని చెప్పారు.

# ఒక 'మోడల్ కాలనీ'

>> అవసరమైన నిధులు పై వెంటనే నివేదికను తయారు చేయాలని,ఆ నివేదిక ప్రకారం ఈ కాలనీల అభివృద్ధికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు ప్రయిత్నం చేద్దామని మంత్రి తెలియజేశారు.ప్రస్తుతం ప్రతి లబ్దిదారునికి తక్కువ వడ్డీకి ఇస్తున్న 35 వేల రూపాయలు రుణాన్ని లక్ష రూపాయలకు పెంచేవిధంగా ప్రణాళిక తయారు చేయాలని మంత్రి ఆదేశించేరు.లబ్దిదారుకులకు ఇళ్ళ నిర్మాణాలలో ఇసుక,ఇతర సామాగ్రికి ఏవిధమైన ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని మంత్రి సూచించేరు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన ఇళ్లను త్వరగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని,సకాలంలో గృహనిర్మాణాలు పూర్తికాకపోతే భవిష్యత్తులో ఇల్లు మంజూరు కానీ పరిస్థితి ఉన్నందున లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించాలని మంత్రి శ్రీ పార్ధ సారధి కోరేరు.పిఎంవై2 పథకం కింద ఇళ్ళు నిర్మించటానికి కేంద్రంతో ఒప్పందం పూర్తి అయినందున లబ్దిద్దరులను ఎంపిక చేయటానికి చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులు నిత్యం కాలనీలలో పర్యటిస్తూ ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీ పార్ధసారథి ఆదేశించేరు.

**నాణ్యతకు అధిక ప్రాధ్యాన్యత:** గృహనిర్మాణాలులో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,నిర్మాణాలులో ఉపయోగించే ఇసుక సిమెంట్ స్టీల్ తదితర సరుకులలో నాణ్యత ఉండాలని లాబ్ లలో పరిక్షలు నిర్వహించాలని మంత్రి సూచించేరు.పెద్ద కాలనీలలో డ్రోన్లద్వారా నాణ్యతను పరిశిలించాలని మంత్రి సూచించారు.లబ్దిదారులకు నిర్మాణా సామాగ్రి అందుబాటులో ఉంచాలని, నిర్మాణ సామగ్రి దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన అన్నారు.అదేవిధంగా లబ్దిదారులకు సకాలంలో నిధులను విడుదల చేయాలని మంత్రి ఆదేశించేరు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు రాష్ట్ర రాష్ట్రంలో నిర్మాణాల పురోగతిని మంత్రికి వివరించారు ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ జ్రీవి ప్రసాద్ సూపర్డెంట్ ఇంజనీర్లు నాగభూషణం, జయ రామాచారి తదితర అధికారులు పాల్గొన్నారు.

## వీధికెక్కిన 'మంచు' జగడం

>> కనిపించడం తెలిసిందే.అయితే మంగళవారం ఉదయం నుంచి పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. మొదట జల్‌పల్లి ఫాం హౌస్ వద్ద విష్ణు, మనోజ్ తరపున వచ్చిన బౌన్సర్లు గొడవకు దిగారు. అయితే పోలీసులు ఇరువర్గాలను సము దాయించారు. దీని తరువాత మంచు మనోజ్ తన సతీమణి మౌనికారెడ్డితో కలిసి కారులో నేరుగా డిజిపి కార్యాలయంలో అదనపు డిజి (శాంతి భద్రతలు) కలిసి తనకు భద్రత కల్పించాలని కోరారు. ఆ తరువాత నేరుగా కారులో జల్‌పల్లిలోని మోహన్ బాబు ఫాం హౌస్‌కు వెళ్లగా అక్కడి సెక్యూరిటీ సిబ్బంది గేట్లు తెరిచేందుకు ని రాకరించారు. దీంతో మనోజ్ కారుదిగి సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఏడు నెలల తమ కుమార్తె ఇంట్లో వుందని మోనిక ఆందోళన వ్యక్తం చేసినా సె క్యూరిటీ సిబ్బంది పట్టించుకోలేదు. దీంతో మంచు మనోజ్ తన బౌన్సర్లతో గేట్లను బద్దలు కొట్టుకుంటూ లోపలికి వెళ్లాడు. ఇదే సమయంలో మోహన్ బాబు వెంట వుండే సెక్యూరిటీ సిబ్బంది మనోజ్ బౌన్సర్లను అడ్డుకోవడంతో పాటు వారిని నెట్టివేశారు. ఈ సమయంలో మీడియా సిబ్బంది అక్కడ జరుగుతున్న ఘటనల వివరాలను సేకరించేందుకు రాగా మోహన్ బాబు ఒక్కసారిగా వారిపై ధూషణలకు పాల్పడుతూ ఇష్టానుసారం రెచ్చిపోయి దాడికి పాల్పడ్డారు. మోహన్ బాబు దాడిలో రెండు ఛా నళ్ల విలేఖరులకు గాయాలు తగలగా వారి కెమెరాలు ధ్వంసం అయ్యాయి. దీంతో జల్‌పల్లిలోని ఫాం హౌస్‌లో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో పహాడి షరీఫ్ పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని మోహన్ బాబు, మనోజ్‌ల బౌన్సర్లను ఫాం హౌస్ నుంచి బయటకు తరలించారు. కాగా అటు మోహన్ బాబు ఇటు మనోజ్‌లు ఇచ్చిన ఫిర్యాదులపై పహాడి షరీఫ్ పోలీసు స్టేషన్‌లో తండ్రీ కొడుకులు మోహన్‌బాబు, మనోజ్‌లపై మంగళవారం రెండు కేసులు నమోదు చేశారు. మోహన్‌బాబు ఫిర్యాదుతో మంచు మనోజ్, అతని భార్య భూమా మౌనికపై ఐపిసి 329, 351(బీ.ఎన్.ఎస్ ) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అలాగే మనోజ్ ఫిర్యాదు మేరకు మోహన్‌బాబు అనుచరులపై 329, 351, 115(బీ.ఎన్.ఎస్) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇదిలాఉంటే.. మంగళవారం ఉదయం మంచు విష్ణు దుబాయి నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. జల్‌పల్లిలోని ఇంటికి వెళ్లే మార్గమధ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ కుటుంబంలో చిన్నపాటి సమస్యలు తలెత్తాయని, త్వరలోనే అన్నీ పరిష్కారం అవుతాయని విష్ణు అన్నారు. **మౌనికతో పెళ్లి ఇష్టంలేదు:** మంచు ఫ్యామిలీ గొడవలపై మోహన్‌బాబు ఫాంహౌస్‌లో పనిచేసే మహిళ చెప్పిన విషయాలు ఏమిటంటే...మోహన్‌బాబు, మంచు మనోజ్ గొడవపడ్డారు.. తండ్రీ కొడుకులు నెట్టుకున్నారు. మనోజ్‌కు దెబ్బలు తగల్లేదు. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మీ వచ్చి నచ్చచెప్పారు. అని పనిమనిషి చెప్పడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# 17న రాష్ట్రపతి రాక

>> మధ్యాహ్నం 12.05 గం.లకు మంగళగిరి ఎయిమ్స్ కు చేరుకుని అక్కడ జరిగే ఎయిమ్స్ ప్రధవ స్నాతకోత్స వంలో పాల్గొన్న అనంతరం గన్నవరం విమానాశ్రనం నుండి తిరిగి ప్రయాణం అవుతారని తెలిపారు. భారత రాష్ట్రపతి పర్యటనలో రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,కేంద్ర,రాష్ట్ర మం త్రులు తదితర ప్రముఖులు పాల్గొనున్నందున అందుకనుగుణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 11-12-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.1.10
రేవతి ఉ.11.47
వర్జ్యం : ఉ.6.11-7.39
దు.ఉ.11.46-12.30
శుభసమయం : ఉ.6.30-7.15,
సా.5.30-6.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** విలాసవంతమైన జీవితాన్ని గడపాలనుకుంటారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం :** ఊహించని ఒడిదుడుకులను ఒక సందర్భంలో మీలో ధైర్యానికి మీరే ఆశ్చర్యపోతారు.

**మిథునం:** ధనాదాయ మార్గాలను మెరుగుపరచుకోవడానికి విదేశాలకి వెళ్ళనవసరం లేదని భావిస్తారు.

**కర్కాటకం :** రాని మొండి బాకీల పైన దృష్టిని సారిస్తారు. వాహనం కొనుగోలు సూచనలు గోచరిస్తున్నాయి.

**సింహం:** స్నేహితులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**కన్య :** వ్రాతపూర్వక ఒప్పందాలలో ఆర్థిక వ్యవహారాలలో మధ్యవర్తిగా వ్యవహరించక పోవడం ఉత్తమం.

**తుల :** ఎంతోకాలం మీరు అనుకుంటున్న విధంగా ఒక కొత్త గ్రంథ రచనకు పూనుకుంటారు.

**వృశ్చికం:** ప్రయాణాలకు అనుకూలమైన సమయం కాదు. శ్రమానంతరం కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** కళాసాహిత్య సాంస్కృతిక సినీరంగాలలోని వారు వ్యూహాత్మకంగా వ్యవహరించడం మంచిది.

**మకరం:** ప్రకృతి వైద్యం పట్ల మక్కువ చూపుతారు. జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు ఏర్పడుతాయి.

**కుంభం:** పిల్లలకు పెంపుడు జంతువులను బహుమతిగా ఇచ్చే సూచనలు ఉన్నాయి.

**మీనం :** గతంలో దూరమైన వారు తిరిగి మీకు చేరువ అయ్యే సూచనలు ఉన్నాయి. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 097661
2nd Prize Rs.7000/- 38678
3rd Prize Rs.3500/-
07406 30147 30759 42888 43119
44064 49164 76835 79750 90268
4th Prize Rs.200/-
0077 0586 1317 1593 1756
2351 2970 3814 4250 5627
5th Prize Rs.100/-
0093 0704 2069 2815 3179
4459 7455 7456 7639 7887
6th Prize Rs.50/-
0003 2461 4106 6558 8219 9187
0121 2517 4303 6564 8268 9208
0218 2561 4386 6829 8283 9260
0298 2575 4527 6901 8297 9314
0416 2669 5361 7052 8308 9503
0468 2913 5429 7103 8313 9555
0565 2940 5596 7148 8346 9573
0750 3065 5746 7202 8402 9584
1167 3085 5835 7291 8429 9595
1605 3108 6008 7437 8702 9642
1708 3141 6116 7484 8813 9659
1872 3142 6148 7547 8848 9682
1882 3343 6192 7645 8859 9842
1946 3345 6284 7742 8914 9894
2169 3448 6399 7773 9097 9984
2181 3641 6486 7816 9143
2348 3688 6499 8074 9182

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 456392
2nd Prize Rs.7000/- 57168
3rd Prize Rs.3500/-
00255 07629 15780 51494 58956
70869 84211 89968 91457 92403
4th Prize Rs.200/-
0235 0293 1573 1779 3850
5149 5658 6591 6641 9410
5th Prize Rs.100/-
0812 2880 2947 4001 4945
5589 7153 9204 9360 9818
6th Prize Rs.50/-
0086 2202 4146 5486 6662 8727
0155 2249 4463 5615 6673 8814
0371 2251 4544 5635 6700 8855
0612 2264 4724 5737 6896 9100
0647 2428 4729 5756 6934 9127
0680 2502 4765 5808 7014 9165
0889 2793 4785 5876 7399 9265
0950 2806 4820 6016 7472 9333
1019 3524 4860 6018 7634 9449
1138 3565 4863 6150 7731 9534
1218 3573 4931 6206 7827 9648
1247 3683 4997 6218 8063 9686
1332 3742 5004 6254 8345 9687
1380 3805 5080 6297 8432 9730
1453 3890 5136 6351 8445 9884
1590 3895 5143 6477 8494
2121 4021 5442 6503 8582

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 739142
2nd Prize Rs.7000/- 70427
3rd Prize Rs.3500/-
15737 27011 36875 59635 64620
66008 70881 71218 79290 89509
4th Prize Rs.200/-
1492 1736 2346 3771 4496
6197 7969 8019 9070 9222
5th Prize Rs.100/-
2660 3277 3752 4462 6787
6815 7800 7965 9206 9486
6th Prize Rs.50/-
0060 1288 2794 4911 6742 8528
0078 1468 2832 4974 6769 8560
0109 1592 2999 4989 7086 8614
0186 1742 3307 5122 7147 8652
0258 1755 3318 5334 7209 8710
0306 1816 3464 5398 7230 8844
0415 1817 3492 5435 7335 8951
0442 2045 3612 5568 7349 9029
0555 2165 4019 5652 7511 9343
0556 2210 4206 5879 7671 9353
0638 2376 4414 5939 7692 9634
0750 2405 4585 5955 7702 9636
0888 2486 4737 6093 7848 9723
1025 2492 4759 6336 8025 9746
1033 2697 4800 6435 8089 9913
1059 2710 4809 6487 8351
1086 2738 4844 6611 8513

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 284144
2nd Prize Rs.7000/- 50665
3rd Prize Rs.3500/-
03848 05144 09325 19281 37550
46107 54937 65083 80837 95340
4th Prize Rs.200/-
1113 4016 4285 4541 6170
6223 7261 8912 9085 9823
5th Prize Rs.100/-
0369 0722 2619 3214 4486
5826 6378 7927 9321 9902
6th Prize Rs.50/-
0076 1734 3490 5213 6160 7735
0644 1736 3542 5373 6180 8188
0662 1818 3567 5380 6225 8279
0956 2160 3668 5601 6234 8637
1030 2333 4028 5606 6310 8785
1138 2334 4168 5609 6395 8951
1206 2400 4185 5617 6592 9184
1222 2641 4389 5621 6645 9314
1246 2649 4414 5691 6723 9422
1250 2704 4614 5715 6802 9497
1400 2724 4671 5786 6887 9516
1444 2953 4713 5812 7090 9556
1524 3003 4754 5817 7163 9740
1533 3064 4898 5827 7314 9745
1596 3070 5028 6027 7361 9861
1645 3299 5159 6037 7690
1668 3366 5198 6118 7731

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 025647
2nd Prize Rs.7000/- 08315
3rd Prize Rs.3500/-
00159 16667 23910 35082 46523
63684 70700 71348 79419 92036
4th Prize Rs.200/-
0210 2759 2930 3461 5852
6729 7099 8250 8256 9114
5th Prize Rs.100/-
0019 0147 0453 0635 1376
3762 5913 7908 8268 9366
6th Prize Rs.50/-
0039 1827 3982 6073 7124 8396
0053 1994 4161 6074 7205 8645
0136 2194 4299 6102 7305 8937
0269 2221 4311 6228 7340 9065
0489 2225 4462 6236 7389 9070
0575 2566 4617 6241 7410 9115
0623 2694 4670 6323 7436 9423
0652 2881 4794 6415 7510 9455
0659 3366 4815 6549 7552 9585
0663 3394 4998 6569 7653 9647
0733 3431 5021 6598 7731 9742
0783 3589 5114 6668 7883 9844
0790 3655 5248 6688 7926 9847
0889 3718 5541 6753 7963 9883
1150 3768 5570 6798 8029 9892
1257 3779 5677 6943 8262
1449 3874 5952 6985 8328

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 199291
2nd Prize Rs.7000/- 83850
3rd Prize Rs.3500/-
02422 09173 37099 37610 50487
54380 79111 81204 87166 97059
4th Prize Rs.200/-
1143 2989 3407 3442 3664
4036 5261 5351 7591 7797
5th Prize Rs.100/-
0256 1352 2775 3010 3087
3755 4006 7043 8982 9186
6th Prize Rs.50/-
0019 1841 2817 4726 6247 7933
0057 1939 2885 4747 6429 7958
0082 1977 2980 4924 6491 7966
0325 2134 3143 4934 6860 8041
0460 2136 3398 5017 6872 8055
0526 2143 3486 5054 6933 8289
0697 2197 3532 5059 7007 8313
0804 2309 3603 5124 7081 8339
0885 2328 3696 5330 7399 8948
0947 2344 3729 5466 7420 8970
0956 2418 3760 5508 7582 9373
0983 2467 3892 5525 7599 9428
1161 2486 4120 5600 7604 9498
1485 2578 4429 5650 7614 9604
1799 2715 4517 5767 7802 9725
1826 2730 4555 6204 7924
1833 2768 4673 6216 7930

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 418346
2nd Prize Rs.7000/- 72904
3rd Prize Rs.3500/-
06063 14639 23203 43163 45992
49314 63319 71187 78679 94396
4th Prize Rs.200/-
5527 6131 6402 6744 6765
8434 8648 8934 9317 9965
5th Prize Rs.100/-
0493 3757 3820 3880 4306
4470 5728 7590 8047 9905
6th Prize Rs.50/-
0060 1726 3033 3991 5473 7827
0065 1883 3042 4072 5625 8115
0157 1898 3082 4191 5725 8246
0275 1917 3124 4193 5830 8608
0417 1992 3247 4457 5948 8625
0624 2016 3385 4461 6332 8867
0807 2029 3458 4508 6542 8878
1101 2051 3478 4594 6627 8912
1110 2187 3502 4869 6634 8990
1123 2198 3541 4933 7044 9074
1168 2259 3549 5041 7201 9195
1227 2514 3573 5208 7208 9203
1261 2739 3669 5262 7316 9296
1387 2755 3680 5331 7509 9621
1602 2771 3762 5354 7638 9693
1659 2917 3786 5410 7756
1695 3032 3846 5421 7808

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 246146
2nd Prize Rs.7000/- 72420
3rd Prize Rs.3500/-
08940 12638 15658 38378 44970
54133 65641 66635 82256 85736
4th Prize Rs.200/-
1632 2517 2546 3007 3329
3737 7440 7804 8011 9836
5th Prize Rs.100/-
0126 0930 1844 2102 3262
5215 5615 5897 8228 9008
6th Prize Rs.50/-
0066 1551 2767 5668 7082 8367
0240 1579 2769 5806 7085 8515
0550 1669 2885 5817 7539 8547
0626 1709 2910 5931 7723 8723
0677 1720 3229 5933 7735 8745
0688 1750 3249 6132 7763 8766
0997 1942 3276 6152 7780 8828
1011 2095 3422 6185 7785 9024
1089 2171 3602 6315 7821 9064
1093 2218 3638 6426 7853 9114
1102 2284 4348 6687 7903 9303
1169 2293 4531 6719 7969 9363
1232 2314 4567 6730 8001 9796
1247 2475 4835 6781 8007 9848
1435 2518 4911 6915 8127 9913
1491 2550 5257 6964 8303
1550 2711 5544 7007 8351

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 523288
2nd Prize Rs.7000/- 43847
3rd Prize Rs.3500/-
01713 12961 28930 43149 59915
61099 61314 67673 69429 82129
4th Prize Rs.200/-
0535 1192 1737 6261 6263
7292 7901 8184 9295 9770
5th Prize Rs.100/-
0136 0171 1158 1786 1998
2585 3036 3556 5876 9707
6th Prize Rs.50/-
0116 2042 3136 4900 6627 8841
0279 2201 3159 4984 6691 8860
0311 2429 3188 5180 6851 8916
0421 2525 3243 5538 6931 9133
0519 2537 3363 5588 7374 9252
0549 2567 3633 5716 7457 9280
0567 2622 3734 5788 7501 9462
0639 2634 3744 5816 7513 9507
0999 2652 3790 5836 7681 9573
1365 2677 3799 5844 8084 9575
1367 2694 3986 5888 8109 9597
1412 2707 4172 6305 8220 9656
1658 2725 4188 6389 8242 9713
1676 2728 4465 6471 8478 9836
1703 2822 4487 6530 8562 9947
1871 2853 4625 6532 8832
2017 2870 4781 6561 8834

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 632760
2nd Prize Rs.7000/- 36103
3rd Prize Rs.3500/-
05159 23946 24463 28818 29142
35964 49814 54657 79612 87241
4th Prize Rs.200/-
0061 2798 3015 3100 3939
4591 5671 8553 8929 9231
5th Prize Rs.100/-
0099 0589 4590 4881 7253
7321 7397 7652 8123 9255
6th Prize Rs.50/-
0002 1123 2724 4528 7154 9201
0016 1191 2769 4664 7582 9264
0017 1218 2797 4942 7692 9280
0090 1243 2842 5394 7761 9314
0121 1300 2988 5820 7771 9422
0135 1392 3034 5832 7896 9424
0152 1447 3048 5890 7906 9503
0338 1534 3454 5933 8074 9526
0458 1673 3462 6145 8181 9555
0501 1732 3537 6337 8208 9563
0505 1922 3771 6415 8267 9646
0585 1972 3929 6434 8312 9771
0591 2185 3972 6518 8592 9866
0736 2307 4177 6557 8601 9869
0834 2343 4213 6590 8719 9994
0870 2553 4269 6605 9009
1015 2701 4362 6829 9155

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 948193
2nd Prize Rs.7000/- 83271
3rd Prize Rs.3500/-
15567 26701 37144 48549 59274
61170 61830 72213 83812 94178
4th Prize Rs.200/-
0345 2118 2580 3157 4063
4576 5522 5822 7575 8592
5th Prize Rs.100/-
0738 0945 0999 2013 3734
8226 9007 9189 9457 9780
6th Prize Rs.50/-
0010 1283 3717 5257 7578 8843
0120 1397 3814 5408 7632 8915
0162 1463 3817 5472 7690 8925
0370 1473 3902 5701 7733 8927
0458 1483 4038 5745 7779 8990
0550 1551 4298 5755 7818 9202
0560 1579 4350 6117 7834 9271
0729 1872 4424 6210 7918 9374
0901 2234 4458 6315 7956 9395
0946 2579 4500 6325 8004 9399
0959 2657 4694 6684 8007 9696
0960 2802 4873 6789 8253 9703
1007 2857 4942 6971 8470 9799
1048 3034 5035 7149 8637 9843
1094 3263 5177 7374 8690 9878
1115 3588 5178 7418 8794
1121 3598 5256 7529 8822

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 836781
2nd Prize Rs.7000/- 82824
3rd Prize Rs.3500/-
14664 25797 36350 47451 58461
58875 69145 71394 82354 93409
4th Prize Rs.200/-
0142 1460 1945 3774 5267
6102 6767 7400 7909 8287
5th Prize Rs.100/-
2102 3384 4558 4899 5254
5491 7643 8601 9481 9624
6th Prize Rs.50/-
0096 1626 2758 4620 6411 8390
0127 1637 2817 4743 6807 8617
0242 1743 2839 4910 6843 8654
0271 1756 2974 5144 6909 8679
0474 1768 2982 5172 7060 8790
0813 1851 3017 5311 7173 8874
0873 1944 3044 5534 7268 8884
0913 2086 3060 5601 7269 9129
1003 2101 3321 5620 7450 9437
1075 2203 3329 5677 7844 9739
1136 2205 3376 5678 7868 9780
1161 2285 3451 6091 7976 9889
1236 2302 3563 6128 8217 9905
1425 2448 3623 6224 8262 9986
1443 2644 3863 6240 8293 9988
1495 2688 3938 6242 8317
1522 2694 4224 6289 8342

11-12Pg3exHMNWJQE.qxdo/p:11-12Pg3exHMNWJQE.qxd 1/1/02 6:39 AM Page 1





కృష్ణాతరంగ్ అంతర కాలేజీ యువజనోత్సవ వేడుకలు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## యువతలోని ప్రతిభాపాటవాలకు విద్యార్థి దశ నుంచే పునాది

## మంత్రి కొల్లు రవీంద్ర

**- కృష్ణాతరంగ్ అంతర కాలేజీ యువజనోత్సవాలు ప్రారంభించిన మంత్రి**

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** యువతలోని ప్రతిభాపాటవాలు వెలుగులో రావాలంటే అందుకు విద్యార్థి దశ నుంచే పునాది పడాలని ఏపీ ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.సాంస్కృతిక కళలు,క్రీడా నైపుణ్యతను పెంచడానికి తమ ప్రభుత్వం సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్థిరచిత్తంతో పనిచేస్తోందన్నారు. విజయవాడ కాకరపర్తి భావనారాయణ కాలేజీలో కృష్ణాతరంగ్ అంతర కాలేజీ యువజానోత్సవ వేడుకలు మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. యువతలో ఉన్న కళలను బయటకు తీయడం, ప్రోత్సహించడంలో యువజా నోత్సవాల పాత్ర చాలా కీలకం 2008లో కృష్ణా యూనివర్శిటీ ఏర్పాటు చేసుకోవడం, నా నియోజక వర్గంలో ఉండటం ఆనందంగా ఉంది కృష్ణా యూనివర్సిటీలో మెరుగైన సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. యువతలో ఉన్న కళలపై ఉన్న ఆశక్తిని ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలిగింది. రాష్ట్ర యువతకు మెరుగైన ఉద్యోగ ఉపాధి కల్పించాలని ప్రభుత్వం తాపత్రయ పడుతోంది. గత ఐదేళ్లు విద్యా వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. అందుకే ఇప్పుడు విద్యార్థులకు అన్ని రకాలుగా సహకరించి విద్యా పరంగా అండగా నిలవాలని నిర్ణయించాం. గతంలో క్రీడల మంత్రిగా పని చేశాను. యువత క్రీడలు, కళలపై ప్రత్యేక శ్రద్ధ చూపేలా ప్రోత్సహించాను. యువతలో ఉన్న స్కిల్ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. యువతలో స్కిల్ డెవలప్మెంట్ చేయాలని అనుకుంటు న్నామన్నారు ప్రతి విశ్వ విద్యాలయంలో క్రీడా.సాంస్కృతిక రంగాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందన్నారు. భారతీయ సంప్రదాయక కళల పరిరక్షణ బాధ్యత యువతపై ఉందన్నారు. ఆధునీక నాట్యాల కన్నా సంప్రదాయ నాట్యరీతులైన కూచిపూడి,భారత నాట్యం,ఆంధ్ర నాట్యం వంటి అపూర్వమన్నారు. సాంస్కృతిక ప్రక్రియలు ఉత్తేజాన్ని అందిస్తాయన్నారు.



## గోవా మద్యం డంప్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

**- దీని వెనుక ఎవరున్నారన్నది నిగ్గు తేల్చాలి**

**అనంతపురం, డిసెంబర్ 10, (ప్రభాతవార్త బ్యూరో)** రాప్తాడు రైల్వే గేట్ సమీపంలోని ఒక తోటలో భారీగా గోవా మద్యం డంపు దొరకడంపై ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామితో ఎమ్మెల్యే సునీత ఫోన్లో మాట్లాడారు. అసలు గోవా నుంచి మద్యం ఎలా వచ్చింది... ఇక్కడ ఎవరెవరు డంప్ చేశారు... దీని వెనుక ఉన్న సూత్రధారులు, పాత్ర దారులు ఎవరన్నది ఆరా తీశారా అని ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నందున పూర్తి వివరాలు త్వరలో తెలుస్తాయని ఎక్సైజ్ అధికారులు తెలియజేసారు. సాంకేతిక వ్యవస్థను ఉపయోగించి కచ్చితంగా దీని వెనక ఉన్న సూత్రధారులు, పాత్ర దారులు ఎవరన్నది మూలాలతో సహా నిగ్గు తేల్చాలన్నారు. ఎంతటి వారైనా సరే ఉపేక్షించవద్దని ఆమె స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా విచారణ చేసి వాస్తవాలు బయట పెట్టాలన్నారు. రాప్తాడు పోలీసులు కూడా ఇలాంటి వాటిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. రాప్తాడు పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# తిరుమల సమాచారం

## 17నుండి సుప్రభాతసేవ రద్దు

**- ధనుర్మాసంలో గోదాతిరుప్పావై ప్రవచనాలు**

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత విశిష్టమైన ధనుర్మాసం ఈనెల 16వతేదీ నుండి ప్రారంభం కానుంది. ఆ రోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాసఘడియలు మొదలు కానున్న నేపధ్యంలో ఈనెల 17వతేదీ మంగళవారం నుండి వేకువజామున తిరుమల వేంకటేశ్వరునికి నిర్వహించే సుప్రభాతసేవ రద్దుచేశారు. ఆ సేవ స్థానంలో గోదాదేవి తిరుప్పావై ప్రవచనాలు నివేదిస్తారు. తిరుప్పావైతోనే నెలరోజులు



తిరుమల ఆలయంలో ఆలయ అర్చకులు,పండితులు స్వామివారిని మేల్కొలుపుతారు. 2025 జనవరి 14వతేదీ మంగళవారంతో ధనుర్మాసఘడియలు ముగుస్తాయి. ధనుర్మాసం పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యకైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వపత్రాలతో సహస్రనామార్చన చేస్తారు. శ్రీవిల్లిపుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ,బెల్లందోశ,సుండలు,సీరా,పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారు. ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం ఉంది. దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంటముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. 12మంది ఆళ్వార్లులలో ఆండాళ్(గోదాదేవి)ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒకభాగం, ఈ తిరుప్పావై పఠనం ఆలయంలో నెలరోజులు పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

## 15న వెంకన్న ఆలయంలో కార్తీకదీపం

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవ ాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 15వతేదీ ఆదివారం సాయంత్రం కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు



ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహ స్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆలయంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది.

## 15న దత్తజయంతి మహోత్సవం

**- మొగలిచెర్ల మందిరంలో విశేషపూజలు**

**తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** మార్గశిరమాసం పౌర్ణమిఘడియల్లో ఆదివారం 15వతేదీ దత్తజయంతి మహోత్సవం నిర్వహిస్తున్నారు. నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లగ్రామంలో కొలువైన అవధూత దిగంబర దత్తాత్రేయమందిరంలో ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఉదయం 5గంటల నుండి రాత్రి పల్లకీసేవ వరకు జరగనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్‌తెలిపారు. ఆదివారం ఉదయం 5గంటల నుండి మందిరంలో బృందావన అభిషేకం, 11రకాల భోగ హారతులతో విశేష ప్రభాతసేవ జరుగుతుంది. ఉదయం 9.30గంటల నుండి దత్తహోమం, రాత్రి 7గంటలకు పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఆరోజు మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు విశేష పూజలకు 9908973699,9948742865నంబర్లకు సంప్రదించ వచ్చన్నారు.

## జనవరి 10నుండి వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ వైష్ణవాలయాలలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా ప్రసిద్ధి. కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మోక్షమార్గం వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుక ోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజులుపాటు వైకుంఠద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేయనుంది. జనవరిలో వైకుంఠద్వారం తెరచి ఉంచే 10వతేదీ నుండి జనవరి 19వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. రాజ్యాంగ పరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీ చేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేయనున్నారు. పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన జనవరి 10వతేదీ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం జరుగుతంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామి వారు విశేష అలంకరణలో స్వర్ణరధాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

## పులి సాగర్‌పై పోలీసుల దౌర్జన్యం

**జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ మానవ హక్కుల సంఘాలకు వైఎస్సార్సీ ఫిర్యాదు**

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమహేంద్రవరంలో దళిత యువకుడు పులి సాగర్‌పై పోలీసులు అమానవీయంగా వ్యవహరించిన ఘటనలో బాధ్యులైన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత యువకుడితో కలిసి వైయస్సార్‌సీపీ ప్రతినిధి బృందం, ఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, జాతీయ మానవ హక్కుల సంఘం ఛైర్‌పర్సన్ విజయభారతి సాయానీని కలిసి వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. వైయస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు, పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీలు మార్గాని భరత్, గోరంట్ల మాధవ్‌తో కలిసి, జాతీయ ఎస్సీ కమిషన్, ఎన్‌హెచ్‌ఆర్‌సీని కలిసిన పులి సాగర్, తనపై జరిగిన దౌర్జన్యాన్ని వివరించారు. నగరంలోని ఒక కాలనీలోని స్థానిక సమస్యపై సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే, ప్రకాశ్‌నగర్ పోలీసులు తనను స్టేషన్‌కు పిలిపించి, అర్ధనగ్నంగా సెల్‌లో నిలబెట్టారని, పైగా అక్కడ మహిళా కానిస్టేబుళ్లను కాపలాగా పెట్టారని పులి సాగర్ తెలిపారు. తన విద్యార్హతలు, కులంతో పాటు ఇతర వివరాలతో స్టేట్‌మెంట్ తీసుకున్న తర్వాత, సీఐ ఎస్కె బాజీ తీవ్ర దుర్భాష లాడారని, కులం పేరుతో దూషించారని.. చివరకు హతమారుస్తామని కూడా బెదిరించారని చెప్పారు. పార్టీ ఓటమితో సైకోగా మారి, సోషల్ మీడియాలో పోస్ట్ చేశానంటూ, పోలీసులు ఒక కాగితంపై రాసి, తనతో బలవంతంగా సంతకం చేయించుకున్నారని పులి సాగర్ వెల్లడించారు. కాగా, ఫిర్యాదుల అనంతరం ఎంపీలు గొల్ల బాబూరావు, గురుమూర్తి, మాజీ ఎంపి మార్గాని భరత్ మాట్లాడుతూ, విద్యావంతుడైన దళిత యువకుడు పులి సాగర్ పట్ల రాజమహేంద్రవరం, ప్రకాశ్‌నగర్ స్టేషన్ పోలీసులు దారుణంగా వ్యవహరించారని గుర్తు చేశారు. అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేను సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రజా సమస్యపై ప్రశ్నించడాన్ని నేరంగా పరిగణించారని, కేసు నమోదు సందర్భంలో చట్ట పరంగా అనుసరించాల్సిన నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారని వారు తెలిపారు.

## కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

**కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కార్మికుల భద్రతకు,సంక్షేమానికి,ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర కార్మిక,ఫ్యాక్టరీలు,బాయిలర్స్ ,ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.మంగళవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్మాగారాల్లో ప్రమాదాల నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా వసుధా మిత్రి కమిటిని ఏర్పాటుచేశారన్నారు.ఈ కమిటి రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలను పరిశీలించి,ప్రభుత్వానికి త్వరలోనే నివేదిక అందజేసే అవకాశముందని,అది అందినవెంటనే తగు చర్యలు చేపడతామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్ధేశంతో కార్మికశాఖపై ఎప్పటిప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ముందుకెళ్ళడం జరుగుతోందన్నారు.రాష్ట్రంలో 96డిస్పెన్సరీలు,4ప్రాంతీయ ఆస్పత్రులు,4డయాగ్నస్టిక్ సెంటర్లు ఉన్నాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే యలమంచిలి,గుణదలలో ఈఎస్ఐ ఆస్పత్రులను ప్రారంభించామన్నారు. అదేవిధంగా రాజధాని అమరావతిలో 150 మరియు 500పడకల ఆస్పత్రికి కర్నూలు,నెల్లూరు తదితర ప్రాంతాల్లో ఈఎస్ఐ ఆస్పత్రుల ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందన్నారు.త్వరలోనే ఇవి అన్నీ కార్యరూపం దాల్చేలా చర్యలు చేపడతామన్నారు.గత ప్రభుత్వ హాయాంలో సేఫ్టీ ఆడిటింగ్ ఏజెన్సీలు కలెక్షన్ ఏజెన్సీలుగా మారిపోయాయన్నారు.

## అన్నదాతకు అండగా వైఎస్సార్సీ పోస్టర్ల ఆవిష్కరణ

**అనంతపురం, డిసెంబర్ 10, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 13వ తేదీన జిల్లా కేంద్రంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించనున్నారు."అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి" అనే నినాదంతో ర్యాలీకి సంబంధించి పోస్టర్లను మంగళవారం అనంతపురంలో వైసిపి నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల నియోజకవర్గాల వైసిపి సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం , డిప్యూటీ మేయర్ లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, వైసీపీ నేతలు చాకలి రంగన్న, బీసీ రమేష్, మదన్ మోహన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శ్రీదేవి, కృష్ణవేణి ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనెల 13న జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ



నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించనున్నారు.. ఈ కార్యక్రమం విజయవంతం కోసం వైసీపీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు.. వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు , ప్రజాప్రతి నిధులు, రైతులు, పెద్ద ఎత్తున తరలి రావాలని నేతలు పిలుపునిచ్చారు.

## ఎస్సీ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందిస్తాం

**సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి**

**విజయవాడ, డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్దరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.. విజయవాడ నాలుగవ డివిజన్ వరలక్ష్మీ నగర్ లో రూ. 80 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ను మంగళ వారం మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ప్రారంభించిన కమ్యూనిటీ హాల్స్ ను జనరల్ నిధులతో పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.. త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామన్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు.. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామాన్నారు.. ఆటోనగర్ లో విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్ లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించా మాన్నారు.. ఈ ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నా మన్నారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామాన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన హాస్టల్ బకాయిలను కూడా చెల్లించకుండా విద్యార్థులను పట్టించుకోలేదన్నారు.ఏ విద్యార్థిని ఇబ్బంది పెట్టకుండా డిసెంబర్ నెలలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు.. నాణ్యతతో కూడిన యూనిఫామ్స్, బ్యాగులను పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందిస్తామన్నారు.

## సిపిఐ రెడ్ షర్ట్ వలంటీర్స్ జన సేవాదళ్ శిక్షణ శిబిరం ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న రెడ్ షర్ట్ వాలంటీర్స్ జన సేవాదళ్ శిక్షణా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు ఎన్టీఆర్ జిల్లా నందిగామ సాంస్కృతిక సమావేశ ప్రాంగణంలో శిక్షణ శిబిర ప్రారంభ సూచక గా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పతాకాన్ని ఆవిష్కరించారు.అయ్యదేవర కాళేశ్వరరావు ట్రస్టు మైదాన ప్రాంగణానికి భారీ ర్యాలీగా చేరుకున్నారు జన సేవాదళ్ శిక్షణ శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రతాకావిష్కరణ తో ప్రారంభించారు ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యమాల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతోత్సవాల సందర్భంగా నిర్వహించ తలపెట్టిన జన సేవదళ్ కార్యక్రమం గురించి వివరించారు ఈనెల 20 వ తారీఖున సిపిఐ పార్టీ 100వ జయం తోత్సవాల నిర్వహణలో భాగంగా ప్రజా పోరాటాలను ముమ్మరం చేస్తూ కార్మిక కర్షక సమస్యలను ఎదుర్కొంటూ డిసెంబర్ 26 వ తేదీ నాటికి 99 సంవత్సరాలు నుండి 100 వ సంవత్సరంలో అడు గెడుతున్న సందర్భంలో జరుగు తున్న ఉత్సవాలనుగా ఘనంగా నిర్వహించుకోవాలన్నారు బ్రిటిష్ వారి నుండి దేశ రక్షణకు ఎన్నో పోరాటాలు చేసామన్నారు.

## లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులకు యువకుడు బలి

**ఫోటోలు మార్ఫింగ్, అవమానంతో ఆత్మహత్య**

**విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ఒక్క క్లిక్ తో లోను మీ సొంతం అంటూ ప్రచారం చేస్తున్న లోను యాప్ వలన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆధార్ కార్డు ఉంటే చాలు, సిబిల్ కూడా అక్కర్లేదు అని చెప్తూ కష్టాల్లో ఉన్నవారిని ఆకర్షించి వారి జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. ఫోన్ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే మోసగాళ్ల చేతికి చిక్కినట్లే కాంటాక్ట్ నంబర్లు తోపాటు ఫోటోలు డేటా కూడా వారు సేకరిస్తారు. పొరపాటున లోను తిరిగి చెల్లించకపోతే ఈ డేటాతో వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ కోవలోనే పెళ్లయి నెలకే తన జీవితాన్ని ఓ యువకుడు నాశనం చేసుకున్నాడు. వివరాల్లోకెళ్తే మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నరేంద్ర (21) కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. అతనికి వివాహం జరిగి 40 రోజులు గడిచింది. లోన్ యాప్ ద్వారా ఆయన కొంత లోన్ తీసుకున్నట్లు సమాచార. అయితే అందులో 2000 రూపాయలు చెల్లించలేదని కంపెనీ వారు ఫోన్ కాల్ చేసి వేధించే వారిని తెలుస్తుంది. అతను తోపాటు ఆయన భార్య ఉన్న ఫోటోలు మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు పంపించడంతో వారు నరేంద్రకు సమాచారం అందించారు.

అది భరించలేని నరేంద్ర ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు మహారాణిపేట పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుంచి జయంతికి రాజంపేటలో స్టాపింగ్!

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 10,ప్రభాతవార్త** రాయలసీమలోని ఉమ్మడి కడప జిల్లా రాజంపేట ప్రాంత వాసులకు ఉపశమనం కలిగించే వార్త..! ప్రజల,ప్రయాణికుల సౌకర్యార్థం తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు పూణే-కన్యాకుమారి-పూణేల మధ్య తిరిగే జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌కు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని రాజంపేట రైల్వేస్టేషన్‌లో ఈ నెల బుధవారం నుంచి ఒక నిమిషం పాటు నిలిపేందుకు రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కన్యాకుమారి నుంచి పూణే వెళ్లే నెంబర్ 16382జయంతి జనతా డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు రాజంపేటలో ప్రతిరోజు తెల్లవారుజామున 5-44/45గంటలకు బయలుదేరు తుంది. అలాగే పూణే నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 16381జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ అదేరోజు నుంచి మధ్యాహ్నం 1-34/35 గంటలకు బయలుదేరుతుందన్నారు. ఇదిలావుండగా ఈ విషయమై స్థానిక పార్లమెంటు సభ్యుడు పివి మిథున్‌రెడ్డి రైల్వే జనరల్ మేనేజర్‌కు విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే.

## తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

**- పార్లమెంట్‌లో తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి**



**తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే హిందూ పుణ్యక్షేత్రంగా, యాత్రాస్థలంగా ఖ్యాతిచెందిన తిరుపతినగర ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఇక్కడకు వస్తున్న యాత్రికుల సంఖ్యతో తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వేడివిజన్ ఏర్పాటుచేయాలని తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో మంగళవారం ప్రశ్నోత్తరాలు సమయంలో ఆయన తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వేడివిజన్ ఏర్పాటుపై విజ్ఞప్తి చేశారు. తిరుపతి,తిరుమల విశిష్టతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సహాయసహకారాలు అందించాలని కోరారు. పారిశ్రామికంగా తిరుపతిజిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో రైల్వే డివిజన్ ఏర్పాటుతో తిరుపతి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మునిసిపల్ పాలన మరియు పట్టణాభివృద్ధి (A1) శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
No.APSHCL/2024/Vol-1/2024-25/DB-AEE/ తేది: 05.12.2024
పని పేరు: నెల్లిమర్ల (అర్బన్) యొక్క జరాజపుపేట లేఅవుట్ కాలనీకు అంచనా విలువ: రూ.2,50,000/-తో నీటి సౌకర్యం ఏర్పాటు. స్వీకరణకు చివరి తేది: 23.12.2024 మ.3.00 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH), విజయనగరం
DIPR.No.14820/CL/Advt/1/1/2022-23, తేది: 10.12.2024

11-12Pg6exHMNWJQE.qxd:11-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1



# లింగ ఆధారిత హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

## - మహిళా కమిషన్ కార్యదర్శి విద్యాపురపు వసంత బాల




సదస్సులో ప్రసంగిస్తున్న మహిళా కమిషన్ కార్యదర్శి విద్యాపురపు వసంత బాల

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఇంట్లోను మహిళలు లింగ ఆధారిత హింసను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి. వసంత బాల తెలిపారు. విజయవాడ మారిస్ స్టెల్లా కాలేజ్ ఆడిటోరియం హాల్‌లో లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కేంద్ర మహిళా.శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా జాతీయ మహిళా కమిషన్ న్యూఢిల్లీ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ మధ్యాహ్నం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి. వసంత బాల మాట్లాడుతూ పలు రకాలైన హింసలు మహిళ ఎదుర్కొంటున్నారని అందులో గృహ హింస, లైంగిక హింస, పని ప్రదేశంలో లైంగిక హింస, వరకట్న హింస, కించపర్చే హింస, మహిళల పట్ల క్రూరత్వం, మాన భంగాలు, వరకట్న మరణాలు, మహిళల అక్రమ రవాణా తదితరమైన ఉన్నాయని వాటిని అరికట్టాలన్నారు. దీనిలో భాగంగా సోషల్ మీడియాలో మహిళలను పలు విధాలుగా హింసించటం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో హింసను మహిళలు ఏవిధంగా ఎదుర్కోవాలో తెలిపే విధంగా మరియు చట్టాలు, శిక్షలపై ఈ సదస్సులో అవగాహన కల్పించామన్నారు. లైంగిక హింసకు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదని చట్టాలపై అవగాహన కల్పించటం జరిగిందన్నారు. హింస ఎదుర్కొనే వారికి మహిళా కమిషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. మహిళా కమిషన్ మెంబర్ బూసి వినిత మాట్లాడుతూ హింసలు, బాల్య వివాహాలు అరికట్టడానికి మహిళలు, విద్యార్థినులు చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని సమస్యలను కొనితెచ్చుకోకూడదని విద్యార్థినులకు సూచించారు.. మహిళా కమిషన్ మెంబర్ రుకియా భేగం మాట్లాడుతూ మహిళలు ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అవసరమైతే సైబర్ విభాగం ఇస్తున్న అత్యవసనెంబర్ 1930 ను ఉపయోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేధించిందని, వాటిని ఎవ్వరూ ప్రోత్స హించరాదన్నారు. అదేవిధంగా ఆపదలో ఉన్న మహిళలకు 112 ను ఉపయోగించు కోవాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, వైద్య సదుపాయం, కౌన్సిలింగ్‌లు జరుగుతున్నాయన్నారు.

# గంగమ్మకు శివయ్య 'సారె' సమర్పణ

## శ్రీకాళహస్తిలో పండగ వాతావరణ



సారె తీసుకెళుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున గంగమ్మకు సారెను శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణల మధ్య సమర్పించారు. శాసనసభ్యుడు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు,ఆలయ ఇఓ టి.బాపిరారు ముఖ్యఅతిధులుగా విచ్చేయగా కన్నుల పండువగా మారింది. ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో సారె కన్నుల పండువగా మారింది. గతం కన్నా భిన్నంగా కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఈ ఏడాది శాసనసభ్యుడు బబొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. అంతేకాక గత మూడు నెలలుగా దేవస్థానం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రత్యేకత ఉండాలని నాయకుల ఆదేశాలతో నిర్వాహకులు డ్రమ్ములను ఏర్పాటు చేసారు.డప్పుల మోతతో పట్టణం దద్దరిల్లింది. సుమారు వంద మందికి పైగా తట్టలను నెత్తి పెట్టుకొని బయలుదేరారు. ఏడు గంగమ్మల జాతర పురస్కరించుకొని గంగమ్మకు ఆలయం తరపున సారెను మంగళవారం రాత్రి అత్యంత వేడుకగా తీసుకెళ్ళి సమర్పించారు. ఆలయంలోని అలంకార మండపంలో గంగమ్మలకు సారె, పూజా ద్రవ్యాలను సిద్ధం చేసి వేదపండితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ సారె పళ్ళాలను నేతలు, అధికారులు తలపై వుంచుకొని అంగరంగ వైభవంగా ఊరేగింపుగా ఆలయం నుండి పట్టణ పురవీధుల మీదుగా గంగమ్మ ఆలయానికి తీసుకొచ్చారు. గంగమ్మ ఆలయ పూజారులకు సారెను అందించారు. వేదపండితులు, ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య గంగమ్మకు శివయ్య సారెను సమర్పించి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ టి.బాపిరెడ్డిఆలయాధికారులు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, సుదర్శనం నాయుడు సూపరింటెండెంట్ నాగభూషణం, విజయసారధి, ఎంఎల్‌ఏతో పాటు బిజెపి నాయకుడు, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్, తెలుగుదేశం నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు,మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు,కాసరం రమేష్, మాజీ కౌన్సిలర్ సుప్రజ, బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐ గోపి సారధ్యంలో చక్కటి బందోబస్తు ఏర్పాటు చేసారు. కాగా పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.

# సర్వశక్తి లింగ పూజలతో పవన్ విజయం

## మర్మయోగి మన సిద్ద గురు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 10 ప్రభాతవార్త** దేశంలోని సర్వశక్తి లింగాలకు పూజలు చేసిన దరిమిలా డెప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో విజయం సాధించారని చెన్నైకు చెందిన విజయనగర సామ్రాజ్యం రాజా వంశీకుడు మర్మయోగి మన సిద్దు గురు మంగళవారం తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని కన్నప్ప కొండను ఆనుకొని ఉన్న 'ఓం కార ఆశ్రమంలో వెలసిన నిత్యానంద స్వామి 18 వ ఆరాధన కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వశక్తి లింగంను ఆరాధించటంతో సినీనటుడు పవన్ కళ్యాణ్‌కు రాజయోగం లభించిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వానికి ప్రతిపక్షం ఇబ్బంది ఉందని జోస్యం చెప్పారు.ఈ సందర్భంగా మఠంలో ప్రత్యేక హోమాలు, అన్నదానం,పూజలు జరిపారు. బ్రహ్మర్షి నాగసేన సారధ్యంలో నిత్యానంద స్వామి సమాధికి పూజలు జరిపారు.ఈ సందర్భంగా హాజరైనమర్మయోగి మన్ సిద్ద గురు మాట్లాడుతూ సినీ నటుడు పవన్ కళ్యాణ్ సర్వశక్తి లింగానికి పూజలు చేశారని గుర్తు చేసారు.ఆ సమయంలో తాను ఆయనకు ఆశీర్వదించినట్లు వివరించారు.ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తుందని అయితే డెప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను ఇబ్బంది పెట్టడానికి ప్రతి పక్షాలు సిద్దమయ్యాయన్నారు. అనేక రకాలుగా ఇబ్బంది పెట్టడానికి ప్రతిపక్ష నేత పన్నాగాలు పన్నుతున్నారని వాటిని ఎదుర్కొని నిలవటానికి ఆయనకు దైవ బలం బలంగా ఉందన్నారు.నాడు ఆయనకు ఆశీర్వదించినపుడు ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన పేర సర్వశక్తి లింగంతో పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ అక్కడ పూజలు నిర్వహిస్తున్నట్లు మర్మయోగి సిద్దు వివరించారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఏ పోలీస్‌నూ వదిలిపెట్టం

## - వైఎస్సార్సీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహార్‌రెడ్డి స్పష్టీకరణ



**విజయవాడ, డిసెంబరు 10, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అడుగ డుగునా యథేచ్ఛగా చట్టాల ఉల్లంఘన జరుగుతుందని వైయస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహార్‌రెడ్డి ఆరోపించారు. ఐజీ స్థాయి మొదలు కానిస్టేబుల్ వరకు అదే దారిలో సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై ద్వేషంతో రగులుతున్నానన్నారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఎం.మనోహార్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోషల్ మీడియా యాక్టివిస్టుల అరెస్టులపై అడ్డదారుల కూటమి నాయకులు చెప్పినట్టు నడుస్తున్నార బెదిరించి కన్ఫెషన్ స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పోలీసులు యథేచ్ఛగా చట్ట ఉల్లంఘన చేస్తున్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, ప్రైవేటు కేసులతో న్యాయస్థానంలో నిలబెడతామని వైయస్సార్‌సీపీ లీగల్‌సెల్ విభాగం అ ధ్యక్షుడు ఎం.మనోహార్‌రెడ్డి వెల్లడించారు. మాన్యువల్ పరిధి పోలీసులు దాటుతున్నారన్నారు.రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ మాన్యువల్ ప్రకారం నడుచుకోకుండా కూటమి నాయకుల ఒత్తిళ్లకు లోబడి పని చేస్తోంది. ఐజీ స్థాయి అధికారి మొదలు కిందిస్థాయి కానిస్టేబుల్ వరకు దాదాపు అందరూ అలాగే పని చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో సివిల్ డ్రెస్‌లో, నెంబర్ ప్లేట్ లేని కారులో వెళ్లిన పోలీసులు, ఒక దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి (సోషల్ మీడియా యాక్టివిస్ట్)ని దౌర్జన్యంగా ఎత్తుకెళ్లారు. దీనిపై వైయస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసినా పట్టించుకోలేదు. చివరికి కారును వెంబడిస్తే అతడిని రాపూరు పోలీస్ స్టేషన్‌కి తీసుకొచ్చారు.బెయిలబుల్ కేసుల్లో 41-ఏ నోటీస్ ఇవ్వాలని, అరెస్ట్ చేయడానికి వెళ్లినప్పుడు పోలీసుల ఐడెంటిటీ ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా, ఇవేవీ మన రాష్ట్ర పోలీసులకు పట్టడం లేదు. సివిల్ డ్రెస్‌లు ధరించి నెంబర్ ప్లేట్లు లేని కార్లు, బైకులపై వచ్చి దౌర్జన్యంగా తీసుకెళ్లిపోతున్నారు..దీంతో వచ్చిన వారు పోలీసులో లేక గూండాలో కూడా అర్థం కాని దుస్థితి ఉందన్నారు. వైయస్సార్‌సీపీలో ఉంటే మరిన్ని కేసులు పెడతామని బెదిరించే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు?. చంద్రబాబు మొదలుకొని మంత్రి లోకేశ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు వంటి వారు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై వివిధ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసి 15 రోజులు గడిచినా, పోలీసులు కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. పోలీసులు బీఎన్‌యస్ యాక్ట్ ప్రకారం నడుచుకోవడం లేదు.అరెస్ట్ చేసినప్పుడు ఎఫ్ఐఆర్ కాపీలు ఇవ్వడం, బంధువులకు తెలియపర్చడం, కోర్టులో ప్రవేశపెట్టే ముందు రిమాండ్ రిపోర్టు వంటివి ఏవీ ఇవ్వడం లేదు. ఒక్కసారి అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపిన తర్వాత వేర్వేరు తేదీలతో అనేక స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నారు.జైళ్ల నుంచి పీటీ వారెంట్లతో అర్ధరాత్రి అడ్వకేట్లు లేని సమయంలో బంధువులకు సమాచారం కూడా ఇవ్వకుండా మేజిస్ట్రేట్ ఇంటి దగ్గర హాజరు పరుస్తున్నారు. అక్కడ్నుంచి ఎక్కడికి తీసుకెళ్తున్నారో కూడా చెప్పడం లేదు.ఇటీవల ఒక సోషల్ మీడియా యాక్టివిస్ట్ తన స్టేటస్‌లో పార్టీకి చెందిన వీడియో పెట్టుకుంటే ఆ వ్యక్తిని తీసుకెళ్లి విపరీతంగా లాఠీలతో చావబాదారు.

# రాష్ట్రంలో ధాన్యం కొనేవారు లేక రైతుల పరిస్థితి దైన్యం

## దళారీల గుప్పిట్లో విలవిల లాడుతున్న రైతులు

## - మాజీమంత్రి అంబటి రాంబాబు



అన్నదాతకు అండగా రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంబటి

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతి నిధి:** రాష్ట్రంలో ధాన్యం కొనే వారు లేక రైతుల పరిస్థితి దైన్యంగా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. దళారీల గుప్పిట్లో విలవిల లాడుతున్న రైతులు రాష్ట్రంలో గిట్టుబాటు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిప్ధి పేరుతో రూపొందించిన పోస్టర్ ను తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలు ఆవిష్కరించారు. మాజీమంత్రులు అంబటి రాంబాబు, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ లు లేళ్ళ అప్పిరెడ్డి, రుహుల్లా, మంగళగిరి వైయస్ఆర్ సిపి సమన్వయకర్త వేమారెడ్డి, మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొర్ని కనకారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు నారాయణమూర్తి, నిమ్మకాయల రాజనారాయణ తదితరులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ. ఈ రాష్ట్రంలోని రైతులకు అండగా నిలిచేందుకు, ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, రైతులకు న్యాయం చేసేందుకు ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో రైతుల పరిస్థితి అతి దారుణంగా ఉంది. ఈరోజు మంగళగిరి నియోజకవర్గంలోని చిర్రావురు, గుండిమెడ గ్రామాల్లో రాశులుగా పోసిన ధాన్యంను చూసి, రైతులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆవేదన అర్థమయ్యింది. ఈ ఏడాది అకాల వర్షాలు, వాయుగుండాల వల్ల రైతుల పంట దిగుబడి ఇరవై నుంచి ముప్పై బస్తాలకే పరిమితం అయ్యింది. చివరికి ఆ ధాన్యంకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేని దుర్మార్గమైన పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మంత్రి మనోహార్ స్పందించడం లేదు పౌరసరఫరాలశాఖ మంత్రి మనోహార్ రైతుల వద్దకు వెళ్ళి ప్రతి గింజా కొంటానంటూ హామీ ఇచ్చారు. రైతులు ఫోన్ లో మెసేజ్ చేస్తే చాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నిజమని నమ్మిన రైతులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా, మెసేజ్ చేసినా పట్టించుకున్న వారే లేరు. తక్కువ రేటుకే రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు.

# దీపం పథకంతో ప్రతి ఇంటా కాంతుల పంట

## - 42 రోజుల్లో 80.37లక్షల సిలిండర్లు బుకింగ్ - రు.463.81కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ: మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ, డిసెంబర్ 10, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో దీపం పథకం వల్ల ప్రతి ఇంటా కాంతుల పంట వెల్లివిరుస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ వెల్లడించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్‌సిలెండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. నవంబర్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీపం 2 పథకానికి శ్రీకారం చుట్టిన 42 రోజుల్లోనే 59.84లక్షల మంది 80.37 లక్షల సిలెండర్లు బుక్‌చేయగా, 58.30 లక్షల మందికి 62.30 లక్షల సిలెండర్లు డెలివరి చేశామన్నారు. ఇందుకు రు.463.81కోట్లను ఆయా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. దీపం-2 పథకంతో ప్రతి పేదవాటి ఇంట దీపపు కాంతులు విరాజిల్లుతునా న్నయన్నారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దీపం-2 పథకం రాష్ట్రంలో వున్న ఒక కోటి 55 లక్షల మంది గ్యాస్‌కార్డుదారులకు అర్హత వుండేలా పథకాన్ని రూపొందించామన్నారు. దీపం2 పథకానికి రు.2,684 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మొదటి విడతకు అయ్యే ఖర్చు రు.894 కోట్లు మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందించామన్నారు. దీపం2 పథకం కింద అర్హులైన కుటుంబాల వారు తమ మొదటి సిలెండర్ పొందడం కోసం అక్టోబర్ 29 నుండి 2025 మార్చి 31 వరకు బుక్‌చేసుకోవచ్చన్నారు. ఉచితంగా సిలిండర్ కావాలనుకున్న వారు ముందుగా సొమ్మును చెల్లిస్తే పట్టణ ప్రాంతాల్లోవారికి బుక్‌చేసిన 24 గంటల్లోపు, గ్రామీణ ప్రాంతాలవారికి 48 గంటల్లో గ్యాస్ డెలివరి చేస్తారని, డెలివరీ అయిన 48 గంటల్లో ఖాతాదారుల ఖాతాల్లో జమచేస్తామన్నారు.

# సేల్‌డీడ్‌ల ఏకపక్ష రద్దు సరికాదు: హైకోర్టు

**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్షంగా విక్రయ దస్తావేజు లను రద్దు చేయడం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. సంబంధిత వ్యక్తులకు నోటీసులిచ్చి వారు వాదనలు చెప్పుకొనేందుకు అవకాశం ఇవ్వడం తప్పనిసరని తేల్చిచెప్పింది ఏకపక్షంగా సేల్‌డీడ్‌ను రద్దు చేస్తే ఆస్తి హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. రిజిస్ట్రేషన్ నిబంధనల్లో పేర్కొనకపోయినా రూల్స్ లో ఉన్నట్లుగా భావించి నోటిసివ్వాలని పేర్కొంది. సుప్రీంకోర్టు సైతం ఈ విషయంలో స్పష్టత ఇచ్చిందని గుర్తు చేసింది. పిటిషనర్ల సేల్‌డీడ్‌లను రద్దు చేస్తూ రెవెన్యూ అధికారులిచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది ఈ తీర్పు చట్టప్రకారం పిటిషనర్లకు నోటీసులిచ్చి తాజాగా తగిన చర్యలు చేపట్టేందుకు అధికారులకు అడ్డంకి కాదని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు ఇటీవల ఈ తీర్పు ఇచ్చారు. విశాఖ జిల్లా సబ్బవరం మండలం గాలి భీమవరానికి చెందిన జె.బంగారం అనే వ్యక్తి ఇరువాడ అసకపల్లి గ్రామాల్లోని తనభూమిని జి.నాగేశ్వరరావు ఎన్.రమణ షేక్ ఆసిఫ్ పాసాలకు 2013లో విక్రయించారు. సబ్బవరం రిజిస్ట్రార్ కార్యాలయంలో విక్రయ ప్రక్రియ పూర్తి చేసి దస్తావేజులు జారీ చేశారు.

# వోంమంత్రి వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట లభించింది. అనితపై 2018లో నమోదైన చెక్ బౌన్స్ కేసును హైకోర్టు కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది. తన వద్ద తీసుకున్న రూ.70 లక్షల అప్పు చెల్లించేందుకు అనిత ఇచ్చిన చెక్ చెల్లలేదని పిటిషన్ దారుడు వేగి శ్రీనివాసరావు కేసు పెట్టారు. దీనిపై విశాఖపట్నం కోర్టులో విచారణ జరగగా.. అనంతరం ఆ కేసు కాస్త ఏపీ హైకోర్టుకు చేరింది. అయితే తాజాగా హోంమంత్రి అనిత, ఫిర్యాదుదారుడు శ్రీనివాసరావు రాజీ కుదుర్చుకున్నారు. కేసు విచారణలో భాగంగా మంగళవారందృశ్య మాధ్యమం ద్వారా హోంమంత్రి, ఫిర్యాదు దారుడు ధర్మాసనం ఎదుట హాజరయ్యారు. ఈ మేరకు తాము రాజీ కుదుర్చుకున్న విషయాన్ని కోర్టుకు నివేదించారు. వివరాలు నమోదు చేసుకున్న హైకోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. కాగా, తనపై నమోదైన చెక్‌బౌన్స్ కేసు విషయంలో హైకోర్టును హోంమంత్రి వంగలపూడి అనిత ఆశ్రయించారు. ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరిందని, ఈ మేరకు తనపై విశాఖ 7వ స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులో నమోదైన కేసును కొట్టేయాలంటూ హైకోర్టును ఆమె కోరారు. దీనికి సంబంధించిన విచారణ ఈనెల 3న జరిగింది. అయితే ఇరుపక్షాలు ఏ విధంగా రాజీ కుదుర్చుకున్నారో చెప్పకపోవడాన్ని ఆక్షేపించింది హైకోర్టు. అలాగే పిటిషనర్ శ్రీనివాసరావుతో ధర్మాసనం నేరుగా మాట్లాడింది. ఎంత మొత్తానికి రాజీ కుదుర్చుకున్నారని ప్రశ్నించింది. అనితపై తప్పుడు కేసు పెట్టారంటూ కింది కోర్టులో వచ్చిన అభియోగాలపైనా ఆరా తీసింది తాను తప్పుడు కేసు పెట్టలేదని శ్రీనివాసరావు కోర్టుకు చెప్పారు. నగదు కోసం తిరగలేకే రాజీ చేసుకున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. హోంమంత్రి అనిత తరఫు న్యాయవాది సైతం ఇద్దరూ రాజీ కుదుర్చుకున్నట్లు హైకోర్టుకు తెలిపారు.

# అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమెదించిన 20 సివిల్ పనులకు ఆమోదముద్ర వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాజధాని పరిధిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ.11467 కోట్ల మేరవ్యయం అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. ప్రపంచ బ్యాంకు ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గెజిటెడ్ , నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాసం అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపొంది. న్యాయమూర్తులు, మంత్రులు సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఈ విధుల్ని వెచ్చించాలని నిర్ణయించింది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరుకొండ వద్ద రిజర్వాయర్ నిర్మాణం కోసం సీఆర్డీఏ రూ.1585 కోట్లు వెచ్చించనుంది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లతో 1200 అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం రూ.984 కోట్లు కేటాయించింది. రాజధాని పరిధిలో వరద నీటి కాలువలు డ్రెయిన్లు, నీటి సరఫరా నెట్‌వర్క్ సీవరేజీ , యుటిలిటీ డక్టులు, పాదచారుల బాట, సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటుకు నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

# రెరాలో ఒకే రోజు 85 పెండింగ్ దస్త్రాల పరిష్కారం



**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త గృహనిర్మాణ ప్రాజెక్టులు, లేఅవుట్ల రిజిస్ట్రేషన్ల సంబంధించి రాష్ట్ర స్థిరాస్తి వ్యాపార ప్రాధికార సంస్థ(ఏపీ రెరా) వద్ద పెండింగ్‌లో 85 దస్త్రాలను ఒక్కరోజులో పరిష్కరించినట్లు పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఆయన మీడియాకు తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో రేరా స్దిరాస్ది సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తుందన్నారు.ఈ నెల ఒక్క 9వ తేదినే కీలకమైన డాక్యుమెంట్లు పరిశీలించి పరిష్కరించామన్నారు,.ఇది మంచి పరిణామన్నారు.వెంటనే ఈ దిశలో ముందుకు వెళ్ళాలన్నారు.ఇక నుంచి వారానికి రెండు రోజులపాటు కమిటీ సమావేశమై పెండింగ్‌లో మిగతా 500 దస్త్రాలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. కొత్త ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ల కోసం వ్యాపార సంస్థలు రెరాకు చేసే దరఖాస్తుల్లో అసంపూర్తి సమాచారం ఇస్తుండటంపై అధికారులు నోటీసులిస్తున్నారు. అడిగిన సమాచారం తిరిగి రెరాకు సమర్పించడంలో జరుగుతున్న జాప్యం కారణంగా దస్త్రాలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. వ్యాపార సంస్థల తరపున ఎక్కువ మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు దరఖాస్తులు చేస్తున్నారు. అసంపూర్తి వివరాలపై రెరా నుంచి సర్వేయర్లకు వెళ్తున్న సమాచారం వ్యాపార సంస్థల నిర్వాహకులకు చేరడం లేదు. ఈ విషయంలో కొందరు సర్వేయర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మంత్రి నారాయణ దృష్టికి వచ్చింది. ఇక నుంచి ప్రాజెక్టు నిర్వాహకుల ఫోన్ నంబర్లు తీసుకొని నేరుగా మాట్లాడాలని అధికారులకు సూచించారు.

# విజయసాయిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు: పంచుమర్తి అనురాధ

**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ భూబకాసురులు రాష్ట్రంలో వేల ఎకరాలు కబ్జా చేశారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. ప్రభుత్వ భూముల నుంచి దేవాదాయ , అసైన్డ్ భూముల వరకు అన్నీ కొట్టేశారని ఆగ్రహావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి వచ్చిన వారిలో 68 వేల ఫిర్యాదులు భూకబ్జాలపైనే ఉన్నాయన్నారు. బెదిరింపులతో కాకినాడ పోర్టు భూములను రూ.12 కోట్లకే కొట్టేశారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో మంత్రులు , ఎమ్మెల్యేలు పాలన గాలికొదిలేసి భూముల కబ్జాపైనే దృష్టి పెట్టారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి వెయ్యి ఎకరాలు కబ్జా చేశారు. మదనపల్లె సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు తగలబెట్టారు. పల్నాడులో పిన్నెల్లి బ్రదర్స్ రూ.వెయ్యి కోట్ల విలువైన భూములను కొట్టేశారు. అనంతపురం జిల్లాలో కేతిరెడ్డి బ్రదర్స్ సోలార్ భూములను కూడా వదల్లేదు. మహిళామంత్రులు రోజా, ఉష శ్రీచరణ్ కూడా భూకబ్జాలు చేశారు. చంద్రబాబుపై విజయసాయిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు అన్నారు.

# పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్

## పోలీసుల అదుపులో మల్లిఖార్జునరావు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను చంపేస్తామంటూ ఓ ఆగంతకుడు ఆయన పేషీకి ఫోన్ కాల్స్ చేయడంతో పాటు సందేశాలు పంపించడం కలకం సృష్టించిన విషయం తెలిసిందే. బెదిరింపు కాల్స్,సందేశాల గురించి పేషీ లోని సిబ్బంది పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు వివరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. బెదిరింపు కాల్స్ చేసిన నూక మల్లిఖార్జునరావును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. నిందితుడు మద్యం మత్తులో బెదిరింపు కాల్స్ ఏసినట్లు పోలీసులు గుర్తించారు. రహస్య ప్రాంతంలో ఇతనిని విచారిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పేషీకి 9505505556 నెంబరు నుండి కాల్ వచ్చినట్లు గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన మల్లిఖార్జునరావు పేరుతో ఉందని పోలీసులు తేల్చారు.

# మంగళహారతులతో దుర్గమ్మ ప్రచార రథానికి స్వాగతం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 10, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నేతృత్వంలో శ్రీ దుర్గమ్మవారి ప్రచార రథం పలు గ్రామాలకు చేరుకోగా మంగళవారం ఆయా పల్లెలకు చెందిన భక్తులు విశేష ఆదరణ కనబరిచారు. శ్రీ అమ్మవారి రథానికి మంగళ హారతులు సమర్పించారు. శ్రీ అమ్మవారి రథం సాగుతుండగా భక్తులు రథం వెంబడి నడుస్తూ పలు ప్రదర్శనలు నిర్వహించారు. అరకు, సత్తివాడ, నెల్లిమర్ల, రామతీర్థం తదితర గ్రామాల్లో అమ్మవారి ప్రచారరథం భక్తులకు సమాచారం అందిస్తూ ముందుకు సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవాల్లో ఆయా గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116లను విరాళంగా మంగళవారం విజయవాడకు చెందిన పునుమల్లి శ్రావణి, ఓం ప్రకాష్‌లు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. దుర్గమ్మవారిని మంగళవారం జాతీయ జర్నలిస్టులు దర్శించుకున్నారు. జాతీయ



డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు బంగారుగాజులందిస్తున్న దాతలు

జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు రాస్‌బిహారీ, ప్రధాన కార్యదర్శి మనోజ్ తివారి, ఉపాధ్యక్షులు శివకుమార్,

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాధ్యక్షుడు ఎండి విఎస్ ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి లతో పాటు 18 రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు దుర్గమ్మ దర్శనానికి వచ్చారు. వారికి దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు.

11-12Pg5exN.qxd:11-12Pg5exN.qxd 1/1/02 6:20 AM Page 1



# అవే నిరసనలు..అవే వాగ్వాదాలు



## వాయిదాల పర్వంలో పార్లమెంటు ఉభయసభలు

## ఎంపిలను హెచ్చరించిన స్పీకర్ ఓంబిర్లా

## రాజ్యసభ ఛైర్మన్‌కు అవిశ్వాసం నోటీసు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** పార్లమెంటు ఉభయ సభలు నిరసనలు, నినాదాలమధ్య మరోసారి వాయిదాపడ్డాయి. మంగళవారం సభలు ప్రారంభం కాగానే బిజెపి, ఇండియా కూటమి సభ్యుల మధ్య మళ్లీ వాగ్వాదాలుప్రారంభం అయ్యాయి. జార్జిసోరోస్, సోనియా మధ్య ఉన్న లింకులు బహిర్గతం చేయాలంటూ అధికారపక్ష సభ్యులు నిరసనలతో హోరెత్తిస్తే ఇండియా కూటమి సభ్యులు మణిపూర్ హింస, సంభాల్ మసీదు సర్వే, రైతుల ఆందోళన వంటి వాటిపై చర్చ జరపాలంటూ పట్టుబట్టారు. ఒకదశలో స్పీకర్ ఓంబిర్లా తీవ్ర స్వరంతో సభ్యులను మందలించారు. ఎంపిలు సభను అగౌరవ పరుస్తున్నారని ప్రపంచంలోనే మనది అతిపెద్ద ప్రజాస్వామ్యవ్యవస్థ అని అన్నారు. మనం సభ హుందాతనాన్ని కాపాడుకోవాలని సభలో నెలకొంటున్న పరిణామాలు తనను ఎంతో బాధకలిగిస్తున్నాయని, ఈ తీరు ఎంతమాత్రం మంచిది కాదని ఆయన అన్నారు.

ప్రత్యేకించి సభకు విఘాతం కలిగించాలన్న లక్ష్యంతోనే సభ్యులు వ్యవహరించడం విచారకరమన్నారు. వారు అధికారపక్షం అయినా, విపక్షం అయినా సరే ప్రతి ఎంపి కూడా సభా మర్యాదను పాటించాలని తద్వారా ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్ల మెంటుపై సానుకూల సంకేతాలు ప్రజల్లోకి వెళతాయన్నారు. అంగీకరించడం, అంగీకరించకపోవడం అనేది ఆరోగ్యకర ప్రజాస్వామ్యంలో తరచూ నెలకొంటాయని బిర్లా అన్నారు. రెం డువైపులా కూడా తమతమ తారతమ్యాలను చర్చలతోనే పరిష్కరించుకోవాలని సూచించారు. విపక్ష ఎంపిలు వివిధ అంశాలపై చర్చలు జరపాల్సిందేనని పట్టుట్టారు. బిజెపికి చెందిన సోరోస్ సోనియా గాంధీ ఆరోపణలపై బిజెపి చర్చకు లేవనెత్తితే స్పీకర్ తిరస్కరించారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆయన కోరారు. స్వల్పసమయం వాయిదా తర్వాత మళ్లీ సమావేశం అయిన తర్వాత బిజెపి ఎంపి సంబిట్ పాత్రా విపక్షంపై ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి లోక్‌సభలో ఎలా వ్యవహరించాలో తెలియదని, పార్లమెంటులో ఎలా ప్రశ్నలు లేవనెత్తాలో కూడా తెలియదని అన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు కూడా అదే పంథాలో పట్టుబట్టారు. సమాజ్‌వాది పార్టీకి చెందిన ఎంపిలు కాంగ్రెస్ మిత్రపక్షాలు తృణమూల్ కూడా బిజెపిపై ఫిర్యాదులు చేసారు. ఇక రాజ్యసభలో అయితే ఛైర్మన్ జగదీప్‌ధన్‌కర్‌పై అవిశ్వాసం నోటీసు ఇచ్చారు. అధికార బిజెపి పక్షసభ్యులు ఇచ్చిన నోటీసులను అనుమతిస్తూ తామిచ్చిన కీలక అంశాల నోటీసులు తిరస్కరిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని చెపుతూ అవిశ్వాసం నోటీసు జారీచేయడంతో సభలో మరింతగా ఉద్రిక్తత లేచింది. దీనితో ఉభయసభలు మరుసటి రోజుకు వాయిదా పడ్డాయి.

# 15 నుంచి శ్రీలంక అధ్యక్షుని భారత్ పర్యటన



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర దిస్సనాయకే తన మొట్టమొదటి విదేశీ పర్యటనగా భారత్‌కు వస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తన మొట్టమొదటి విదేశీ పర్యటన భారత్ కావడం విశేషం. ఈ పర్యటన రెండుదేశాలమధ్య నెలకొన్న సంబంధాలను గుర్తుచేస్తుందని విదేశాంగశాఖ ట్వీట్‌చేసింది. శ్రీలంక కేబినెట్ ప్రతినిధి డా.నలిండ జయతిస్సా మాట్లాడుతూ తమ అధ్యక్షుడు పర్యటన డిసెంబరు 15 నుంచి 17వ తేదీవరకూ ఉంటుందని తెలిపారు. తన పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను కలిసి చర్చలుజరుపుతారని కేబినెట్‌ప్రతినిధి నలిండా జయతిస్స వెల్లడించారు. ఆయన తోపాటు విదేశాంగమంత్రి విజిత హేరాత్, డిప్యూటి ఆర్థికమంత్రి అనిల్‌జయంత ఫెర్నాడో, ఆరోగ్యమంత్రిగా ఉన్న జయతిస్స కూడా ఉంటారని తేలింది. భారత విదేశాంగమంత్రి జైశంకర్ ఇటీవల జరిపిన శ్రీలంక పర్యటనలో భారత్‌పర్యటనకు రావాలని ఆహ్వానించారు. శ్రీలంకలో కొత్తప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆదేశంలో పర్యటించిన మొట్టమొదటి విదేశాంగమంత్రి జైశంకర్‌కావడం గమనార్హం. 225 మందిసభ్యులున్న శ్రీలంక పార్లమెంట్‌లో పూర్తిస్థాయి మెజార్టీ ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేయడం భారత్‌తో సత్సంబంధాలనే కోరుకుంటున్నామని దిస్సనాయకే ప్రకటించడం వంటివి జరిగాయి. ఈనేపథ్యంలోనే దిస్సనాయకే తన మొట్టమొదటి పర్యటనగా భారత్‌ను ఎంచుకున్నట్లు స్పష్టం అవుతోంది.

# కర్ణాటక మాజీ సిఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత

**బెంగళూరు, డిసెంబరు 10:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి మహారాష్ట్ర మాజీ గవర్నర్ ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూసారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో ఆయన విదేశాంగమంత్రిగా కూడా పనిచేసారు. 1932లో జన్మించిన ఎస్ఎం కృష్ణ అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. బెంగళూరులోని ఆయన నివాసంలోనే మంగళవారం తెల్లవారుఝామున 2.45 గంటలకు కన్నుమూసారని కుటుంబసభ్యులు తెలిపారు. కొద్దికాలంగా ఆయన అస్వస్థతో ఉన్నారు. మాండ్య జిల్లాలో బుధవారం ఆయన అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం మూడురోజులపాటు సంతాపదినాలు ప్రకటించింది. మాండ్యజిల్లాలోని సోమనహళ్లిలో 1932 మే ఒకటవ తేదీ జన్మించారు. కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉన్న ఆయన తన రాజకీయ కెరీర్ చివరిలో బిజెపిలో చేరారు. ప్రజల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు అవిరళ కృషిచేసారని, ఎస్ఎం కృష్ణతో తనకు ఎంతో మంచి అనుబంధం ఉందని, ఆయన మరణం తనను ఎంతగానో బాధించిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ ఎస్ఎంకృష్ణ మరణవార్త వినిచలించి పోయానన్నారు. రాష్ట్ర, కేంద్ర మంత్రిగాను, ముఖ్యమంత్రిగాను నిరుపమాన సేవలందించారని, కర్ణాటకకు ఆయన చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. ఐటిబిటి సెక్టార్‌వృద్ధికి ఎస్ఎం కృష్ణ మూలకారకులని అన్నారు. కాంగ్రెస్‌లో చేరే సమయంతో తనకు మార్గనిర్దేశంచేసిన గురువు అని తన సంతాపసందేశంలో పేర్కొన్నారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి పాటుపడిన నాయకుడు ఎస్ఎం కృష్ణ అని నిరంతరం వారి శ్రేయస్సుకోసమే పాటుపడ్డారని అన్నారు. మా స్నేహం మాలో పోటీతత్వం పెంచేదని, మా రెండురాష్ట్రాలకు పెట్టుబడులు



ఎస్ఎం కృష్ణ (ఫైల్)

సాధించడంలో పోటీలు పడేవారమని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబానికి తనప్రగాఢ సానుభూతిని తెలిపారు. మైసూరు మహారాజ కళాశాలనుంచి డిగ్రీ పట్టా పొందిన ఆయన బెంగళూరు ప్రభుత్వ న్యాయకళాశాలలో లా చదివారు. ఆ తర్వాత అమెరికాకువెళ్లి సదరన్ మెథోడిస్ట్ యూనివర్సిటీలోను, జార్జివాషింగ్టన్ యూనివర్సిటీల్లో కూడా ఉన్నత విద్యను అభ్యసించారు. 1962లో మద్దూరు అసెంబ్లీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. ప్రముఖ కాంగ్రెస్‌నేత కెవి శంకర్‌గౌడను ఓడించి మరీ గెలిచారు. 1968లో పార్లమెంటుకు మాండ్య ఉప ఎన్నిక ద్వారా ఎన్నికయ్యారు. అయితే ఆయన రాజీనామాచేసి రాష్ట్రానికే పరిమితం అయ్యారు. 1972నుంచి రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన 1980లో మళ్లీ లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1971లోనే కాంగ్రెస్ జాతీయ కమిటీ సభ్యుడుగా ఉన్నారు. కొంతకాలం పాటు అంతకుముందు ప్రజా సోషలిస్టుపార్టీలో పనిచేసారు. 1999లో కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యారు.మహారాష్ట్ర గవర్నర్‌గా 2004 నుంచి 2008వరకూ పనిచేసారు. 2009లో విదేశాంగమంత్రిగా కూడా కొనసాగారు.

### ఓ వర్గంపై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి వివాదాస్పద వ్యాఖ్యలు

# విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్‌కుమార్‌యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. ఆయన ప్రసంగంపై అలహాబాద్ హైకోర్టును సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. విశ్వహిందూ పరిషత్ లీగల్ సెల్ ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ వర్గంపై చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. జ్యుడీషియల్ అకౌంటబిలిటీ అండ్ రిఫార్మ్స్ (సిజెఎఆర్) అనే సంస్థ సిజెఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నాకు లేఖ రాసింది. హైకోర్టు జడ్జిపై అంతర్గత విచారణ జరపాలని సంస్థ కన్వీనర్ ప్రశాంత్‌భూషణ్ డిమాండ్ చేశారు. ఆయన న్యాయనైతికత, రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఓ వర్గాన్ని కించపరిచే పదాలను సైతం ఉపయోగించారని లేఖలో ప్రస్తావించారు. వ్యాఖ్యలతో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి పదవికి, న్యాయవ్యవస్థకు చెడ్డపేరు వచ్చిం దన్నారు. ఉమ్మడి పౌరస్మృతిపై విహెచ్‌పి లీగల్ సెల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో జస్టిస్ శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు. మెజారిటీ ప్రజల ఆకాంక్షల మేరకు హిందుస్థాన్ నడుస్తుంది తప్పా.. నలుగురిని పెళ్లి చేసుకునే హక్కు ఉంది.. హలాలా చేస్తాం..



ట్రిపుల్ తలాఖ్ ఇస్తాం.. అందుకు మా పర్సనల్ లా అంగీకరిస్తుందని అనలేరని.. ఆ హక్కులు ఇక్కడ పని చేయవంటూ వ్యాఖ్యానించారు. ఆయన తన ప్రసంగంలో కఠ్‌ముల్లా (మూఢ ముస్లిం) అనే పదాన్ని సైతం వాడారు. యుసిసి అంటే అది విహెచ్, ఆర్‌ఎస్‌ఎస్‌లకు సంబంధించిన విషయం కాదని దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం దీని గురించి మాట్లాడిందన్నారు. కఠ్‌ముల్లాలు అనే మాట అనడం సరైంది కాకపోవచ్చని కానీ, అనేందుకు తాను సంకోచించనన్నారు. ఎందుకంటే వారు దేశానికి ప్రమాదకరమని వ్యతిరేకమన్న ఆయన వారితో జాగ్రత్తగా ఉండాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. న్యాయమూర్తిగా ఉన్న ఆయన.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేమిటని ప్రశిస్తున్నారు.

# గగన్‌యాన్ కోసం మరోసారి సముద్రయానం పరీక్షలు

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 10 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ ముందస్తు పరీక్షలు, పరిశోధనలు ముమ్మరం చేసింది. మరోసారి సముద్రంలో రికవరి పరిశోధనలు మొదలయ్యాయి. భారతీయ నావికాదళం, ఇస్రో సంయుక్తంగా వెల్‌డెక్ రికవరి ట్రయల్స్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు మంగళవారం ప్రకటించింది. ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పిఎస్ఎల్‌వి-సి59 విజయం తర్వాత మాట్లాడుతూ మానవ రహిత తొలి ప్రయోగాన్ని 2025 తొలి రోజుల్లో ప్రయోగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు అందుకు సంబంధించి ముందస్తు జాగ్రత్త రికవరీ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలుస్తోంది. విశాఖ పట్నం తీరంలో వెల్‌డెక్ షిప్‌ను ఉపయోగించి తూర్పు నౌకాదళ కమాండ్ ట్రయల్స్ నిర్వ హించారు. అంతరిక్షంలో ప్రవేశపెట్టిన క్రూమా డ్యూల్ సముద్రాన్ని తాకిన తర్వాత సాధ్యమైనంత తక్కువ సమయంలో సిబ్బంది క్రూమా డ్యూల్ నుంచి క్షేమంగా బయటకు రాగలిగే ప్రయోగమిది. ఒక ఓడలోని వెల్‌డెక్ నీటితో నింపి



గగన్‌యాన్ కోసం ఇస్రో సముద్రంలో చేసిన ముందస్తు ప్రయోగ దృశ్యాలు

తద్వారా పడవలు, ల్యాండింగ్ క్రాఫ్ట్‌లు ద్వారా అంతరిక్షం నుంచి పొరపాటున సముద్రంలో పడే వారిని రక్షించడానికి ఇటువంటి సౌకర్యాలను ముందుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. వెల్‌డెక్ లోపల సిబ్బందితోపాటు క్రూమాడ్యూల్‌ను సముద్రం నుంచి లాగి ఓడకు చేర్చడం ఈ పరిశోధన. రికవరీ కోసం ఆపరేషన్ల కార్యక్రమం ట్రయల్స్ సమయంలో ఇండియన్ నేవీ మరియు ఇస్రో ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ప్రకటించారు. ఈ క్రమంలో రికవరీ బాయ్ యొక్క పనితీరును గమనించారు. ఈ కార్యక్రమాల క్రమాన్ని గ్రౌండ్ పిక్చర్లను ధ్రువీకరించారు. ఇంతకుముందు కూడా ఇటువంటి పరిశోధనలు ఇస్రో చేపట్టిఉంది. అయితే ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక వ్యవ స్థలను మరింత మెరుగుపరుచుకొని గగన్‌యాన్ ముందస్తు పరిశోధనలు చేస్తున్నారు. ఇప్పటికే గగన్‌యాన్‌లో విహరించే ఔత్సాహిక యువకు లకు శిక్షణ ఇస్తూ ఈ కార్యక్రమానికి ఇస్రో అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోంది.

# దేశ వ్యాప్తంగా ఈ యేడాది 719 విమానాలకు బాంబు బెదరింపులు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఉత్తుత్తి బాంబు బెదిరింపులు ఇప్పుడు విమానాలకు కూడా సాధారణంగా మారాయి. దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల పోలీసులకు ఉత్తుత్తి బాంబు బెదిరింపు ఫోన్ కాల్స్ పెద్ద తలపోటుగా మారింది. ఈ ఉత్తుత్తి బాంబు బెదిరింపు ఫోన్ కాల్స్ గతంలోనూ వుండగా ఇప్పుడు ఎక్కువయ్యాయి. విమానాయన సంస్థలకు వస్తున్న బెదిరింపు కాల్స్ వల్ల అనేక విమానాశ్రయాలలో దేశీయ, అంతర్జాతీయ విమానాల ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడు తోంది. గడచిన ఐదేళ్ల కాలంలో 809 ఉత్తుత్తి బాంబు బెదిరింపు కాల్స్ రాగా ఇందులో ఈ ఒక్క ఏడాదే 719 బెదిరింపు కాల్స్ రావడం గమనార్హం. 2020లో నాలు గు కాల్స్ రాగా 2021లో రెండు కాల్స్, 2022లో 13 కాల్స్, 2023లో 71 కాల్స్ వచ్చాయి. విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ చేస్తున్న



నిందితులను పోలీసులు స్వల్ప వ్యవధిలోనే పట్టుకుంటుండడం గమనార్హం. తాము కావాలనే బెదిరింపు కాల్స్ చేసినట్లు నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. ఉత్తుత్తి బాంబు బెదిరింపు కాల్స్ కట్టడికి పౌర విమానయాన చట్టంలో మార్పులు తెచ్చేందుకు విమానయాన శాఖ కసరత్తులు చేయసాగింది. కొత్త చట్టాల ద్వారా ఉత్తుత్తి బాంబు బెదిరి ంపు కాల్స్ చేసే వారిని కఠినంగా శిక్షించేందుకు విమానయాన శాఖ నిర్ణయించింది.

# సిరియాపై వైమానిక దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్



**డమాస్కస్, డిసెంబరు 10:** సిరియాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే అక్కడి రసాయన ఆయుధ కర్మాగారాలపై దాడులు చేసిన ఇజ్రాయెల్ తాజాగా మరోసారి పెద్దఎత్తున వైమానిక దాడులకు పాల్పడింది. సిరియా రాజధాని డమాస్కస్‌కు 25 కిమీ పరిధి వరకు వైమానిక దాడులకు పాల్పడినట్లు బ్రిటన్‌కు చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది. ఈ ఘటనలో క్షిపణి లాంచర్లు, హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు ధ్వంసమయినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ దళాలు సిరియా వైపు దూసుకువస్తున్నట్లు పేర్కొంది. దాదాపు 14 యేళ్ల క్రితం సిరియాలో అంతర్యుద్ధం చెలరేగినప్పటి నుంచి అక్కడ జరిగే పరిణామాలను ఇది నిశితంగా పరిశీలిస్తోంది.

ఈజిప్ట్, సౌదీ అరేబియా తదితర దేశాలు సిరియాలో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులు, చొరబాట్లను ఖండించాయి.

ఆ దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న సమయంలో అదే అదనుగా అక్కడి భూభాగాలను ఆక్రమిస్తూ ఇజ్రా యెల్ అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిందని ఆరోపించాయి. సిరియాను తిరుగుబాటుదారులు ఆక్రమించుకోవడంతో ఆయుధాలు వారి చేతికి చిక్కకుండా ఉండేందుకు వాటిని ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ తన చర్యలను సమర్థించుకుంటోంది. 1974లో సిరియాతో కాల్పుల విరమణ ఒప్పందంతో ఏర్పాటైన గోలన్ హైట్స్‌లో బఫర్ జోన్‌ను సైతం ఇజ్రాయెల్ సైన్యం స్వాధీనం చేసుకుంది.

ఇదిలా ఉండగా సిరియాలో అమెరికా వైమానిక దాడులు చేపట్టడం చర్చనీయాంశమైంది. దీనిపై ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ సిరియాలో అధికార మార్పు సమయంలో దాని నుంచి పొరుగు దేశాలైన జోర్డాన్, లెబనాన్, ఇరాక్, ఇజ్రాయెల్‌కు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. అందువల్లనే అక్కడి ఐసిస్ శిబిరాలు, కార్యవర్గంపై తమ సైనిక దళాలు డజనుకు పైగా వైమానిక దాడులు చేశాయని పేర్కొన్నారు.

తిరుగుబాటుదారులు సిరియాలోని ముఖ్యమైన నగరాలను ఆక్రమించుకోవడంతో ఆ దేశాధ్యక్షుడు బషర్ అల్ అసద్ కుటుంబంతో సహా రష్యాకు పరారై తలదాచుకున్న విషయం తెలిసిందే. దీంతో సిరియా ప్రస్తుతం తిరుగుబాటుదారుల చేతిలో ఉంది.

# అమెరికా పౌర హక్కుల అటార్నీగా హర్మీత్ థిల్లాన్



**న్యూయార్క్, డిసెంబరు 10:** అమెరికా న్యాయ శాఖకు చెందిన పౌర హక్కుల విభాగానికి అసిస్టెంట్ అటార్నీ జనరల్‌గా భారతీయ సంతతి వ్యక్తి హర్మీత్ థిల్లాన్‌ను డొనాల్డ్ ట్రంప్ నియమించారు. కాబోయే అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ తనకు చెందిన ట్రూత్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రకటించారు. తన కెరీర్ మొత్తం పౌరుల హక్కుల కోసం పోరాడినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో టాప్ ఎన్నికల న్యాయవాదిగా కూడా ఆమెకు గుర్తింపు ఉన్నది. లీగల్ ఓట్లను మాత్రమే లెక్కించాలని ఆమె పోరాటం చేశారు. డార్ట్‌మౌత్ కాలేజీలో ఆమె గ్రాడ్యుయేషన్ చేశారు. యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా లా స్కూల్ నుంచి ఆమె పట్టా పొందారు. యుఎస్ ఫోర్త్ సర్క్యూట్ కోర్టు ఆఫ్ అప్పీల్స్‌లో ఆమె క్లర్క్‌గా చేశారు. సిక్కు మత వర్గీయుల్లో హర్మీత్‌కు గౌరవప్ర దమైన గుర్తింపు ఉన్నట్లు ట్రంప్ తన ట్వీట్‌లో తెలిపారు. రాజ్యాంగపరమైన హక్కులను పరి రక్షించేందుకు ఆమె అవిశ్రాంత పోరాటం చేయ నున్నట్లు చెప్పారు.దిల్లాన్ చండీగఢ్‌లో జన్మించారు. చిన్నతనంలోనే ఆమె తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వలస వెళ్లారు. క్లీవ్‌లాండ్‌లో జరిగిన ఇండియన్ అమెరికన్ జిఒపి కన్వెన్షన్‌లో ఆమె తొలి సారి ప్రసంగించారు. ఈ సమావేశంలో అర్దాస్ చదివినందుకు ఆమెపై వర్ణవివక్ష దాడి జరిగింది.

# సిరియా అంతర్యుద్ధంలో 1.30 కోట్లకు పెరిగిన శరణార్థులు

## తుర్కియే, లెబనాన్‌లో 38లక్షల మందికి ఆశ్రయం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** సిరియాలో అల్ బషర్ సర్కారు పతనమయ్యాక విదేశాల్లో శరణార్థులుగా వున్న తమ వారిని వెనక్కు రప్పించేందుకు తిరుగుబాటుదారులు ప్రయత్నాలు చేయసాగారు. ఐక్యరాజ్యసమితి, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థల లెక్కల ప్రకారం సిరియాలో అంతర్యుద్ధం మొదలయ్యాక పొరుగు దేశా లకు వలసవెళ్లిన వారి సంఖ్య కోటీ 30 లక్షల పైమాటే. బషర్ సర్కారు మారణహోమం, అమాయకుల ఊచకోత నేపథ్యంలో లక్షల సంఖ్యలో సిరియన్లు పొట్టచేతప ట్టుకుని, కట్టుబట్టలతో పొరుగునే వున్న తుర్కియే, లెబనాన్‌తో పాటు ఇతర దేశాలకు వలసవెళ్లారు. ఇలా వలసవెళ్లిన వారిలో అత్యధికంగా తుర్కియేలో 31 లక్షల మంది వున్నట్లు ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. అయితే ఈ సంఖ్య ఇంకో ఐదారు లక్షలకు పైగానే వుంటుందని చెబుతున్నారు. సిరియా నుంచి వలసవచ్చిన వారిని తుర్కియే మానవతా కోణంలో ఆదుకోవడంతో పాటు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసింది. ఇందుకోసం సిరియన్ టెంపరరీ ప్రొటెక్షన్ స్టాటస్ పేరుతో తుర్కియే ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం సిరియా నుంచి వచ్చిన వలసవాదులు తుర్కియేలో ఎంతకాలం అయినా ఆశ్రయం పొందేందుకు వీలుంటుంది. వారికి భోజన, వసతులు, ఉపాధి అవకాశాలు కల్పిస్తారు.

అయితే తుర్కియే దేశ పౌరసత్వం మాత్రం లభించదు. సిరియన్లను తుర్కియే ఆదుకున్న తీరును ఐక్య రాజ్యసమితి ప్రశంసించింది. తుర్కియే తరువాత సిరియన్లు ఎక్కువగా వలస వెళ్లింది లెబనాన్ దేశానికి. ఈ దేశంలో 7.74 లక్షల మంది సిరియన్లు వలసవెళ్లారు. అనధికార లెక్కల ప్రకారం ఈ సంఖ్య మరో 15 లక్షల వరకు వుంటుందని చెబుతున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే లెబనాన్ జనాభాలో ఐదోవంతు సిరియన్లు వున్నారు. అంటే ప్రతి ఐదుగురిలో ఒకరు సిరియాకు చెందిన వారుగా కనిపిస్తారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం వెల్లడించింది. లెబనాన్ తరువాత జర్మ నీలో సిరియన్లు ఎక్కువగా వున్నారు. ఈ దేశంలో 7.16లక్షల మందిసిరియన్లు తలదాచు కున్నారు. ఈ లెక్క మరింత పెరగకుండా వుండేం దుకు జర్మనీ చట్టం చేసింది. తాజాగా మరింత మంది సిరియన్లు తమ దేశంలో రాకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని జర్మని అధికారులు చెబుతున్నారు.

తాజాగా శరణార్థి గుర్తింపు కోసం లక్ష మందికి పైగా సిరియన్లు దరఖాస్తు చేసుకోగా అందులో 47,770 మంది దరఖాస్తులను జర్మని తిరస్కరించింది. జర్మని తరువాత ఇరాక్‌లో 2.86 లక్షలు, ఈజిప్ట లో 1.56 లక్షలు, ఆస్ట్రియాలో 98 వేలు, స్వీడన్‌లో 87 వేలు, నెదర్లాండ్స్‌లో 65 వేలు, గ్రీస్ లో 50వేల మంది సిరియన్లు ఆశ్రయం పొందుతున్నారు.

సిరియాలో అసద్ బషర్ పాలన అంతం కావడంతో ఆయా దేశాల్లో శరణార్థులుగా వున్న సిరియన్లు తిరిగి తమ దేశానికి వెళ్లేందుకు ఉత్సాహం చూపుతున్నారు. గడచిన ఎనిమిది నెలల కాలంలో సిరియాలో తిరుగుబాటు దారులు పలు ప్రాంతాలను కైవసం చేసుకుని, బషర్ పాలనకు చరమగీతం పలుకు తున్న సమయంలోనే విదేశాల్లో వున్న 34 వేల మంది సిరియన్లు తిరిగి తమ దేశానికి వచ్చినట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య భారీగా పెరిగే వీలుందని ఐక్యరాజ్యసమితి చెబుతోంది.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు అదనపు రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 10,ప్రభాతవార్త:** కేరళలోని శబరిమలలో వెలసిన అయ్యప్ప స్వామి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే భక్తాదుల సౌకర్యార్థం రైల్వేశాఖ అదనంగా మరి కొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాకినాడ పోర్ట్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07173ప్రత్యేక రైలు ఈ నెల 11,18,19,25వ తేదీల్లో ప్రతి బుధవారం రాత్రి 11-50గంటలకు కాకినాడ పోర్ట్ నుంచి బయలుదేరి శుక్రవారం తెల్లవారుజామున 5-30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి కాకినాడ పోర్ట్ వెళ్లే నెంబర్ 07174ప్రత్యేక రైలు ఈ నెల 13,20,27వ తేదీల్లో శుక్రవారాల్లో ఉదయం 8-40గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 4గంటలకు కాకినాడ పోర్ట్ చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైలు కాకినాడటౌన్, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు,భీమవరంటౌన్, ఆకివీడు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు,గూడూరు, రేణిగుంట,తిరుపతి, చిత్తూరు, కాట్పాడి,జోలార్‌పేట్,సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూరు,కొట్టాయం, తిరువళ్ల,చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. **సికింద్రాబాద్-కొల్లాం-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు :** సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07175ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19,26వ తేదీల్లో గురువారాల్లో రాత్రి 8గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి,శనివారం తెల్లవారుజామున 1-30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07176ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21,28వ తేదీల్లో శనివారాల్లో తెల్లవారుజామున 5గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి ఆదివారం మధ్యాహ్నం 1-30గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గమద్యలో మౌలాలి, చెర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి,చీరాల, ఒంగోలు,నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, వేలూరు, తిరువణ్ణామలై, విల్లుపురం, వృద్ధాచలం, అరియలూరు, శ్రీరం గం, తిరుచిరాపల్లి, డిండిగల్లు, మదురై, విరుదు నగర్, తెన్కసీ, సెంగొట్టాయ్, పునలూరు స్టేషన్లలో నిలుస్తాయి.

### జాతీయ రహదారి ఎన్‌హెచ్30పై
# కారును దగ్ధం చేసిన మావోయిస్టులు



**చింతూరు, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

చింతూరు మండలం సర్వేల గ్రామ సమీపంలో మావోయిస్టు మంగళవారం తెల్లవారుజామున కారును దగ్ధం చేశారు. అయితే కారులో ఉన్న వ్యక్తులను మావోయిస్టులు అపరిచారా? లేక భయంతో పారిపోయారా?తెలియాల్సి ఉంది. డిసెంబర్ 2 నుండి 8 వరకు మావోయిస్టుల వారోత్సవాలు ఉండటంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిసెంబర్ ఒకటి నుంచి జాతీయ రహదారిపై రాత్రి సమయంలో రాకపోకలను పోలీసులు పూర్తిస్థాయిలో నిలిపివేశారు. ఎటపాక మండలం నెల్లిపాక వద్ద పోలీసులు, సిఆర్పిఎఫ్ బలగాలు విధులు నిర్వహిస్తూ భద్రాచలం వైపు నుంచి చింతూరు వైపు వచ్చే అన్ని వాహనాలను వయా కూనవరం మీదుగా మళ్ళిస్తున్నారు. చింతూరు మండలం చట్టి సమీపంలో కూనవరం జంక్షన్ వద్ద చింతూరు పోలీసులు పోలీసు పికెట్ ఏర్పాటు చేసి చింతూరు వైపు నుండి జాతీయ రహదారిపై భద్రాచలం వైపు వేళ్ళే అన్ని వాహనాలను కూనవరం మీదుగా వెళ్లవలసిందిగా సూచిస్తున్నారు. రాత్రి సమయంలో తిరిగే అన్ని బస్సు సర్వీసులు నిలిపివేశారు. అయినా చింతూరు మండలం సర్వేల వద్ద మావోయిస్టులు కారును దగ్ధం చేసిన ఘటన సంచలనం సృష్టిస్తుంది. ఘటనా స్థలంలో ఎటువంటి ఆధారాలు దొరకకపోవడం, కారుకు సంబంధించిన వ్యక్తుల గురించి కూడా ఇప్పటివరకు ఎటువంటి సమాచారం తెలియకపోవడం కసింత అదోళనకారం. ఘటన స్థలంలో కారు డీజిల్ ట్యాంకు మూత తీసి దగ్ధం చేసినట్టు స్పష్టమవుతుంది. కారులోకి రోడ్డు పక్కనే ఉండే పెద్ద మొద్దులు వేసి కారం దగ్ధం చేయటం సంచలనంగా మారింది. కారుకు సంబంధించిన ఎటువంటి ఆన వాళ్ళు అక్కడ లభించలేదు. మావోయిస్టుల పని అయితే గత ఏడాది డిసెంబర్ 20న ఇదే జాతీయ రహదారిపై వీరపూర్ వద్ద కారును దగ్ధం చేసిన మావో యిస్టులు ఆ ప్రాంతంలో కరపత్రాలు వెదజల్లేరు. కానీ సర్వేల వద్ద జరిగిన ఘటన స్థలంలో ఎటువంటి ఆనవాళ్లు లభించలేదు. కారు నెంబర్ గాని ఎటువంటి వివరాలు కాని లేక పోవడంతో పోలీసులు ఇంజన్ నెంబర్ సహాయంతో చిరునామా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. చింతూరు వైపు నుంచి భద్రాచలం వెళ్లే వాహనాలు జాతీయ రహదారిపై వెళ్లకుండా కూన నవరం మీదుగా వెళ్లాలని సూచిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రహస్య రహదారుల పై అవగాహన ఉన్న కొందరు చట్టి వద్ద రెడ్ క్రాస్ భవన్ వెనుక వైపు నుంచి ఉన్న రోడ్డు మీదుగా జాతీయ రహదారిపైకి సింగనగూడెం వద్ద ప్రవేశిస్తున్నారు. అలా జాతీయ రహదారి మీదకు వచ్చి భద్రాచలం వైపు వెళ్తున్నారు. కొందరు కుంట సమీపంలోని చీడుమూరు వయా బుర్కన కోట మీదుగా జాతీయ రహదారిపై చేరుకుంటున్నారు.ఈ రోడ్డు మార్గంలో వెళ్లే వాళ్ళు పోలీసులు ఆదేశాలను దిక్కరించి కూ నవరం మీదగా వెళ్ళలేక, పోలీసులకు, కూనవరం చెక్ పాయింట్ కు సంబంధం లేని ప్రాంతం నుంచి ప్రయాణిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది.కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు ఎంతమంది?వాళ్ళు ఎక్కడ ఉన్నారు? భయంతో పారిపోయారా? లేక కారు దగ్ధం చేసి, వారిని మావోయిస్టులు అపహరించారా ? కారు ఇన్సూరెన్స్ కోసం ఏమైనా కారుకు సంబంధించిన వ్యక్తులే ఏమైనా దగ్ధం చేశారా?అనే అనుమానాలతో అనేక కోణాల్లో పోలీసులు కుపి లాగుతున్నారు. ఈ ఘటన చింతూరు పరిసర ప్రాంతంలో ఉలిక్కిపడేలా చేసింది. జరిగిన ఘటనతో అలర్ట్ అయిన పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు జాతీయ రహదారి ఎన్ హెచ్ 30 పై ఎటువంటి వాహనాలు రాత్రి సమయంలో తిరగకుండా పూర్తి స్థాయిలో నిలిపివేశారు. సాయంత్రం ఐదు గంటల నుంచే వాహనాలు నిలిపి వేశారు. నిత్యం వందలాది వాహనాలతో కలకలలాడే జాతీయ రహదారిపై ఒక్క వాహనం కూడా లేకపోవడంతో నిశబ్ద వాతావరణం నెలకొంది. ఇది తాజా పరిస్థితి.

### ఊడిమూడి పంట కాలవలో
# కారు ప్రమాదం, ముగ్గురు గల్లంతు

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

పి గన్నవరం, ఉడిముడి శివరా చింతవారిపేట సమీపంలో మంగళవారం తెల్లవారు జామున మూడు గంటలకు కారు ప్రధాన పంట కాలువ లోకు దూసుకెళ్లింది, భార్య ఉమా, పెద్ద కుమారుడు మనోజ్(9)రెండు కుమారుడు రిషి( 7) కలిసి విశాఖపట్నం నుండి పి.గన్నవరం మండలం, పోతవరం సొంత గ్రామానికి చేరుకునే క్రమంలో కారులో వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది రావులపాలెం మండలం ఈతకోట వద్ద భార్య డ్రైవింగ్ తీసుకుందని భర్త విజయ్ కుమార్ తెలిపారు, పెద్ద కుమారుడు మనోజ్, కారునుండి గట్టుకి చేరుకోకపోవడంతో ఒడ్డుకు వచ్చిన బార్య, చిన్న కుమారుడు, మనోజ్ ను రక్షించే సమయంలో మళ్లీ కాలువలో వేళ్ళ గా ముగ్గురు గల్లంతయ్యారని భర్త తెలిపాడు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై శివకృష్ణ బృందం, చేరుకుంది

## యువ సర్పంచుల చొరవతోనే రోడ్డు సమస్యకు చెక్

### రూ.1.6 కోట్లతో మరమ్మత్తు పనులు : భీమిలి ఎమ్మెల్యే గంటా

**ఆనందపురం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

నలుగురు యువ సర్పంచుల పట్టుదలకు తన ప్రయత్నం తోడవడం వల్ల రామవరం తారు రోడ్డుకు మోక్షం కలిగిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. రూ.1.60 కోట్లతో చేపట్టనున్న రామవరం రోడ్డు మరమ్మత్తు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో జరగని రోడ్డు పనులు అధికారంలోకి వచ్చిన అయిదు నెలల్లోనే ప్రారంభించామన్నారు. యువకులైన రామవరం, కణమాం, భీమన్నదొరపాలెం, కోలవానిపాలెం సర్పంచుల పట్టుదలతో యుద్ధప్రాతిపదికన నిధులు సాధించి కోగిలగాంమని ప్రశంసించారు. అభివృద్ధి వైపు ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఎన్నికలకు ముందు తనకు మద్దతును నిలిచారని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే విజయానికి కారణమైన ఆనందపురం మండలంలో అభివృద్ధిని ఆ పార్టీ గాలికి వదిలేయడంతో 2024 లో అదే మండలం నుంచి తనకు అత్యధిక మెజారిటీ వచ్చిందన్నారు. 92 వేల భారీ మెజారిటీని ఇచ్చిన ప్రజల ఆశలు, ఆకాంక్షలను అందుకునేలా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ప్రకటించిన భీమిలి మేనిఫెస్టోలో హామీలను అమలు చేస్తానని చెప్పారు. ఆనందపురంలో తొందర్లోనే అన్న క్యాంటీన్ ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అర్హులైన వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని, చెరువు వద్ద కల్వర్టు నిర్మాణం చేసి రెండో పంటకు నీళ్లిచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జీవీఎంసీలో విలీనమయ్యాక పెద్దిపాలెం మల్లె సాలోడ్ కు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. నీళ్ల కుండీల జంక్షన్ నుంచి రామవరం, భీమన్నదొరపాలెం మీదుగా గిడిజాల కొత్తవలస రోడ్డు వరకూ పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నామని, అలాగే రూ.30 లక్షలతో జీవన్ అగ్రహారం నుంచి రాజుగారి మామిడి తోట వరకు, మరో రూ.30 లక్షలతో రాజుగారి మామిడి తోట నుంచి రామవరం వరకు తారు రోడ్డు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు.

**రామవరంలో తొలగిన సెల్ సిగ్నల్ కష్టాలు**

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో ఆనందపురం మండలం రామవరానికి సెల్ సిగ్నల్ సమస్య పట్టకెలకు తొలగింది. సెల్ సిగ్నల్స్ లేకపోవడంతో ఈ ప్రాంతంలో ఎక్కడా మొబైల్ పని చేసేది కాదు. బి.ఎస్.ఎన్.ఎల్. అధికారులతో ఎమ్మెల్యే గంటా మాట్లాడి సెల్ టవర్ ఏర్పాటుచేసేలా చేశారు. రూ.87 లక్షలతో ఏర్పాటు చేసిన సెల్ టవర్ ను ఆయన మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, సర్పంచులు యర్రరాజు, అప్పలరాము, శ్రీకాంత్, బంటు చిన్న, మహంతి శివాజీ, కూటమి నాయకులు బి.ఆర్.బి. నాయుడు, తాట్రాజు అప్పారావు, శాఖరి శ్రీనివాస్, గండ్రెడ్డి సోంబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

## రూపవతి అధ్యక్షతన వికసిత్ భారత్ 2047 కార్యక్రమం



**మధురవాడ, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల కొమ్మాది నందు గురుకుల సమన్వయకర్త ఎన్ రూపవతి అధ్యక్షతన కళాశాల ప్రిన్సిపాల్ డి శాంతకుమార్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రేరణాత్మక వక్త ఆచార్య అజిత్‌కుమార్ పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం బలపడుతున్న భారత్ గా రూపాంతరం చెందాలంటే అన్ని రంగాలలో యువతను ప్రోత్సహిస్తూ వారికి అవకాశాలు కల్పించాలని అలాగే మహిళలకు రాజకీయ సాంకేతిక రంగాలలో ప్రోత్సాహాన్ని కల్పించాలని దేశాభివృద్ధి కలిసి ఉండాలని పర్యావరణాన్ని ప్రతిఒక్కరు బాధ్యతాయుతం గా కాపాడుకోవాలని ప్రపంచ ముంలో ఉన్నత స్థానాన్ని పొందాలని కోరారు.దేశంలోని ప్రజలు ప్రణాళిక బద్దంగా ఒకే సంకల్పంతో ఒకే దిశలో అన్ని అడుగులను అధిగమించి ప్రణాళిక బద్దంగా పయనిస్తే 2047వ సంవత్సరము నాటికి భారతదేశం వికసిత్ భారత్ గా రూపొందుతుందని ఈ లక్ష్యాన్ని చేరాలంటే అభివృద్ధికి మూల స్తంభాల్లైన రక్షణ రంగం గ్రామీణ వ్యవసాయ ఆరోగ్యం వంటి ప్రణాళిక బద్దంగా ప్రతి భారతీయుడు పనిచేస్తే మంచి ఫలితాలు సాధించగలమని తెలిపారు.విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వీటిలో ఉత్తమమైన 10వ్యాసాలను ఎంపిక చేసి వారికి ప్రథమస్థానం ఫోటోతో కూడిన ప్రశంసా పత్రాలను విద్యార్థినులకు అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థినులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీతంలో పిఎం శ్రీ కార్యక్రమం

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన పెంచడానికి నిర్దేశించిన ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమాన్ని మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో నిర్వహించారు. శ్రీకాకుళం నుంచి జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులు అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గీతంలోని అధునాతన పరిశోధన శాలలను కెమిస్ట్రీ బయాలజీ ప్రయోగశాలలను విద్యార్థులు సందర్శించారు ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ విద్యార్థులు సైన్స్ పట్ల సందేహాలను ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. నూతన విద్యావిధానంలో భాగంగా పిఎమ్ శ్రీ కార్యక్రమం పాఠశాల విద్యా విధానాన్ని నూతన పంథాలోకి నడిపించనున్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె దేవతనా, భౌతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్పంధన వివిధ విభాగాలకు చెందిన అధిపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వి.ఏం.ఆర్.డి.ఏలో కీలక పనులకు, ప్రాజెక్టులకు ఆమోదం

### మౌలిక వసతులు, పర్యాటక అభివృద్ధి కి ప్రాధాన్యత

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

వి.ఏం.ఆర్.డి.ఏ పాలకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది సమావేశ మందిరంలో జరిగిన ఆధారిటీ సమావేశానికి ఛైర్పర్సన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెంబర్ కన్వీనర్ - మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్, ఏపీ ఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ, పట్టణ పురపాలక శాఖ కార్యదర్శి కన్నబాబు, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు, ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్త కిషోర్ వర్చువల్ గా పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించి ఆమోద ముద్ర వేసారు.సమావేశ అనంతరం వి.ఏం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ,కమిషనర్ విశ్వనాథన్ ఆధారిటీ తీసుకున్న పలు నిర్ణయాలను వివరించారు. వీఎమ్ఆర్డిఏ పరిధిలో కొత్తగా విలీనమైన 13 మండలాలకు బృహత్తర ప్రణాళిక రూపొందించడానికి ఆమోదం తెలిపారు.ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీలకు నెల్లిమర్ల గ్రామ పంచాయతీలలో మౌలిక వసతులు , ఇతర పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు గాను సుమారు రూ. 9 కోట్లు కేటాయించారు సుమారు రూ 200 కోట్ల వ్యయంతో కేంద్రప్రభుత్వం, విఎంఆర్డీఏ 90:10 నిష్పత్తిలో చేపట్టే కోస్టల్ యెరోజెన్ ప్రాజెక్టు (తీరం కోతకి గురికాకుండా చేపట్టే పనులకు) ఆమోదం తెలిపారు. క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వటం లో భాగంగా మధురవాడ వద్ద ఒలింపిక్ స్టాండర్డ్సుకు అనుగుణంగా 2 .7 ఎకరాల్లో క్రీడా సముదాయం నిర్మాణానానికి ఆమోదం తెలిపారు. అదే విధంగా రుషికొండ ప్రాంతంలో పీపీపీ విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో హ్యాబిటేట్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. రుషికొండ, గంభీరాల వద్ద యువత కోసం వాటర్ స్పోర్ట్స్ కల్పించే ప్రాజెక్టుకు ఆమోదించారు. ఫార్మా సిటీలో ప్రమాదాలు జరిగిన సమయంలో వెంటనే చికిత్స అందించెందుకు వీలుగా, అనకాపల్లి వాసులకు ఆరోగ్య పరంగా వైద్య సదుపాయాలు కోసం అనకాపల్లి దగ్గర 7.68 ఎకరాలలో హెల్త్ సిటీ నిర్మించాలని నిర్ణయించారు. అనకాపల్లి జిల్లా తుంపాలలో ఆయా ప్రాంత వాసుల అవసరాలకు వీలుగా వాణిజ్య మరియు కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం. ఇందుకు రూ. 2.68 కోట్లు కేటాయించారు. చినముషిడివాడ, తుమ్మపాలలో విఏం ఆర్ డి ఏ సంస్థకు చెందిన భూములు అమ్మకం ద్వారా నిధులు సమకూర్చుకొని, భోగాపురం విమానాశ్రయానికి చేరటానికి వీలుగా ఉన్న బృహత్తర ప్రణాళికలో ప్రతిపాదించిన 15 రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. వేస్ట్ ప్లాస్టిక్ వినియోగించి రహదారులను ప్రయోగాత్మకంగా నిర్మించే కొత్త పద్ధతికి ఆధారిటి ఆమొదం తెలిపారు. దీని ద్వారా రహదారి నిర్మాణ వ్యయంలో 5-8 శాతం నిధులు ఆదా అవుతాయని చైర్మన్ ప్రణవ గోపాల్ తెలియజేశారు. విశాఖ సెంట్రల్ పార్కో ప్రస్తుతం ఉన్న మ్యూజికల్ ఫౌంటెన్ 40 నెలల నిర్వహణ నిమిత్తం రూ 1.84 కోట్లతో అంచనాలు ఆమోదం తెలిపారు. 2021 - 2022 , 2022 - 2023 మరియు 2023 -2024 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పద్ధులకు పద్దులు ఆమోదం తెలిపారు.

# ట్రైకార్‌కు పూర్వ వైభవం తెస్తాం..

**60 శాతం రాయితీపై ఎన్ ఎస్ టి ఎఫ్ డి సి రుణాలు:**
**రూ.7 కోట్లతో యూనిట్లు మంజూరుకు ప్రతిపాదనలు:**
**ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు:**

**పాడేరు, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాలను గిరిజన పేదలకు అందించి ట్రైకార్కు పూర్వ వైభవం తెస్తామని ట్రైకార్ చైర్యన్ బొరగం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఏజెన్సీలో పర్యటనలో భాగంగా ఐటిడి ఏ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. ఎన్ ఎస్ టి సి ఎఫ్ డిసి ద్వారా గిరిజనులకు 54 యూనిట్లు మంజూరు చేయడానికి రూ. 7 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. గిరిజన యువతకు బొలేరో, ఇన్నోవా, స్విఫ్ట్ వాహనాలకు రుణాలు అందిస్తామని చెప్పారు. 60 శాతం రాయితీపై స్వయం ఉపాధి పథకాలు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. లబ్దిదారులు గతం తీసుకున్న రుణాలను నూరు శాతం తిరిగి చెల్లించాలని చెప్పారు. ఒబి ఎం ఎం ఎస్ రుణాలు తిరిగి పునరుద్దరిస్తామని చెప్పారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ

గిరిజన రైతులకు వ్యవసాయ యంత్రాలను ట్రైకార్ నుండి మంజూరు చేయాలని కోరారు. ట్రైకార్ డైరెక్టర్ పాంగి రాజా రావు మాట్లాడుతూ ఏజెన్సీలో పిప్పళ్లు సాగును ప్రోత్సహించాలని అన్నారు. ట్రైకార్ నుండి గతంలో మంజూరు చేసిన యూనిట్లను రివ్యూ చేయాలని కోరారు. ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో అమలు చేస్తున్న కాఫీ, విడివికెలు, గోకుల షెడ్ల నిర్మాణాలు వన్న వికాస కేంద్రాల ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ట్రైకార్ చైర్మన్ ముందుగా మోద కొండమ్మ అమ్మవారిని సందర్శించుకున్నారు. ఆలయ లాంఛనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలి సారి అమ్మవారి దర్శనానికి వచ్చిన చైర్మన్ ను ఆలయ కమిటీ,టిడిపి శ్రేణులు ఘనంగా సత్కరించారు.పి.ఎం. ఆర్.సి భవనంలో ఐటిడి ఏ పి ఓ పుష్పగుచ్ఛం అందజేసారు. ఆతరువాత కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ను చైర్మన్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు, .ట్రైకార్ డైరెక్టర్ కూడ కృ ష్ణారావు, ఎస్. లావణ్య, అనూరాధ, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి. దేవిడ్ రాజు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులపై సమీక్ష

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులపై విశాఖ పోర్టు ఆధారిటీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమీక్షలో ఫిషింగ్ బోటు యాజమానులు సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ హార్బర్ నందు బీచింగ్ పాయింటు వద్ద నాలుగు హైడిల్స్ , క్రేన్ ఏర్పాటు చేసినట్లేన తమ బోట్లు రిపేర్ చేయంచుకోవడానికి అనుకూలంగా ఉంటుంబదని అన్నారు. ఫిషింగ్ హార్బర్ నందు ల్కెటింగ్ అడిషనల్ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. తిమ్మాపురం నకు చెందిన మహిళా మత్స్యకార సంఘం తమకు రెండు చేపల రవాణా వాహణాలు మంజూరి చేసి తిమ్మాపురం కు చెందిన మహిళా మత్స్యకార సంఘం తమకు రెండు చేపల రవాణా వాహణాలు మంజూరి చేసి తిమ్మాపురం డ్రైఫిష్‌యార్డు నందు కనీస అవసరాలు కల్పించవలసిందిగా కోరారు. ఫిస్ ట్రేడర్స్ తమకు వ్యాపారరం కై కావలసిన షెడ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పోర్టు సెక్రటరీ మాట్లాడుతూ ప్రస్తుతం ఒక క్రెడిల్‌స క్రేన్ ఏర్పాటు విషయం చ్కెర్‌పర్సన్ దృష్టికి తీసుకువెళ్లి చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.హార్బర్‌లో సిసి కెమెరాలు ట్కెటింగ్ ఏర్పాటు కు చర్యలు తీసుకోబడునని తెలిపారు. తిమ్మాపురం, సంఘం నకు చేపలు రవాణా వాహనములు డ్రైఫిష్ యార్డ్ పనులపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడి లక్ష్మణరావు అరుణ్‌కుమార్ ఇఇ, పోర్టు ఇంజనీరింగ్ అధికారులు ఎడి విజయక్రిష్ణ బోటు సంఘాల ప్రతినిధులు ఎం లక్ష్మణరావు, సిహెచ్ వీర్రాజు, బి కొండబాబు ఆనంద్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్ విద్యానికేతన్ 23వ వార్షికోత్సవ సంబరాలు

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**





విశాఖ గురుజాడ కళాక్షేత్రం వేదికగా శ్రీప్రకాష్ విద్యానికేతన్ ఆరోమా సంబరాలు ఘనంగా జరుపుకుంది. ఈకార్యక్రమంలో ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. సభా ప్రాంగణం లో విద్యార్థులు తమ సృజన్మాతకతో రూపొందించిన ఆర్ట్ గ్యాలరీ లో చిత్రకళ పేపర్ ఆర్ట్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో వివిధ నమూనాలను అందరిని అకర్షించాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త డా. సుధాకర్ సి అగార్కర్ , వ్యవస్థాపకులు కంకటాల మల్లిక్ , విఎంఆర్‌డిఏజాయింట్ కమిషనర్ కె రమేష్ ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ ప్రొఫెసర్ డా. రాబిన్ గ్రోవ్స్ సౌత్ ఆఫ్రికాకు చెందిన ప్రముఖ స్టోరీ టెల్లర్ బొంగిస్వా కొట్ట ని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులు చేతుల మీదుగా పాఠశాల పత్రిక నుఆవిష్కరించారు. ఈనేపధ్యంలో డా.సుధాకర్ సి అగర్కర్ వంటి వారు సంభాసించారు.సంధ్యాసమయంలో శ్రీప్రకాష్ విద్యార్థుల సంగీత వాయిద్యాలతో ప్రేక్షకులకు వీనుల విందు చేసింది. సంప్రదాయ నృత్యాన్ని, పాశ్చాత్య నృత్యాన్నిమేళవించి చేసిన నృత్యం అందరినీ అలరించింది.అయిల్ పెయింటింగ్స్ ఉపయెఆగించి చిత్రికరించిన చిత్రములను కాగితాలను ఉపయెఆగించి చేసిన ప్రాజెక్టులలో పెట్రోల్ బంక్లలో జరిగే అక్రమాలను నియంత్రించే పరికరం యాంటీ పెట్రోల్ స్కామ్ ప్లాస్మా శక్తిని ఉపయెఆగించి అందరిఓంలో వాహనాలు ప్రయాణాన్ని ఉపయెఆగించి చేసిన ప్రాజెక్టులలో పెట్రోల్ బంక్ లలో జరిగే అక్రమాలను నియంత్రించే పరికరం. ఈసందర్భంగా శ్రీప్రకాష్ విద్యా నికేతన్ డ్కెరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విద్యార్థులకు అతిథులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ప్రతీ ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## వైసీపీ నుంచి జనసేనలో కి చేరికలు..

**ఎలమంచిలి, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

అచ్చుతాపురం మండలం మార్టూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు జనసేన పార్టీలోనికి చేరారు. మంగళవారం అచ్చుతాపురం లోనే ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీతో ఆహ్వానించారు . మార్టూరు గ్రామానికి చెందిన కట్టమూరు వెంకటరమణ, ద్వారపు రెడ్డి బాబ్జి, కే హరిబాబు జనసేన పార్టీలోనికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం పథకాలు అమలు చేస్తూ, అదేవిధంగా అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. కార్యక్రమంలో కాకి హరీష్, జాగారపు సన్నీ, త్రిమూర్తులు, నానాజీ, అప్పలరాజు, చంటి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులకు యువకుడు బలి

(మొదటి పేజీ నుంచి)

పొరపాటున లోను తిరిగి చెల్లించకపోతే ఈ డేటాతో వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ కోవలోనే పెళ్లయి నెలకే తన జీవితాన్ని ఓ యువకుడు నాశనం చేసుకున్నాడు. వివరాల్లోకెళ్తే మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నరేంద్ర (21) కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. అతనికి వివాహం జరిగి 40 రోజులు గడిచింది. లోన్ యాప్ ద్వారా ఆయన కొంత లోన్ తీసుకున్నట్లు సమాచార. అయితే అందులో 2000 రూపాయలు చెల్లించలేదని కంపెనీ వారు ఫోన్ కాల్ చేసి వేధించే వారిని తెలుస్తుంది. అతను తోపాటు ఆయన భార్య ఉన్న ఫోటోలు మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు పంపించడంతో వారు నరేంద్రకు సమాచారం అందించారు. అది భరించలేని నరేంద్ర ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు మహారాణిపేట పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

(మొదటి పేజీ నుంచి)

తీసుకున్నారు. అంతే కాకుండా కౌన్సిల్ లో అన్సరించాల్సిన వైఖరిపై కూడా వీరు చర్చించుకున్నారు. ఇదిలా ఉండగా జీవీఎంసీ సరఫరా చేస్తున్న తాగునీటిపై పన్ను విధించే ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. దశలవారీగా ఈ విధానాన్ని అమలు చేయాలన్న ఆలోచన కూడా చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ అంశాన్ని ఆమోదిస్తే ప్రస్తుతం అధికార ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందంటూ కూటమి కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఈ అంశం చర్చకు వస్తే దీనిపై పెద్ద రగడ జరిగే అవకాశం ఉంది. అలాగే రోడ్ల విస్తరణ సమయంలో ఇళ్లు కోల్పోయిన వారికి 1:4 పద్ధతిన టి.డి.ఆర్ మంజూరు చేసేవారు. కానీ ఇప్పుడు ఆ టి.డి.ఆర్ కు బదులు బాధితులకు డబ్బులు ఇవ్వాలన్న ప్రతిపాదనను జీవీఎంసీ ఈ కౌన్సిల్ ముందుకు తీసుకు రానున్నది. దీనిని మెజార్టీ కార్పొరేటర్లు తీవ్రంగా తప్పుపడుతున్నారు. దీనిపై కూడా సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే వ్యర్థాల తరలింపు కాంట్రాక్ట్ వ్యవహారంపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు.

## దేశ రాజధానికి చేరుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**నక్కపల్లి, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

జాతీయ ఉత్తమ అవార్డుకు అనకాపల్లి జిల్లా నుంచి ఎంపికైన రెండు పంచాయతీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు దేశ రాజధాని ఢిల్లీకి మంగళవారం చేరుకున్నారు. బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డుతో పాటు కోటి రూపాయలు చెక్కును పంచాయతీ అభివృద్ధి కోసం అందుకోనున్న విషయం తెలిసినదే.! ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీష రాణి ఆధ్వర్యంలో డి ఎల్ పి ఓ మూర్తి ,జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి ,నక్కపల్లి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు తోపాటు ఆ గ్రామ సర్పంచులు రెడ్డి వరహాలు, తోపాటు మరో సర్పంచ్ ,ఆ గ్రామ కార్యదర్శులు నరసింహారాజు, నర్సింగరావు లతోపాటు పలువురు చేరుకున్నారు.

# ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష

### 11, 12వ తేదీల్లో జరగనున్న కలెక్టర్ల సదస్సు నేపథ్యంలో అధికారులతో సమావేశం

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాల తీరుపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షించారు. ఈ నెల 11, 12వ తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో విజయవాడలో జరగనున్న కలెక్టర్ల సదస్సు నేపథ్యంలో మంగళవారం సాయంత్రం వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, విశాఖపట్నం విజన్ 2029 ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటి వరకు మొదలు పెట్టిన పనులు వాటి తాజా స్థితి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు, దీపం పథకం-2, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, గృహ నిర్మాణాలు తదితర పథకాలపై ఆయా శాఖల అధికారులను ఆరా తీశారు. సంబంధిత అంశాల తాజా పరిస్థితిని తెలుపుతూ నివేదికలు పొందుపరచాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, సీపీవో శ్రీనివాసరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్టు అథారిటీ భాగస్వాముల సమావేశం

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

విశాఖపట్నం పోర్టు అథారిటీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి 90 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటీ) సరుకు నిర్వహణా లక్ష్యంతో నిరంతరం శ్రమిస్తూ విశేషమైన పురోగతి సాధిస్తోంది. ఇందులో భాగంగా 249 రోజులలోనే 55 ఎంఎంటీ సరకు నిర్వహణ చేయడం ద్వారా విశాఖపట్నం పోర్టు గత చరిత్రను తిరగరాసింది. గత సంవత్సరంలో పోర్ట్ అత్యధికమైన 81.09 ఎంఎంటీ సరకు నిర్వహణ చేసి పాత రికార్డులను తిరగరాసింది. గత ఏడాది సాధించిన రికార్డును చెరిపివేసి ఈ ఏడాది నూతన మైలురాయిని సాధించేందుకు భాగస్వాముల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వీపీఏ ఛైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు మాట్లాడుతూ పోర్ట్ భాగస్వాములు , రాష్ట్ర, జిల్లా అధికారులు, రైల్వే, కస్టమ్స్, ఎన్‌హెచ్ఏఐ వంటి పీఎస్‌యూల అమూల్యమైన సహకారాన్ని ప్రశంసించారు. ఈ ఘనతను సాధించడంలో వారి మద్దతు, సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతలకు అనుకూలంగా ప్రధానమంత్రి మేరిటైమ్ ఇండియా విజన్ 2047, ముఖ్యమంత్రి స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలకు అనుగుణంగా పోర్ట్ ఆధారిత అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్టు పేర్కొన్నారు. ఫిబ్రవరి 2025 నాటికి పూర్తయ్యే మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో భాగస్వాముల సూచనలను చైర్పర్సన్ ఆహ్వానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్ విశాఖలో పచ్చదనం పెంపొందించేందుకు నగర సుందరీకరణకు పోర్ట్ ఛైర్‌పర్సన్ వారి బృందం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే సిఎస్‌ఆర్ నిధుల ద్వారా కమ్యూనిటీ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోహిందూస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ సిఎమ్‌డి హేమంత్ కత్రి, కస్టమ్స్ అండ్ జిఎస్‌టీ ప్రధాన కమీషనర్ నరసింహ శ్రీధర్, ఐఆర్‌ఎస్, ఐటి చీఫ్ కమీషనర్ జి.కె. ధాల్, తదితరులు పాల్గొన్నారు.పోర్ట్ కార్యదర్శి టీ. వేణుగోపాల్ ఈ వివరాలను మీడియాకు అందజేశారు.

## జంపమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి, డిసెంబర్, 10, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శ్రీశ్రీశ్రీ జంపమాంబ అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను సాలువాతో సత్కరించి అమ్మవారి మెమొంటోని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోనే కాక ఇతర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో ఈ అమ్మవారి పండుగ ఉత్సవంలో పాల్గొంటున్నారని అన్నారు. సోమలింగపాలెం గ్రామం తో పాటు నియోజకవర్గంలోని అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## సంభవ్ సదస్సు ఐదవ ఎడిషన్ ప్రారంభం

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

తమ వార్షిక సంభవ్ సమ్మిట్ ఐదవ ఎడిషన్‌లో ఆమెజాన్ వికసిత్ భారత్ పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ అనేక కార్యక్రమాలను ప్రకటించింది. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా తమ వృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో భారతదేశం చిన్న వ్యాపారాలను వేడుక జరుపుకోవడానికి మద్దతు ఇవ్వడానికి వాటిని బలోపేతం చేయడానికి అమెజాన్ చేస్తున్న ప్రయత్నాలలో సంభవ్ సమ్మిట్ భాగం ఇందులో భాగంగా భారతదేశానిన గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతను వేగవంతం చేయడానికి ఆమెజాన్ డిపిఐఐటీతో ఒక అవగాహన ఒప్పందానినకుదుర్చుకుంది. భారతదేశంలో వినియెఆగ వస్తువుల తయారీని డిజిటల్కెజ్ చేసే స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టడానికి దేశీయ ప్రపంచ డిమాండ్‌ను తీర్చడానికి వేలదా ఉద్యోగాలను సృష్టించడానికి ఆమెజాన్ తన సంభవ్ వెంచర్ ఫండ్ నుంచి కేటాయించింది. అమెజాన్ కూడా తన ఎగుమతుల నిబద్దతను నాలుగు రెట్లు పెంచుతోంది.

## కణితి హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయక

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**



జీవీఎంసీ 87వ వార్డు కణితి హై స్కూల్ 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 34ఏళ్ల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కణితి హైస్కూల్లో పూర్వం పనిచేసే ఉపాధ్యాయులు ఉపాధ్యాయునులు పూర్వ విద్యార్ది విద్యార్థులు పాల్గొని ఉల్లాసంగా గడిపారు. చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉల్లాసంగా ఉత్సహంగా ఆటపాటలతో గడిపారు. అనంతరం గురువులకి సన్మానం చేశాం అనంతరం మాట్లాడుతూ 34ఏళ్ళ పూర్వ విద్యార్థులందరూ కలవడం ఎంతో ఆనందంగా ఉన్నది వాళ్లు ఎంతో ఉన్నస్థానంలో ఉన్నారు. కొందమంది ఉద్యోగస్తులుగా ఉన్నారు. వాళ్లకి విద్య బోధన నేర్పినందుకు మాకు గర్వంగా ఉందని అని కొనియాడారు. ఈ కర్యాక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు దుగ్గపు దానప్పలు బలిరెడ్డి నాగేశ్వరరావు, ఆరంగి సత్యనారాయణ, కొణతాల సూరిబాబు, కుంచ రమణారావు, పితాన్ సూర్యనారాయణ, అంగటి కృష్ణ ఎల్లపు నూకరాజు తుంపాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



శ్రీప్రకాష్ విద్యానికేతన్ 23వ వార్షికోత్సవ సంబరాలు

వివరాలు 6లో..



ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులపై సమీక్ష

వివరాలు 6లో..

# ఆసుపత్రిలో.. కీచకుడు..

- ఎక్స్ రే గదిలో మహిళపై అసభ్యకర ప్రవర్తన
- కేకలు వేసిన బాధితురాలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు
- నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశం

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

వైద్యానికి కోసం నగరంలోని ఒక ప్రముఖ ఆసుపత్రికి వెళ్లిన ఓ మహిళకు చేదు అనుభవం ఎదురైంది. వైద్యుల సలహా పై ఎక్సరే తీయించుకునేందుకు వచ్చిన ఓ మహిళ పై ఎక్స్ రే గది లో టెక్నీషియన్ అత్యాచారం చేశాడు. సోమవారం రాత్రి సిరిపురం కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ గాయపడింది. రాంనగర్ లోని ప్రముఖ ఆస్పత్రికి ప్రథమ చికిత్స కోసం ప్రమాద స్థలి దగ్గర ఉన్నవారు తరలించారు. అక్కడ వైద్యులు ఆమెను పరిశీలించి ఎక్సరే తీయాలని సూచించారు. ఈ మధ్యలో అక్కడకు ఆమె స్నేహితులు కూడా చేరుకున్నారు. వీరితో కలిసి ఆమె ఎక్సరే గదికి వెళ్ళింది. అయితే అక్కడ టెక్నీషియన్ రేడియేషన్ ఎక్కువగా ఉంటుందని స్నేహితులను బయట ఉండమని సూచించారు. ఆయన సూచన ప్రకారం ఆమె స్నేహితులు బయటకు వెళ్లిపోయారు. తర్వాత టెక్నీషియన్ ఆమెపై కీచక పర్వం చూపించాడు. గాయం కాలి మడమకు కావడంతో ఇక్కడ ఎక్రే తీయాల్సి ఉన్నప్పటికీ అతను అసభ్యకరంగా ప్రవర్తిస్తూ తనపై పై అత్యాచారం చేయడానికి ప్రయత్నం చేశాడని ఆమె ఫిర్యాదు చేశారు. అయితే ఎక్రే కోసం ఆమె కొంతసేపు వేధింపులు భరించి హద్దులు దాటి ప్రవర్తించడంతో ఆమె అతనిని వారించింది. అయినప్పటికీ ఆయనలో ఎటువంటి మార్పు లేకపోవడంతో భయంతో కేకలు వేసింది. ఎంతో ఆమె స్నేహితులు లోపలికి వచ్చి ఆమెను తీసుకొని బయటకు తీసుకువచ్చారు. తర్వాత వారు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన 3వ టౌన్ పోలీసులు సదరు స్కానింగ్ సెంటర్ ఇన్ ఛార్జ్ ప్రకాష్ ను అదుపులోకి తీసుకున్నారు. అతడిపై పీఎన్సీ 74, 76 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టు అతడికి రిమాండ్ విధించగా విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు.

### ఘటనపై స్పందించిన సీఎం చంద్రబాబు

నగరంలోని ఒక ఆసుపత్రి ఎక్రే గదిలో మహిళను సిబ్బంది వేధింపులకు గురిచేసిన ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ సీరియస్ గా తీసుకున్నారుమహిళపై అసభ్యంగా ప్రవర్తించిన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.

- సీఎం ఆదేశాలతో సెంట్రల్ జైలుకు నిందితుడు..
- విశాఖలోని ఓ స్కానింగ్ సెంటర్లో మహిళను సిబ్బంది వేధింపులకు గురిచేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్..
- మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు..
- నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు..
- సెంట్రల్ జైలుకు తరలింపు..

## లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులకు
# యువకుడు బలి

రెండువేల రుణం కోసం బెదిరింపులు

ఫోటోలు మార్ఫింగ్

అవమానంతో ఉసురు తీసుకున్న యువకుడు

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

ఒక్క క్లిక్ తో లోను మీ సొంతం అంటూ ప్రచారం చేస్తున్న లోను యాప్ వలన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆధార్ కార్డు ఉంటే చాలు, సిబిల్ కూడా అక్కర్లేదు అని చెప్తూ కష్టాల్లో ఉన్నవారిని ఆకర్షించి వారి జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. ఫోన్ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే మోసగాళ్ల చేతికి చిక్కినట్లే కాంటాక్ట్ నంబర్లు తోపాటు ఫోటోలు డేటా కూడా వారు సేకరిస్తారు.

వివరాలు 6లో..





## ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష

11, 12వ తేదీల్లో జరగనున్న కలెక్టర్ల సదస్సు నేపథ్యంలో అధికారులతో సమావేశం

- వార్త 6లో..

# నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం



ఫైల్‌ఫొటో

**విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త**

గ్రేటర్ విశాఖ నగర్ పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం బుధవారం జరగనుంది. ఈ సమావేశం వాడి వేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మేయర్ వర్సెస్, కూటమి కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధానికి రంగం సిద్ధమవుతోంది. ప్రధాన ఎజెండాతో పాటు అనుబంధ ఎజెండా తీసుకురావడం వివాదాస్పదంగా మారనుంది. ఈ కౌన్సిల్ సమావేశంలో చర్చించేందుకు 46 అంశాలతో కూడిన అజెండాను ముందుగా రూపొందించారు. ఆ తర్వాత మరికొన్ని అంశాలతో అనుబంధ ఎజెండాను తీసుకువచ్చారు. ఇందులో చాలా వరకు వివాదాస్పద అంశాలు చేర్చారన్నది కూటమి కార్పొరేటర్ల ఆరోపణ. ఈ విషయమై తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ పీలా శీను మేయర్ ను కలిసి అనుబంధ అజెండా తీసుకురావాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటూ ప్రశ్నించారు. మేయర్ తీసుకున్న నిర్ణయాన్ని కూటమి కార్పొరేటర్లు కూడా తప్పుపడుతున్నారు. పీలా శ్రీనివాస్ నేతృత్వంలో

**అనుబంధ ఎజెండాపై కూటమి కార్పొరేటర్ల అభ్యంతరం**

**గరం గరం చర్చకు రంగం సిద్ధం**

ఒక సమావేశాన్ని నిర్వహించి అనుబంధ అజెండాలో ఉన్న వివాదాస్పద అంశాలను ఆమోదించకూడదని నిర్ణయం

వివరాలు 6లో..





## వి.ఎం.ఆర్.డి.ఏలో కీలక పనులకు, ప్రాజెక్టులకు ఆమోదం

మౌలిక వసతులు, పర్యాటక అభివృద్ధి కి ప్రాధాన్యత

- వార్త 6లో..



ఊడిమూడి పంట కాలవలో కారు ప్రమాదం..

## ముగ్గురు గల్లంతు

6 లో



## విశాఖపట్నం పోర్టు అథారిటీ భాగస్వాముల సమావేశం

వివరాలు 6లో..



## దేశ రాజధానికి చేరుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వివరాలు 6లో..



## ట్రైకార్‌కు పూర్వ వైభవం తెస్తాం..

60 శాతం రాయితీపై ఎన్ ఎస్ టి ఎఫ్ డి సి రుణాలు

రూ.7 కోట్లతో యూనిట్లు మంజూరుకు ప్రతిపాదనలు

ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు

6 లో..



యువ సర్పంచుల చొరవతోనే

## రోడ్డు సమస్యకు చెక్

రూ.1.6 కోట్లతో మరమ్మత్తు పనులు

భీమిలి ఎమ్మెల్యే గంటా

6 లో..

జాతీయ రహదారి ఎన్‌హెచ్30 పై

# కారును దగ్ధం చేసిన మావోయిస్టులు

ముగిసిన మావోయిస్టు వారోత్సవాలు.

జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేత.

కారులో ఉన్న వ్యక్తులను అపహరించారా? లేక భయంతో పారిపోయారా ?

- వార్త 6లో..





వైసీపీ నుంచి జనసేనలోకి చేరికలు..

మిగతా 6 లో..

## అమెజాన్ డాట్ ఇన్‌లో హాలీడే టాయ్ లిస్ట్

విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా తన హాలిడే టాయ్ లిస్ట్ 8వ సంచికను ప్రకటించింది. ఈ ఎడిషన్ 24, డిసెంబర్ 2024 వరకు షాపర్స్ కి చక్కగా కూర్చిన ఈ స్టోర్ లో 10,000లకు పైగా బొమ్మలు గేమ్స్ విస్తృ సెలక్షన్ ప్రదర్శింపబడుతుంది ఈ బ్రాండ్లలో ఎల్ఈజీఓ, హాట్ వీల్స్ నెర్ఫ్ హస్బ్రో, ఫ్లిన్టోన్స్ బార్బీ ఇంకా మరెన్నో ఉన్నాయి. కుటుంబాలు బహుమతులు ఇచ్చేవారు బహూకరించే అనుభవాన్ని మరింత గొప్పగా పెంచడంపై ఈ స్టోర్ దృష్టి కేంద్రీకరించింది. హాలీడే సీజన్ ప్రతి బహుమతికి ఆనందాన్ని ఐకమత్యాన్ని కలిగించి మరపురాని ప్రత్యేకతగా ఈ స్టోర్ నిలుపుతుంది. అమెజాన్ డాట్ ఇన్ పై హాలిడే టాయ్ లిస్ట్ 8వ సంచికను ప్రజెంట్ చేయడం మాకు లిస్ట్ 8వ సంచికను ప్రెజెంట్ చేయడం మాకు హర్షాతిరేకాలను కలిగిస్తోంది ఇది మీరు బహూకరించాలనుకునే అన్ని వస్తువులను కనుగొనేందుకు నమ్మకమైన డెస్టినేషన్ సెలెబ్రేషన్లు ద్విగుణీకృతం కొత్త సీజన్ల్ మ్యాజిక్కు మీ స్వంతం చేసుకునేందుకు ఫ్లెక్సిబుల్ టాయ్స్ గేమ్‌ప్లేల్స్ చేర్చుకునేందుకు ఇది అనువైన సమయం అని అమెజాన్ బుక్స్ టాయ్స్ గేమ్స్ డైరెక్టర్ రాజర్ష్ గ్వీన్ అన్నారు.

## పినమడక జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించిన డీఈవో అప్పారావునాయుడు

అగనంపూడి, డిసెంబర్, 10, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు వర్చుబలింగా ఉదయాన్ని ఉన్నత స్థితికి తీసుకుని వెళ్లే పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఇటీవల మెగా పేరెంట్స్ సమావేశం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఏర్పాటు జరిగింది. ఉపాధ్యాయులు కూడా విద్యారునలు పేరెంట్స్ తో నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని తెలియజేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల ఏపీసి చైర్పర్సన్ బలిరెడ్డి సత్యనారాయణ గాజువాక రెవిన్యూలో ఉన్న పరవాడ మండల అజిముపేట్లో ఉన్న పాఠశాలలను విశాఖ జిల్లాలోకి విలీనం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మనబడి మనసుకైతే విదురు చేయడం జరిగిందని విద్యార్థులు ఉపాధ్యాయులు పేరెంట్స్ విధానంలో ప్రగతి విద్యాశాఖ కు పంపిస్తున్నట్లుగా తెలిపారు అవి మనబడి మాస ప్రణాళికలో ప్రచురితం అవుతాయని అన్నారు. అనంతరం డీఈవో ని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు కె కొండబాబు ఉపాధ్యాయులు సిహెచ్ సంతోష్ కుమార్, పేర్ల నాయుడు శ్రీదేవి శ్యామల సత్యవతి ఆర్ నాయుడు బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవిన్యూసదస్సులో తహశీల్దారుకు వినతిపత్రం అందజేత



మధురవాడ, డిసెంబర్, 10, ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులో తహశీల్దారుకు ఆదిత్యనగర్ వాసులు మధురవాడలో ని మంగళవారం జరిగిన సదస్సులో తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఆదిత్యనగర్ రోడ్డుకు అడ్డంగా ఓ గోడను నిర్మించారని ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందించారు. ఈనేపథ్యంలో 2019వ సంవత్సరంలో ఎస్టీకు ఫిర్యాదు చేసిన తగు పరిష్కారం చేయలేదని నివేదికలో పేర్కొన్నారు. కార్యక్రమానికి టిడిపి నాయులు పోతిన దాది నాయుడు, వార్డు సెక్రటరీ కాసారు అచ్యుత్‌రావు మావిడి దుర్గారావు పిల్ల రాము పిల్ల ఈశ సత్యనారాయణ ఎలిసన్ నాయుడు పోతిన రేవతి ఏ జాన్, ప్రకాష్‌రావు, నాగోతి వెంకట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అంచనాలకు తగ్గట్టు అభివృద్ధి

**8వ వార్డులో రూ 6.37కోట్ల పనులకు శంకుస్థాపన**

**భీమిలి ఎమ్మెల్యే గంటా**

భీమిలి, డిసెంబర్, 10, ప్రభాతవార్త



ఎండాడ అభివృద్ధి చెందుతున్న విశాఖలో జీవీఎంసీ 8వ వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రూ. 6.37కోట్ల తో వార్డులో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు ఎన్నికల్లో వార్డు నుంచి 8వేల ఓట్ల మెజారిటీ ఇచ్చారని ప్రజల అంచనాలకు తగ్గట్టు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు 2014%×2019లో మంత్రి గా ఉన్నప్పుడు చేపట్టిన రూ. 39కోట్ల పనులే వార్డులో ఇప్పటికీ కనిపిస్తున్నాయని అయితే వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి పని పూర్తి చేసిన పాపాన పోలేదన్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయితే కాలనీ అభివృద్ధి ముఖచిత్రం మారిపోతుందని తెలిపారు. వార్డులో అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయడం సంతోషకరమన్నారు. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీ లను నూరు శాతం అమలుచేస్తామని తెలిపారు. రూ. 6లక్షల కోట్ల పెట్టుబడులతో విశాఖ అభివృద్ధి దిశగా దూసుకుపోతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా పాలు చేసి 13లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని విమర్శించారు. జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ ఫణిరామ్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, వార్డుఅధ్యక్షుడు చెట్టిపల్లి గోపి, జనసేన నాయుడు శాఖారి శ్రీనివాస్ బీజేపీ భీమిలి ఇంచార్జి కె రామానాయుడు జెడ్ పీటీసీ సభ్యులు వెంకటప్పుడు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులివి:**

రూ.177కోట్లతో బీచ్ రోడ్డు నుంచి ఎండాడ లేఅవుట్ వరకు రూ.1,75కోట్లతో వైఎస్సార్ లేఅవుట్ నుంచి శాంతినగర్ కల్వర్టు రోడ్డుకు రూ.1.75కోట్లతో శాంతినగర్ కల్వర్టు రోడ్డు నుంచి గొల్లల ఎండాడ స్కూల్ కు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించారు. రామారావులపేట అవుట్ లోకల్వర్టు నిర్మాణానికి రూ. 18.80 లక్షలు, ఎండాడ బీసీ కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు రూ.20లక్షలు రాజీవ్ నగర్‌లో డ్రెయిన్ కల్వర్టులకు రూ. 18.30లక్షలు హంసకుమార్ లేఅవుట్‌లో దగ్గర ఫ్లీ కాస్ట్ కవర్ స్లాబ్స్ కోసం రూ. 17.70లక్షలు షిప్ యార్డ్ లేఅవుట్ లో డ్రెయిన్ నిర్మాణానికి రూ. 35.42లక్షలు ఖర్చు చేయనున్నారు.

**రైతుబజార్ కోసం స్థలం పరిశీలన:**

ఎండాడ ప్రాంతంలో కొత్తగా రైతుబజార్ ఏర్పాటు కోసం స్థలాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈప్రాంతంలో పెద్దఎత్తున నివాసాలు రావడంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు రైతు బజార్ ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. స్థల ఎంపిక ఒక కొలిక్కి రాగానే రైతు బజార్ ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడతామని గంటా తెలిపారు.

## పెందుర్తి ఎక్స్‌ప్రెస్ హైవే పై దోపిడీ దొంగల బీభత్సం

పెందుర్తి, డిసెంబర్, 10, ప్రభాతవార్త

పెందుర్తి మండలం లో అనకాపల్లి ఆనందపురం ఎక్స్‌ప్రెస్ హైవే మధ్యలో గల కరకవానిపాలెం వద్ద నలుగురు దోపిడీ దొంగలు అటువైపుగా వెళ్తున్న ఇద్దరు యువకులపై దాడి చేసి పదివేల రూపాయలు నగదు దోచుకొని పరారయ్యారు ఈ మధ్యకాలంలో జరిగే ఇటువంటి సంఘటనలు గతంలో ఒకటి జరిగింది ఇప్పుడు మళ్లి పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మరోసారి ఇటువంటి ఘటన జరిగింది. ఈ సంఘటనపై పెందుర్తి క్రైమ్ ఎస్సై నిశితంగా విచారణ చేసి ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా చూస్తామన్నారు

## భవిత కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం.

పద్మనాభం, డిసెంబర్, 10, ప్రభాతవార్త




మండలంలోని రెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ముందుగా దివ్యాంగ,సాధారణ పిల్లతో గ్రామంలో అవగాహన ర్యాలీ చేసారు. అదే విధంగా ఆటలు, పాటలు,నృత్యం, చిత్రకళ వంటి పోటీలను నిర్వహించారు. అలాగే ఆర్.పి లు హంసకుమార్,శ్రీనివాసరావులు భవిత కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎం ఇ ఒ.పి.రమణ మాట్లాడుతూ భవిత కేంద్రం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉన్నతపాఠశాల హెచ్ ఎం.ఎం.సన్యాసిరావు ,దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**ఏపీ టిడిపి అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**




గాజువాక, డిసెంబర్, 10, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సభలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక మండలం కణితి రెవెన్యూ గ్రామం 71వ వార్డు దిబ్బపాలెం గ్రామ సచివాలయం ప్రాంగణంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు,గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం ల్యాండ్ సర్వే లో భాగంగా అనేక తప్పిదాలు చేసిందని ఆ తప్పులను సరి చేసుకునే అవకాశం కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకునేలా రెవెన్యూ విభాగం చొరవ చూపాలని ఎమ్మెల్యే పల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం పలువురు నుంచి సమస్యలు తెలుసుకుని వారి నుండి వినతులు స్వీకరించారు. వాటిని కొన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని నలభై ఐదు రోజుల్లో పరిష్కారం చేస్తామని గాజువాక మండలం తహసీల్దార్ శ్రీవల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ,కార్పొరేటర్లు రాజాన రామారావు , స్టాలిన్ , గంధం శ్రీనివాస్ , స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉంది

**దామోదర్ సంజీవయ్య మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వై.సత్యనారాయణ**

విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త




ఇప్పటికీ మానవ హక్కుల ఉల్లంఘనలు అనేక చోట్ల జరుగుతూనే ఉన్నాయని దామోదర్ సంజీవయ్య మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వై.సత్యనారాయణ అన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వేడుకలు జరిగాయి. నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని మానవ హక్కుల గురించి వివరించారు. అందరికి- స్వేచ్ఛ- అందరికీ సమానత్వం మరియు న్యాయం అనే అంశం పై జరిగిన సదస్సులో దామోదర్ సంజీవయ్య మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వై.సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు అనేక హక్కులను కల్పించిందన్నారు. అయితే రాజ్యాంగంలో కల్పించిన మానవ హక్కులను నేడు ప్రభుత్వాలు తమ అధికార దుర్వినియోగంతో వాటికి భంగం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి శాసనానికి బద్ధుడినై పనిచేస్తానని ప్రమాణం చేసిన వ్యక్తులే వాటిని ఉల్లంఘిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు భావవ్యక్తీకరణ, నిరసన తెలిపే స్వేచ్ఛ కల్పించిందన్నారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో స్పష్టం చేసిందని సత్యనారాయణ తెలిపారు. అనంతరం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ తాము నిరంతరం మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. తమ హక్కులకు భంగం కలిగితే ఎవరైనా తమను సంప్రదిస్తే వారికి న్యాయం జరిగే వరకూ అండగా నిలబడి పోరాడుతామని స్పష్టం చేశారు. 1993లో అమల్లోకి వచ్చిన మానవ హక్కుల పరిరక్షణ చట్టం సత్ఫలితాలు ఇస్తోందని తెలిపారు ఈ సందర్భంగా వివిధ కాలేజీల నుండి హాజరైన విద్యార్థి విద్యార్థినిలకు మానవ హక్కుల చట్టాల పై అవాహన కలిపిస్తూ తదనంతరం చట్టాలపై ప్రసంగించిన విద్యార్థులు కు బహుమతులు సర్టిఫికేట్ లు అందజేశారు. అనంతరం మానవ హక్కుల కౌన్సిల్ క్యాలెండర్ రిలీజ్ చేసి సుమారు 300మంది విద్యార్థులు అందజేశారు కార్యక్రమంలో మానవ హక్కుల ప్రతినిధులు ఎస్వీ రమణ, సోమసుందర రావు, బి.మల్లేశ్వర రావు, నక్కాని అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## సోలార్ విద్యుత్ వినియోగంతో బిల్లులు ఆదా




ఆనందపురం, డిసెంబర్, 10, ప్రభాతవార్త

సోలార్ విద్యుత్ వినియోగం వలన విద్యుత్ బిల్లుల మొత్తంలో చాలా వరకు ఆదా అవుతుందని ఏపీఈపిడీసీఎల్ ఎస్ఈ జి.శ్యాంబాబు చెప్పారు. మండలంలోని వెల్లంకిలో మంగళవారం సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు అధ్యక్షతన వెల్లంకి కల్యాణ మండపం వద్ద పిఎం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ వినియోగించు విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జి.శ్యాంబాబు మాట్లాడుతూ భారీ స్థాయిలో కేంద్రం రాయితీతో పాటు బ్యాంక్ ద్వారా రుణం కూడా అందిస్తామని చెప్పారు. సోలార్ యూనిట్ ద్వారా లభ్యమయ్యే అదనపు విద్యుత్ ను విక్రయించుకొని ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను గుర్తించి రిజిస్ట్రేషన్లు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపిడీసీఎల్ జోన్ -3 ఎస్ ఈ పి.శ్రీనివాసరావు, డిఈఈ రాజశేఖర్, ఏఈ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి ఎంవిఎ శ్రీనివాసరావు, ఈవోపిఆర్ డి బి.సత్యనారాయణ, ఎంపిటీసి సభ్యుడు పడాల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, చెన్నా నర్సింగ రావు పాల్గొన్నారు.

## గో ఆధారిత ప్రకృతి వ్యవసాయోత్పత్తులతోనే ఆరోగ్యం, ఆనందం

విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త



ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా కేవలం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం తోనే పండించిన వ్యవసాయోత్పత్తుల వల్ల ఆరోగ్యం, ఆనందం మన సొంతం అవుతాయని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ సంఘం అధ్యక్షుడు వర్మ పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీ గురువారం నుంచి 15వ తేదీ ఆదివారం వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5వ విశాఖ ఆర్గానిక్ మేళా 2024 వివరాలను తెలిపేందుకు ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగంతో విషపూరితంగా మారిన వ్యవసాయోత్పత్తుల వినియోగాన్ని తగ్గించి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారులు పండించిన వ్యవసాయోత్పత్తులను వినియోగిస్తే ఆరోగ్యం, ఆనందం మన సొంతం అవుతా యన్నారు. ఈ విధంగా తాము గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఆర్గానిక్ మేళాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని, ఆ ప్రోత్సాహంతోనే ఇప్పుడు 5వ విశాఖ ఆర్గానిక్ మేళాను ఈ నెల 12వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నామన్నారు. దీన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభిస్తా రన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ఈ ఆర్గానిక్ మేళా మొదటి రోజున గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సదస్సు జరుగుతుందన్నారు. దీనిలో ఈ వ్యవసాయం చేసే వారి సాధక బాధకాలు, వీరికి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, వినియోగ దారుల మద్దతు తదితర విషయాలను కూలంకషంగా చర్చిస్తా రన్నారు. రెండో రోజు శుక్రవారం నాడు మీ ఆరోగ్యం మీ చేతుల్లో అనే కార్యక్రమం, మూడో రోజు శనివారం రోజున ఆహార ప్రాసెసింగ్ మీద, నాలుగో రోజు ఆదివారం నాడు మిద్దె తోటల కార్యక్రమం మీద సదస్సులు ఉంటాయన్నారు. సభ్యులు ఎంఎస్ఎన్. రాజు మాట్లాడుతూ ఈ సదస్సుకు వచ్చే వారికి ఆయుర్వేద వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటుగా పలు ఉచిత వైద్య సేవలు అందిస్తా మన్నారు. గిరిజన పోడు వ్యవసాయోత్పత్తులు, సేంద్రియ విత్తనాలు, ఎరువులు తదితర ఆర్గానిక్ వస్తువులను ప్రదర్శిస్తా రన్నారు. గతంలో బెంగుళూరులో 250 స్టాళ్ళతో జరిగిన ఆర్గానిక్ మేళాను మించి ఇక్కడ ప్రస్తుతం 300 స్టాళ్లను ఏర్పాటు చెయ్యడం గర్వకారణ మన్నారు. ఈ విలేఖరుల సవవేశంలో గ్రీన్ క్లైమేట్ రత్నం, భారత్ కిసాన్ సంఘ్ నేషనల్ సెక్రటరీ జలగం కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు పూర్తి సహాయ సహకారాలు

**చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్**

జగదాంబ, డిసెంబర్, 10, ప్రభాతవార్త



బాలల హక్కుల పరిరక్షణకు విశాఖ మెట్రో రీజియన్ అధారిటీ(వి.ఎం.ఆర్.డి.ఏ)పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని సంస్థ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ అన్నారు. మంగళవారం సిరిపురం ఉడా భవనంలో ఆయన ఛాంబర్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, ఎం.వి.ప్రణవ్ గోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంతొ అభినందనలు తెలిపారు,అనంతరం ఇరువురి మధ్య జరిగిన భేటీలో వి.ఎం.ఆర్. డి.ఏ పరిధిలో బాలల హక్కులు,వారి సంక్షేమానికి సంభందించిన వివిధ అంశాలపై చర్చించారు,ఎన్టీఆర్ వి.ఎం.ఆర్ . డి.ఏ,పార్క్,కైలాసగిరి పార్క్, తెలుగు మ్యూజియం,డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సెంట్రల్ పార్క్,తొట్ల కొండ,తెన్నేటి పార్క్, కురుసుర సబ్ మెరైన్ ప్రాంతంతో పాటు నిత్యం జన సమ్మర్దంతో ఉండే వివిధ ప్రాంతాల్లో బాల్య వివాహాలు నిర్మూలనపై,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు,పోక్సో చట్టంతో పాటు వివిధ బాలల చట్టాలు,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కలిగించేలా హోర్డింగ్ బోర్డులను ఏర్పాటు చేసేందుకు వి.ఎం.ఆర్. డి.ఏ పరంగా చర్యలు చేపట్టాలని కోరారు,అలాగే ఉడా చిల్డ్రన్ ఎరీనా థియేటర్ లో మరుగున పడ్డ పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు,వారాంతపు సినిమాల ప్రదర్శనలు తిరిగి పునః ప్రారంభానికి సత్వర చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకతపై సీతారాం,ప్రణవ్ గోపాల్ లు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వి.ఎం.ఆర్.డి.ఏ.చైర్మెన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తన దృష్టికి తీసుకొచ్చిన వివిధ బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమంతో ముడిపడి ఉన్న అంశాలను అమలు చేసేందుకు తమ సంస్థ ఉన్నతాధికారులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి బాలల హక్కుల పరిరక్షణకు వి.ఎం.ఆర్.డి.ఏ పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని ఆయన అన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా ముగిసిన బంగారమ్మ తల్లి అనుపోత్సవం

పద్మనాభం, డిసెంబర్, 10, ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో పుప్పాల వీదిలో కొలువ దీరిన బంగారమ్మ అమ్మవారి అనుపోత్సవంను మంగళవారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారికి గ్రామ ప్రజలు విశేష పూజలు చేసారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం అమ్మవారి సారెను కోలాటాలు, పులివేషాలు తదితరకార్యక్రమాలతో గ్రామమంతా ఊరేగించారు. అయితే ఆరు సంవత్సరాల తరువాత ఈ పండగను నిర్వహించినట్లు ఉత్సవ ప్రతినిధి పుప్పాల రమణ తెలిపారు. రాత్రి అమ్మవారి అనుపోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పసుపు కుంకమలతో మొక్కులు తీర్చుకున్నారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# మనసు దోచిన సుమధుర గీతాలు



జగదాంబ, డిసెంబర్, 10, ప్రభాతవార్త

కేవీఆర్ స్వర సంగీత్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావారి ఆద్యంతం అలరించింది. వీరేంద్ర యాదవ్, స్వర్ణ పాడిన ఇదేదో గోలగా ఉంది, కోటేశ్వరరావు, శైలజ పాడిన ఏం వానో తరుముతున్నది, మహ్మద్ ఖాన్, రంజిత పాడిన రబ్బరు గాజులు, చెన్నా తిరుమలరావు, స్వర్ణ పాడిన ఆకులు పోకలు ఇవ్వొద్దు, పావని తో పాడిన ఏమిటో ఇది ఏమిటో, శ్రీనివాస్, రాధ పాడిన భలేగ ఉందిరో, బాల కృష్ణ, రాధ పాడిన అందాలలో అహో వంటి గీతాలు ప్రభాకర్, ఆశ లత, వాసు, ఎమ్మెస్ మాధవ్, మెలోడీ సత్యనారాయణ, ఎస్ఎస్ఎన్ రాజు, చిరంజీవి, చంద్ర కళ, ఆంజనేయరెడ్డి ప్రజాధరణ పొందిన గీతాలు ఆలపించి సంగీత రస హృదయాల్ని కట్టిపడేశారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు వీరేంద్ర యాదవ్ ను అతిధులు కళ సంస్థల అధ్యక్షులు కొణతాల రాజు, జి. త్యాగరాజు, వివిధ కళా సంస్థల అధినేతలు ఘనంగా సత్కరించారు.

## ఎన్‌డిఏ ప్రభుత్వానికి క్రైస్తవులంటే ఎంత నిర్లక్ష్యమో

జగదాంబ, డిసెంబర్, 10, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ ఆయన కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు పూర్తి కావస్తున్నా క్రైస్తవులకు సంబంధించి ఇంతవరకు ఏ విధమైన ఉపకారం చేయలేదని తెలియజేశారు. డిసెంబర్ నెలను క్రైస్తవులందరూ పవిత్రమైన క్రిస్మస్ మాసంగా ఆచరిస్తూ డిసెంబర్ 25న క్రిస్మస్ జరుపుకుంటారన్నారు , ప్రభుత్వం తరపున కూడా క్రిస్మస్ పండుగను అధికారికంగా ఘనంగా నిర్వహిస్తారని, ఈ సందర్భంగా సామాజిక, వైద్య, విద్యా, సాంస్కృతిక, సాహిత్య ,కళారంగా లలో ప్రావీణ్యం సాధించిన ప్రముఖులైన క్రైస్తవులందరికీ ప్రతి సంవత్సరం ప్రభుత్వం తరపున అవార్డులనుఇచ్చి ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారిని సత్కరించి గౌరవించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారందరూ అవార్డుల కోసం కోసం ఎదురుచూస్తున్నారని ఈ ప్రకటన క్రైస్తవులందరినీ ఆశ్చర్యపరిచిందనన్నారు .దీనిని బట్టి చూస్తుంటే క్రైస్తవులు అంటే ఈ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యమో అర్థమవుతుందని తెలియజేశారు. ఇప్పటికైనా రద్దు చేసిన ఈ అవార్డులను వెంటనే అమలుపరిచే విధంగా ప్రకటన ఇచ్చి ప్రముఖులైన క్రైస్తవులందరినీ గౌరవించాలని తద్వారా క్రైస్తవ సమాజాన్ని గౌరవించే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు .ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతవరకు ఈ ఆరు నెలల కాలంలో ఒక నెల గౌరవ వేతనం కూడా పాస్టర్లకు ఇవ్వలేదన్నారు, కనీసం ఈ పరిశుద్ధ డిసెంబర్ నెలలో నైనా ప్రభుత్వం క్రైస్తవులకు బకాయి పడిన ఆరు నెలల గౌరవ వేతనాన్ని క్రిస్మస్ పండుగకు ముందు విడుదల చేసి పాస్టర్లను ఆదుకోవాలని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వేసిన నామినేటెడ్ ప్రభుత్వ పదవులలో కనీసం ఒక క్రైస్తవుడిని కూడా నియమించ కపోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి క్రైస్తవుల పట్ల ఉన్న చిన్న చూపు అర్థమవుతుందని తెలియజేశారు.

## విద్యా విలువల సలహాదారుగా చాగంటి నియామకం సబబు కాదు

మాధవదార, డిసెంబర్, 10, ప్రభాతవార్త

పౌరాణిక ఉపన్యాసకులు, సైన్స్ వ్యతిరేకి, చాందసవాదైన చాగంటి కోటేశ్వరరావును విద్యా విలువల సలహాదారునుగా నియమించడం సబబు కాదని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు టి శ్రీరామమూర్తి, జె రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు .భారత రాజ్యాంగం అధికరణ 51 ఏ హెచ్ ప్రకారం శాస్త్ర విజ్ఞానాన్ని, మానవ వాదాన్ని, సంస్కరణలను ప్రోత్సహించడం ప్రతి పౌరుని విధి అని, మూఢ విశ్వాసాలకు, చాందస భావాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ భావాలను, సెక్యులర్ సామ్యవాద భావాలను ప్రచారం చేస్తున్న వారికి ఆయన నియామకం నిరాశ కలిగించిందని అన్నారు మానవుడు వైజ్ఞానికంగా అభివృద్ధి చెంది అంతరిక్షపు అంచులకు చేరుకుంటున్నాడని, అనేక రోగాలకు మందులు కనిపెడుతున్నాడని అన్నారు,ప్రజలలో వైజ్ఞానిక దృక్పథం విస్తరించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు విద్యార్థులకు సామాజిక దృక్పథం పెంపొందించాలని, పౌరాణిక విలువలకు ఆధునిక ప్రజాస్వామ్య లౌకిక వైజ్ఞానిక విలువలకు ఏమాత్రం పొసగదని ఈ సందర్భంగా వారు అన్నారు. విద్యారంగంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని, ఆయన నియామకంపై మేధావుల సలహాలు తీసుకొని వలసిందిగా ఈ సందర్భంగా కోరారు.

## కన్నుల పండువగా శ్రీ గీతా శోభాయాత్ర



జగదాంబ, డిసెంబర్, 10, ప్రభాతవార్త:

శ్రీ గీతా జయంతి సందర్భంగా శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ గీతా శోభాయాత్ర మంగళధ్వని వేద మంత్రములతో కోలాటం శ్రీకృష్ణార్జునుల వేషధారణతో భగవన్నామ సంకీర్తనతో జరిగింది . శ్రీ గీతా శోభాయాత్రను శ్రీ రామకృష్ణ మిషన్ స్వామీజీ శ్రీకృష్ణసకానంద జెండా ఊపి ప్రారంభించారు అనంతరం ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముడు ఈ లోకానికి అందించిన ఉత్తమోత్తమమైన గ్రంథం భగవద్గీత అని అన్నారు . గీతలో గల సారాంశాన్ని తెలుసుకొని మీ అందరి జీవితాలను సార్థకత చేసుకోవాలని సూచించారు . శ్రీ గీతా జయంతి సందర్భంగా శ్రీ గీతా శోభాయాత్ర నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రశంసించారు . శ్రీ రామకృష్ణ బీచ్ కాళీమాత ఆలయం నుండి ప్రారంభమైన శ్రీ గీత శోభాయాత్ర గోకుల్ పార్క్ వద్ద ముగిసింది . ఆధ్యాత్మికంగా నిర్వహించిన శ్రీ గీతా శోభాయాత్రలో సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు , ఉపాధ్యక్షులు పి జగన్ మోహన్ రావు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , కార్యదర్శి ఎం వనిజాదేవి , కోశాధికారి జీవిఆర్ ప్రసాద్ , జి లక్ష్మీనరసింహ , ఎస్ వాసుదేవరావు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త



అంతర్జాతీయ మానవ హక్కుల సందర్భంగా సన్ గ్రీన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం విశాఖలోని ఎంవిపి కాలనీ ఏ ఎస్ రాజా కాలేజి ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సన్ గ్రీన్ సంస్థ సి ఈ ఓ , వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్ కె.శృతి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ అయిన అవర్ రైట్స్ అవర్ ఫ్యూచర్ రైట్ నౌ గురించి వివరించారు విద్యార్థులు బాధ్యతగా ఉంటూ తమ హక్కుల రక్షణకు పాటుపడాలన్నారు .. జూనియర్ ప్రిన్సిపాల్ కాసు మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10న మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఐక్యరాజ్యసమితి ఆమోదించిందని జాతి, లింగం, మతం, భాష, హెరీదా అనే బేదం లేకుండా మనందరికీ మానవ హక్కులు ఉన్నాయని అన్నారు. అనంతరం జాతీయ వాలీబాల్ టీమ్ కి సెలెక్ట్ అయినా ధనలక్ష్మి ని సత్కరించారు కార్యక్రమంలో బీజేపీ అరేటర్ బారియర్ సాయి కృష్ణ, కళాశాల , అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గేమ్స్ స్పోర్ట్స్‌లో జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాఖపట్నం, డిసెంబర్, 10, ప్రభాతవార్త



నగరంలో ఇటీవల జరిగిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో శ్రీకాశ్యప్ జూనియర్ కళాశాల విద్యార్థులు పతకాలు సాధించారు. శ్రీకాశ్యప్ విద్యార్థి టి .శ్రేయస్ వర్మ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఫుట్బాల్ లో విశాఖ జిల్లాకు ఎంపిక అయ్యి సత్తెనపల్లి, పల్నాడు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని రెండవ స్థానం సాధించారు. మరో విద్యార్థి బి. మోహన్ కుమార్ (అండర్-19) విశాఖజిల్లా కబడ్డీ టీమ్ కి ఎంపిక అయ్యి నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నాడు. టి అభయ్ కూడా (అండర్-19) విశాఖ జిల్లాకు కరాటే కాంపిటీషన్లో లో ఎంపిక అయ్యి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అంతరకళాశాలల పోటీల్లో శ్రీకాశ్యప్ డిగ్రీ విద్యార్థులు పతకాలు సాధించారు. డిగ్రీ మూడవ సంవత్సరపు విద్యార్థి ఎ .శశి భూషణ్, ఆంధ్రాయూనివర్సిటీ ఇంటర్ కాలేజీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కరాటే పోటీలలో ప్రథమస్థానం సాధించి, ఛత్తీస్ గఢ్ బిలాస్పూర్ లో జరిగే కరాటే ఆల్ ఇండియా యూనివర్సిటీ- నేషనల్స్ లో పాల్గొంటున్నాడు. ఇదే విద్యార్థి ఆంధ్రాయూనివర్సిటీ కబడ్డీ టీమ్ లో ప్రాబబుల్ గా కూడా ఎంపికయ్యాడు. బాక్సర్ ఎన్.దిలీప్ కుమార్ ఆంధ్రా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ పోటీల్లో బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి గురుకాశీ యూనివర్సిటీ, పంజాబ్ లో జరిగే నేషనల్స్ లో పాల్గొంటాడు. అరకులో జరిగిన ఆంధ్రా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ క్రాస్ కంట్రీ పోటీల్లో శ్రీకాశ్యప్ విద్యార్థుల బృందం పాల్గొని మూడవ స్థానం సాధించారు. విజేతలను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. జ్యోత్స్న, పి డి రవి, డైరక్టర్ .ఎస్ ఎన్ మూర్తి, కరెస్పాండెంట్ టి ఎఆర్ ఎస్ వర్మ అభినందించారు.

## పద్మనాభం కె.జి.బి.వి.పాఠశాలను సందర్శించిన ఆర్.జె.డి.విజయ భాస్కర్

పద్మనాభం, డిసెంబర్, 10, ప్రభాతవార్త



పద్మనాభం మండల కాంప్లెక్స్ ప్రాంగణం సమీపంలో ఉన్న కె.జి.బి.వి.పాఠశాలను మంగళవారం ఆర్.జె.డి.విజయభాస్కర, జి.సి.డి.ఒ.కలేషాబేగం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిలబసను ఏవిధంగా పూర్తి చేయాలని మార్గదర్శకాలు ఇచ్చారు. విద్యార్థి ప్రవర్తనా రికార్డును నిర్వహించాలని సూచించారు. అనంతరం బోజనాలను రుచిచూసి వంట సిబ్బందిని అభినందించారు. నాణ్యమైన ప్రశ్నలను అడిగే దృక్పథాన్ని విద్యార్థులలో పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వాలని వారు చెప్పారు. విద్యార్థులతో మమేకమై రాబోయే పది పరీక్షలలో మంచి స్కోరును సాధించేందుకు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేసలిల్లీ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవహక్కులపై సెయింట్ ఆన్స్ విద్యార్థినుల చైతన్యం ప్రశంసనీయం




గాజువాక, డిసెంబర్, 10, ప్రభాతవార్త

మానవ హక్కుల పై సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు చక్కటి అవగాహన కలిగి ఉన్నారని, ఈ విషయం పట్ల వారి చైతన్యం ప్రశంసనీయమని మానవ హక్కుల కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ అన్నారు. డాబా గార్డెన్స్ లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మానవ హక్కుల దినోత్సవం సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ- హక్కుల విజ్ఞానమే మన భవిష్యత్తును నిర్ధారిస్తుందని అన్నారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వై. సత్యనారాయణ, మానవ హక్కుల మండలి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన రావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలో సెయింట్ ఆన్స్ విద్యార్థినులు బహుమతులు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన సెమినార్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు శ్యాం ప్రసాద్ సర్టిఫికెట్స్ ను అందజేసి ప్రశంసించారు. కార్యక్రమం లో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి పాల్గొని ప్రసంగించారు.

## సామాజిక పింఛన్ల తనిఖీ..



ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని పురుషోత్తపురం సచివాలయం పరిధిలో గల పురుషోత్తపురం, కొత్తలి, పేరంటాలపాలెం గ్రామాలలో మంగళవారం 30 మందితో కూడిన అధికారుల బృందం 491 పింఛన్లు ఇళ్లలోని విచారణ చేపట్టారు. పింఛన్ తీసుకుంటున్న వ్యక్తి బ్రతికి ఉన్నాడా లేదా? ఆదాయం, భూమి, వాహనం, ఉద్యోగం, విద్యుత్ వాడకం, ఇళ్ల స్థలాలు, ఇన్కమ్ టాక్స్, ప్రైవేటు ఉద్యోగం, వితంతువుల భర్తకు సంబంధించిన డెత్ సర్టిఫికెట్, దివ్యాంగులకు సదరం ధ్రువ పత్రం, వృత్తిదారులకు వృత్తి సర్టిఫికెట్ వంటి పలు అంశాలపై పింఛన్దారులను ప్రశ్నించారు. ఈ సచివా లయ పరిధిలో మూడు గ్రామాలలో సుమారు 491 పింఛన్లు ఉండగా మంగళవారం విచారణ చేపట్టా మని పిఓ డిఆర్డిఎ అనకాపల్లి జిల్లా డివిజన్ అధికారి కె సచిదేవి, జిఎస్‌డబ్ల్యూఎస్ స్పెషల్ ఆఫీసర్ డిఎల్ డిఓ అధికారి ఎస్ మంజులవాని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వాలంటీర్లు, ఇతరుల జోక్యంతో అనర్హులు సైతం సామాజిక పింఛన్లు అందాయి. దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాకు ఒక సచివాలయ పరిధిలో సామాజిక పింఛన్లు పరి శీలనకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో అధికారులు తొలివిడతగా అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ పురుషోత్తపురం సచివాలయ పరిధిలో పురుషోత్తపురం కొత్తలి పేరంటాలపాలెం గ్రామాలలో పింఛన్లు తనిఖీ చేపట్టారు. ఎండిఓ, ఎండిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## రోడ్ పనులను పరిశీలించిన కార్పోరేటర్ చిన్న తల్లి

అనకాపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



84వ డివిజన్ సిరసపల్లి గ్రామంలో జీవీఎంసీ మంజూరు చేసిన 20 లక్షలు నిధులతో రోడ్డుకు ఇరుపక్కల కాలువలు సిమెంట్ రోడ్డు నిర్మాణాల పనులను మంగళవారం కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి, వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదంశెట్టి నీల బాబు పరిశీలించారు. సిరసపల్లి గ్రామ ప్రజలు ఎప్పటి నుండో రోడ్డు కాలువ లేకపోవడంతో ఇబ్బం దులు పడుతున్నామని కార్పొరేటర్ చిన్నతల్లి దృష్టికి తీసుకు రావడంతో జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో గ్రామ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి 20 లక్షలు నిధులను మంజూరు చేసే విధంగా కృషి చేశామని చెప్పారు. టెండర్ల కార్యక్రమం పూర్తి అయిన వెంటనే నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఇంజనీరింగ్ అధికారులు ఇచ్చిన క్వాలిటీ నిర్మాణ పనులు నాణ్యతతో పనిచేయాలని కాంట్రాక్టర్ కు కార్పొరేటర్ చిన్నతల్లి సూచనలు చేశారు. వారం రోజుల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయని వాటరింగ్ పూర్తి అయిన వెంటనే ప్రజలు వినియోగంలోకి రోడ్లు కాలువలు వస్తాయని తెలిపారు. సిరసపల్లి సన్యాసిరావు, సిరసపల్లి సత్తిబాబు, రాజు సురేష్ పాల్గొన్నారు.

## గీతా జయంతి - ఆవగింజలపై శ్రీ భగవద్గీత శ్లోకాలు



మాకవరపాలెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

పరమ పవిత్ర గ్రంథం శ్రీభగవద్గీత (గీతా-జయంతి) పుట్టినరోజు సందర్భంగా సూక్ష్మ చిత్ర కళాకారుడు బి.రవికుమార్ 700 శ్లోకాలు దోస గింజలపై లిఖించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే భగవద్గీతను డిసెంబర్ 11వ తేదీన గీతా-జయంతిగా భావిస్తారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 6నెలలపాటు శ్రమించి దోస గింజలపై శ్లోకాలను లిఖించడం జరిగిందన్నారు. భగవద్గీత లోని 18 అధ్యాయాల 700 శ్లోకాలు 23,801 దోస గింజలపై వ్రాయడం జరిగిందన్నారు.



## వైసిపి యూత్ అధ్యక్షులుగా రాజబాబు

మాకవరపాలెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మాకవరపాలెం మండల వైఎస్సార్సీపీ యూత్ అధ్యక్షులుగా రుత్తల రాజబాబు నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో మండల వైఎస్ ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులుగా రాజబాబును ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామానికి చెందిన రాజబాబు వైఎస్ఆర్సిపికి పార్టీ ఆవిర్భావం నుంచి చురుకైన కార్యకరగా పనిచేశారు. ప్రస్తుతం తూటిపాల ఎంపీటీసీగా రాజబాబు సతీమణి కొనసాగుతున్నారు. మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులుగా ఎన్నికైన రాజబాబు మాట్లాడుతూ నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తనపై నమ్మకంతో అప్పగించిన గురుతర బాధ్యతను, పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. మాకవరపాలెం మండలంలో వైఎస్ఆర్సిపి యువకులు, కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు...

ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



గ్రామాలలో అపరిష్కృత సమస్యలు పరిష్కారానికే అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ కె.వరహాలు తెలిపారు. పట్టణంలోని ధర్మవరంలోని మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.తహసిల్దార్ వరహాలు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యలు పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ సమస్యలకు సంబంధించిన ప్రజల నుండి రీసర్వే కార్డులు, పెన్షన్లు, భూముల రీసర్వే, సరిహద్దుల నిర్ధారణ, పట్టాదార్ పాస్ పుస్తకాల మంజూరు, సమస్యలపై 23 జీలు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిటి, మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సరుగుడు తొక్కకు అగ్గిపెట్టి ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన రైతు

కసింకోట, డిసెంబర్ 10, ప్రభాతవార్త



సరుగుడు తొక్కు కు అగ్గిపెట్టి ప్రమాదవశాత్తు అగ్నికేరా లాంటి కొని రైతుమృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కసింకోట సిఐ అల్లు స్వామినాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తాళ్లపాలెం గ్రామానికి చెందిన రైతు తోరం చిన్ననాయుడు(58) తన భూమిలోని సరుగు తోటను తీసివేయగా భూమిలో ఉన్న సరుగుడు సరుగుడుతొక్కకు అగ్గిపెట్టగా అగ్నికి అలలు ఉధృతంగా లేవడంతో రైతు చిన్నమనాయుడుకు అంటడంతో మృతి చెందారు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు అని తెలిపారు. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె.లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశ రాజధానికి చేరుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నక్కపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



జాతీయ ఉత్తమ అవార్డుకు అనకాపల్లి జిల్లా నుంచి ఎంపికైన పలు పంచాయతీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు దేశ రాజధాని ఢిల్లీకి మంగళవారం చేరుకున్నారు. బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డుతో పాటు కోటి రూపాయల చెక్కును పంచాయతీ అభివృద్ధి కోసం అందుకోనున్న విషయం తెలిసిందే.! ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీష రాణి ఆధ్వర్యంలో డివిజిపిఓ మూర్తి, జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి, నక్కపల్లి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు తోపాటు ఆ గ్రామ సర్పంచులు రెడ్డి వరహాలుతోపాటు మరో సర్పంచ్, ఆ గ్రామ కార్యదర్శులు నరసింహారాజు, నర్సింగరావులతోపాటు పలువురు చేరుకున్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి..

ఎలమంచిలి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు టౌన్ ఎస్ఐ సావిత్రి తెలిపారు. టౌన్ ఎస్ఐ సావిత్రి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి కట్ రోడ్డు చెట్టు దగ్గర స్పృహ తప్పి పడిపోయినట్టు తమకు సమాచారం అందించిన వెంటనే 108 వాహనంలో ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసి అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలియజేశారని తెలిపారు. దీనిపై మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు.

## మహిళలు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలి..

నర్సీపట్నం,డిసెంబర్ 10,ప్రభాతవార్త




మహిళలు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని ఐద్వా జిల్లా నాయకులు ఎల్. గౌరి, కేవి సూర్యప్రభ డిమాండ్ చేశారు. మంగళవారం మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐద్వా ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తవీధిలో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం, మాదకద్రవ్యాలు, గంజాయి వాడడాన్ని అరికట్టాలన్నారు. మద్యాన్ని ఆదాయం వనరుగా చూడరాదని చెప్పారు. ప్రభుత్వాలు అనుసరించే విధానాల మూలంగా మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతూ, నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. కుటుంబాలు గడవడం కష్టంగా ఉందన్నారు. ఐద్వా నాయకులు ప్రసన్న, రాజేశ్వరి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ విద్యా నికేతన్‌కు జాతీయ అవార్డు..

ఎలమంచిలి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఆర్గనైజషన్ జాతీయస్థాయిలో అవార్డు ఈ ఏడాది పట్టణంలో గౌరీ విద్యానికేతన్ పొందింది. ఈ అవార్డుకు దేశవ్యాప్తంగా 600 స్కూల్ సెలెక్ట్ చేయగా ఆంధ్రప్రదేశ్‌లో 45 స్కూల్స్ ఎంపిక చేసి ఈనెల 6న హైదరాబాద్ హైటెక్ సిటీ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఈ అవార్డులు అంద చేసారు. ఈ ఎంపిక స్కూల్ స్ట్రక్చర్, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రతిభ, బోధన విధానం, స్కిల్ ట్రైనింగ్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేశారు. ఈ అవార్డును శ్రీ గౌరీ విద్యా నికేతన్ ప్రతినిధి బీసెట్టి ప్రసాద్ అందుకున్నారు. జాతీయ అవార్డు ఎంపిక పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## రాజయ్య పేటలో రోడ్డు పనులు ప్రారంభం



నక్కపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట లోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర హోం విపత్తు నిర్వహణ నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రోడ్లుకు సర్పంచ్ పిక్కి అప్పలనర్స, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, చేతుల మీదుగా రోడ్ల పనులు మంగళ వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, మాజీ ఉప సర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, అంగన్వాడి టీచర్ పిక్కి పైడితల్లి, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఐ టిడిపి అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు మడదా రాంబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్, వార్డు సభ్యులు మైలపిల్లి మహేష్ బాబు, వాసపల్లి శివాజీ, రమణ, బొంది బాబురావు, సర్పంచ్ శంకర్రావు, బొంది దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కిషోరీ బాలికల రక్షణకు చేయి చేయి కలుపుదాం..

గొలుగొండ , డిసెంబర్ 10, ప్రభాతవార్త



"కిషోరీ వికాసం" కార్యక్రమంపై మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బాలికల వికాసం,రక్షణపై ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించారు. మండలంలో ఉన్న 20 గ్రాముల సచివాలయాల్లో కమిటీలకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారి ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సిడిపిఓ శ్రీ గౌరీ తెలిపారు. ప్రస్తుత సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసంఘటిత దాడులపై అవగాహన కల్పించాలని సూచించారు. వికసించే దశలో జరుగుతున్న దాడులు ఎదుర్కోవాల్సిన అంశాలపై వివరించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశంపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించాలని, విద్యకు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా హాజరైన అతిథులు అన్నారు. ప్రతి పంచాయతీకి కమిటీ ఏర్పాటు చేసి వాటి నిర్వహణలో కిషోర్ బాలికలను అనుసంధానం చేస్తామన్నారు. నెలలో నాలుగు రోజులు సమావేశం వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు. అవగాహన కల్పించే విధంగా గోడపత్రికను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. న్యూట్రిషన్‌పై విశ్రాంతి ఉద్యోగిని కృష్ణవేణి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ అంశాలపై అవగాహన కల్పించిన ఎస్ ఐ పి రామారావు, ఏపీఓ కరుణానిధి, ఎంఈఓలు సత్యనారాయణ, మూర్తి, డాక్టర్లు హరి ప్రవీణ్, ధనుంజయ్, అంగన్వాడి సూపర్వైజర్లు, సత్యవతి, సత్యప్రభ హాజరైన సిబ్బందికి కిషోర్ బాలికల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జంప తల్లి అమ్మ వారి పండుగ

ఎలమంచిలి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం గ్రామ దేవత శ్రీ జంపమాంబ వారి పండగ మంగళవారం గ్రామస్తులంతా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5గంటల నుండి భక్తులు బారుల తీరి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, రవిక సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు అమ్మవారి గుడి వద్ద భక్తులకు సౌకర్యాలు క్యూ లైన్లు ఏర్పాటు చేసి ప్రసాద్ వితరణ జరిపారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, కౌన్సిలర్ కర్రీ లక్ష్మి, కూటమి నాయకులు కర్రీశివ, ఎల్లపు గోపి, కర్రీ ఝాన్సీ, ప్రసాద్, కర్రి స్వామి, పిల్లా గణేష్, కోరుబిల్లి సత్య నారాయణ, బద్ధపు శ్రీను, గొర్రె నానాజీ, కరణం రవి, పలమరశెట్టి వెంకట్, అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి మందుగుంట సామాగ్రి వెలిగించారు.

## జోగంపేట హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

గొలుగొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



కౌశల్ సైన్స్ ప్రతిభ పోటీలకు జోగంపేట హైస్కూల్ విద్యార్థులు ఇట్లు ప్రధాన ఉపాధ్యాయులు సరోజినీ తెలిపారు. కౌశల్ సైన్స్ ప్రతిభ పోటీలు-2024 రాష్ట్ర స్థాయి పోటీలకు పాఠశాల నుండి విద్యార్థులు ఆర్.రేష్మా, పి.స్వాతి, వి.కిరణ్ కుమార్ ఎంపిక య్యారని స్కూలు కోఆర్డినేటర్ ఎం.బానుచందర్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు మంగళవారం ఇంచార్జి హెచ్.ఎం బి.సుబ్బారావు తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ఈనెల 6న జిల్లా స్థాయిలో జరిగిన కౌశల్ వివిధ ప్రతిభ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. నెల 29,30 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంపీ శ్రీనివాసరావు,ఆర్. శ్రీనివాసరావు,బి అప్పారావు, జి.రవీంద్రబాబు, వి.అంభిక బి.లోవరాజు, ఎన్.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం.. ఊపిరి పీల్చుకున్న పోలీసులు...

నక్కపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు జాతీయ రహదారిపై మంగళవారం పెద్ద ప్రమాదం తప్పింది.! ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఏమీ కాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. నలుగురు ప్రయాణిస్తున్న ఒక కారు వేంపాడు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీలు తప్పించబోయి డివైడర్ను ఢీ కొట్టి తుని వైపు వెళ్లే రహదారి లోపలికి వెళ్లి పోవడంతో ఒకసారిగా బోల్తా పడింది. ఈ సంఘటన గమనించిన పోలీసులు స్థానికులు అక్కడికి చేరుకొని కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు బయటకు తీశారు. ఏ ఒక్కరికి ఎటువంటి ప్రమాదం కాకపోవడంతో ఒక్కసారిగా పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. హైవే సిబ్బంది సీఐకే. కుమార్ స్వామి, ఎస్సై సన్నీ బాబు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ నియంత్రించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.




## పాత ముద్దాయిలకు ఎక్సైజ్ సిఎవి రామకృష్ణ కౌన్సిలింగ్

గొలుగొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



మద్యం సారా అక్రమ అమ్మకాల్లో పట్టుబడి కేసులు నమోదైన మాజీ ముద్దాయిలకు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ గొలుగొండ శాఖ సిఐ వి రామకృష్ణ మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అక్రమంగా తరలించిన అమ్మకాలు జరిపిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. నిబంధనలకు అనుగుణంగానే వ్యవహరించాలని గ్రామాల్లో బెల్ట్ షాపులు, సారా అమ్మకాలు పూర్తిగా నిషిద్ధమని సిఐ అన్నారు. నిబంధనలను అతిక్రమించి అమ్మకాలు జరిపితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తగ్గిన చర్యలు తప్పవని అన్నారు. ఇప్పటికే కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారని మరొకసారి కేసు నమోదు అయితే తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారమే విధివిధానాలు కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ రహీం, సిబ్బంది, పాత కేసుల ముద్దాయిలు పాల్గొన్నారు.

## 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

గొలుగొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 12 గురువారం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మేరీ రోజ్ తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. పలు అంశాలపై చర్చ నిర్వహించి చేపట్టవలసిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది హాజరు కావాలన్నారు.

## అమ్మవారి వెండి రథాన్ని ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

అనకాపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి మహోత్సవాలు భాగంగా ఆలయానికి భక్తులు దాతలు సహకారంతో సుమారు 100కేజీలతో తయారు చేసిన వెండి రథాన్ని మంగళవారము రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ప్రారంభించారు. ముందుగా వాసవి మాతకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అమ్మవారి ఆలయ శతజయంతి ఉత్సవాల్లో తనను కూడా పాల్గొని అవకాశం ఇచ్చిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. పేద ఆర్యవైశ్యులకు రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి గ్రామానికి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరిం చారు. శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి వెండి రథం పట్టణ పురవీధుల్లో ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దాతలకు టీజీ వెంకటేష్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. వెండి రథం ప్రాజెక్ట్ చైర్మన్ అర్రెపు కామేశ్వరరావు (కామేష్). రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ, పైడా విద్యాసంస్థ చైర్మన్ పైడా కృష్ణ ప్రసాద్, వాసవి సత్ర సముదాయం ప్రధాన కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్య, ప్రముఖ పారిశ్రామికవేత్త రాయపూడి గణేష్, రథసాలను ప్రారంభించిన గ్రంధి శ్రీనివాస్ రావు. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. వెండి రథం ప్రాజెక్ట్ సభ్యులు. ఉప్పల రవిరాం జవహర్, గుంపిన రమేష్ గుప్తా, తాటికొండ నూకయ్య శెట్టి, ఉప్పల శ్రీరామ్, కొత్తూరు లక్ష్మాజి,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల నిర్మాణం..

నక్కపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

నక్కపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు ల ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గొడుగుల బంగా రాజు ఆధ్వర్యంలో అవ్వారి వీధిలోని మంగళ వారం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ పనులను వార్డు సభ్యులు గొడుగులు బంగారాజు ప్రారంభించారు. వీధి వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుతకాల రాజు, కుమార్, పద్మావతి, నల్లల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు నాగబాబు తదితరులు ఉన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ అండ్ బి అధికారులు


చోడవరం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



చోడవరం బి.ఎన్. రోడ్డులో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బీఎన్ రోడ్డు వెంకన్నపాలెం ఇరుకు మధుము వద్ద పార్టీ శ్రేణులతో కలిపి మంగళవారం సిపిఐ కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారులు నిద్రమత్తులో వ్యవహరిస్తున్నారని నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఇరుకు మధుం వద్ద హెచ్చరిక బోర్డులు కానీ అదేవిధంగా రక్షణ గోడలు నిర్మాణం చేయడంలోని నిర్లక్ష్యం చేస్తూ ఉన్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం కు ప్రజలు పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల బుద్ధి చెప్పిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ఈ ప్రభుత్వం కూడా ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అదే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రజల ప్రాణలతో చెలగా టమాడుతున్న ఆర్ అండ్ బి అధికారులకు, స్థానిక శాసనసభ్యుడు నిద్రమత్తులోంచి తటిలేపి రోడ్లుపైన ఉన్న ఇరుకమోధాలు రక్షణ గోడలు నిర్మాణం చేపట్టాలని అధికారులును ఆదేశించాలన్నారు. ప్రమాదాలు జరుగుతున్న కుటుంబాలకు ప్రాణ నష్టం జరిగితే దాని బాధ్యత పూర్తిగాస్థానిక శాసనసభ్యుడు, ఆర్ అండ్ బి అధికారులు బాధ్యత వహించవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజల ప్రాణాలను చులకనగా చూడడం సరైనది కాదని, ఇరుకు మాదాలు పై రక్షణ గోడలు నిర్మించక పోతే ఆర్ అండ్ బి కార్యాలయాన్ని అదేవిధంగా స్థానిక శాసనసభ్యుడు కార్యాలయాన్ని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.

## 6 కోట్లతో గ్రామీణ రహదారులకు మహర్దశ నిధులు మంజూరు

నక్కపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలోని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో పలు బీటీ రోడ్లు మరమ్మతులు, పలు రహదారుల్లో గ్రావెల్ తోపాటు డ్రైనేజీలు నిర్మాణాలకు సుమారు 6 కోట్లు మంజూరు అయిందని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. మంగళవారం స్థానిక విలేకరుల తయారు మాట్లాడుతూ జాతీయ రహదారి నుంచి గుడిచర్ల మీదుగా చీడికను కలుపుకొని జి. జగన్నాథపురం గ్రామం వరకు కోటి 62 లక్షలు జాతీయ రహదారి నుంచి చిన్న రాంబద్రపురం వరకు కోటి 20 లక్షలు జి. జగన్నాథపురం నుంచి ముకుందరాజుపేట వరకు 50 లక్షలు ఎంఆర్ పేట దోసలపాడు వరకు 32 లక్షలు గునుపూడి నుంచి పాయకరావుపేట మండలం గోపాలపట్నం కోటి 35 లక్షలు రహదారులు మరమ్మత్తులకు నిధులు మంజూరయ్యే అని ఆయన చెప్పారు. ఇదే కాకుండా సుమారు 42 పనులకు సంబంధించి గ్రావెల్ రోడ్లు డ్రైనేజీలకు నిధులు మంజూరయ్యాయని అమలాపురం, బంగారమ్మపేట, చిన్నదొడ్డిగళ్ళు, చిన్నతీనార్ల, డొంకాడ, దోసలపాడు, జీజే పురం గునుపూడి ముకుంద రాజుపేట నెల్లిపూడి ఎన్. నరసాపురం, పెద్దొడ్డిగల్లు, పెద్ద బోధిగలం, రమణయ్యపేట, ఉపమాక, వేంపాడు గ్రామ పంచాయతీలకు ఈ నిధులు మంజూరయ్యని చెప్పారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు ఈ గ్రామాల ప్రజలు రుణపడి ఉంటారని చెప్పారు. ఐదు సంవత్సరాలలో జరిగిన పనులు ఐదు నెలల్లో రహదారులు కారు కోట్లు మంజూరు చేయడం గొప్ప విశేషమని వెంకటేష్ అన్నారు. భవిష్యత్తులో ఇంకా రహదారులు మంజూరు నిధులు మంజూరు కానున్నాయని చెప్పారు. ఆయనతోపాటు కూటమి నాయకులు పేకేటి రాజారావు, ఉపసర్పంచ్ వేంపాడు అయినంపూడి అప్పలరాజు, అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్రావు ,పెద్ద బోదిగల్లం సర్పంచ్ మునిషా బేగంతో పాటు పలువురున్నారు.

## షెడ్యూల్ ప్రాంతాల్లో ఆది వాసులకు ఉద్యోగ భద్రత చట్టం తీర్మానం చేయాలి..

ఎటపాక, డిసెంబర్ 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 48గంటల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. దీక్షలను బంగారు, వెంకటేశ్వర్లు తాటి రవి ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షలు ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ప్రాంత ంలో ఆర్టికల్ 24(1) పేరా 5(1) పేరలో మార్పులు చేర్పులు చేసి షెడ్యూలు ప్రాంతాలలోని ఉపాధ్యాయ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్, మెడికల్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ ఇతర శాఖలో ఉద్యోగాలను స్థానిక ఆదివాసి యువతి, యువకులతో భర్తీ చేయాలని అన్నారు. ఆదివాసులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు అని పేర్కొన్నారు. ఆదివాసీల కోసం ఏర్పాటు చేసిన అన్ని ఐటీడీఏ లు ఆదివాసులు అభివృద్ధి గురించి ఆలోచించి ప్రభుత్వానికి నివేదికలను సమర్పించాలని కోరారు. అలానే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఉన్న ఆదివాసి ఎమ్మెల్యేలు తమ ప్రాంతంలో ఉన్న ఆదివాసి యువతీ యువకుల కోసం ఉద్యోగ భద్రత చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసులకు భారత రాజ్యాంగం కల్పించిన 1/ 70 ,పిసా చట్టం , అటవీ హక్కుల చట్టాలు ఉన్న షెడ్యూల్ ప్రాంతాలలో వాటినీ అమలు చేసే అధికారులు చాలా అరుదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురుకుల పాఠశాల ల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలను సకాలంలో చెల్లిస్తూ ఇప్పుడు ఉన్న రేట్ల ప్రకారం వారికి కనీస వేతనం 25 నుంచి 30 వేల వరకు పెంచాలని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మల దుర్గారెడ్డి, మండల శాఖ మీడియం సురేష్, సవలం వెంకటేష్, గుండి లక్ష్మయ్య, కుంజ వినోద్, కురుసం రాజశేఖర్, తెల్లం నవీన్ బాబు, తాటి ముదిరాజు, గుండి అంజిబాబు, తెల్లం నాగరాజు, తెల్లం ముఖేష్, పూనం అంజిబాబు, పోడియం శ్యామల, తెల్లం జంపన్న, పాల్గొన్నారు.

## పాడేరులో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రచార రధం

పాడేరు,డిసెంబర్10,ప్రభాతవార్త



విజయవాడ ఇంద్రకీలాధ్రి పై కొలువై ఉన్న మన అందరి ఆరాధ్య దైవము శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రచార రధం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తుల సందర్శనార్థం రావడం జరిగింది.పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, ప్రచార రథానికి సాదర స్వాగతం పలికినారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు మోదకొండమ్మ ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, గూడెపు ప్రకాష్, దన్నేటి పలాస రాము, పిట్ట నవీన్ శివరాత్రి శ్రీనివాస్ బొడ్డు ముక్కందరావు, వియ్యపు అప్పల రాజు, భక్తులు పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాలలో శ్రీ కనకదుర్గ అమ్మవారి విశిష్టతను ఆధ్యాత్మిక, భవాని, మాల ధారాలను, కార్యక్రమాలను వివరిస్తూ డిసెంబర్ 25 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గణేష్‌కు సత్కారం

పాడేరు,డిసెంబర్10, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సభవరపు గణేష్ పాడేరు పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గణేష్‌కు పులబొకె అందజేసి శాలువా కప్పి ఘనంగా బొర్రా నాగరాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి పరవాడ సురేష్, రాష్ట్ర ప్రొఫెషనల్ వింగ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ మృతుల బాధిత కుటుంబానికి రూ.3 లక్షలు ఆర్థిక సహాయం

పాడేరు,డిసెంబరు10, ప్రభాతవార్త



పెదబయలు మండలం కిముడుపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ రూ.3 లక్షల తక్షణ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసారు. కొర్రా మోహనరావు భార్య లక్ష్మి, పెద్ద కుమారుడు సంతోష్, కూతురు అంజలి విద్యుత్ ప్రమాదంలో సోమవారం మృతి చెందిన ఘటన విధితమే. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ చేతుల మీదగా శుక్రవారం రూ.3లక్షల చెక్కును అందజేసారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.బాధితులకు ఒక్కొక్కరి రూ.5 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాధిత కుటుంబానికి ముందుగా రూ.3 లక్షలు అందించామని పరిహారం విడుదలైన తరువాత రూ.12 లక్షలు అందిస్తామన్నారు. డిఆర్ఓ కె.పద్మలత, పెదబయలు తహసిల్దార్ రంగారావు, మహిళా పోలీస్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13 నుండి రెవెన్యూ సదస్సులు..

పాడేరు,డిసెంబరు10,ప్రభాతవార్త



ఈనెల 13వ తేదీ నుండి జనవరి 10 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నామని పాడేరు తాహసీల్దార్ వంజంగి త్రినాదరావు మంగళవారం వెల్లడించారు. మండలంలోని 26 పంచాయతీల సచివాలయం పరిదిలో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5గంటలకు వరకు సద స్సులు నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుండి వినతులు స్వీకరించి భూమి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 13న పాడేరు సచివాలయం పరిధిలో పాతపాడేరు, 14న గుత్తులపుట్టు పంచాయతీ గబ్బంగి లోను, 16 మినుములూరు సచివాలయం, వంట్లమామిడి పంచాయతీ మోదాపల్లి, 17 డోకులూరు పంచాయతీ డి.గొందూరు, మధ్యాహ్నం 2గంటల నుండి కాడెలి, 18 ఇరడాపల్లి సచివాలయం పరిధిలో బడిమెల, 19 తుంపాడ, కిందంగి సచివాయలం మధ్యాహ్నం వంతాడపల్లి, 20న వంజంగి, 21న గుత్తుల పుట్టు పంచాయతీ ముంచంగిపుట్టు, 23 సలుగు, 24 గొందెలి సచివాలయం పరిధిలో కించరు, 26 ఇరడాపల్లి, 27 ఐనాడ, 28 లగిశపల్లి, 30న చింతలవీధి, 31న గొందెలి, జనవరి 2న దేవాపురం, 3నడోకులూరు, 4న మినుములూరు సచివాలయం పరిదిలో పనుగుపల్లి, 6న గుత్తులపుట్టు, 7న తుంపాడ సచివాలయం పరిదిలో కుజ్జెలి, 8న డోకులూరు సచివాలయం పరిదిలో బరిసింగి, 9న వంతాడపల్లి సచివాలయం కిండంగిలోను, 10న వంట్లమామిడిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## మంచు ముసుగులో మన్యం

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని మంగళవారం ఉదయం మన్యంలో మంచు ముసుగు అలుముకుంది. ఉదయం నుంచి పది గంటల వరకు మంచు వీడకపోవడంతో రహదారులు కనిపించ కాపోవడంతో అరకు పాడేరు జాతీయ రహదారి లో వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణం సాగించారు. పర్యటక కేంద్రం అంజోడ సిల్క్ ఫారం వద్ద పర్యాటకులు చేరుకుని మంచులో ఫోటోలు తీసుకుని గడపారు. చలితీవ్రతతో జర్కిన్లు, మంకీక్యాప్ ఎప్పుడు వేసుకొని మనుసులో ప్రయాణం సాగించారు.

## అన్నదాతకి అండగా వైఎస్ఆర్‌సీపీ 13న ఉద్యమం..

పాడేరు,డిసెంబర్10,ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు, పాడేరు మాజీ శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి జి.మాడుగుల మండల ఎంపీటీసీలు, సర్పంచ్, పార్టీ ముఖ్య నేతలతో మంగళవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసారు. మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేతగానితనంతో మద్దతు ధర అందక అల్లాడుతున్న అన్నదాతకి అండగా నిలిచేందుకు కదిలి వస్తున్న వైస్సార్సీపీ అన్ని విధాలుగా అన్నదాతలకు అండగా ఉంటుందని ఆమె అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రశ్నిస్తూ ఈ నెల 13న రైతాంగ సమస్యల కోసం రైతులతో కలిసి వైసిపి ఉద్యమ బాట నిర్వహిస్తుంద కావున ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు, కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ విజయవంతం చేయాలని భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యమంలో జి.మాడుగుల మండల ఎంపీటీసీలు, సర్పంచ్, కన్వీనర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అపార్ నూరుశాతం పూర్తి కావాలి...

రాజవొమ్మంగి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

అపార్ చేయాల్సిన వివరాలను వెంటనే అందించి నూరుశాతం పూర్తి కావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె. వి.వి.సత్యనారాయణ దొర అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎం.ఇ.ఒ మాట్లాడుతూ జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు కావాల్సిన అవసరమైన వివరాలను ఇవ్వాలన్నారు. రేపటి నుండి 5,178 మంది విద్యార్థులకు నివేదించే ఎస్.ఎ.1 పరీక్షల ప్రశ్నపత్రాలను ఉపాధ్యాయులకు ఎం.ఇ.ఒ పంపిణీ చేశారు. ఎం.ఇ.ఒ కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి, సీఆర్పీలు డి.శ్రీనివాస్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, విష్ణువర్ధన్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించాలి..

పాడేరు,డిసెంబర్10, ప్రభాతవార్త



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విశాఖలో కలిసి గిరిజన ప్రాంత సమస్యలు అలాగే గిరిజన ప్రాంతం గురుకుల పాఠశాల, కళాశాలలో పని చేస్తున్న ఉద్యోగుల సమ స్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గురుకుల పాఠశాల కళాశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఎన్నో రోజులు పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చూడాలని అదే విధంగా గిరిజన ప్రాంతంలో సమస్యలను పరిస్కారం చేయడానికి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.

## కూటమి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వైసీపీ నిరసన గళం

అరకులోయ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో 6 నెలల కూటమి ప్రభుత్వ కాలంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చినటు వంటి ఏ హామీలను కూడా నెరవేర్చకుండా మోసపూరితమైనటు వంటి విధానాలతో ముందుకు వెళుతున్నటు వంటి కూటమి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వైఎస్ ఆర్సిపి అధినేత డా.వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి నిరసన గళం తెలియజేయునున్నట్లు అరకులోయ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం, ఎమ్మెల్సీ డా.కుంబా రవిబాబులు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం అరకులోయలో వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. మోసపూరిత విధానాలతో ముందుకు వెళుతుందని దీనిని వైసిపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజలకు అందగా వైసీపీ పార్టీ ముందుండి పోరాడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ముందుగా ఈనెల 13వ తేదీన రైతాంగం సమస్యల మీద వైసీపీ నాయకులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయకు రైతులతో కలిసి ర్యాలీ, విజ్ఞాపన పత్రం అందజేత కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 27న విద్యుత్ సమస్యల మీద, వచ్చేనెల మూడవ తేదీన విద్యార్థులకు సంబంధించినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ వంటి సమస్యల మీద ఆయా రోజుల్లో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి జిల్లా కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. కాగా అన్నదాతకు అండగా వైఎస్సార్సీపి ఉంటుందన్నారు. తక్షణమే రైతుకు పెట్టుబడి సాయం, ఏడాదికి 20 వేల రూపాయలు ఇవ్వాలని, రైతు సమస్యలు పరిష్కరించాలని, సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ముఖ్య నాయకులు కమిడి అశోక్, పాంగి చిన్నారావు, నరసింగరావు, ఎంపీటీసీ రామ్మూర్తి, నర్సింగ్, శత్రుఘ్న, నగేష్, గుడివాడ ప్రకాష్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.:

## విద్యుత్ షాక్ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి..

పాడేరు,డిసెంబర్10,ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వారి కుటుంబానికి 10లక్షల చొప్పున 30 లక్షలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పొలనరస డిమాండ్ చేసారు. పెదబయలు మండలం, కిముడుపల్లి పంచాయతీ,గాడుగుపల్లి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. హృదయ విదరమైన ఈ సంఘటన లో లక్ష్మి (32) పిల్లలు ఇద్దరు కరెంట్ షాక్ తో తల్లి కొడుకు కూతురు మరణించారు. దీనిపై అధికారులు తక్షణమే విచారణ జరిపి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఒక గ్రామంలో ఒక కరెంటు స్తంభం మార్చాలంటే ఒక పర్మిషన్ తీసుకుని కరెంటు స్తంభం మార్చ వచ్చు .అన్ని స్తంభాలు జీవో టేకింగ్ చేసి ఉంటారు.ఈ ఘటన ఏజెన్సీ ప్రాంతంలో జరగడం బాధాకరం అన్నారు.ఈ రకమైన ఘటన దారుణమైందన్నారు.దీనికి ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి కనుక ఆ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోనీ నష్టపోయిన వారికి 10 లక్షల చొప్పున 30 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అప్పలనరస అన్నారు.

## ల్యాబ్ అసిస్టెంట్ అనూజ్ సింగ్ పటేల్, ప్రిన్సిపాల్ సి.హెచ్.ప్రభాకరరావులు సస్పెండ్

పాడేరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త

బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, ఎంఆర్ఎస్ పాఠశాలను సందర్శించారు. బాలకపై అఘాయిత్యానికి పాల్పడిన ల్యాబ్ అసిస్టెంట్ అనూజ్ సింగ్ పటేల్‌ను సస్పెండ్ చేసారు. అదే విధంగా ప్రిన్సిపాల్ సి.హెచ్. ప్రభాకరరావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. విలేఖరులతో పీఓ మాట్లాడుతూ 2న అఘాయిత్యం జరిగితే 5వ తేదీ వరకు అధికారుల దృష్టికి తేలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. స్కూలు పని చేస్తున్న ల్యాబ్ అసిస్టెంట్ పాఠశాల విద్యార్దిని పై అఘాయిత్యానికి పాల్పడ్డాడని సబ్ కలెక్టర్ కార్యాలయం ఉద్యోగి ద్వారా సమాచారం తెలుసుకుని సబ్ కలెక్టర్ విచారణ చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్పీగారితో చర్చించి బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన అనూజ్ సింగ్ పటేల్ను అరెస్టు చేసి అతనిపై ఫోక్సో చట్టం నమోదు చేసి అరెస్టు చేసామన్నారు. సెక్షన్ 5సి, సెక్షన్ 5ఎఫ్. సెక్షన్ 5ఎల్ కింద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై జిల్లా గిరిజన సంక్షేమాధికారి నేతృత్వంలో ఐసిడి ఎస్ అధికారులతో ఎంక్వైరీ కమిటీ వేయడం జరిగిందన్నారు. సమగ్రమైన విచారణ చేసి చర్యలు తీసుకుంటా మన్నారు. బాధిత బాలికకు వైద్య పరీక్షలు చేయించిడం జరిగిందన్నారు. అబ్జర్వేషన్ ఉంచామని చెప్పారు. బాధిత బాలికకు అన్ని విధాల కాపాడతామని తిరిగి వేరే ఇఎంఆర్ఎస్ పాఠశాలలో చేర్పిస్తామన్నారు. అన్ని యాజమాన్యాల పాఠశాలలో ఐసిడిఎస్, వన్‌స్టాప్ సెంటర్ అధికారులతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గత నెలలో బంధవీధి పాఠశాలలో జరిగిన సంఘటనపై ఎంపిడిఓ కార్యాలయం సిబ్బందిపై ఫోక్సో కేసు పెట్టి జైలుకి పంపించా మన్నారు. మైనర్ బాలికలను లైంగికంగా వేధిస్తే ఫోక్సోకేసు నమోదు చేస్తామన్నారు. బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరిజన సంక్షే శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, గురుకులం ప్రిన్సిపాల్ మూర్తి, సిడిపి ఓ ఝాన్సి లక్ష్మి, వన్స్టాప్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ పితామహుడు చెన్నుపాటి వర్ధంతి కార్యక్రమం

రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కామ్రేడ్ చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి వేడుకలు మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల యు.టి.ఎఫ్ అధ్యక్షులు పి.సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఘన నివాళులను అర్పించారు. యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్‌ని చెన్నుపాటి లక్ష్మయ్య 1974 ఆగస్టు 10న స్థాపించడం జరిగిందన్నారు. ఉపాధ్యా యుల హక్కుల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. జిల్లా కౌన్సిలర్ బొజ్జియ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘానికి జవసత్వాలను కలిగించారన్నారు. జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంఘ స్వాతంత్ర్యం లేదని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించు కునేంత వరకూ లక్ష్మయ్య పోరాటం చేశారు. 1962లో లక్ష్మయ్య గుంటూరు జిల్లా ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా ఎన్నికయ్యారన్నారు. మహిళా కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ 1968 డిసెం బరు 9న చెన్నుపాటి అస్తమించారన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని ఆయన ఆశయ సాధన కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, సుబ్బారావు, బొజ్జియ్య, ఉదయ్, శ్రీను, పైడిమల్లి, రమణ, రమేష్, మూర్తి, సతీష్, రామకృష్ణ, చంద్రశేఖర్, లక్ష్మీ ప్రసన్న, వెంకటలక్ష్మి, రాధ, చిట్టిబాబు, గంగరాజు పాల్గొన్నారు

## గిరిజన గ్రామాల్లో సీపీఎం రగ్గులు పంపిణీ

అరకులోయ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



శారద ట్రస్ట్, గిరిజన సంఘం ఆధ్వర్యంలో మం గళవారం సిపిఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు, కార్యదర్శి వర్గసభ్యులు కొర్రా మగ్గన్న గిరిజన గ్రామాల్లో రగులను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా గిరిజన సంఘం నాయకులు అరకులోయ మండలం సిరిగాం పంచాయతీ, నడిమి వలస, సంధి వలస పివిటిజి గ్రామాలకు చేరుకుని అక్కడి నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఏజెన్సీలో ప్రస్తుతం చలి విపరీతంగా ఉండడంతో చలి నుండి ఉపశమనం పొందేందుకు వీలుగా సుమారు 50 కుటుంబాలకు గిరిజన సంఘం, శారద ట్రస్ట్ సహకారంతో రగ్గులను పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. కాగా ప్రభుత్వం కూడా స్పందించి గిరిజన కుటుంబాలకు రంగులను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నాయకులు జి.కూర్మన్న, పాంగి నాగేష్, లక్ష్మి, స్వాతి, శాంతి, సురేష్, సన్యాసి, భారతి, రెండు గ్రాముల ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.

## సచివాలయ గ్రేడ్-2 లైన్ మెన్ బదిలీ

రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త

చెరుకుంపాలెం సచివాలయ గ్రేడ్ .2 లైన్ మెన్ బొమ్మిడి వెంకటరమణ కాకినాడ బదిలీ అయ్యారని ఇన్ చార్జ్ ఏ. ఇ.కె. అబ్బాయిదొర తెలిపారు.రాజవొమ్మంగి మండలంలో బిల్ కలెక్టర్, ప్రాంఛైజీ వర్కర్, గ్రేడ్.2 లైన్ మెన్ గా 22 సం. పాటు ఇదే మండలంలో పని చేయడం జరిగిందని వెంకటరమణ వెల్లడించారు. మండలంలో అందరికి వెంకటరమణ సుపరిచితులు కావడం విశేషం.




## మురుగు కాలువ నిర్మాణ పనులను ప్రారంభం

చింతపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



చింతపల్లి గ్రామంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపీపీ కోరాబు అనూష దేవి మంగళవారం డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులనుండి రూ.6.50 లక్షల డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం ఇవ్వడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా స్థానిక జి.సి.సి డిఆర్ డిపో నుండి సిఎహెచ్ స్కూల్ వరకు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో మండలంలో గల పలు గ్రామాలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయగలచామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ నాజరవల్లి, ఎంపీటీసీ 2 ధారలక్ష్మి, మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ భూసరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో కాఫీ సాగు విస్తరణ పెంచేందుకు చర్యలు..

ముంచంగిపుట్టు, డిసెంబర్ 10, ప్రభాతవార్త



గిరిజన గ్రామాల్లో కాఫీ సాగు విస్తరణ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పాడేరు ఐటీడీఏ కాఫీ బోర్డ్ ఎస్.ఎల్.వో సమర్ల రమేష్ అన్నారు. మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ జబడ గ్రామంలో మంగళవారం పాడేరు కాఫీ బోర్డు ఆధ్వర్యంలో గిరిజన రైతులతో కాఫీ సాగు వాటి వలన కలిగే లాభాలు వంటి అంశాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. కాఫీ సాగు వలన కలిగే ప్రయోజనాలు, కాఫీ సాగులో పాటించాల్సిన జాగ్రత్తలు, కాఫీ మొక్కలకు ఎంత శాతం నీడ ఉండాలి, మొక్కలు పెంచే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాడేరు ఐటిడిఏ కాఫీ బోర్డ్ ఎస్ ఎల్ వో సమర్ల రమేష్ మాట్లాడుతూ అధిక లాభాలు వచ్చే కాఫీ సాగుపై గిరిజన రైతులు దృష్టి పెట్టాలని, ఐటీడీఏ ద్వారా కాఫీ సాగు చేసే రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. గంజాయి సాగు వలన గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటి వలన అనేక నష్టాలు ఏర్పడతాయని ఈ విషయాన్ని గిరిజన రైతులు గ్రహించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గిరిజన రైతులు గంజాయి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి ఫలసాయాన్ని ఆర్థిక లాభాలను అందించే పంటలను మాత్రమే గిరిజన రైతులు పండించాలని అందులో ప్రధానంగా కాఫీ సాగు వలన అనేక లాభాలు ఉన్నాయని, తక్కువ సమయంలో రైతులు ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. గంజాయికి ప్రత్యామ్నాయ పంటగా కాఫీ పంటను సాగు చేయాలని కోరారు. కాఫీ పళ్ళు కిలో రూ.40, పార్ట్ మెంట్ కిలో 285, చెర్రీ కాఫీ కిలో రూ.150 చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 170 కాఫీ కల్లాలు,10 పల్పర్ మెషిన్లు మంజూరు అయ్యాయని, వాటికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, త్వరలోనే రైతులకు అందించడం జరుగుతుందన్నారు. కాఫీ రైతులకు ఐటీడీఏ ద్వారా అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాఫీ లైజన్ వర్కర్లు ఈశ్వరరావు, జగన్నాథం, రఘుపతి, అధిక సంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

## రానున్న వేసవిలో ఎక్కడ మంచి నీటి సమస్య లేకుండా చేస్తాం..

చింతపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



చింతపల్లి మేజర్ పంచాయతీలు స్థానిక సర్పంచ్ దొరియా పుష్పలత అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ తాము చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల గురించి మరియు ప్రస్తుతం చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, డస్ట్ బిన్నులువంటివి ఏర్పాటు చేయడం గురించి చర్చించడం జరిగింది. ఈ క్రమంలో ప్రాధాన్యంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయితీలో ఎక్కడ నీటి ఎద్దడి సమస్య లేకుండా చేయాలని సదుద్దేశంతో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర గారిని బోర్వెల్స్ అడగడం జరిగిందన్నారు. అందుకు జిల్లా పరిషత్ చైర్మన్ స్పందించి చింతపల్లి పంచాయతీకి మూడు బోర్ వెల్స్ ను మంజూరు చేశారని చెప్పారు. బోర్ వెల్స్‌ను మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ గారికి సర్పంచ్ పుష్పలత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలియచెప్పారు. మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ పుష్పలత చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు...


ముంచంగిపుట్టు, డిసెంబర్ 10, ప్రభాతవార్త



సుజన కోట పంచాయతీలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని సుజన కోట పంచాయతీ సర్పంచ్ వెంగడ రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని సుజన కోట పంచాయతీ నర్సీపుట్టు గ్రామంలో జల్ జీవన్ మిషన్ 11 ద్వారా రూ.1 లక్ష 40 వేల వ్యయంతో బోరుబావి నిర్మాణానికి సర్పంచ్ రమేష్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుజన కోట పంచాయతీలో ఏ గ్రామాల్లో కూడా ప్రజలు త్రాగునీటి సమస్య పడకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, అదేవిధంగా ఆయా గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణాలు సైతం కల్పించడం జరుగుతుందన్నారు. పంచాయితీ, జడ్పీ, ఎంపీపీ, జెజెఎం నిధుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి సుజన కోట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దరడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కిలో జయరాం, వైసిపి నాయకులు గంగారావుతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరకులోయలో దుర్గాదేవి అమ్మ వారి ప్రచార రథం

అరకులోయ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ప్రచార రథం మంగళవారం అరకులోయ చేరుకుంది. ఆదివాసీలు బెజవాడ కనకదుర్గ అమ్మవారిని స్వయంగా దర్శించుకునేందుకు వీలుగా అమ్మవారి ఆలయ నిర్వాహకులు దుర్గాదేవి అమ్మవారి ప్రచార రథాన్ని ఊరేగింపుగా గిరిజన గ్రామాలకు తీసుకువచ్చారు. దీనిలో భాగంగా దుర్గాదేవి అమ్మవారి ప్రచార రథాన్ని అరకులోయ మండలంలోని ఎండపల్లి వలస గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. గిరిజనులు అమ్మవారి ప్రచార రథానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రధాన పురోహితులు మురళి, మంగళ కుమార శర్మలు ప్రచాన రథంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలును అందించారు.

## పీసా ఎన్నికలకు సిద్ధం కావాలి..

రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త

ఈనెల 13 తేదీ నుండి 25 వరకూ నిర్వహించాల్సిన పీసా ఎన్నికలకు సిద్ధం చేయాలని రాజవొమ్మంగి ఎం.పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలోఅన్ని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో త్రాగునీటి పథకాలను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించి పి.ఆర్.ఐ యాప్‌లో ఆన్ లైన్ చేయాలన్నారు. ఎన్.పి.సి.ఐ లింక్‌లతో బాటు అన్ని సర్వేలను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఇ.ఓ.పి.అర్.డి కోటేశ్వ రరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లీ, రాం బాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రజక కుటుంబానికి జెకె సిటీ ట్రస్ట్ 5000 వితరణ

చింతూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని సంతపాకలు శబరి ఒడ్డు బజారుకు చెందిన రేగుల బంధ వెంకటేశ్వర్లు (74) అనే రజకుడు కొంత కాలంగా అనారోగ్య కారణంగా బాధపడుతూ మృతి చెందారు. బాధిత కుటుంబానికి జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా రూ.5వేల నగదును ట్రస్ట్ సభ్యులు రియాజ్. గ్రామ పెద్దలు పసుపులేటి సాల్మన్ రాజు అందజేశారు.

## మానసికస్థితిని నిలకడగా ఉంచేందుకు ధ్యానమే మార్గం

మాకవరపాలెం, డిసెంబరు 10, ప్రభాతవార్త



కోపం,చిరాకు, దురాలోచన, మనిషిని శాంతికి దూరం చేస్తుందని బ్రహ్మకుమారీస్ సమాజం అనకాపల్లి శాఖ బ్రహ్మకుమారి సిస్టర్ విద్య అన్నారు. ఈ మేరకు స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ధ్యానం చేయడంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. అవంతి విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రి ముత్యం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ధ్యాన శిక్షణ కార్యక్రమం జరిగింది. కళాశాల అధ్యాపకులు సిబ్బంది ఉద్దేశించి బ్రహ్మకుమారి విద్య, ధ్యానం పై పలు సూచనలు ఇచ్చారు.మనం చేసే ఆలోచనలు మన ముఖంలో ప్రతిబింబిస్తాయని, మన ఆలోచన వలన శరీరంలో 83 ట్రిలియన్ల కణాలను ప్రేరేపిస్తాయని, మనం చేసే పనులు పెట్టి మన మానసిక ప్రశాంతత ఆధారపడి ఉంటుందన్నారు.మనకు వచ్చే సమస్యలకు బాధపడ కుండా పరిష్కారం కోసం వెతికినప్పుడే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. మనకు ఉండే ఆస్తులు, ఐశ్వర్యము,అంతస్తులు సంతోషాన్ని ఆరోగ్యాన్ని ఇవ్వవన్నారు. మనం చేసే మంచి ఆలోచన వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని, వదిలేసిన వాటి పట్ల ప్రాకులాడకుండా మనతో ఉండే సంతోషం మానసిక ప్రశాంతతను కోరుకోవాలని అన్నారు. అవంతి సంస్థల అధినేత ఎం.శ్రీనివాసరావు మాట్లాడు తూ మనం అనుభవించే కష్టసుఖాలు గత జన్మ కర్మ ఫలాలని, ఇప్పుడు మనం చేసే కర్మలను బట్టి మన మానసిక ప్రశాంతత ఆధారపడి ఉంటుందన్నారు. కర్మయోగం, భక్తియోగం, జ్ఞాన యోగం రాజయోగంగా వర్గీకరిస్తూ రాజయోగం శ్రేష్టమైనదని దానిని ఆచరించి ప్రశాంతత పొందగలమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి మోహన్ రావు మాట్లాడుతూ దైనందిన జీవితంలో వివిధ కారణాలు దృశ్య ఒత్తిడి లోనైనప్పుడు మనం చేసే పనిలో సత్ఫలితాలు సాధించలేమన్నారు. మనసు,బుద్ధి ధ్యానం చేయడం వలన నియంత్రించవచ్చునని, దీనివలన మంచి ఫలితాలు సాధించడం సాధ్యమన్నారు. కార్యక్రమంలో భాగంగా బ్రహ్మకుమారి విద్యను చైర్మన్ శ్రీనివాసరావు ప్రిన్సిపల్ మోహన్ రావు సంయుక్తంగా సాలువతో సత్కరించారు. ఒకరోజు ధ్యాన శిక్షణా కార్యక్రమంలో అవంతి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కళాశాల పరిపాలనాధికారి డేనియల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆ.. సమస్య పరిష్కరించండి.. గ్రామస్తులు నష్టపోతున్నారు..





నక్కపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

నక్కపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న 237/2 గ్రామకంఠం సర్వేనెంబర్ కు సంబంధించి దేవాదాయ శాఖ లో ఉన్న 22%ఖు% రిజిస్టర్లో నమోదైనట్లు చూపిస్తుందని దీనివలన గ్రామంలో ఉన్న కొంతమంది తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారని, ఈ విషయాన్ని ఎన్ని సార్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చిన పుష్కరించలేకపోయారని, రెవెన్యూ సదస్సులో గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగా 237/2 లో ఉన్న గృహ నిర్మాణదారులందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీని విషయమే కాళ్లు అరిగేటట్లు జిల్లా కార్యాలయాలు చుట్టూ తిరిగారని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేడేటి శంకర్, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కొలనాటి నానాజీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోల్నాటి నానాజీ, కోసూరి నాని బాబు, శెట్టి సత్యనారాయణ తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తికి వినతి పత్రం అందజేస్తూ గ్రామంలోని సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇది ఇలా ఉండగా బండారు మహేష్ అనే వ్యక్తి 237/2 సమస్యను వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ పూర్తిస్థాయిలో పరిశీలించి 15 రోజుల్లోగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్న పలు రెవిన్యూ పరమైన సమస్యలను గ్రామస్తులు గ్రామసభలో అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. పట్టాదారు పాస్ పుస్తకాలు రేషన్ కార్డులు తోపాటు భూములు సర్వేకు సంబంధించిన వివరాలను వారి దృష్టికి తీసుకువెళ్లగా ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు సమస్యలు బాగా జటిల్మవు తున్నాయని, ఆ సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్యాలయం చుట్టూ తిప్పవద్దని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. తాసిల్దార్ నరసింహమూర్తి మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడం కోసమే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు ,సర్వేయర్ సత్తిబాబు, ఆర్ ఐ కన్నబాబు ,వీఆర్వో కామరాజు తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులలో అందిన ఆర్జీలకు సత్వర పరిష్కారం

పాయకరావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులో అందిన ఆర్జీలకు విచారణ పూర్తయిన వెంటనే సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని స్థానిక తహసిల్దార్ గంది సత్యనారాయణ తెలిపారు. మండలంలోని కుమార్ పురం సచివాలయంలో సర్పంచ్ తిరుమల గోవిందమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. కుమార్ పురంలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి గ్రామస్తుల నుంచి 39 వరకు అర్జీలు అందినట్లు తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఇందులో అధిక శాతం రేషన్ కార్డులు, పెన్షన్లు,భూముల రీసర్వే,సరిహద్దుల నిర్ధారణ,పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరు తదితర సమస్యలపై గ్రామస్తుల నుంచి అర్జీలు అందాయని తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఎంపీటీసీ మహేష్ రెడ్డి,తిరుమల సురేష్,మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ రాజేంద్రప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనారాయణ, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో అప్పారావు, సహా రెవెన్యూ సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన మాజీ మావోయిస్టులకు నైపుణ్య శిక్షణ

పాడేరు,డిసెంబర్10,ప్రభాతవార్త



అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసులు నిర్వహించిన సరల్ కార్యక్రమం, స్వయం దంగా లొంగి పోయిన మాజీ మావోయిస్టు దళం, మిలీషియా సభ్యులకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఒక పరివర్తన కార్య క్రమం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యం లో పాడేరు వైబర్ ఫ్యాంక్షన్ హాలులో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా, వివిధ ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వారికి వివరించి, వారి అభిరుచులను బట్టి వారి వివరాలను నమోదు చేసుకొని వారి స్వయం ఉపాధి కొరకు తోడ్పడే నైపుణ్య శిక్షణలు అందించడం కోసం అల్లూరి సీతారామరాజు పోలీస్ ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి పాడేరు ఐటీడీఏ పీఓ వి.అభిషేక్, పాడేరు సబ్-డివిజనల్ పోలీసు అధికారి కె.ప్రమోద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ అధికారులు పాల్గొని స్వయం ఉపాధి కార్యక్రమాల గురించి సమగ్ర వివరాలను తెలియజేసి, వారి వివరాలను వారి ఆసక్తి గల విభాగాలల్లో నమోదు చేసారు. అల్లూరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ప్రసంగిస్తూ లొంగిపోయిన వారి కొరకు ప్రభుత్వం పునరావాస ప్రయత్నాలను వివరించి, వారి పునరేకీకరణకు మద్దతుగా సరల్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ ఉద్ఘాటించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత మందికి ఆదర్శంగా నిలవాలని, మరలా మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులు కాకూడదని ఎల్లప్పుడూ పోలీసు ప్రభుత్వం, పోలీసు వారి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్ధవంతమైన, ఉత్పాదక జీవితాలను గడపడానికి మరియు ఇతరులకు సానుకూల ఉదాహరణగా ఉండటానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారిని ఎస్పీ కోరారు.మావోయిస్టు భావజాలంతో ప్రభావితం కాకుండా, వారి దీర్ఘకాలిక శ్రేయస్సు కోసం ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక శాంతి, స్థిరత్వాన్ని పెంపొందిస్తుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్పెక్టర్ దీనబంధు ఎస్ఐ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ కూలికూలి ఇద్దరు వృద్ధులు మృతి

మాకవరపాలెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం జి కోడూరు గ్రామంలో ప్రహరీ గోడ కూలి ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. ఈ మేరకు మృతుల బంధువులు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం జి. కోడూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎస్సీ కాలనీ సమీపంలో పాత పెంకుటిల్లు వద్ద సంఘటన జరిగింది. ప్రహరీ గోడ పక్కన సాయంత్రం సమయంలో కొయ్యలాడ కాంతం (82) వేగి భీమడు (80) ప్రహరీ గోడ పక్కన అరుగుపై కూర్చున్నారు. అకస్మాత్తుగా ప్రహరీ గోడ కూలిపోవడంతో ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు . ఈ సంఘటనలో కోయిలాడ కాంతమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలైన వేగి భీమడును నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భీమడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక ఎస్సై దామోదర నాయుడు తన సిబ్బందితో సంఘటన చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధిపై సీఎంను కలిసిన కౌన్సిలర్ రాజేష్



నర్సీపట్నం,డిసెంబర్ 10,ప్రభాతవార్త

మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ సమస్యలు, అభివృద్ధి చర్యలపై సమాలోచనలు జరిగాయి. ముఖ్యంగా మున్సిపాలిటీలో తక్షణ పరిష్కారాలకు నిధుల కేటాయింపు, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల నివారణ, తాగునీటి సరఫరా మెరుగుదలపై చర్చించారు. నర్సీపట్నం పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే గణేషును పరామర్శించిన మాజీ మంత్రి గుడివాడ



నర్సీపట్నం,డిసెంబర్ 10,ప్రభాతవార్త

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ ను మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పరామర్శించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే గణేష్ హైదరాబాద్లో కాలికి శస్త్ర చికిత్స అనంతరం ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు మాజీ మంత్రి గణేష్ ఇంటికి చేరుకొని పరామర్శిం చి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అలాగే విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించాలని నర్సీపట్నం మున్సిపల్ కార్మికులు ధర్నా

నర్సీపట్నం,డిసెంబర్ 10,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన 2024 నవంబర్ నెల జీతం తక్షణమే చెల్లించాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు రుత్తల శంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శంకరరరావు మాట్లాడుతూ డిసెంబరు నెల 10వ తేదీ వచ్చినప్పటికీ నవంబర్ నెల జీతం ఇవ్వలేదన్నారు. దీంతో క్రిస్మస్, సంక్రాంతి పండుగల నెలలో జీతాలు సకాలంలో ఇవ్వకపోవడం సరైంది కాదన్నారు. జీతాలు లేక కార్మికలు కుటుంబాలు నడుపుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాగే ఇఎస్ఐ కటింగ్ అవుతున్నా కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రమాదాలు జరుగుతున్నా సెలవులు ఇవ్వకపోవడం లేదని చెప్పారు. గత సంవత్సరంలో జరిగిన సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, యూనియన్ నాయుకులు జోగులు, బొర్రా శ్రీను, కువరాల రాజు, అర్జమ్మ, దుర్గా, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## కొమరవోలు పాఠశాల హెచ్ఎం వెంకట్రావుపై చర్యలు తీసుకోవాలి



నర్సీపట్నం,డిసెంబర్ 10,ప్రభాతవార్త:

కులవివక్ష చూపుతున్న రోలుగుంట మండలం కొమరవోలు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాపారావు మాట్లాడారు. పాఠశాలలో దళిత ఉపాధ్యాయులు కేశవరావుపై అన్యాయంగా అక్రమంగా 14.08. 2024, 16.08.2024 జీతం ఆపేసి ఇష్టారాజ్యంగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మానసిక వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. దీంతో ఉపాధ్యాయులు కేశవరావు జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో నాపైనే ఫిర్యాదు చేస్తావా.. నీ సంగతి తేలుస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే హెచ్ఎంను వివరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సి.మోహనరావు. స్వామి, బెన్నీసులు, రాము పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

కొయ్యూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త



రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. కొయ్యూరులో స్థానిక అర్బి కె భవనం వద్ద ఈ ఏడాది ప్రభుత్వం మొదలు పెట్టిన ధాన్యం కొనుగులు కేంద్రాన్ని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జడ్పీటీసీ నూకరాజు, వైఎస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, నుకాలమ్మ మంగళవారం ప్రారంభించారు. ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన కాటా వద్ద పలువురు రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అకాల వర్షాలు, భారీ తుఫాన్లుకు ఈ ఏడాది రైతు అన్నీ విధాలా నష్టపోయారని తడిచిన ధాన్యాన్ని విడిచి పెట్టకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. ఏఓ ఉమాదేవి మాట్లాడుతూ- ఈ ఏడాది 450 టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేయుటకు టార్గెట్గా ప్రభుత్వం ఆదేశించినట్టు తెలిపారు. రైతులకు గోనే సంచులను ఉచితంగా అధించనున్నట్టు తెలిపారు. ఆరబెట్టిన ధాన్యం 17శాతం తక్కువ కాకుండా రైతు కల్లలా వద్దనే ఇవ్వొచ్చు అన్నారు. ఎంపీపీ రమేష్ బాబు, ఏఒ ఉమాదేవి, వైసీపీ నాయకులు కూడా సురేష్, తహశీల్దార్ ప్రసాద్, బిడిజానా అప్పారావు, బండి సుధాకర్, వైఎస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, వనంబాబు, ముసిలినాయుడు, పలువురు ఎంపీటీసీలు వ్యవసాయ శాఖ సిబ్బంది సర్పంచ్ లు, పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన..



చింతపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

చింతపల్లి మండలంలోని అంతర్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధనా సంస్థ(విజయవాడ) కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధనా పరిషత్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు నిశాంత్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన ఆయుర్వేద మందులను ఉచితంగా అందించారు. వైద్యులు నిశాంత్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని లంబసింగి, అంతర్ల, కొలపరి, వంగసార, అన్నవరం, మేదూరు, బయలుగించంగి గ్రామాల్లో సంవత్సరం పాటు ప్రతినెల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుజాత, అనిమోల్, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహాలకు భారతీయ సంప్రదాయత నిండిన వస్త్రాలు



విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

నేషనల్ సిల్క్ ఎక్స్ పో వారు -కన్వెన్షన్ సెంటర్, లబ్బీపేట, విజయ వాడ వద్ద డిసెంబర్ 11వ తేదీ నుండి డిసెంబర్ 13వ తేదీ వరకు విభిన్న రంగుల విస్తృత శ్రేణి వస్త్రాలు, ఉపకరణాలు ప్రదర్శన మరియు అమ్మకాలు నిర్వహిస్తున్నారు. సిల్క్ ఉత్పత్తులను ఈ హ్యాండ్ టు హ్యాండ్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ నందు విస్తృతంగా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో వివాహ సీజన్లో వివాహాది వేడుకలకు కావలసిన అన్ని రకాల సాంప్రదాయ చీరలు, సల్వార్లు నేషనల్ సిల్క్ ఎక్స్పోను దర్శించటం అంటే భారతదేశంలోని నేత సంప్రదాయాల చుట్టూ యాత్ర చేసినట్లే. దేశంలోని విభిన్న ప్రాంతాల నేత కార్మికులు అందరు తమ వేలాది రకాల పట్టు, కాటన్ వస్త్రాలు, డిజైనర్ బ్లౌజులు, కుర్తీలు వగైరా అన్నింటిని ఒకేచోట నేషనల్ సిల్క్ ఎక్స్ పో నందు 50% తగ్గింపుతో నేరుగా విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర వారి అందమైన పైథాని సిల్క్ చీరలు, కర్ణాటక బెంగుళూరు సిల్క్, సాఫ్ట్ సిల్క్ మరియు కాషిదా సిల్క్ చీరలు, మధ్యప్రదేశ్ నుండి ప్రసిద్ధ చందేరి మహేశ్వరి సిల్క్ చీరలు, పశ్చిమ బెంగాల్ వారి బలూచారి, జమదాని, టాంగైల్, ఢకాయ్ సిల్క్ వస్త్రాలు, లినెన్ కాంతా వర్క్ స్టిచ్ చీరలు ఈ విధమైన దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తయారీదారులు నుండి నేరుగా తెచ్చినవి ఈ ప్రదర్శనలో లభిస్తాయి. ఈ ఎక్స్పోలో చీరలు, దుపట్టాలు, వివిధ డిజైన్స్ సల్వార్ మెటీరియల్స్, నమూనాలు కలవు. వీటిలో బీహార్ టస్సార్, మట్కా, భాగల్పూర్ సిల్క్, గుజరాత్ వారి సాంప్రదాయ బంధిని, కచ్ ఎంబ్రాయిడరీ, పటోలా, తమిళనాడు నుండి కంజీవరం పట్టు చీరలు తోపాటు, జమ్మూ, తావి నుండి వచ్చిన ఎంబ్రాయిడరీ సిల్క్, తాబీ సిల్క్ చీరలు అందుబాటులో కలవు. అంతేకాక ఉత్తరప్రదేశ్ వారి బనారస్ పట్టు చీరలు, జమదాని, సిఫాన్ చీరలు, లక్నవి చికాన్ వర్క్ చీరలు, ఇంకనూ రాజస్థాన్ నుండి తెచ్చిన బంధిని, బందేజ్, హేండ్ బ్లాక్ ప్రింట్లు ఈ ప్రదర్శనలో పొందవచ్చును. ఈ ప్రదర్శన డిసెంబర్ 11 నుంచి 13 డిసెంబర్ వరకు ఉ.గం.11 నుంచి రాత్రి 9 గంటలు వరకు నిర్వహిస్తున్నారు. ప్రవేశం ఉచితం.అన్ని రకాల డెబిట్, క్రెడిట్ కార్డులు స్వీకరిస్తారు.



## 61 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త

మంగళవారం రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిలో డా. సుష్మ 61 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష కార్యక్రమంలో ఈ పరీక్షలను చేశామన్నారు. వీరికి హేమోగ్లోబిన్ పరిక్షలు, హైపర్ టెన్షన్, స్కానింగ్ పరీక్షలు చేసారు. డా.సుష్మ, సి.హెచ్.ఓ.పద్మావతి, హెచ్.వి.లు రమాబాయి, లక్ష్మమ్మ, ఏ.ఎన్.ఎం.లు, ఎం.ఎల్. హెచ్.పి.లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొని సేవలను అందించారు.

## ఎమ్మెల్యే ది ఫైర్.. తగ్గేదే లేదు..!





కొయ్యూరు, డిసెంబర్10, ప్రభాతవార్త

రాజ్యాంగ బద్దంగా ఎన్నుకోబడిన స్థానిక సర్పంచ్లు, ఎంపీటీసీ, వార్డు సభ్యులకు గౌరవ ప్రదంగా ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించకుండా ప్రజలు ఎన్నుకోబడిన వారిని కాదనీ, ఏ అధికారం లేకుండా, ప్రజలు తిరస్కరించిన వారిని ప్రభుత్వ నియమావళికి వ్యతిరేకంగా విరుద్ధంగా ఆర్భాటాల కోసం అందలం ఎక్కించే అధికార్లు ఇకపై అలా చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఏ పదవులు లేని వారికి ఆహ్వానాలు పలికి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టి సన్మానాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అధికారులపై మండిపడ్డారు. ఎంపీపీ బడుగు రమేష్ బాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంనకు ఎమ్మెల్యే మాత్యరాస విశ్వేశ్వరరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానికంగా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురై ప్రజా సమస్యల పై అధికార్లుకు తెలిపేందుకు వచ్చిన వారికి వారే స్థాయిలో ఉన్న (ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు, సభ్యులెవేరైనా) పోటో కాల్ ప్రకారం తగిన గౌరవం ఇవ్వటం సంప్రదాయం అన్నారు.పంచాయితీల్లో ఎన్నికైన వారికి తెలపకుండా ఇకపై ఎలాంటి కార్యక్రమాలు జరపరదన్నారు. మండల పరిధిలో ఏ శాఖ ఆధికాలైన తూ. చా తప్పకుండా ఆ నిబంధనలు పాటించి తీరాల్సిందే అని ఎమ్మెల్యే అధికార్లుకు తెలిపారు. ఇకపై పదవులు లేని వారిని పిలిచి సన్మానాలు చేస్తే సహించేది లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సర్పంచ్లకు నిధులివ్వాలి- సర్వసభ్య సమావేశంలో తీర్మానం..

ఏజెన్సీ ప్రాంతమైన కొయ్యూరు మండలంలో స్థానిక సర్పంచ్లకు ప్రభుత్వం ఇప్పటి వరకు గ్రామ పంచాయితీలకు ఎటువంటి నిధులివ్వకపోవటంతో గ్రామాల్లో కనీసం మౌలిక సదుపాయాలను సైతం అభివృద్ధి చేయలేని పరిస్థితి ఏర్పడిందని తక్షణమే ప్రభుత్వం ఏజెన్సీ గ్రామ పంచాయితీలకు ప్రత్యేక నిధులివ్వాలని సర్పంచ్లు తీర్మానించారు. అలాగే గత వర్షాలకు పాడైన రోడ్లు, కాలువలను తక్షణమే మరమ్మత్తు చేయించాలని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సర్పంచ్ లు డిమాండ్ చేశారు. బంగారంపేట, నల్లగొండ, డౌనూరు, మాకవరం, కినపర్తి, బూధరాళ్ళ, అంతాడ తదితర పంచాయతీల్లో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జడ్పీటీసీ నూకరాజు, ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ అధికార్లు తీరును ఇకపైనైన మార్చుకోవాలని అన్నారు. సమావేశంలో డాక్టర్లు భాగ్యలక్ష్మి, మనోగ్న, హేమంత్, తహసీల్దార్ ఎస్ఎల్వి ప్రసాద్, పిఆర్జేఈ రామకృష్ణ, అర్ డబ్యూఎస్ జేఈ సాయికృష్ణ, పిఆర్జేఈ, సూపరింటెండెంట్ బాలసుబ్రమణ్యం, వైఎస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటినూకాలమ్మ, ఎంపీటీసీ అప్పారావు, నాయకులు వనంబాబు, సర్పంచ్లు, ఎంపీటీసీలతో పాటు పలు శాఖల అధికార్లు పాల్గొన్నారు.

## 13నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



వి.ఆర్.పురం, డిశంబర్ 10, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేది నుండి, జనవరి 8వ తేది వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వై.సరస్వతి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల సన్నాహక సమావేశం జరిగింది.తహసీల్దార్ సరస్వతి రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ విడుదల చేశారు. 13న మండలంలోని ములకనపల్లి గ్రామ పంచాయతీలో సదస్సులు ప్రారంభమై, జనవరి 8న వడ్డిగూడెం గ్రామ పంచాయతీలో ముగుస్తాయని ఆమె వెల్లడించారు. రెవెన్యూ సదస్సుల్లో సంభందిత శాఖల అధికారులు, సిబ్బంది సకాలంలో పాల్గోవాలని ఆమె సూచించారు. ఆర్ఐ.మడకం రామకృష్ణ, సర్వేయర్ కె.రమేష్, వి.ఆర్.ఒలు పి.అప్పారావు, ఎస్.సుబ్బారావు, ఎం.హైమావతి, పి.వినోద్, వై.దినేష్, కె.సుగుణ, ఎస్.రమాదేవి, ఎస్.రామకృష్ణ, జి.రామిరెడ్డి, ఎస్.గంగాభవాని పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ను కలిసిన సురేష్ కుమార్



పాడేరు,డిసెంబర్10,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారి పాడేరు విచ్చేసిన బొరగం శ్రీనివాస్ని మంగళవారం స్థానిక పిఎమ్ఆర్సీ భవనంలో తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పర్యాటక శాఖ అభివృద్ధి సభ్యులు కిల్లు రమేష్ నాయుడు తదితరులు ఆన్నారు.

## ప్రభుత్వమద్దతు ధరతోనే దళారీ వ్యవస్థ మాయం

కొయ్యూరు, డిసెంబర్10, ప్రభాతవార్త



అకాల వర్షాల కారణంగా రంగు మారిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, తగిన గిట్టుబాటు ధర కల్పించాలని రైతన్నకు అండగా నిలిచేందుకు వైసీపీ ఈ నెల 13న కలెక్టర్ కార్యాలయంలో డిమాండ్ చేస్తూ వినతి పత్రాలను ఇవ్వటం జరుగుతుందని ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వర రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీపీ బడుగు రమేష్బాబు, జడ్పీటీసీ నూకరాజు, వైస్ ఎంపీపీ వెంకటరమణ, నూకాలమ్మ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, వనంబాబు, సుధాకర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు అని చెప్పి అటకెక్కించారని, సూపర్ సెవెన్ హామీలను అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులకు 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం ఇస్తానని నమ్మబలికి రైతులను మోసం చేసిన విషయం ఇప్పటికే రైతులకు తెలిసిందన్నారు. అకాల వర్షంతో రంగు మారిన ధాన్యానికి మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ రమేష్ బాబు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు సర్పంచ్లు, వైసిపి నాయకులు, వనంబాబు, ముసిలినాయుడు, గాడి సత్యనారాయణ, బిడిజాన అప్పారావు, వెంకటరమణ పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి..

పాడేరు,డిసెంబర్10, ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అల్లూరి జిల్లా సమితి నాయకులు మంగళవారం పాడేరులో జిల్లా జాయింట్ కలెక్టర్కి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.కృష్ణరావు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవాడం వల్ల ఎంతోమంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేసి కూలీపనులు చేసుకుంటూ నిరుద్యోగులుగా మారిపోతూ దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. గిరిజన వసతి గృహల్లో హెల్త్ వాలంటీర్స్ నియమించకపోవడం వల్ల వారికి సరైన వైద్యం అందకపోవడంతో అనారోగ్య బారిన పడి, మృత్యువాత పడుతున్నారన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేసి చేయాలన్నారు. ప్రతి గిరిజన హాస్టల్లో హెల్త్ వాలంటీర్స్లను నియమించి విద్యార్థుల మరణాలు అరికట్టాలన్నారు. పీజి, ఇంజినీరింగ్ ఆపై చదువులు చదువుతున్న విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు పరచాలన్నారు. ఇంకా అనేక స్టూడెంట్స్ ఎదురకొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి జి.తనీష్, వెంకట్, వరుణ్, అప్పలమ్మ, రషీత తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ - 63647), సూర్యబాగ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. Email: sbi.63647@sbi.co.in

స్వాధీనతా ప్రకటన (Rule 8(1)) (చర & స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ - 63647), విశాఖపట్నం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: 1. మెస్సర్స్ షిఫా హెల్త్ కేర్, ప్రొప్రయిటర్ : జెబా పర్వీన్, డి.నెం.10-4-1, శ్రీ శ్రీనివాస టవర్స్, ఫ్లాట్ నెం.101, జీవిఎమ్సి ఎదురుగా, రామ్ నగర్, విశాఖపట్నం - 530002. 2. శ్రీమతి జెబా పర్వీన్, తండ్రి : వారిస్ మొహమ్మద్ అబ్దుల్, ఫ్లాట్ నెం.302, 4వ అంతస్తు, సీషెల్ అపార్ట్మెంట్స్, అఫీషియల్ కాలనీ, 2వ లైన్, సిఎస్ఆర్ హాస్పిటల్, మహారాణిపేట, విశాఖపట్నం - 530002. హామీదారు: శ్రీమతి జెబా పర్వీన్, తండ్రి : వారిస్ మొహమ్మద్ అబ్దుల్, ఫ్లాట్ నెం.501, 5వ అంతస్తు, ఆరమ్ అపార్ట్మెంట్, చిన వాల్తేరు, విశాఖపట్నం (Term Loan Account No: 42476887984) వారు తేది.24.09.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.52,96,280/- (అక్షరాల యాభై రెండు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది: 25.09.2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.30-09-2024న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్సు నందలి రూలు 6 & 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది. 05-12-2024న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.24.09.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.52,96,280/- (అక్షరాల యాభై రెండు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది.25.09.2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ - 63647), విశాఖపట్నం జిల్లా వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చరాస్తి వివరములు

హైపోథికేషన్లో ఉన్న మెషినరీ మరియు మెడికల్ ల్యాబ్ ఎక్విప్మెంట్.

మెషినరీ వివరములు: 1. Fully automated biochemistry analyser unicorn 230 tests through put complete systems - 1 No's, 2. TMT with soft ware systems with defiprellator 1 No's, 3. 100 MA X-Ray plant with care streem digital X-Ray1 No's, 4. 12 Ch ECG Connect - 2 No's.

తేది : 05-12-2024 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ట్రాన్స్ జెండర్ హాట్‌స్పాట్ రివ్యూ మీటింగ్



కురుపాం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

డిఐసి సమావేశం కురుపాం వైడిఓనెట్ వర్క్ అవుట్ రీచ్ వర్కర్ గీతారాణి ఆద్వర్యంలో జరిగింది. మంగళవారం కురుపాం పి.ఎస్.సిలో ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కి ముఖ్య అతిధిగా కురుపాం సి.హెచ్‌సి వైద్యాధికారణి శోబారాణి హాజరై ప్రసంగించారు. ట్రాన్స్ జెండర్స్‌కి సుమారు 30 మందికి హెల్త్ చాకప్ చేశారు. హెచ్ఐవి ఎయిడ్స్ సుఖవ్యాధులు, బీపీ, సుగర్, హెబిపి హెపటైటిస్ బి అండ్ సి అన్ని ఆరోగ్య పరీక్షలు చేశారు. ఐసిటీసీ ఎల్.టి ప్రవీణ్, దనుంజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో కౌముది విద్యార్థులు ప్రతిభ

శృంగవరపుకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :



ఎస్.కోట మొహంతి కౌముది గ్లోబల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను కనబరిచారు. ఇటీవల ఒలింపియాడ్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రామానుజన్ గణిత మహోత్సవం పోటీల్లో కౌముది పాఠశాలకు చెందిన నాల్గవ తరగతి చదువుతున్న వేచలపు సాహన్ రాష్ట్రస్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించాడు. అలాగే పదోతరగతి చదువుతున్న పొఇమేర వర్షిని మూడవ ర్యాంకు సాధించి ఇద్దరు మంచి ప్రతిభను చాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి మొహంతి ప్రోత్సహంతోనే విద్యార్థులు మంచి ్రతిభను కనబరిచారు. రాష్ట్రస్థాయిలో పోటీల్లో ద్వితీయస్థానాలను పాఠశాల విద్యార్థులు గెలుచుకోవడంతో ప్రధానోపాధ్యాయులు శాంతి మొహంతి, పలువురు ఉపాధ్యాయులు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



బాడంగి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

మండలంలో గొల్లాది, గజరాయవలస గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి డివిజన్ పర్యవేక్షణ అధికారి కె.ఆనంద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందులు, ఎరువులు వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం పద్దతులు వల్ల కలిగే లాభాలు, పద్ధతులు వివరించారు. 365 రోజులు భూమి నీ మొక్కలతో కప్పి ఉంచడం వల్ల లాభాలు వివరించడం జరగింది. గొల్లాదిలో కొమ్ముశెనగ వేసిన పొలాలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఎఎలు, ఎపిసిఎన్ఎఫ్ ఐసిఆర్‌పిలు గొల్లాది, గజరాయునివలస రైతులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో సమస్యలు పరిష్కారానికి చర్యలు

గరివిడి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :



రెవెన్యూ సదస్సుల్లో సమస్యలపై వచ్చే వినతులను రెండు రోజుల్లో పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు గరివిడి తహాశీల్దార్ చింత బంగార్రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. మంగళవారం మండలంలోని కొండదాడిలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. రెవెన్యూ పరమైన సమస్యలు ఉత్పననమైనప్పుడు అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. సదస్సులో గ్రామ ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. సదస్సులో గ్రామ సర్పంచ్ ప్రతినిధి నారాయణరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆచ్యుతరావు, సర్వేయర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# హక్కు కల్పించి ఆదుకోండి



చీపురుపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

తాతల కాలం నుంచి భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి కల్పిస్తున్న తమకు పూర్తిస్థాయి హక్కులు కల్పించి ప్రభుత్వమే ఆదుకోవాలని చీపురుపల్లి పట్టణ పరిధిలోని జి.ఆగ్రహారం గ్రామానికి చెందిన పలువురు రైతులు స్థానిక తహశీల్దార్ ఎం.రాజారావుకు మొరపెట్టుకున్నారు. మంగళవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని జి.ఆగ్రహారంలో రెవెన్యూ గ్రామ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ పూర్వీకులు కాలం నుంచి ఎన్నో ఏళ్ళుగా భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధిని కొనసాగిస్తున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ పేరుతో భూములు బదాలాయింపు కాకపోవడం వల్ల అటు ప్రభుత్వ రుణాలకుగాని, ప్రభత్వ సంక్షేమ పథకాలను గాని అర్హతలు పొందలేకపోతున్నామంటూ పలువురు రైతులు వాపోయారు. ప్రభుత్వ రికార్డులలో ఇనాం భూములుగా తాము సాగు చేస్తున్న భూములు ఉన్నప్పటికీ ఇన్‌చార్జిలు లేకపోయినా ప్రభుత్వం ఆ భూమిని స్వాదీనం చేసుకుని తమ పేరుతో పట్టాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కామార్గం చూస్తామని ఈ సందర్భంగా రైతులకు తహాశీల్దార్ తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశంపార్టీ నాయకులు రౌతు కామునాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విజినిగిరి శ్రీనువాసరావు, కోట్ల కృష్ణ, రౌతెఉ నారాయణరావు, తదితర గ్రామ పెద్దలు మాట్లాడుతూ జి.ఆగ్రహం పరిధిలోని ఇనాం రైఔతుల భూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే ద్వారా తీసుకెళ్ళి పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు అంబళ్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కిశోర్ వికాసంపై శిక్షణా కార్యక్రమం

బలిజిపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :



మండలంలో కిశోర్‌వికాసం ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.ఎన్.రాణి హాజరై ప్రసంగించారు. బాల్య వివాహాలు అది ప్రమాదమని ఎక ్కడైన వివాహాలు జరిగితే వెంటనే తెలియజేయాల న్నారు. బాలికలపై ఎక్కువగా అత్యాచారాలు పాల్పడుతున్నార న్నారు. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే తల్లిదండ్రులు వారికి బెడ్ టచ్, గుడ్ టచ్‌పై అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, ఎంఈఓ, ఎ.ఎస్.ఐ ఎపిఎం స్కిల్ డెవలప్‌మెంటు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జి కార్యదర్శి నియామకం

రామభద్రపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

పాతరేగ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా రాజేశ్వరరావ8ఉ రామభద్రపురం మండల పరిధిలో పాత పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా రాజేశ్వరరావు నియమించారు. ఇక నుంచి విద్యార్థులకు స్కూల్ సర్టిఫికేట్లు జనన, మరణ ధృవీకరణ పత్రాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు అందుబాటులో ఉంటారని కొత్తరేగ, పాతరేగ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

### పాత సమస్యలు పరిష్కారం కాలేదు

# కొత్త సదస్సులతో ప్రయోజనం ఉంటుందా

వేపాడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూ సమస ్యల పరిష్కారం కోసం అక్టోబర్ నెలలో నిర్వహించిన గ్రామసభల్లో ఇచ్చిన ఫిర్యాదులు నేటికీ పరిష్కారం కాలేదని ప్రస్తుతం మళ్ళీ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఉంటుందా అంటూ పలు గ్రామాల రైతులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యమా అధికారుల అలసత్వమా తెలీదుగాని ఒకసారి ఆన్‌లైన్‌లో వన్‌బి మంజూరు చేసిన తరువాత మళ్ళీ దానిని నిలుపు చేయడం ఎంతవరకు సముచితమో అధికారులే గుర్తించాని రైతులు కోరుతున్నారు. గతంలో మంజూరు చేసిన వన్‌బిలను మళ్ళీ పునరుద్దరించాలని అధికారులకు దరఖాస్తు చేసుకుని యాభై రోజులు దాటిని నేటికీ సమస్య పరిష్కారం కాలేదని అయినా సిబ్బంది పనితీరు పట్ల అధికారులు సమీక్షించకపోవడం విచారకరమంటూ రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో 45 రోజుల్లోనే రైతు సమస్యలను పరిష్కరిస్తామంటూ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ఎంతవరకు సత్ఫలితాలను ఇస్తుందో వేచి చూడాలి మరి.



# వాణిజ్య పంటల బీమా తప్పనిసరి

పాచిపెంట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

మొక్కజొన్న, పెసర పంటలకు పంటల బీమా డిసెంబర్ 15 నాటికి తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు తెలిపారు. మండలంలో మంగళవారం కుడుమూరు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటలపై బ్యాంకులో రుణాలు తీసుకుని రైతులు సమీప మీసేవ సెంటర్లో గాని పంటల బీమా పోర్టల్‌లో గాని పోస్టాఫీసులో గాని గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ద్వారా గాని పంటల బీమా చెల్లించవచ్చని అన్నారు. ఆధార్‌కార్డు షోయింగ్ సర్టిఫికేట్ పట్టాదారు పాసుపుస్తకం బ్యాంకు అకౌంటు పుస్తకం జెరాక్స్ తీసుకుని వెళితే మొక్కజొన్నకు 72 రూపాయలు పెసర పంటకు 40 రూపాయులు ఎకరానికి చెల్లించి పంటల బీమా పొందవచ్చాన్నారు. రైతులకు ఎంతగానో ఉపకరిస్తుందని కాబట్టి రైతులందరూ పంటల బీమా చేయించుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలు కోసం గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. వివిఎ భారత్ ప్రకృతి సేద్య సిఆర్పీ సురేష్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# శంబర ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్

మక్కువ, డిసెంబర్ 10 ప్రభాతవార్త :



నడిమివీధి పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్ మండలంలోని శంబర గ్రామంలో మంగళవారం సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీ వాత్సవ్ నడిమి వీధి పనులను పరిశీలించారు. పంచాయతీరాజ్ ఏఈ రజిత్‌తో విస్తరణ ఏ విధంగా జరుగుతుంది. ఎన్ని రోజుల్లో పని పూర్తవుతుందనే విషయాన్ని అడుగుగా పది రోజుల్లో పని పూర్తిచేస్తామని పంచాయతీరాజ్ ఏఈ తెలిపారు. అనంతరం భక్తుల క్యూలైన్ పరిశీలించి క్యూలైన్ ఉచిత దర్శనం స్థలాలను క్లుప్తంగా పరిశీలించారు. భక్తులు వచ్చేటప్పుడు లైన్లో పూజ అనంతరం ఏ విధంగా బయటకు వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. పోలమాంబను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఉద్యోగి మురళి, ఎంపిటిసి తిల్ల పోలినాయుడు దుశ్శాలువతో సత్కరించి పోలమాంబ అమ్మవారి చిత్రపటం అందజేశారు. గుడికి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని స్థానిక నాయకులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఎలక్ట్రికల్ ఏఈ జోగినాయుడుతో విద్యుత్ స్తంభాలను తొలగించడానికి ఎంత సమయం పడుతుందని అడిగిగారు. దానికి గాను ఏఈ సమాధానం చెబుతూ స్తంభాలను షిఫ్ట్ చార్చుటర్ కింద సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయలు చలానా తీయాలని తెలిపారు. చలానా కట్టిన ఎన్ని రోజుల్లో స్తంభాలను తొలగించగలరని అడుగుగా రెండు రోజుల్లో స్తంభాలు తొలగించి కొత్త స్తంభాలను ఏర్పరుస్తామని ఏఈ తెలిపారు. అనంతరం ఎఎస్ఐ శ్రీనివాస్‌తో పార్కింగ్ విషయంపై మాట్లాడగా పార్కింగ్ సంబందించి ప్రణాళికను ఎఎస్పీకి అందజేయమని తెలుపగా నివేదికను సిద్దంగా ఉందని వెంటనే పంపిస్తామని తెలిపారు. మండల తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం, ఈవోపిఆర్‌డి దేవకమార్, ఇన్‌చార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ అఉల్ల వెంకటరమణ ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, మావుడి మాజీ సర్పంచ్ ఆక్కేనా తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పక్కిగ్రామంలో రెవెన్యూ సదస్సులు

బొబ్బిలి, డిశంబర్10ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతీ గ్రామంలో రెవిన్యూ సదస్సులు ఏర్పాటులు చేయాలని అధికార్లును అదేశించారు. మంగళవారం పక్కిగ్రామంలో రెవిన్యూసదస్సు బొబ్బిలి రెవిన్యూ డివిజనల్‌అధికారి రామమోహనరావు పాల్గొన్నారు. రెవిన్యూ పరంమైన సమస్సులు ఉంటే ఇక్కడ తెలియజేయాలని వారు పక్కిగ్రామ ప్రజలకు తెలియజేసారు. కొన్ని సమస్యలు అక్కడకక్కడే పరిస్కరించారు విదాన పరం మైన నిర్ణయాలను తీసుకొని పరిస్కరించుతామని అన్నారు. ఈకార్యమ్రంలో తాహశల్దార్: శ్రీను, టిడిలు, ఆర:ఐ తదితరులు పాల్గొన్నారు.

# టి.బి నిర్మూలనపై అవగాహన

దత్తిరాజేరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం గ్రామంలో ప్రాథమిక వైద్యులు డాక్టర్ ఆనంద్ కుమార్ ఆద్వర్యంలో వంద రోజుల టీబీ నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధి లక్షణాలుపై ప్రజలకు తెలియజేశారు. రెండు రోజుల నుంచి దగ్గు జ్వరం బరువు తగ్గడం చాతిలో నొప్పి రావడం కఫంతో రక్తం కనిపించడం వంటి లక్షణాలు ఉన్న వారందరికీ 25 మందికి కఫం పరీక్షలు చేయించి పైకి పంపించామన్నారు. గ్రామ ప్రజల చేత టీబీ వ్యాధి అవగాహన పట్ల ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి, సర్పంచ్ గొట్టివాడ దాసు, ఉప సర్పంచ్ కనకరాజు, అంగన్వాడీలు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ దురాక్రమణ చట్టం బడాబాబులు కోసమా: గొంప

సాలూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త



పేద బలహీన వర్గాల ఎస్.సి, ఎస్.టిల కోసం డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తూ భూ దురాక్రమణలు చట్టం బడాబాబుల కోసం అన్యాక్రాంతం చేస్తూ భూ పంపిణీ విధానాన్ని తుంగలోకి తొక్కుతున్నారని రాష్ట్ర రిపబ్లిక్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భూమిలేని పేద ఎస్.సి, ఎస్.టిలు దశాబ్దాలు పాటు సాగు చేస్తున్న భూమి పట్టాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారని ఆవేదన చెందారు. పెత్తందారులకు అగ్రకులాల వారికి డి పట్టా భూములు పట్టాదారు పాసుపుస్తకాల్లో వన్‌బిలలో నమోదు చేస్తున్నారన్నారు. అలాగే రీ సర్వే పేరుతో జరిగిన సర్వేలో భూస్వాములే బారీ ఎత్తున లంచాలు ఇచ్చి బంజరు భూములను దోచుకుంటున్నారని విమర్శించారు. సాగు చేస్తున్న బలహీన వర్గాలు ఎస్.సి, ఎస్టీ ప్రజలకు చెందినట్లు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రపంచ రచయితల యువ సమ్మేళనానికి గౌరీనాయుడు

లక్కవరపుకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని విజయవాడ పట్టణంలో డిసెంబర్ 28,29 తేదీల్లో కృష్ణాజిల్లా రచియితల సంఘం అలాగే ప్రపంచ తెలుగు రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో నినర్వహించబోయే ప్రపంచ తెలుగురచయితల మహాసభలకు ఎల .కోట మండలం కిత్తన్నపేట గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్, యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహశర్మ, సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ కిలారి గౌరీనాడుకి ఆహ్వానం అందింది. ఈ విషయాన్ని విలేకర్లకు మంగళవారం గౌరీనాయుడు తెలిపారు. తెలుగు రచయిత సంఘ ప్రదాన కార్డయర్శి డాక్టర్ జవి.వి పూర్ణచంద్, అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు తనను ఆహ్వానించినట్లు గౌరీనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా యువగళం శీర్షికతో నిర్వహిస్తున్న కవి సమ్మేళనంలో పాల్గొని పర్యావరణాన్ని కాపాడుకుందామనే అంశంపై కవిత గానం చేస్తానన్నారు. రెండవ రోజు నిర్వహించబోయే అంతర్జాతీ సాహితీరంగ ప్రతినిధులు సదస్సుల్లో పాల్గొని కథా సాహిత్యంపై ప్రపంచీకరణ ప్రభావం అనే అంశంపై ప్రసంగించి పత్ర సమర్పణ చేస్తామన్నారు. సాహిత్య, సంగీత సాంస్కృతిక పరిశోధన కళారంగాలలో తాను చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆరుదైన గౌరవం ఈ విధంగా లభించింది. ఈ సందర్భంగా సాహితీమిత్రులు స్నేహితులు కళాకారులు రాచకొండ, నరసింహాశర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు తదితరులు గౌరినాయుడుకి అభినందనలు తెలిపారు.

# గంజాయి నియంత్రణపై దృష్టి సారించాలి

నెల్లిమర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త



గంజాయి వినియోగం, రవాణా, అమ్మకాలు, కొనుగోళ్ల నియంత్రణకు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్ఐ బి.గణేష సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలో్ల అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి సమాచారం తెలిస్తే తమకు వెంటనే తెలియజేయాలని అన్నారు. గ్రామ శివారుల్లో నిఘా పెంచాలని, జూద క్రీడ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉందని అన్నారు. యువతీ, యువకులు పెడత్రోవ పట్టకుండా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పంచాయితీతో పాటు మండలంలోని వివిధ గ్రామ సచివాలయాలకు సంబంధించిన మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు

# సిఎం చంద్రబాబును కలిసిన బంగార్రాజు

నెల్లిమర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎపిమార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ముఖ్యమంత్రి కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గ అభివృద్ధి కి సంబంధించి పలు అంశాలను, సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు బంగార్రాజు తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

# శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక

గజపతినగరం, డిసెంబరు 10 ప్రభాతవార్త :



ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని తద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక అన్నారు.రాష్ట్రీయ గ్రామ స్వరాజ్‌అభియాన్ (ఆర్‌జిఎస్‌ఎ) కింద 2024-25ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లోకలైజేషన్ ఆఫ్ సస్టెయనబుల్ డెవలప్‌మెంటు గోల్స్(ఎల్ ఎస్‌డిజి)అనే కార్యక్రమంపై మంగళవారం పాత మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. నాలుగురోజుల పాటు రెండు విడతలుగా జరిగే ఈ శిక్షణా తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ 15 అంశాలపై నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాల్లో ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఏర్పరుచుకోవాలని అన్నారు. సర్పంచ్‌లు అలాగే సచివాలయ సిబ ్బంది , ఇతర అధికారులు దీనిపై సంపూర్ణ అవగాహన ఏర్పరుచుకుని గ్రామ స్థాయిలో వీటిని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.కళ్యాణి, ఎంఇఓ ఎస్.విమలమ్మ పలువురు మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, సచివాలయాల సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

### ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి జాతీయ స్థాయికి ఎంపిక

నెల్లిమర్ల,డిసెంబరు 10 ప్రభాతవార్త :



విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ 2024-25 పోటీల్లో జిల్లా విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాదించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయినట్లు జిల్లా ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ జి.పగడాలమ్మ తెలిపారు. కళా ఉత్సవ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో దృశ్య కళలు (3డి ఆర్ట్) అంశంలో జిల్లా నుంచి పాల్గొన్న నెల్లిమర్లలోని ఎంజెపి ఎపి బాలికల గురుకుల కళాశాల ఇంటర ్ విద్యార్థిని పి.సౌజన్యమణి ప్రథమ స్థానం, వాద్య సంగీతం అంశంలో పాల్గొన్న విజయనగరం ప్రభాకర్ ఐఐటి అకాడమీ విద్యార్థిని బి.ఎ.శివాత్మిక ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అలాగే సాంప్రదాయక కథల చెప్పడంలో నెల్లిమర్ల ఎంజెపి ఎపి బిసి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఎస్.ఓజస్విని, బి.నవ్యలు ద్వితీయ స్థానం సాధించారని ప్రిన్సిపాల్ పగడాలమ్మ తెలిపారు. జిల్లా తరపున పాల్గొని పతకాలు సాధించిన ఈ నలుగురు విద్యార్థినులను డైట్ ప్రిన్సిపాల్ పగడాలమ్మతో పాటు వైస్ ప్రిన్సిపాల్ కె.రామకృష్ణారావు , అధ్యాపకులు రవికుమార్,సూర్యారావు,రామృష్ణ, ఈశ్వరరావు ,భారతి తదితరులు అభినందించారు.

# సిపిఎం మహాసభలతో ఎరుపెక్కిన కురుపాం

కురుపాం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



సీపీఎం 10వ మహాసభలు కురుపాంలో అత్యంత ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. వమాసభ సందర ్భంగా కురుపాంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరయ్యేందుకు గిరిశిఖర గ్రామాల ఆదివాసీ గిరిజనులు తెల్లవారకముందే కొండలు గుట్టలు దాటుకుంటూ కురుపాం మండల కేంద్రానికి చేరుకున్నారు. సంప్రదాయ వేటను, అడవితో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ఇటు మైదాన ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులు కూడా ఉదయం చేరుకున్నారు. ఇలా జిల్లా పలుమూలల నుంచి వచ్చిన మార్క్సిస్ట్ పార్టీ నాయకులు కార్యకర్తలు పరస్పర పలకరింపులు ఎర్రజెండాలతో కురుపాం ఎరుపెక్కింది. అనంతరం కురుపాం పాతబస్టాండ్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా రావాడ జంక్షన్ వరకు ప్రదర్శన ఆగ్రభాగంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్.పుణ్యవతి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బి.తులసీదాస్, కె.సుబ్మారావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు అశోక్, జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు తదితరులు పాల్గొని ప్రసంగించారు. నేడు గిరిజనులు మైదాన ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు సిపిఎం సిద్ధమవుతుందన్నారు. ఈ దిశగా నేటి నుంచి రెండు రోజుల పాటు జరగనున్న మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. బహిరంగ సభ అనంతరం సాయినందక కల్యాణ మండపంలో ప్రతినిధుల సభ జరిగింది.

# కొట్టాం పిహెచ్‌సిలో ముగ్గురు హెల్త్ అసిస్టెంట్లు తొలగింపు

శృంగవరపుకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త




ప్రజారోగ్యశాఖలో ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రాష్ట్రం మొత్తం మీద సుమారు 1200 మంది హెల్త్ అసిస్టెంట్స్‌లను తొలగించిన సంగతి తెలిసిందే. ఇందులో జిల్లా మొత్తం మీద 56 మంది ఉన్నారు. ఇందులో భాగంగా మండలంలోని కొట్టాం పిహెచ్‌సిలో ముగ్గురు హెల్త్ అసిస్టెంట్లును తొలగించారు. తొలగించిన హెల్ట్ అసిస్టెంట్ జాబితాలో శంకర్, తాతారావు, గౌతమ్‌లు ఉన్నారు. ఈరు గత 15 ఏళ్ళకు పైగా హెల్_ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జివో నెంబర్ 1207 ఆధారంగా నియమితులయ్యారు. తొలగించిన హెల్త్ అసిస్టెంట్లు వయస్సు ప్రస్తుతం 45 ఏళ్ళకు పైబడే ఉంది. మరి ఆకస్మాత్తుగా హెల్త్ అసిస్టెంట్లును తొలగించడంతో ఉద్యోగులు వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా వీరందరూ బార్యపిల్లలు కలిగి ఉన్నావారే ఆకస్మాత్తుగా విధుల్లో నుంచి తొలగించడంతో కుటుంబంతో వీధిన పడ్డామని హెల్త్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మమ్మల్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విధుల్లో చేర్చుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ హెల్త్ అసిస్టెంట్లు సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.

# రజక కులస్థులను ప్రభుత్వం ఇతోధికంగా ఆదుకోవాలి

### సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కరరావు

నెల్లిమర్ల,డిసెంబరు 10 ప్రభాతవార్త



రజక కులస్థుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా రజక కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు అన్నారు. ఇక్కడి సారిపల్లి పారిశ్రామిక వాడలోని దిబ్బేశ్వర ఆలయం సమీపంలో మంగళవారం జరిగిన విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల రజక కుల సంక్షేమ సంఘ సమావేశంలో భాస్కరరావు మాట్లాడారు. రెండు జిల్లాల్లోనూ అన్ని రకాలుగా రజకులు వెనుక బడి ఉన్నారని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. శత శాతం సబ్సిడీతో పనిముట్లు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలకే సామాజిక పింఛను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు రెండు జిల్లాల రజకులు ఐక్యంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో భాగంగా రజక కులానికి చెందిన వివిధ రంగాల్లో స్థిర పడిన పెద్దలను, రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదరి ్శ జంపా చిన్న, చైర్మన్ సన్యాసిరావు, కోశాధికారి రాజారావు, జాయింట్ సెక్రటరీ చిట్టిబాబు,శ్రీను, సింహాచలం,గోవింద్, తాతారావు పైడితల్లి లతో పాటు వందలాది మంది రజక కుటుంబాల వారు పాల్గొన్నారు.

# ఒమ్మిలోని ఆక్రమణ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

నెల్లిమర్ల,డిసెంబరు 10 ప్రభాతవార్త :



మండలంలోని ఒమ్మి పంచాయితీ పరిధిలోని లోతు గెడ్డలో జరిగిన ఆక్రమణలను రెవెన్యూ అధికారులు మంగళవారం తొలగించారు. లోతు గెడ్డ ప్రాంతంలో పలువురు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినట్లు వచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ బి.సుదర్శనరావు స్పందించారు. వెంటనే ఆక్రమణలను తొలగించాలని, ఆక్రమణదారులకు హెచ్చరికలు జారీ చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు విఆర్ఓ మహేంద్ర, విఆర్ఎ వీరాస్వామి తదితరులు ఆ స్థలానికి చేరుకుని హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్బంగా తహసీల్దార్ సుదర్శనరావు హెచ్చరించారు.



## క్షయ వ్యాధిని తరిమి కొడదాం

రేగిడి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

విజయనగరం జిల్లాను క్షయ రహిత జిల్లాగా కృషి చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వైద్యాధికారులు రీనా చౌదరి, చలమయ్యలు కోరారు. ఈ మేరకు వారు సిబ్బందితో కలిసి బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ 100 రోజుల ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి సోకినా భయపడాల్సిన పని లేదని, క్రమం తప్పకుండా మందులు వాడి మంచి పోషకాహారం తీసుకోవడం వలన నివారించవచ్చునని తెలిపారు. టీబీ హారేగా దేశ్ జీతేగా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాధాకృష్ణ, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 నాటికి పాఠ్యాంశాలు పూర్తి చేయాలి

సీతంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త



డిసెంబర్ 31 నాటికి పాఠ్యాంశాలు పూర్తి చేయాలని ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి పాలక నారాయుడు స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపొల్ల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులను ఏబిసిడి గ్రేడ్స్‌గా విభజించి లెక్కలు, ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్‌లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రతి సబ్జెక్టు టీచర్ వారి సబ్జెక్టుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, ప్రతిరోజు టెస్ట్‌లు నిర్వహించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు పాల్గొన్నారు.

## కంటి రోగులకు సదరం పరీక్షలు



సీతంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త

కంటి రోగులకు సదరం పరీక్షలను స్థానిక ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఏరియా ఆసుపత్రిలో సదరం క్యాంపు నిర్వహించడం జరిగిందని వీటిలో ఐదుగురు కంటి పరీక్షలు చేయించుకున్నారని వీరందరికీ సదరం సర్టిఫికేట్లు అందజేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు కంటి వైద్య నిపుణులు డాక్టర్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాలకు విత్తనశుద్ధి చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయాధికారి త్రినాధస్వామి



కోటబొమ్మాళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

రబీలో రైతులు సాగు చేయబోయే వేరుశనగ విత్తనాలను ట్రైకోడెర్మాతో విత్తనశుద్ధి చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాధస్వామి అన్నారు. మంగళవారం మండలంలో గల తర్లిపేట గ్రామ సచివాలయ పరిధిలో మండల వ్యవసాయ అధికారి ఎస్.గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఒక కేజీ వేరుశనగ విత్తనాలకు 5'8 కేజీల ట్రైకోడెర్మాతో విత్తనశుద్ధి చేసుకోవాలని, దీని వలన వేరుశనగ సాగుకు కాలర్‌రాట్ వ్యాధి సోకి మొక్కలు చనిపోకుండా ఉంటాయన్నారు. ఎకరాకు 60 కేజీలు విత్తనాలను వేసుకోవాలని, చదరపు మీటరుకు 33 మొక్కలు ఉండేటట్లు చేసుకోవాలన్నారు. టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు బీవి తిరుమలరావు, వీఏఏ డి.అప్పన్న, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

కోటబొమ్మాళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

పోలాకి మండలం పిరియా అగ్రహారం గ్రామానికి చెందిన కొండ దుర్గాప్రసాద్ (24) పరుగుల మందు తాగి మృతి చెందాడు. దుర్గాప్రసాద్ సోమవారం రాత్రి మండలం హరిశ్చంద్రపురం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో పురుగుల మందు త్రాగి అపస్మారక స్థితిలో చేరుకోవడంతో స్థానికులు 108 వాహనంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. దుర్గాప్రసాద్ అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎఎస్సై శంకరరావు తెలిపారు.

## భారీగా అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

కంచిలి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మండలం ఆదివారం సంత వద్ద బొలెరో వాహనంలో అక్రమంగా తరలించుకుపోతున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. ఒరిస్సా ప్రాంతానికి చెందిన వ్యక్తులు కంచిలి మండలం చుట్టుప్రక్కల నుంచి రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనంలో తీసుకు వెళ్తుండగా విజిలెన్స్ సీఐ బి.రామారావు సిబ్బందితో కలిసి పట్టుకుని సీజ్ చేశారు. ఈ వాహనంలో 2.810 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి ఈ బియ్యంను ఎంఎల్‌సి గొడౌన్‌కు అప్పగించినట్లు చెప్పారు. సిఎస్‌టి డి.కూర్మారావు, ఆర్ఐ కృష్ణప్రసాద్ రౌళో పాల్గొన్నారు.

## అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థకు సేవా భూషణ్ అవార్డు



కవిటి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సేవా భూషణ్ సేవా భూషణ్ అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ స్థాపకుడు గోపి బిసాయి, సభ్యుడు ప్రేమ్‌కుమార్ దొళాయి పాల్గొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో డి కన్వెన్షన్ నందు హ్యూమన్ రైట్స్ హ్యూమన్ రైట్స్ సేవా పురస్కారానికి అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమంలు నిర్వహించారు. దీనికి గాను కాకినాడ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొద్దపాటి దాసు, జిల్లా జడ్జి, కాకినాడ డిఎస్పీ రఘువీర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రి భామిరెడ్డి, వివిధ స్వచ్ఛంద సంస్థల పెద్దల సమక్షంలో ప్రభుత్వ అధికారుల మరియు ప్రముఖ సంఘ సేవకులు ఘనంగా సన్మాన కార్యక్రమం హ్యూమన్స్ రైట్స్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ స్థాపకుడు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మేము చేస్తున్న సేవా కార్యక్రమాల్ని, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం సేవా కార్యక్రమాలు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం అలానే సహకరిస్తున్న దాతలకు, రక్తదాతలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సేవా సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ ఈ రోజు మనం చేస్తోన్న సేవా కార్యక్రమాలే మనల్ని ఈ స్థాయికి తీసుకొచ్చాయని దీనికి ముఖ్యంగా మన సంస్థకి ప్రత్యక్షంగా పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి అలాగే సోషల్ మీడియా మిత్రులకు నన్ను కన్న తల్లిదండ్రులకు ఈ అవార్డును అంకితం ఇస్తున్నానని తెలిపారు.

## నార్కోటిక్ డాగ్‌తో ప్రత్యేక తనిఖీలు చేపట్టిన పోలీసులు

కొత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త



ఆంధ్రా-ఒడిశా సరిహద్దు మండలం అదే మాదిరిగా గతంలో ఒడిశా నుంచి ఆర్టీసీ బస్సులో పెద్దఎత్తున గంజాయి తరలించి పట్టుబడిన సందర్భాలు ఉండడంతో స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ ప్రత్యేక నిఘా పెంచి మంగళవారం పెద్దఎత్తున తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఒడిశా నుంచి కొత్తూరు వైపు వస్తున్న వాహనాలను నార్కోటిక్ డాగ్ సాయంతో వాహనాలను కిరాణా షాపులను కిరాణా దుకాణాల్లో ముమ్మరంగా గంజాయి ఇతర మత్తు పదార్థాల తనిఖీలు సీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున జరగడం కొత్తూరులో పెద్ద కలకలం రేగడంతో పాటు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ వైనం నెలకొంది. ఈ సందర్భంగా స్థానిక సీఐ చింతాడ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఈ జాగిలం ప్రత్యేకంగా గంజాయి, కొకైన్ తదితర మత్తు పదార్థాలను గుర్తించుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ముఖ్యంగా ఒరిస్సా నుంచి వస్తున్న వాహనాల్లో ఏమైనా గంజాయి లాంటి పదార్థాలు తరలిస్తున్నారేమో అన్న అనుమానంతో ఈ స్పెషల్ నార్కోటిక్ డాగ్‌తో ప్రత్యేక తనిఖీలు చేపట్టామన్నారు. ఒరిస్సా నుంచి కొత్తూరు వైపు వచ్చే బస్సులను అలాగే ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులోని పలు పాన్‌షాప్‌లు, కిరాణా దుకాణాల్లో గంజాయి గాని మరి ఏ ఇతర మాదక ద్రవ్యాలు గాని ఉన్నాయేమోనని శ్రీకాకుళం నుంచి వచ్చిన రాణి అనే కెనైన్ డాగ్‌తో ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగపర్చుకోండి



హిరమండలం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పర్చుకోవాలని తహశీల్దార్ నందిగాం హనుమంతరావు తెలిపారు. మంగళవారం సుభాలయ ఆర్అండ్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో పాడాలి, పెద్ద సంకిలి, దగ్గుపురం, వంశదార నిర్వాశిత గ్రామాల రైతులతో మిగులు భూములకు సంబంధించిన రెవెన్యూ సదస్సును రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హనుమంతరావు మాట్లాడుతూ భూములకు సంబంధించిన తప్పులను సరిదిద్దుకోవాలని చనిపోయిన భూ యజమాని వారసుల పేర్లు మార్చుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల కార్యక్రమం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బుచ్చిబాబు, ఆర్ఐ ఉమామహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలపై వ్యక్తిగత శ్రద్ధ అవసరం

వీరఘట్టం, డిసెంబర్ 10 ప్రభాతవార్త




కిశోర బాలికలపై వ్యక్తిగత శ్రద్ధ అవసరమని ఇది వారి భవిష్యత్తుకు ఎంతో ఆధారపడి ఉంటుందని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. మంగళవారం స్థానిక మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో ఐసిడిఎస్ సీడీపీఓ బి.సిమ్మాలమ్మ అధ్యక్షతన కిశోర వికాసంపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కిశోర బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు గురించి పూర్తిగా వివరించారు. మీరంతా ప్రతి గ్రామంలో కిశోర బాలికలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని తమ వ్యక్తిగత కార్యక్రమంగా భావించి వీరఘట్టం మండలానికి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జ్ఞానమ్మ, రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో రైతుల సమస్యల పరిష్కారం



వీరఘట్టం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులతోనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ప్రభుత్వం వీటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతుందని తహశీల్దార్ చందక సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని తూడి గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొని మాట్లాడారు. రైతులకు ఏ ఒక్క భూ సమస్య గాని రెవెన్యూ సమస్య గాని ఉన్నట్లయితే ఈ సదస్సుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ సమస్య పరిష్కార దిశగా రెవెన్యూ అధికారులు చేసి పెడతారని అన్నారు. కార్యాలయాలు చుట్టూ తిరగకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గ్రామాల్లోనే ఈ సదస్సులను ఏర్పాటు చేసిందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆర్ఐ లక్ష్మన్నాయుడు, వీఆర్వో దుర్గారావు, గ్రామ పెద్ద, కూటమి నాయకులు రౌతు నవీన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రారంభించిన విప్ అశోక్

ఇచ్ఛాపురం,డిసెంబర్ 10 ప్రభాతవార్త



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ ట్రాక్టర్‌ను ప్రారంభించారు. మండపల్లి పంచాయతీనకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద మంజూరైన ట్రాక్టర్‌ను మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఎంపీపీ బోర పుష్ప, దక్కత ఢిల్లీరావు, సాడి సహదేవరెడ్డి, కారంగి మోహనరావు, నందికి జాని, దూపాన సూర్యనారాయణ, లోపింటి పద్మనాభం, కాళ్ల గోపి, సాడి సహదేవరెడ్డి, గిన్ని బాలరాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పంజావీధి స్కూల్‌లో పంజావీధి, బి.తోటూరు సంయుక్తంగా గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు. 50 పాఠశాలల నుంచి విద్యార్థులు గణిత రంగవల్లికలతో పాల్గొన్నారు. మ్యాథ్స్ ప్రాజెక్టులను తిలకించారు. ఎంఈఓ అప్పారావును తేజేశ్వర్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు విశ్వనాథం, రవీంద్రనాథ్ పట్నాయక్, డబ్బీరు ధనలక్ష్మి, మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానవహక్కుల దినోత్సవం

నరసన్నపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త



స్థానిక మారుతీ నగర్ శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో ప్రపంచ మానవహక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులందరికీ కూడా క్విజ్ కాంపిటేషన్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వచ్చిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పాఠశాలలో సాంఘికశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులందరికీ సన్మాన కార్యక్రమం చేశారు. సౌత్‌జోన్ అయిదు రాష్ట్రాల స్థాయిలో కర్రస్వాములో ప్రథమ స్థానం పొంది బంగారు పతకం సాధించిన కింజరాపు యుగంధర్‌కి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీజ్ఞానజ్యోతి పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పోగోటి లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓబీసీ ప్రక్రియ వేగవంతం చేయాలి

### కేంద్ర సామాజిక, న్యాయ శాఖ మంత్రిని కోరిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు -తూర్పు కాపు, కళింగ వైశ్య, శిష్టకరణ, సొండి, అరవ కులాల ఓబీసీ అంశంపై విజయనగరం ఎంపీ కలిశెట్టి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషలతో ప్రత్యేక భేటీ

శ్రీకాకుళం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన ఉత్తరాంధ్రలోని తూర్పుకాపు, కళింగ వైశ్య, శిష్ట కరణ, సొండి, అరవ కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కోరారు. దీనిపై గత 10 ఏళ్లుగా పార్లమెంటులో, ఎస్సీ బీసీ కమిషన్‌లో పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషలతో కలిసి కేంద్ర, సామాజిక, న్యాయశాఖ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్‌ను ఢిల్లీలో మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూర్పుకాపు, కళింగ వైశ్య, శిష్టకరణ, సొండి, అరవ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాల్సిన ఆవశ్యకతను ఆయనకు వివరించాము. దీనిపై గతంలో ఎస్సీబీసీ చైర్మన్ గంగారాం, ఆహిర్ ఆధ్వర్యంలో 5 సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిదులతో సామాజిక వేది నిర్వహించామని తెలిపారు. ఈ అంశంపై తాను పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైనప్పటి నుంచి డిమాండ్ చేస్తున్నామని, దీనిని ప్రాధాన్యతగా గుర్తించడంతో పాటు త్వరితగతిన రిజిస్ట్రేషన్ అమలయ్యేలా చూడాలని విన్నవించారు. పూండి రైల్వేస్టేషన్, బెండిగేటు అంశంపై శ్రీకాకుళం జిల్లాలో అత్యంత ప్రాధాన్యతమైన ఉద్దానంలో ఉన్న పూండి రైల్వేస్టేషన్‌లో మౌళిక వసతులు కల్పించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలుసుకున్నారు. కరోనా ముందు పూండిలో భువనేశ్వర్-సికింద్రాబాద్ (విశాఖ ఎక్స్‌ప్రెస్), భువనేశ్వర్-బెంగుళూరు (ప్రశాంతి ఎక్స్‌ప్రెస్), పూరి- తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల చేసే వారని గుర్తు చేశారు. వజ్రపుకొత్తూరు, నందిగాం, సంత బొమ్మాళి మండలాలకు చెందిన ప్రజలు ఈ సేషన్‌పైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. ప్రాధాన్యతను గుర్తించి ఆయా రైళ్ల నిలుపుదలను పునః ప్రారంభించాలని కోరారు. అలాగే పూండి రైల్వేస్టేషన్‌లో తాగునీరు, ప్రయాణీకుల విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు, రిజల్యూషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దీంతో పాటు నత్తనడకన సాగుతున్న బెండిగేటు ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేసి ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకు రావాలని వివరించారు. వారితో పాటు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## రైతులూ... తక్కువ ప్రీమియంతో ఇన్సూరెన్స్ చేయించుకోండి

వీరఘట్టం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



రబీ సీజన్‌కు గాను పెసలు, మొక్కజొన్న మరియు వరి పంటలకు జిల్లాలో పీఎంఎఫ్‌బివై (ఫసల్ బీమా యోజన) పథకం ద్వారా రైతులు కేవలం 0.2% ప్రీమియంను చెల్లించి పంటను ఇన్సూరెన్స్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్య తెలిపారు. మంగళవారం మండలంలోని చిదిమి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్క రైతు తమ పంటలకు బీమాను చేయించుకోవాలని అన్నారు. అలాగే మొక్కజొన్నకు రైతు ఎకరానికి కేవలం 72 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే తన క్రాపును బీమా చేయించుకోవచ్చున్నారు. ఒకవేళ ఏదైనా విపత్తు జరిగితే ఎకరానికి మొత్తం 36వేలు రూపాయలు బీమా లభిస్తుందన్నారు. పెసలు పంటకు ప్రీమియం చెల్లించడం వలన మొత్తం 20వేలు ఎకరానికి బీమా వస్తుందన్నారు. దాల్వా వరి చేసుకునే రైతులు 84 రూపాయలు ప్రీమియం చెల్లించడం వలన మొత్తం 42వేలు బీమా వస్తుందని వివరించారు. ఈ ప్రీమియం చెల్లించుటకు మొక్కజొన్న మరియు పెసలుకు డిసెంబర్ 15 ఆఖరి తేదీ. వరి పంటకు డిసెంబర్ 31 ఆఖరి తేదీ. ఈ కార్యక్రమంలో చిదిమి సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, రైతులు, వీఏఏ బేరి చందు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు డీలర్ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

వీరఘట్టం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో చౌక డిపోల్లో ఖాళీగా ఉన్న ఏడు పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహశీల్దార్ చందక సత్యనారాయణ మంగళవారం విలేకర్లకు తెలిపారు. చలివేంద్రి (ఓసి మహిళ), చిదిమి (ఓసి మహిళ), బూరుగ(ఎస్సీ), కడకెల్ల (ఓసి మహిళ), కుమ్మరిగుంట (బిసీ ఈ), ఆడారు (బీసీఏ మహిళ), తెట్టంగి డిపోకు (ఎస్టీ మహిళ) మాత్రమే ఈ నెల 18వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. 19వ తేదీన ధరఖాస్తులు పరిశీలన, 21న హాల్‌టిక్కెట్లు జారీ, 23న పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాతపరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు. 26వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని 28న మౌఖిక పరీక్షలు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించి 30వ తేదీన తుది ఫలితాలు ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ధరఖాస్తుదారుడు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలని, నోటిఫికేషన్ జారీ నాటికి 18 నుంచి 40 సంవత్సరాలు వారు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మిగిలిన వివరాలు తమ కార్యాలయంలో తెలుసుకోవచ్చని అన్నారు.

## తహశీల్దార్‌కు భూసమస్యలను విన్నవించిన పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ

కొత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పరిధిలోని ఓండ్రుజోల పంచాయతీ కేంద్రం సచివాలయంలో స్థానిక తహశీల్దార్ కె.రవిచంద్ర అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ ప్రత్యేక గ్రామసభలో ఓండ్రుజోల సర్పంచ్, సర్పంచ్ ప్రతినిధులతో పాటు కొత్తూరు పీఎసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గులివిందలపేట, ఓండ్రుజోల గ్రామాలకు చెందిన పలువురు రైతుల సర్వే నెంబర్ 50 నుంచి 120 వరకు అనగా సుమారు 160 ఎకరాల భూమికి మెట్టు, బంజరు అని అడంగల్ మరియు 1బిలో వస్తోందని కొత్తూరు తహశీల్దార్ కె.రవిచంద్ర వద్ద పీఏసీఎస్ సర్పంచ్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, రైతులు విన్నవించారు. ఈ సమస్య తలెత్తడంతో దీని మూలంగా రైతులంతా బ్యాంకుల్లో లోన్ తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని తహశీల్దార్ రవిచంద్రకు మాజీఅధ్యక్షులు చింతాడ తెలియజేశారు. దీంతో పాటు ఆడపిల్లల పెళ్లిళ్ల సమయంలో అమ్ముకుందామంటే సమస్య ఉండడంతో ఎవరూ ఆసక్తి చూపించడం లేదని రైతులు తెలిపారు. కావున ఈ సమస్యను పరిశీలించి తక్షణమే పరిష్కరించమని కోరుతూ ఆయన తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కొత్తూరు తహశీల్దార్ కె.రవిచంద్ర, కొత్తూరు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఓండ్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ నిమ్మగడ్డ కృష్ణ, బామిడి సుందరనారాయణ, చింతాడ రామయ్యస్వామి, చింతాడ గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్షల్లో సంతబొమ్మాళి విద్యార్థుల ప్రతిభ

సంతబొమ్మాళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్షల్లో సంత బొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారు. ఈపోటీల్లో మొదటి 30 మందిలో పాఠశాలకు చెందిన ఐదుగురు అభినయ్, యుగంధర్, గౌతమ్, సోమశేఖర్ మరియు నీలిమ స్థానం సంపాదించారు. ఈ విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం కామరాజు, ఉపాధ్యాయులు బృందం అభినందనలు తెలిపారు. అలాగే గణిత దినోత్సవం సందర్భంగాఈ నెల 22న ఈ విద్యార్థులకు డీఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేస్తారని హెచ్ఎం తెలిపారు.

## భూసమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

సంతకవిటి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలో భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని సంతకవిటి తహశీల్దార్ సత్యం అన్నారు. ఈ మేరకు మంగళవారం మామిడిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈసదస్సు ద్వారా భూపట్టాలో ఏవైనా తేడాలు ఉన్నా సరి చేసుకోవచ్చని ఎమ్మార్వో చెప్పారు. ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరగకుండా మన సొంత గ్రామానికి వచ్చి సమస్యలు పరిష్కరించడం రైతులకు ఎంతో మేలని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్, ఆర్ఐ, సర్వేయర్, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## తుంబ కొండలో పొలం పిలుస్తోంది

సీతంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త



తుంబకొండ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాలకొండ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రత్నకుమారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రబీలో వరి మొక్కజొన్న ఇన్సురెన్స్ గురించి వివరించారు. అలాగే చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని సూచించారు. వచ్చే రెండు రోజుల్లో వర్షం పడే అవకాశం ఉన్నందు వల్ల రైతులెవ్వరూ వరి కోతలు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రియా శ్రీదేవి, ఏ.మేరిజాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మోసాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



రాజాం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

డిజిటల్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీస్ అధికారుల నుంచి గాని, ప్రభుత్వ అధికారుల నుంచి గాని మీరు అరెస్ట్ చేయబడ్డారు అనే సందేశాలను ఎప్పుడు ప్రజలకు పంపించదనే విషయాన్ని గమనించాలి. గుర్తు తెలియని వ్యక్తులకు ఆధార్‌కార్డులు గాని, మొబైల్ నెంబర్లు గాని అడిగితే ఇవ్వద్దు అని తెలిపారు. మోసపూరితమైన సమాచారం మీకు వచ్చినట్లయితే సమీప పోలీస్‌స్టేషన్‌లో కానీ 1930క కాల్ చేయవచ్చని తెలిపారు.

# పాములను పట్టుకోవడంలో రికార్డ్

'కన్నా అగరా'... అంటూ ప్రేమగా వాటి వెనుక పరిగెడుతుందీమె. అలాగని కుక్కో, పిల్లో అనుకోవద్దు. భయంతో పారిపోతున్న పాములని, వాటివి ఇలానే పట్టుకుంటుంది. వాటిని ముద్దుగా చేతుల్లోకి తీసుకుని దూరంగా ప్రాంతంలో వదిలి మరీ వస్తుంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన. పాండే నర్సుగా వైద్యసేవలు అందిస్తూనే పాముల్నీ సంరక్షి స్తోంది.

హాలో... అజితాపాండేగారా! మా ఇంట్లో పాము దాక్కుందండి. భయంగా ఉంది. కొంచెం వస్తారా..." ఇలాంటి కాల్స్ ఆమెకు తరచూ వస్తాయి. వెంటనే అక్కడికి చేరి పాముని వెతికి ఒడిసి పట్టుకుంటుంది. అంతే, హమ్మయ్య పాముని ఎక్కడ దొరికిందని ఊపిరిపీల్చుకుంటూ ఉంటే, ఎక్కడ వదలాలని అక్కడవదుతుందీమె. ఉండే ఇంటికి పాములు ఎక్కువగా వచ్చేవి. దానికి పాములను పట్టేవాళ్లను పిలిచేవారు ఆసక్తితో పాములు పట్టుకునే వాళ్ళ క్రమేపీ వాటిని నేర్చుకుంది దాదాపు పదేళ్ల నుంచి పాములు పట్టి, వాటిని సురక్షి తమైన ప్రాంతంలో వదిలివస్తున్న అజిత, ఆపై వసతి శాఖతో, పలు ఎన్జీవోలతో కలిసి పనిచేయడం ప్రారంభించారు. ఇప్పటి వరకు వేల పాములను రక్షి ంచా. కేవలం లాక్‌డౌన్‌లో వీటిని పట్టుకోవడంలో నిల్వశాఖాధికారు లతో కలిసి పనిచేస్తూ దాదాపు 900కు పైగా పాములను





రక్షి ంచిసురక్షి తప్రాంతాలకు తరలించాం. ఛత్తీస్ గఢ్ అయిదుశాతం మాత్రమే విషపూరితమైనవి. ఇలా పట్టు కోవడం కొన్నిసార్లు సవాల్గా మారుతుంది. రెండుమూడుసార్లు పాము కాటుకు ఉపయోగించాను. ఓసారి రెస్క్యూడు వెళ్లేసరికి అప్పటికే చుట్టుపక్కల జనం దాన్ని తరుముతూ గాయపరిచారు. తీరా నేను దగ్గరకెళ్లేసరికి నావల్ల అపాయం కలుగుతుందనే భయంతో కాటేసింది వెంటనే చికిత్సతో బయటపడ్డా.. పాముకాటుకు గురైనప్పుడు పావుగంటలోపే యాంటీవీనమ్ అందిస్తే ప్రాణం కాపాడొచ్చు. లేదామెదడు, గుండె విషప్రభావానికి లోనై చనిపోతారు. నేను పామును పట్టి రక్షి ంచే విధానంవీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తాను. వాటిని చంపొద్దు... సంరక్షి ంచాలనిచెబుతూ అందరిలో అవగాహన కలిగిస్తున్న నర్సింగ్ పూర్తిచేసి వైద్యసేవలు అందించా. అభిరుచినీ, వృత్తినీ సమన్వయం చేస్తున్నానని చెప్పే అజితా పాములను పట్టుకోవడంలో' గోల్డెన్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో సంపాదించింది. ◻

# కేన్సర్ రోగులకు సేవలందిస్తూ..

అది క్యాన్సర్ ఆసుపత్రి. కీమో థెరపీ చేయించుకున్న రోగుల కళ్లన్నీ గుమ్మంవైపే ఉన్నాయి. అంతలో గుండుతో ఒకామె ఆ గదిలోకి అడుగుపెట్టింది. అంతే... అందరి ముఖాల్లో ఒక్కసారిగా వెలుగొచ్చింది. ఆ వచ్చినామె మరెవరో కాదు, రోజూ రోగులను ప్రేమగా పలకరించి తన కౌన్సెలింగ్‌తో వాళ్లలో ధైర్యాన్ని నింపే అల్పాలోదయ ధరమ్ గుండుతో ఉన్న ఆమెను కూడా కొందరు క్యాన్సర్ బాధితులు అవుతారు. కానీ... బాధితులతో సమానంగా కనిపించడానికి ఆమె చేసే ప్రయత్నమే ఇది. అలా ఆమె రోగుల వేదనను పంచుకుంటూ తనవంతు సేవలందిస్తున్నారు. క్యాన్సర్ బాధితులపట్ల జాలి చూపడం కాదు. వాళ్లూ మనలాంటివాళ్లే అని భావించాలని చెప్పే అల్ప ప్రతి రోగినీ సాధారణ వ్యక్తిగానే చూస్తారు.

అల్పా క్యాన్సర్ అంటే భయం లేదా అని అందరూ అంటున్నా, తన కోసం తను యుద్ధం చేసింది అల్పా తల్లి. చికిత్స పొందుతున్నప్పుడు తోటి రోగుల్లో ధైర్యాన్ని నింపి, వాళ్లకు ఉపశమనం కలిగించేది. తల్లిని చూసి అల్పా స్ఫూర్తి పొందారు. వ్యక్తిగత కారణాలవల్ల అమ్మకు అప్పట్లో ప్రాథమిక సంరక్షకురాలిని కాలేకపోయాననే అపరాధభావం నన్ను వెంటాడింది. అదే నన్ను ఈ సేవారంగం లోకి అడుగుపెట్టేలా చేసింది. క్యాన్సర్ బాధితుల్లో అమ్మను చూసుకుంటూ దాదాపు 20 ఏళ్లుగా నావంతు సేవలందిస్తున్నా. రోగుల మనసులోని వేదనను పంచుకుంటున్నా. బెంగళూరు ఇండియన్ క్యాన్సర్ సొసైటీసహా పలు ఆసుపత్రు ల్లోని



వాళ్ల అనుభవాలు, భావోద్వేగాలను పంచుకునే అవకాశమిచ్చి, వాళ్లకు తోడుగా నిలుస్తారు. అలా అందరి బాధకూ బాధ కలిగించే ప్రయత్నం చేస్తున్న అల్పా చిన్నప్పుడు అనుకోని విషాదం ఎదురైంది. సాధారణ చెకప్ కోసం వెళ్లిన తల్లి మీనాక్షి కి క్యాన్సర్ నిర్ధారణ అయ్యింది. వ్యాధి చివరిదశలో ఉండటంతో చికిత్సకు లొంగదని, మరో రెండు వారాల్లో తను చనిపోతుందని వైద్యులు చెప్పారు. దీంతో ఆ కుటుంబమంతా తల్లడిల్లింది. నాకేమీ కాదు, భయపడకు.. అంటూ అమ్మ నాకు ధైర్యం చెప్పేది. ఎవరెంత సానుభూతి చూపించినా కుంగుబాటుకు అవసరమైనదికాదు. మానసిక ధైర్యాన్ని చూపూ, వైద్యుల మాటను అమ్మ తలకిందులు చేసి పదేళ్ల జీవించింది. అలా ఈ వ్యాధిపై ధైర్యంగా పోరాడొచ్చనేది. అమ్మ నుంచి తెలుసుకున్నా అంటారు.

ఆంకాలజీ వార్డులన్నింటినీ సందర్శించి రోగులకు కౌన్సెలింగ్ అందిస్తున్నా. స్వచ్ఛంద సంస్థల తరఫున పనిచేస్తున్నా. బెంగళూరు సెంట్రల్ జైలులో ఖైదీలకు కౌన్సెలింగ్ ఇస్తున్నా. ఆసుపత్రి నుంచి ఇంటికి చేరిన తర్వాత ఆ ఆలోచనలకు దూరంగా ఉండి, ప్రశాంతంగా ఉంటేనే వ్యాధిపై పోరాడొచ్చు.




తోటివారిని చూసి. చాలామందిలో మరణభయాన్ని పెంచుకుంటారు. ఇలాంటప్పుడే రోగుల మానసిక ఆరోగ్యాన్ని కౌన్సెలింగ్తో బాగుచేయాలి. శిరోజాలను కోల్పోయే కీమోథెరపీ రోగుల వద్దకు జుట్టు మొత్తం తీయించుకుని వెళుతుంటా. అప్పుడే వాళ్లకు దానిపై ఎక్కువ బాధ ఉండదు. అలాగే విగ్గుపై అవగాహన కలిగించడానికి కొన్నిసార్లు విగ్గునూ ధరిస్తుంటా. వాలంటీర్లకూ అదే చెబుతుంటా. అప్పుడే కుంగుబాటు లేకుండా, తమ భావోద్వేగాలను పంచుకుంటారుఖి అనే అల్పా ఇప్పటివరకు వేలమంది క్యాన్సర్ రోగులకు కౌన్సెలింగ్ అందించారు. పలు ఎన్జీవోలతో కలిసి ఈ రంగంలో సేవలందించడం స్ఫూర్తిదాయకం. ◻

# కళ్లజోడు మచ్చలు తగ్గాలంటే. !

సైట్ ఉందనో లేదంటే ఫ్యాషన్ కోసం ఇలా కళ్లజోడు ధరించే చాలామందిలో ముక్కుపై కళ్లద్దాల మచ్చలు పడడం సహజం. అయితే కళ్లజోడు ధరిస్తే పర్లేదు కానీ.. కళ్లద్దాలు పెట్టుకోకపోతే ఇవి స్పష్టంగా కనిపిస్తాయి. పైగా ఇవి అందాన్నీ దెబ్బతీస్తాయి. మరి, వీటిని నివారించే మార్గాలేంటో తెలుసుకుందాం..

- కళ్లద్దాలు ఎంపిక చేసుకునేటప్పుడు లెన్స్ తక్కువ బరువు ఉండేలా చూసుకోవాలి.
- అలాగే ప్రేమను ఎంచుకునేటప్పుడు కూడా తేలికైనది తీసుకోవడం ఉత్తమం. దీనివల్ల కళ్లజోడు తక్కువ బరువు ఉండి ముక్కుపై ఒత్తిడి పడకుండా జాగ్రత్తపడచ్చు.
- లెన్స్, ప్రేమ తయారు చేసిన మెటీరియల్స్ చర్మానికి హాని కలిగించకుండా ఉండేలా చూసుకోవాలి. అంటే ఒక్కొక్కరికి ఒక్కో రకమైన పడకపోవచ్చు. అలాంటివి పెట్టుకుంటే వెంటనే అలర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి దీన్ని బట్టి ఫ్రేమ్ మెటీరియల్‌ను చాలా ముఖ్యం.





**మచ్చలు తగ్గాలంటే..!** ఒకవేళ కళ్లజోడు కారణంగా మచ్చలు పడ్డా కొన్ని చిట్కాల ద్వారా తగ్గించుకోవచ్చు.

**నిమ్మరసం, రోజ్వాటర్లో...** కళ్లజోడు కారణంగా మచ్చలు పడిన చోట నిమ్మరసాన్ని అప్లై చేయడం వల్ల ఈ సమస్య తగ్గే అవకాశం ఉంటుంది. కొద్దిగా నిమ్మరసం తీసుకుని, అందులో కాస్త రోజ్వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని మచ్చలున్న చోట రాయాలి. 15 నిమిషాల పాటు అరనిచ్చి తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేయడం వల్ల నల్లమచ్చలు తగ్గుతాయి.

**రోజ్వాటర్, వెనిగర్ :** కాస్త రోజా వాటర్ తీసుకొని దానికి కొద్దిగా వెనిగర్ ఈ మిశ్రమంతో మచ్చలు ఉన్నచోట రోజూ మర్దన చేసుకుంటే అతి తక్కువ సమయంలోనే మచ్చలు మాయమైపోతాయి.

**బాదం నూనె :** బాదంనూనెలో ఉండే విటమిన్ 'ఇ' ముక్కు మీద మచ్చలు తగ్గించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో రోజూ బాదంనూనెతో మచ్చలు ఉన్నచోట మర్దన చేసుకుంటే చక్కని ఫలితం ఉంటుంది.

**పాలు, తేనె, ఓట్స్ ......** ఒక గిన్నెలో పాలు, తేనె, ఓట్స్ తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమంతో మచ్చలు ఉన్న చోట రోజూ మృదువుగా మర్దన చేయాలి. ఫలితంగా మచ్చలు తగ్గుముకం పట్టడమే కాకుండా చర్మం తాజాగా మారి మృదుత్వాన్ని సంతరించు కుంటుంది.

**చెలి చిట్కా**

ఉలి పిరి వున్నవారు వులపిర్తువున్నచోట ఉత్తరేణి ఆకు రుద్దాలి. ఇలా ప్రతిరోజూ కొంత కాలం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ◻

# బాడీవాష్ వాడుతున్నారా?

స్నానం చేసేటప్పుడు సబ్బు ఉపయోగించడం చాలామందికి అలవాటే అయితే కొంతమంది సబ్బుకు బదులుగా బాడీవాష్/షవర్ జెల్ వాడుతుంటారు. సబ్బు మాదిరిగానే దీన్ని ఏంచుకునేటప్పుడూ పలు విషయాలు దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు సౌందర్య నిపుణులు. అప్పుడే చర్మ ఆరోగ్యాన్ని. అందాన్ని కాపాడుకో అంటున్నారు. 8అదెలాగో తెలుసుకుందాంరండి.. చర్మతత్వాన్ని బట్టి ఏ సౌందర్యోత్పత్తైనా చర్మతత్వాన్ని బట్టి ఎంచుకుంటాం. అప్పుడే



చర్మంపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉంటుంది. బాడీ వాషూ ఇది వర్తిస్తుందని నిపుణులు. జిడ్డు చర్మం, పొడి చర్మతత్వం, సున్నితమైన చర్మం.. ఇలా ఆయా చర్మతత్వాలకు నప్పే షవర్ జెల్స్ ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. ఈ పొడి చర్మం ఉన్న వారు. గ్లిజరిన్, షియా బటర్, కలబంద వంటి ఉత్పత్తులతో తయారైన బాడీవాష్ లు ఎంచుకోవాలి.అదే సున్నితమైన చర్మమైతే.. సల్ఫేట్లు, పారబెన్స్ లేని; పరిమళాలు వాడని ఉత్పత్తిని ఎంచుకోవాల్సి ఉంటుంది. జిడ్డు చర్మంతో బాధపడేవారు నూనెలు, మాయిశ్చరైజర్లు ఉన్న వాటిని పక్కన పెట్టేయాలి. సాలిసిలిక్ ఆమ్లం ఉంటే వాటిని ఎంచుకోవాలి. సాధారణ చర్మం కలిగిన వారు.. పైన మూడింట్లో ఏదైనా ఉపయోగించవచ్చు. ప్రయోజనాలెన్నో!స్నానానికి బాడీవాష్/షవర్ జెల్ వాడడం వల్ల చర్మానికి పలు ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు చెబుతున్నారు. సబ్బుతో పోల్చితే షవర్





జెల్ వాడడం వల్ల చర్మ రంధ్రాల్లో పేరుకున్న మురికి మరింత ప్రభావవంతంగా తొలగిపోతుంద! చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. లూఫా, స్పాంజి వంటి వాటితో రుద్దుకోవడం వల్ల బాడీ వాష్‌లో ఉండే గ్లిజరిన్, కలబంద పదార్థాలు చర్మంలోకి ఇంకి.. చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. అత్యవసర నూనెలు.. వంటి సహజ పరిమళాలు వాడి తయారుచేసిన బాడీవాష్లు మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగిస్తే.. ఇటు చర్మానికి, అటు మనసుకు ఆహ్లాదకరంగా ఉంటుంది. కొన్ని షవర్ జెల్స్ స్క్రాబ్ లాగా ఉంటాయి. వీటిని వాడడం వల్ల అటు స్ట్రెట్, ఇటు స్నానం చేసిన ఫీలింగ్ ఒకేసారి కలుగుతుంది. దీనివల్ల కూడా చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది.

చర్మతత్వం ఉన్న వారికి సబ్బు కంటే బాడీ వాష్ మేలంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటితో పోల్చితే సబ్బులో చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీసే రసాయనాలు ఎక్కువగా ఉంటాయ! ఇక ప్రయాణాల్లో సబ్బు కంటే షవర్ జెల్స్ వాడడమే అనుకూలంగా ఉంటుంది. ఒకవేళ చర్మతత్వానికి నప్పే బాడి వాష్ ఎంచుకోబడినప్పటికీ.. చర్మంపై అలర్జీ, దురద రాదు. ◻

సున్నిత

# వ్యాపారంలో రాణించాలా?

మహిళలు చదువుల్లో దూసు కెళ్తు న్నారు. మంచి ఉద్యోగాలు సంపాదించు కుంటున్నారు. కానీ, ఆ తరవాతే... పిల్లలు, కుటుంబ బాధ్యతలంటూ కెరియర్ని త్యాగం చేస్తున్నారు. అలాగని ఎప్పటికీ అలా గృహిణి పాత్రలోనే స్థిరపడిపోవాలనుకోవడం లేదు. గ్రీక్ తరవాత ఇంటి నుంచే వ్యాపారాలు చేయాలనుకుంటున్నారు. మీరూ అంతేనా? అయితే ఈ జాగ్రత్తలు తీసుకోక తప్పదు.

◆వ్యాపారం అనగానే.... 'అడపిల్లవు నువ్వు చేయలేవు' అంటూ అందరూ నిరాశపరచొచ్చు అయినంతమాత్రాన మీ ప్రయత్నాలను ఆపాల్సిన అవసరం లేదు. పట్టుదల, కష్టపడగం ఓర్పు, నేర్పు ఉంటే ఏ రంగంలోనైనా రాణించొచ్చు. అలా విజయం సాధించిన వారి కథలను చదవండి. మీమీద మీకు ఎక్కడ కాస్త అపనమ్మకం ఉంటే.. దానికి తగిన శిక్షణ తీసుకోండి. ఇవి మీకు ఆత్మవిశ్వాసాన్నిస్తాయి.

◆చిన్న పెట్టుబడితో 'ప్రయత్నించి చూద్దాం' అన్న ఆలోచన మంచిదే. కానీ, సరైన రంగాన్ని ఎందుకున్నారో లేదో ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలి. ముందు అసలు మీరే చేయాలనుకుంటున్నారో స్పష్టత అవసరం. మీరున్న సామర్థ్యాలు, ఖర్చు చేయగల వనరులు... ఇలా అన్నీ ఓ కాగితంపై లెక్కేయండి. ఆ తర్వాత అవసరాలను గుర్తించడం, మార్కెట్‌పోకడలు పరిశీలించి ఓ నిర్ణయానికి రండి. ◆. ఏ వ్యాపారంలో అయినా నాణ్యత, నమ్మకం తప్పనిసరి. దీన్ని నిలబెట్టుకోవడానికి మీ ప్రణాళిక పక్కగా ఉండాలి. ఎవరినో అనుకరించడం కాకుండా మీరు వినయంగా ఏం చేయగలరో ఆలోచించండి. ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే... కస్టమర్ ఫీడ్బ్యాక్, ఫిర్యాదులపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది. అదే మిమ్మల్ని అందరిలోనూ ప్రత్యేకంగా నిలబెడుతుంది.3. వ్యాపారం అంటే మాటలేం కాదు.. అలాగని మనం చేయలేనిది అసలే కాదు. మీ టార్గెట్ కస్టమర్లు ఎవరు? వారిని చేరుకోవడానికి ఉన్న మార్గాలేంటి చూడండి మీకంటూ ప్రత్యేకంగా నెట్వర్క్ ఏర్పరుచుకోండి. డిజిటల్ మార్కెటింగ్‌పై పట్టు తెచ్చుకోండి. వీటిలోనే ఈ రోజుల్లో వృత్తి, వ్యాపారాల్లో సాగుతున్నవారి విజయ హాస్యం దాగుంది. అయితే, ఒక్కరోజులోనే ఎదిగిపోవాలని కోరుకోవద్దు. ప్రారంభంలో ఆటు పోట్లు సహజమే. అలాగని వాటిని చూసి భయపడిపోవద్దు. ఎక్కడ తప్పు చేస్తున్నామో గమనించుకుని సరిదిద్దుకోండి. ◻

# పిల్లల కోపం అదుపులో..

కాలేజీ చదువు తున్న పిల్లలకు ఏం చెప్పడానికైనా అమ్మలు వెనకడు తున్నారు. అన్నీ తనకు తెలుసని, పదిసార్లు చెప్పొద్దని ప్రతి విషయానికి కోప్పడతారు. యుక్తవయములో కనిపించే ఈ పార్ట్ టెంపర్ను ఎలా అదుపు చేయాలంటే....

మనసులో ఆలోచనలను పైకి చెప్పలేక పిల్లలు కోపాన్ని బహిర్గతం చేస్తున్నారేమో గమనించాలి. దాని వెనక మరో కారణం దాగి ఉందేమో కూడా గుర్తించాలి. కుటుంబపరంగా లేదా సామాజికంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలు, అవమానాలు లేదా బాధ వంటివి పైకి చెప్పే ధైర్యంలేక వాటిని పిల్లలు మనసులోనే దాచుకుంటున్నారేమో. అదే బయటకు కోపంగా



ప్రదర్శిస్తున్నారేమో. ఏదిఏమైనా కారణాన్ని గుర్తించాల్సిన బాధ్యత పెద్దవాళ్లచే పిల్లల భావోద్వేగాలు, ఆలోచనలను తెలుసుకోవాలంటే వాళ్లకంటూ రోజూ కొంత సమయాన్ని తల్లిదండ్రులు కేటాయించడం తప్పనిసరి. వాళ్ల మనసులోని విషయాలను పంచుకోనేలా సన్నిహితంగా ఉండాలి. అప్పుడే ఏ ఒత్తిడి వాళ్లను చరిచేరదు. ప్రతిదానికీ కోపాన్ని ప్రదర్శించకుండా మన మాట పూర్తిగా వినడానికి ఆసక్తి చూపిస్తారు.

**వ్యాయామం...:** పిల్లలు చురుగ్గా ఉండాలన్నా, కోపం తగ్గించుకోవాలన్నా... వారు శారీరకంగా దృఢంగా ఉండాలి. ఇందుకోసం రోజూ మీరు చేసే వర్కవుట్లలో వారినీ భాగస్వాముల్ని చేయాలి. కుటుంబమంతా కలిసి వాకింగ్, ఈతకో కెళ్లండి ఇవన్నీ పిల్లలకు ఫిటెనెస్పై ఆసక్తి పెంచుతాయి. అందరి మధ్య అనుబంధమూ పెరుగుతుంది. ప్రతి చిన్నవిషయానికి గట్టిగా అరచుకునే అమ్మానాన్నలను చూస్తూ పెరిగే పిల్లలంతా కోపంగా అరవడమే సరైన పద్ధతి అనుకుంటారు. అదే విధానాన్ని అనుసరిస్తారు. అలాకాకుండా ఇంటివాతావరణం పిల్లల ఎదుగుదలను ప్రోత్సహించేలా ఉండాలి.

**అభ్యాసం...** కోపాన్ని నియంత్రించుకునే చిట్కాలు పిల్లలకు నేర్పాలి. ఏకాగ్రతతో అంకెలు లెక్కబెట్టడు, కోపంగా ఉన్నప్పుడు పది నిమిషాలు నిశబ్దాన్ని పాటించడం దాలి. ఇవన్నీ వారిలో కోపాన్ని తగ్గిస్తాయి. ఒత్తిడి ఆందోళనల్ని దూరం చేస్తాయి. అలాగే పిల్లలకు ఏదైనా చెప్పాలంటే వాళ్ల ప్రశాంతంగా అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ◻

# శరణమయ్యప్ప

నల్లటి వస్త్రాలతో నలభై రోజుల దీక్ష. అయ్యప్ప గీతాలతో అలౌకికానందం. వీధివీధిలో పడి పూజలు. ఇంటింటిలో స్వామి భజనలు. శబరిమలై యాత్రలతో గురుస్వాముల సందడి మకరజ్యోతిని దర్శించాలనే మనోవాంఛ. ధనుర్మాసంలో ఉత్తరా నక్షత్రంలో జన్మించిన అయ్యప్ప స్వామి పందళదేశ రాజైన రాజ శేఖరుడికి అరణ్యంలో దొరికాడు. హరిహర సుతుడు అంతఃపురంలో అడుగుపెట్టిన వేళా విశేషం.. దీర్ఘకాలంగా సంతానం లేని రాజుకు సంతానం కలిగింది. కానీ మహారాణి లేనిపోని అనుమానాలతో తలనొప్పి నటించి పులిపాలు తీసుకురమ్మని అయ్యప్పను అరణ్యానికి పంపింది. కథ సాగుతూనే ఉంది.. మనసు మాత్రం మొదటి పదం దగ్గరే తచ్చాడుతోంది. హరిహర సుతుడా ఎలా సాధ్యం? ఇద్దరు పురుషులకు సంతానం కలగడమేంటి? విష్ణుమూర్తి మోహినిగా మారాడు, సరే! కానీ కాముని కాల్చిన కామేశుడు కామపరవశుడై మోహని వెంట పడటమా? ఎంతమా! ఇలా ఎన్నో సందేహాలు మేధను మథనం చేయడం సహజమే! కానీ, భగవంతుణ్ణి అర్థం చేసుకోవా లంటే తత్వపరంగా ఆలోచించాలే గానీ సామాన్యార్థంలో స్త్రీ పురుష పరంగా కాదు. క్షీ రసాగర మథనంలో విషాన్ని గ్రహించిన అనంతరం పరమ శివుడు తిరిగి తపోనిష్ఠలోకి వెళ్లాడు. నారదుడి ద్వారా జరిగిన ఘటనలన్నీ తెలిశాయి. ప్రత్యేకించి నారాయణుడి మోహినీ అవతారం. లోక కంటకి మహిషి సంహారార్థం మోహిని తనను ఆకర్షించింది. అది అనివార్యమైనా అనైతికం కాకూడదనే శక్తిరూప మోహినిగా అవతరించాడు విష్ణుమూర్తి. శక్తి పురుష రూపాన్ని ధరిసేనత విష్ణు మూర్తి మోహిని రూపం ధరిస్తే అది శక్తి. ఆ శివశక్తుల కలయికే హరిహరసుత అయ్యప్ప. ఈ అద్వైత వెలుగులో దర్శించినప్పుడు మన సందేహాలు పటాపంచలవుతాయి. జిల్లెళ్లమూడి అమ్మ చెప్పినట్లు రెండులా కనిపించినా, ఒకటిలా అనిపించడమే అద్వైతం. మరింత లోతుకు వెళ్తే శివకేశవులు కూడా ఒకే శక్తికి భిన్న రూపాలని అర్థమవుతుంది. స్కందోపనిషత్‌లోని ఈ శివకేశవ అభేద రూపమే అయ్యప్ప అవతా రం. భూతనాదోపాఖ్యానంలో మహిషి పూర్వజన్మ వృత్తాంతం కనిపి స్తుంది. బ్రహ్మ మహిషికి ప్రసాదించిన వరం ప్రకారం, రాజశేఖరుడికి పన్నెండేళ పుత్రుడిగా సేవచేసి, తల్లి కోసం పులి పాలు తీసుకు రావడమే కాదు. పులిమీద స్వారీ చేశాడు అయ్యప్ప తండ్రి రాజ్యం ఇవ్వబోతే సున్నితంగా తిరస్కరించాడు. ఈ సంఘట నల వెనుక ఉన్న అంతరార్థాన్ని గమనిస్తే తమోగుణానికి ప్రతీకైన మహిషిని సంహరించి, రజోగుణానికి ప్రతియైన పులిపై పట్టు సాదించి, పాల స్వచ్ఛమైన సాత్వికమార్గంలో పయనించి, రాజ్యాన్ని తిరస్కరించి త్రిగుణాతీత స్థితికి చేరినవాడు అయ్యప్ప. ◻



ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం

ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.


Gmail: cheli@vaartha.com



11-12-TERA PAGE 8.qxd:11-12-TERA PAGE 8.qxd 1/1/02 6:22 AM Page 1



తెర





# 'వీర ధీర శూరన్ పార్ట్ 2'

చియాన్ విక్రమ్ 'వీర ధీర శూరన్ పార్ట్ 2 టీజర్ విడుదల టాలెంటెడ్ యాక్టర్, స్టార్ హీరో చియాన్ విక్రమ్ 'వీర ధీర శూరన్ పార్ట్ 2 భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి ఎస్ యు అరుణ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఆర్ఆర్ఆర్, విక్రమ్ చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేసి, ముబైకార్, థగ్స్, మురా వంటి చిత్రాలను హెచ్ఆర్ పిక్చర్స్ బ్యానర్ మీద రియా శిబు నిర్మించి మంచి సక్సెస్ అందుకున్నారు. ప్రస్తుతం ఈయన నిర్మాతగా వీర ధీర శూరన్ పార్ట్ 2 రాబోతోంది. ఈ క్రమంలో తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.

కిరాణ కొట్టులో హీరో ఉండటం.. సరుకుల కోసం మహిళ రావడం.. తన కూతురికి డిస్టర్బ్ అవుతుంది మెల్లిగా అడుగు అంటూ హీరో అనడం.. జాలీగా తన ఫ్యామిలీతో కలిసి తిరుగుతున్న హీరో ఆ తరువాత వెంటనే గన్‌తో విధ్వంసం సృష్టించడం.. అలా విక్రమ్ పాత్రలోని రెండు కోణాల్ని టీజర్‌లో చూపించాడు. ఇక పోలీస్ ఆఫీసర్‌గా ఎస్ జే సూర్య కొత్తగా కనిపించబోతోన్నారు. ఈ టీజర్‌లో ఈ సినిమాలో విక్రమ్, ఎస్ జే సూర్య, సూరజ్ వెంజరమూడు, దుషార విజయన్‌లు బాగా హైలెట్ అయ్యారు. ఇప్పటికే 'వీర ధీర శూరన్ పార్ట్ 2 చిత్రీకరణ పూర్తయింది.

ప్రస్తుతం చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌లో బిజీగా ఉంది. ఈ మూవీ నుంచి ఇది వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్ యూట్యూబ్‌లో 14 మిలియన్ల వ్యూస్‌ను కొల్లగొట్టి అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ చేసిన టీజర్‌లో చియాన్ విక్రమ్ నటన, యాక్షన్ సీక్వెన్సులు, విజువల్స్, ఆర్ఆర్ వర్క్ ఇలా అన్నీ కూడా అభిమానుల అంచనాలను మించి పోయాయి. చియాన్ విక్రమ్ డిఫరెంట్ లుక్స్, ఎస్ జే సూర్య పర్ఫామెన్స్, పాత్రలకు ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ దక్కేలా ఉంది.

# ముఫాసా: ది లయన్ కింగ్



ది లయన్ కింగ్ పై తన ఎక్సయిట్మెంట్ ని రిలీజ్ చేసిన సూపర్ స్టార్ మహేష్ బాబు అప్ కమింగ్ మూవీ ముఫాసా: ది లయన్ కింగ్‌లో ముఫాసాకు వాయిస్ ఓవర్ ఇచ్చిన మహేష్ బాబు ఈ మూవీ, పాత్ర కోసం ఎంతలా ఎదురు చూస్తున్నారో రివిల్ చేశారు.

మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'ముఫాసా: ది లయన్ కింగ్ డిసెంబర్ 20, 2024న ఇండియాలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. బారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం 2019లో లైవ్‌యాక్షన్ ది లయన్ కింగ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ ప్రేక్షకులని అలరించబోతోంది.


తెలుగు డబ్బింగ్ వెర్షన్ లో అభిమానుల కోసం ఒక స్పెషల్ ట్రీట్. 'ముఫాసాకి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఇస్తున్నారు. టాకా పాత్రకు హీరో సత్యదేవ్, టిమోన్ పాత్రకు అలీ, పుంబా పాత్రకు బ్రహ్మానందం, కిరోస్ పాత్రకు అయ్యప్ప పి శర్మ వాయిస్ అందించారు.

ముఫాసా: ది లయన్ కింగ్‌కి వాయిస్ ఇవ్వడం గురించి మహేష్ బాబు తన ఎక్సయిట్మెంట్ ని షేర్ చేసుకున్నారు.

ముఫాసా ఇప్పటివరకు వచ్చిన అత్యంత పాపులర్ పాత్రలలో ఒకటి. ఇది నాకు ఒక డ్రీం కం ట్రూ భావిస్తున్నాను. నేను ఎప్పటి నుంచో చూస్తున్న పాత్రల్లో ఆయన ఒకరు. అతను తన కుటుంబాన్ని చూసుకునే విధానం అద్భుతం. నేను అతని పాత్రను చూడటానికి ఎదురుచూస్తున్నాను"అన్నారు మహేష్ బాబు.

ఇది నిజంగా ఒక గౌరవం, ప్రతి తరానికి ఇష్టమైన పాత్ర ముఫాసా అని నేను అనుకుంటున్నాను. ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూస్తారని భావిస్తున్నాను. ఇది చాలా ఆనందాన్ని ఇస్తోంది, ఎ డ్రీమ్ కంట్రూ" అని తన ఎక్సయిట్మెంట్ ని షేర్ చేసుకున్నారు.

# ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్



ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్.. రూ.829 కోట్ల వసూళ్లతో ఇండియన్ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు!

ఇండియా మొత్తం పుష్ప2 రికార్డుల మోత.. ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్.. రూ.829 కోట్ల వసూళ్లతో ఇండియన్ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు!

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల 'పుష్ప2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈసెన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ సినిమా విడుదల రోజు ప్రీమియర్ నుంచే సన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అందు కుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్..ప్రపంచ సినీప్రేమికులు ఫిదాఅయి పోయారు. ఇండియాలో చిత్రం సృష్టించిన రికార్డుల పరం పరకు ఆకాశమే హద్దుగా ఉంది.

# 'పని'తెలుగులో గ్రాండ్ రిలీజ్



ఘనంగా మలయాళ స్టార్ జోజు జార్జ్ "పణి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్, ఈ నెల 13న తెలుగులో గ్రాండ్ రిలీజ్.

రీసెంట్ గా మలయాళంలో సూపర్ హిట్టయిన స్టార్ హీరో , దర్శకుడు జోజు జార్జ్ సినిమా 'పణి తెలుగులో ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో అభినయ కీలక పాత్రలో నటించింది. ఆమ్ వర్ద్ ఎంటర్ టైన్ మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. రాజవంశీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహారిస్తున్నారు. పని సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈ రోజు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు డైరెక్టర్ వీరశంకర్ మాట్లాడుతూ పని సినిమా మలయాళంలో రిలీజ్ మంచి విజయాన్ని సాధించింది. ఇదొక సెన్సబుల్ ఫిల్మ్. పని సినిమా తెలుగులోకి నా మిత్రుడు రాజ వంశీ తీసుకొస్తున్నారు. జోజు జార్జ్ మంచి నటుడు. ఆయన ఎన్నో అవార్డ్ లు అందుకున్నారు. తెలుగు ప్రేక్షకులకూ దగ్గరయ్యారు. పని సినిమా తెలుగులోనూ ఘన విజయం సాధించాలి, రాజ వంశీతో పాటు టీమ్ అందరికీ సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.

తెలుగు ఫిలింఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ మలయాళ సినిమా అంటే నాకు ప్రత్యేకమైన గౌరవం. వాళ్లు కంటెంట్ ను గౌరవిస్తారు. అందుకే మంచి విజయాలు సాధిస్తున్నారు. పని సినిమా కూడా అలాంటి స్ట్రాంగ్ కంటెంట్ తో వస్తున్న మూవీ. ప్రేక్షకులు ఈ చిత్రానికి మంచి విజయాన్ని ఇస్తారని ఆశిస్తున్నా అన్నారు. నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ రాజవంశీ నాకు మంచి మిత్రులు. జోజు జార్జ్ గారికి నేను అభిమానిని. ఆయన మూవీస్ ఓటీటీలో చూస్తుంటాను. ఎప్పుడెప్పుడు ఆయనను కలుస్తానా అనుకున్నాను. ఈ వేదిక మీద కుదిరింది. చిన్న చిన్న ఎక్స్ ప్రెషన్స్ తో కూడా ఆకట్టుకోగల నటుడు. అభినయ మనల్ని ఎన్నో సినిమాలతో ఆకట్టుకుంది. వీరు కలిసి నటించిన పని సినిమా తన పనితనం ఎంటో తెలుగు బాక్సాఫీస్ దగ్గర కూడా చూపించాలి అన్నారు.

మలయాళ ప్రొడ్యూసర్ సిజో వడక్కన్ మాట్లాడుతూ పని చిత్రంతో జోజు జార్జ్, అభినయ వంటి మంచి ఆర్టిస్టులతో పనిచేసే అవకాశం కలిగింది. పని సినిమా మలయాళం, కన్నడ, తమిళంలో మంచి విజయం సాధించింది. తెలుగులోనూ అలాంటి విజయాన్నే సాధిస్తుందని కోరుకుంటున్నా అన్నారు.

నటి అభినయ మాట్లాడుతూ పని చిత్రంతో తెలుగు ఆడియెన్స్ ముందుకు వస్తుండటం సంతోషంగా ఉంది. ఇదొక ఎక్సలెంట్ ఫిల్మ్. జోజు జార్జ్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. నటుడిగానే కాదు దర్శకుడిగానూ జోజు జార్జ్ గారు తన ప్రతిభ చూపించారు. నాతో పాటు మా టీమ్ అందరికీ ఎన్నో మంచి మెమొరీస్ ఇచ్చింది సినిమా. తెలుగులో "పణి సినిమా పెద్ద విజయాన్ని అందుకోవాలని ఆశిస్తున్నా అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజ వంశీ మాట్లాడుతూ వర్క్ ఈజ్ గాడ్...మనం చేసే పని మనకు దేవుడు. పని సినిమాను తెలుగులోకి తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. ఇది మంచి థ్రిల్లర్ సినిమా. 2 గంటల పాటు ఆడియెన్స్ ను ఎంగేజ్ చేస్తుంది. ఈ చిత్రంలో జోజు జార్జ్ గారు నటిస్తూ అద్భుతంగా రూపొందించారు. ఇలాంటి సినిమా చేయాలంటే ధైర్యం ఉండాలి. నటుడిగా ఆయన గురించి తెలుసుకుని ఆశ్చర్యపోయాను. ఈ సినిమా ఈ నెల 20న ఓటీటీలో రావడం లేదు. తెలుగులో థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా రన్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఓటీటీలోకి వస్తుంది. మీరంతా పని చిత్రానికి మంచి విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నా అన్నారు.

# 14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో



'14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో ఆద్యంతం నవ్వుకునేలా ఉంటుంది.. స్నీక్ పీక్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అంకిత్ కొయ్య

అంకిత్ కొయ్య హీరోగా, శ్రియా కొంతం హీరోయిన్‌గా '14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో అనే చిత్రం రాబోతోంది. శ్రీ సత్య ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద సత్య ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీ హర్ష ఈ మూవీకి దర్శకత్వం వహించారు. సోమవారం నాడు ఈ సినిమా నుంచి స్నీక్ పీక్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో..

నిర్మాత సత్య మాట్లాడుతూ, సెన్సిబుల్ మెసెజ్ ఇస్తూనే ఆద్యంతం నవ్వించేలా ఉంటుంది. టీ హబ్‌లో ఈ ప్రొడక్షన్ కంపెనీని స్టార్ట్ చేశాం. కొత్త కంటెంట్‌ను టాలీవుడ్‌కు ఇవ్వాలని అనుకున్నాం. అందుకే ఈ చిత్రాన్ని నిర్మించాం. మా చిత్రానికి పెద్ద వాళ్లు కూడా సపోర్ట్ చేశారు. దీపక్ స్లమ్ డాగ్ మిలియనీర్‌కి పని చేశారు. సింగర్ కార్తీక్ పాట పాడారు. ట్రైలర్ తరువాత మా సినిమాకు మరింత పాజిటివ్ వైబ్ వచ్చింది అని అన్నారు. హీరో అంకిత్ కొయ్య మాట్లాడుతూ.. మనం అమృతం సీరియల్‌ను ఎంత ఎంజాయ్ చేశామో అంతలా మా సినిమాను ఎంజాయ్ చేస్తాం. కొన్ని సార్లు ఎదుటి వాళ్ల కష్టాలను, బాధల్ని చూసి మనం నవ్వుకుంటాం. హర్ష అనే కారెక్టర్ తన గర్ల్ ఫ్రెండ్ ఇంటికి వెళ్లిన తరువాత డోర్ లాక్ అవ్వడం, ఇంట్లోనే పద్నాలుగు రోజులు ఉండటంతో ఎలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి అనేది ఈ సినిమా కథ. మెయిన్ ప్లాట్ రివీల్ చేశాం. సినిమా ఆద్యంతం నవ్వుకునేలా ఉంటుంది. హర్ష చెప్పిన ఈ యూనిక్ పాయింట్ నచ్చింది. అలా మా జర్నీ ప్రారంభం అయింది. పూరి జగన్నాథ్ గారి వద్ద హర్ష పని చేశాడు. మా హీరోయిన్ శ్రియ అద్భుతంగా నటించారు. మరో తెలుగమ్మాయి నటన అందరినీ ఆకట్టుకోబోతోంది. సత్య వద్ద చాలా కొత్త కొత్త ఐడియాలుంటాయి. ఈ సినిమా రిలీజ్ కోసం చాలా వెయిట్ చేస్తున్నాను. మంచి వాళ్లకే ఇలా లేట్ అవుతుంటాయి. క్రిష్ గారి వల్లే మా చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. వెన్నెల కిషోర్ గారి ట్రాక్ చాలా బాగా వచ్చింది. త్వరలోనే థియేటర్లోకి రాబోతోంది. అందరినీ ఆకట్టుకునేలా మా చిత్రం ఉంటుంది అని అన్నారు.

సహ నిర్మాత నాగు మాట్లాడుతూ, సత్య ఆర్ట్స్ బ్యానర్‌లో కో ప్రొడ్యూసర్‌గా నేను రావడం ఆనందంగా ఉంది. అంకిత్, వెన్నెల కిషోర్ గారి ట్రాక్ బాగుంటుంది. కొత్త టీంను మీడియా ప్రోత్సహించాలి, ఆదరించాలని కోరుకుంటున్నాను. త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం అని అన్నారు.

డైరెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీ హబ్‌లో ప్రొడక్షన్ కంపెనీ ఉందని తెలిసి షాక్ అయ్యా. అక్కడకు వెళ్లి మా నిర్మాత సత్యను కలిశాను. కొత్త వాళ్లమంతా కలిసి ఈ చిత్రాన్ని తీశాం. అంకిత్‌కి కూడా ఇది సోలో హీరోగా మొదటి చిత్రం. మా లాంటి కొత్త వాళ్లని ఎంకరేజ్ చేయండి. మున్ముందు మరింతకంటెంట్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నామని అన్నారు.



రుహానీ శర్మ

# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'



వెన్నెల కిషోర్, రైటర్ మోహన్, వెన్నపూస రమణా రెడ్డి, శ్రీ గణపతి సినిమాస్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ నుంచి ఎనర్జిటిక్ పార్టీ సాంగ్ శకుంతలక్కయ్యా రిలీజ్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. ఈక్రైమ్ థ్రిల్లర్‌కి రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించిచారు. ప్రమోషనల్ మెటీరియల్ ఇప్పటికే పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. రీసెంట్ గా రిలీజ్ అయిన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది.

ఈరోజు మేకర్స్ ఈ సినిమా నుంచి శకుంతలక్కయ్యా సాంగ్ ని రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ ఎనర్జిటిక్ పార్టీ బీట్స్‌తో ఈ సాంగ్ ని కంపోజ్ చేశారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ మాస్ ని ఆకట్టుకున్నాయి. సింగర్ ఉమా నేహా పవర్ ఫుల్ వోకల్స్ మరింత ఎనర్జీని తీసుకొచ్చాయి. ఈ సాంగ్ లో మాస్ డ్యాన్స్ మూమెంట్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. పెర్ఫెక్ట్ పార్టీ సాంగ్ గా అలరించిన ఈ పాట ఇన్సంట్ హిట్ అయ్యింది. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మల్లికార్జున్ సినిమాటోగ్రఫీ, అవినాష్ గుర్లింక్ ఎడిటర్. రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. రాజేష్ రామ్ బాల్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయం సాధించిన వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు.

# 'ప్రణయ గోదారి' ప్రీ రిలీజ్ ఈవెంట్




**డిసెంబర్ 13న** రాబోతోన్న 'ప్రణయ గోదార్ని చూసి విజయవంతం చేయండి.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శక, నిర్మాత విఘ్నేశ్..

సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య పాత్రలో రాబోతోన్న చిత్రం 'ప్రణయ గోదార్ని. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందిన 'ప్రణయ గోదార్ని మూవీని పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 13న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి, హీరో సోహెల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రణయగోదారి టీం అంతా కలిసి ఓ చిన్నారి గుండెకు సంబంధించిన ఆపరేషన్ కోసం ఆర్థిక విరాళాన్ని అందించింది. అనంతరం..

సోహెల్ మాట్లాడుతూ, ఓ చిన్న చిత్రం బయటకు రావాలంటే ఎంత కష్టపడాల్సి ఉంటుందో నాకు తెలుసు. డబ్బులు సంపాదించడానికి ఇండస్ట్రీకి రారు. పేరు కోసం ఇక్కడకు వస్తారు. లక్ వస్తే.. డబ్బులు కూడా వస్తాయి. ఇంట్లో ఉన్న డబ్బులన్నీ పెట్టి సినిమాను తీశాను. నష్టపోయాను. నన్ను ట్రోలింగ్ కూడా చేశారు. హిట్టు కొట్టాలనే ఎవ్వరైనా సినిమాను చేస్తారు. ప్రణయ గోదారి టీంలో అందరూ కొత్త వాళ్లే. వారి కష్టాన్ని గుర్తించి థియేటర్‌కు వెళ్లి సినిమాను చూడండి. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో చాలా నేచురల్‌గా చేశారు. కొత్త హీరో, దర్శక, నిర్మాతల్ని ఆడియెన్స్ ఎంకరేజ్ చేయాలి. డిసెంబర్ 13న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.

దర్శక, నిర్మాత విఘ్నేశ్ మాట్లాడుతూ,మా ఈవెంట్‌కు వచ్చిన తీన్మార్ మల్లన్న, రాజ్ కందుకూరి, సోహెల్ గార్లకు థాంక్స్. నేను ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని నిర్మించాను. ఆస్తులన్నీ అమ్ముకున్నా. అప్పులు తెచ్చి మరీ సినిమాను తీశాను. నా అన్న మార్కండేయ కోసం ఈ మూవీని చేశాను. మా అన్న ఈ చిత్రానికి మంచి పాటలు, ఆర్ఆర్ ఇచ్చారు. ప్రసాద్ గారు మంచి విజువల్స్ ఇచ్చారు. చాలా కష్టపడి చిత్రాన్ని అయితే తీశాను. కానీ రిలీజ్ చేయడానికి చాలా కష్టపడ్డాను. మళ్లీ అప్పు చేశాను. సినిమా తీయడం, రిలీజ్ చేయడం అంటే మామూలు విషయం కాదు. ఆ సంగతి నాకు ఇప్పుడు అర్థమైంది. పి.ఆర్.ఓ. సాయి సతీష్ గారు చిన్న చిత్రాలకు దొరికిన అద్భుతమైన వరం. ఆయన వల్లే ఈ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. డిస్ట్రిబ్యూటర్లు కూడా ముందుకు వచ్చి మా సినిమాకు థియేటర్లు ఇస్తామని అన్నారు. మా సినిమా డిసెంబర్ 13న రాబోతోంది. అందరూ వచ్చి చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ,'ప్రణయ గోదార్ని టైటిల్ నాకు చాలా నచ్చింది. చాలా పాజిటివ్‌గా అనిపించింది. సినిమాల్లో పెద్దది, చిన్నది అని ఉండదు. పెళ్లి చూపులు చిన్న బడ్జెట్‌లో చేశా. కానీ దాన్ని పెద్ద హిట్ చేశారు. అందుకే మంచి సినిమా, చెడ్డ సినిమా అని ఉంటుంది. ప్రణయ గోదారి మంచి చిత్రం అవుతుంది. విఘ్నేశ్ చాలా మంచి వ్యక్తి. మార్కండేయ గారి సంగీతం బాగుంది. ఈ చిత్రానికి మీడియా సహకారం అందించాలి. డిసెంబర్ 13న రానున్న ఈ మూవీని అందరూ చూడండి అని అన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, ప్రణయ గోదారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అమ్మ ప్రసవించే సమయంలో ఎలాంటి స్థితిలో ఉంటుందో.. సినిమా రిలీజ్ టైంలో నిర్మాత కూడా అలానే ఉంటాడనిపించింది. చిన్న చిత్రమా? పెద్ద సినిమానా? అన్న తేడా ఎక్కడ పుట్టిందో నాకు తెలీదు. సినిమా అంటే సినిమా అంతే. ఉద్యమ సమయంలో కొన్ని డాక్యుమెంటరీలు నేను కూడా తీశాను. ఈ మూవీ టైటిల్ నాకు చాలా నచ్చింది. ట్రైలర్, సాంగ్స్ నాకు బాగా నచ్చాయి. డిసెంబర్ 13న రాబోతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. హీరోయిన్ ప్రియాంక ప్రసాద్ మాట్లాడుతూ, మా చిత్ర ప్రమోషన్స్ కోసం వచ్చిన రాజ్ కందుకూరి, సోహెల్‌కు థాంక్స్. ఈ చిత్రంతో నేను తెలుగు ఆడియెన్స్ ముందుకు వస్తున్నాను. నా మీద నమ్మకం పెట్టుకుని నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. డీఓపీ ప్రసాద్ మమ్మల్ని బాగా చూపించారు. మార్కండేయ గారి సంగీతం చాలా బాగా వచ్చింది. సదన్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. మా చిత్రం డిసెంబర్ 13న రాబోతోంది. అందరూ ఆశీర్వదించండి అని అన్నారు. ..మ్యూజిక్ డైరెక్టర్ మార్కండేయ మాట్లాడుతూ, ప్రణయ గోదారి ఎంతో విశాలంగా ఉంటుంది. పి ఎల్ విఘ్నేశ్ గారి వల్లే నేను ఈ స్థాయికి వచ్చాను. ఆయన నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాను అని అనుకుంటున్నాను అని అన్నారు.

11-12pg10exTP.qxd:11-12pg10exTP.qxd 1/1/02 6:46 AM Page 1





## టిపిఎల్ ఛాంపియన్‌గా హైదరాబాద్

**ఢిల్లీ:** టెన్నిస్ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్)-2024 టోర్నీలో హైదరాబాద్ స్ట్రయికర్స్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. యశ్ ముంబై ఈగల్స్ జట్టుతో జరిగిన ఫైనల్స్‌లో హైదరాబాద్ స్ట్రయికర్స్ 51-44 పాయింట్లతో గెలిచి మూడోసారి టెన్నిస్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. హారియట్ డార్ట్, బెంజమిన్ లాక్, ఒలింపియన్ విష్ణువర్ధన్‌తో కూడిన హైదరాబాద్ స్ట్రయికర్స్ జట్టుకు గ్రాస్‌కోర్టు జాతీయ మాజీ చాంపియన్ సురేశ్ కృష్ణ కోచ్‌గా వ్యవహరించాడు. తొలి మ్యాచ్‌లో జరిగిన మహిళల సింగిల్స్‌లో హారియట్ డార్ట్ 14-11తో జెనెస్ సోనమెజ్‌పై గెలిచి హైదరాబాదుకు శుభా రంభం అందించింది. రెండో మ్యాచ్‌గా జరిగిన పురుషుల సింగిల్స్‌లో ముంబైకు చెందిన కరణ్ సింగ్ 14-11తో బెంజమిన్ లాక్‌పై గెలిచాడు. అలాగే మూడో మ్యాచ్‌గా జరిగిన మిక్స్ డబుల్స్‌లో విష్ణువర్ధన్-హారియట్ డార్ట్ ద్వయం 16-9తో జెనెస్ సొన్మెజ్-జీవన్ నెడుంజెళియన్ జోడీని ఓడించింది. ముంబైకు చెందిన జీవన్ నెడుంజెళియన్-కరణ్, హైదరాబాద్‌కు చెందిన విష్ణువర్ధన్-బెంజమిన్ లాక్‌జోడీల మధ్య నాలుగో మ్యాచ్ జరిగిన పురుషుల డబుల్స్ పోరు 10-10తో టైగా ముగియడంతో హైదరాబాద్ స్ట్రయికర్స్ జట్టుకు టైటిల్ ఖరారైంది.



### మహిళల ఆసియా కప్ హాకీ టోర్నీలో..

## భారత్ రెండో గెలుపు

### మలేసియా 5 గోల్స్ తేడాతో ఓటమి

**ఢిల్లీ:** జూనియర్ మహిళల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మస్కట్‌లో మలేసియా జట్టుతో జరిగిన గ్రూప్ ఎ రెండో లీగ్ మ్యాచ్‌లో జ్యోతి సింగ్ నేతృత్వంలోని భారత జట్టు 5-0 గోల్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. భారత్ తరఫున ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ దీపిక మూడు గోల్స్‌తో హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆమె 37వ నిముషం, 39వ నిముషం, 48వ నిముషాల్లో గోల్స్ చేసింది. వైష్ణవి ఫాల్కే 32వ నిమిషంలో, కనిక సివాచ్ 38వ నిమిషంలో ఒక్కో గోల్ అందించారు. మ్యాచ్ మొత్తంలో భారత జట్టుకు ఎనిమిది పెనాల్టీ కార్నర్లు, రెండు పెనాల్టీ స్ట్రోక్‌లు లభించాయి. ఇందులో మూడు పెనాల్టీ కార్నర్లను, ఒక పెనాల్టీ స్ట్రోక్‌ను భారత జట్టు గోల్స్‌గా మలిచింది. మిగతా ఐదు పెనాల్టీ కార్నర్లను, మరో పెనాల్టీ స్ట్రోక్‌ను భారత్ లక్ష్యానికి చేర్చి ఉంటే విజయం తేడా మరింత భారీగా ఉండేది. కాగా మరో మ్యాచ్‌లో దక్షిణ కొరియా 7-2 గోల్స్ తేడాతో చైనీస్ తైపీ జట్టును ఓడించింది. ఐదు జట్లున్న గ్రూప్ ఎలో రెండేసి విజయాలు సాధించిన భారత్, చైనా జట్లు ఖాతాలో ఆరు పాయింట్లు చొప్పున ఉన్నాయి. అయితే చైనా చేసిన గోల్స్ 27 కంటే భారత్ చేసిన గోల్స్ 17 తక్కువగా ఉండటంతో చైనా టాప్ ర్యాంక్‌లోను, భారత్ రెండో ర్యాంక్‌లోను ఉన్నాయి. బుధవారం జరిగే మూడో లీగ్ మ్యాచ్‌లో చైనాతో భారత్ తలపడుతుంది.

# తెలుగు టైటాన్స్‌కు ఘోర అవమానం

### 21 పాయింట్ల తేడాతో హరియానా ఘన విజయం

**ఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ జోరుకు హరియాణా స్టీలర్స్ చెక్ పెట్టింది. పుణెలో జరిగిన ఈ ప్రొకబడ్డీ లీగ్ మ్యాచ్‌లో హరియాణా ఏకంగా 21 పాయింట్ల తేడాతో టైటాన్స్‌ను ఓడించింది. స్టీలర్స్ 46-25 స్కోరుతో తెలుగు టైటాన్స్ జట్టును చిత్తు చేసింది. రెయిడర్ వినయ్ (7) ఆరంభం నుంచే క్రమం తప్పకుండా పాయింట్లు తెచిప్పెట్టడంతో హరియాణా ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత మరో రెయిడర్ శివమ్ పతారే (12) కూతలో పాయింట్ల వేగం పెంచడంతో స్కోరు అమాంతం పెరిగిపోయింది. మిగతా వారిలో ఆల్‌రౌండర్ మొహమ్మద్ రెజా (5), డిఫెండర్లు రాహుల్ (4),సంజయ్ (3) రాణించడంతో స్టీలర్స్ ఎదురులేని విజయం సాధించింది. టైటాన్స్ తరఫున స్టార్ రెయిడర్ ఆశిష్ నర్వాల్ (13) అదరగొట్టాడు. 14 సార్లు కూతకెళ్లిన ఆశిష్ రెయిడింగ్లో 11 పాయింట్లు చేశాడు. ప్రత్యర్థి రెయిడర్లు నిలువరించి రెండు టాకిల్ పాయింట్లు సాధించాడు. కెప్టెన్ విజయ్ మాలిక్ 5, డిఫెండర్ అంకిత్ 2 పాయింట్లు చేశారు. కాగా మొత్తం 12 జట్లు పోటీపడుతున్న ప్రొ కబడ్డీ లీగ్‌లో ఇప్పటి వరకు 18 మ్యాచ్‌లు ఆడి హరియాణా 14 మ్యాచ్‌ల్లో గెలిచింది. కేవలం 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో 72 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతోంది. కాగా తెలుగు టైటాన్స్ జట్టు 18 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 10 విజయాలు, 8 పరాజయాలతో 54 పాయింట్లు సాధించి ఆరో స్థానంలో నిలిచింది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీ 30-26 స్కోరుతో పుణేరి పల్టన్‌పై గెలుపొందింది. దబంగ్ జట్టును కెప్టెన్ అశు మలిక్ (13) ముందుండి నడిపించాడు. 19 సార్లు రెయిడింగ్‌కు వెళ్లి 13 పాయింట్లు తెచ్చి పెట్టాడు. కాగా జట్టులోని నవీన్ కుమార్ (4), యోగేశ్ (3), ఆశిష్ (2) స్కోరు చేశారు. పుణేరి జట్టులో అత్యధికంగా రెయిడర్ మోహిత్ గోయత్ 7 పాయింట్లు చేశాడు. మిగతా వారిలో పంకజ్ మోహితె(5), ఆకాశ్ షిండే (4), అమన్ (3) రాణించారు. దబంగ్ ఢిల్లీ 17 మ్యాచ్‌లు ఆడి 8 విజయాలు, 5 పరాజయాలు, 4 టైలతో కలిపి మొత్తం 56 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. పుణేరి పల్టన్ 18 మ్యాచ్‌లు పూర్తి చేసుకుని, అందులో 7 మ్యాచ్‌ల్లో నెగ్గి, 8 మ్యాచ్‌ల్లో ఓడింది. మరో 3 మ్యాచ్‌లను టైగా ముగించి 49 పాయింట్లతో ఏడో ర్యాంక్‌లో ఉంది.





# అత్యంత దీన స్థితిలో టీమిండియా

### భారత్ బ్యాట్స్‌మన్ల ఫెయిల్యూర్

### దెబ్బతిన్న జట్టు ప్రదర్శన

### ఏడు టెస్టుల్లో 50 ఓవర్ల లోపే ఆలౌట్

**ఢిల్లీ:** ఈ ఏడాది టీమిండియా అత్యంత దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. 2024లో భారత జట్టు ఏకంగా 7 టెస్టు మ్యాచ్‌ల్లో 50 ఓవర్లు కూడా నిలబడలేక కుప్పకూలి ఘోర వైఫల్యాలను మూటగట్టుకుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024 -25లో భారత బ్యాట్స్‌మెన్‌ల ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేకుండా పోయింది. అడిలైడ్ టెస్టులో కూడా టీమిండియా ఓటమికి అతి పెద్ద కారణం పేలవ బ్యాటింగ్. ఈ ఏడాది టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్‌లు ఎక్కువ సమయం క్రీజులో ఉండలేక పోతున్నారు. దీని కారణంగా జట్టు ప్రదర్శన కూడా దెబ్బతింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో మ్యాచ్ టీమిండియాకు ఘోరంగా మారింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 10 వికెట్ల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ టీమిండియా బ్యాటింగ్ ఓటమికి ప్రధాన కారణం. అడిలైడ్ టెస్టులో భారత్ జట్టు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 200 పరుగుల మార్కును అందుకోలేకపోయింది. ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువ సమయం క్రీజులో గడపలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమైంది. మొత్తంగా పరుగులు చేయడంలో, ఆస్ట్రేలియా బౌలర్లను ఎదుర్కోవడంలో కూడా భారత బ్యాట్స్‌మెన్స్ విఫలమయ్యారు.

అడిలైడ్ టెస్టులో టీమిండియా బ్యాటింగ్ ఎంత దారుణంగా ఉందో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి మొత్తం టీమ్ 100 ఓవర్లు కూడా ఆడలేకపోయిందనే వాస్తవాన్ని బట్టి అంచనా వేయవచ్చు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా కేవలం 44.1 ఓవర్లలోనే కుప్పకూలింది. అదే సమయంలో రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 36.5 ఓవర్లకే పరిమితమైంది. అయితే ఇది తొలిసారి కాదు. ఈ ఏడాది టెస్టుల్లో 7 సార్లు భారత జట్టు 50 ఓవర్లలోపే ఆలౌట్ కావడం విశేషం. దీంతో టెస్టుల్లో అత్యంత అవసరమైన సహనాన్ని, ఓపికను భారత బ్యాట్స్‌మెన్‌లు టెస్టుల్లో ప్రదర్శించలేకపోతున్నారని స్పష్టమవుతోంది. విదేశాల్లోనే కాకుండా స్వదేశంలో కూడా భారత జట్టు 50 ఓవర్లలోపే చాలాసార్లు ఆలౌట్ అయింది. ఈ ఏడాది ప్రారంభంలో దక్షిణాఫ్రికాతో జరిగిన కేప్ టౌన్ టెస్టులో కేవలం 34.5 ఓవర్లు మాత్రమే ఆడగలిగింది. ఆ తర్వాత, ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన స్వదేశంలో జరిగిన సిరీస్‌లో టీమిండియాకు ఇలాంటి పరిస్థితి ఎదురైంది. పూణె టెస్టులో 45.3 ఓవర్లు ఆడి ఆలౌట్ అయింది. ఇది కాకుండా ముంబై టెస్టులో కేవలం 29.1 ఓవర్లకే పరిమితం కాగా, బెంగళూరు టెస్టులో ఒక ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ 31.2 ఓవర్లు మాత్రమే ఆడగలిగింది. ఇక బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ 2024-25లో టీమిండియా ఇప్పటివరకు కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. అయితే, ఈ కాలంలో భారత జట్టు 3 ఇన్నింగ్స్‌ల్లో 50 ఓవర్లలోపే ఆలౌట్ అయింది. అడిలైడ్ టెస్టుకు ముందు పెర్త్‌లో కూడా టీమిండియాకు ఇదే పరిస్థితి కనిపించింది. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో కూడా టీమిండియా 49.4 ఓవర్లకే పరిమితమైంది. అయినప్పటికీ భారత జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో పునరాగమనం చేసింది. దీంతో ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. అసలు టెస్టుల్లో ఎందుకు భారత్ జట్టు వైఫల్యం చెందుతుందనేదానిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది.





# వన్డేలో వెస్టిండీస్ విక్టరీ

### చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్

**ఢిల్లీ:** వెస్టిండీస్ 6 సంవత్సరాల నిరీక్షణకు తెరదించి బంగ్లాదేశ్‌పై తొలి విజయాన్ని సాధించి కమ్ బ్యాక్ ఇచ్చింది. రూథర్‌ఫోర్డ్ 113 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ షై హోప్ 86 పరుగులతో జట్టును నడిపించాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ 74 పరుగులు చేసినప్పటికీ, జట్టు 11 వరుస ఓటముల పరంపరను నిలిపే క్రమంలో వెస్టిండీస్ విజయం సాధించింది. టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ బ్యాటింగ్ ఎంచుకున్నప్పటికీ జట్టు శుభారంభం పొందలేకపోయింది. సౌమ్య సర్కార్ 19 పరుగుల వద్ద అల్జారీ జోసెఫ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. లిటన్ దాస్ రొమారియో షెపర్డ్ బౌలింగ్‌లో కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు. ఓపెనర్ తాంజిద్ హసన్ 46 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు, కానీ సెంచరీకి చేరుకోలేక 60 పరుగుల వద్ద జోసెఫ్ బౌలింగ్‌లో వికెట్ కోల్పోయాడు. అనంతరం మెహిదీ 101 బంతుల్లో 74 పరుగులు చేయగా, చివరి ఓవర్లలో మహ్మదుల్లా అజేయంగా 50 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించాడు. జాకర్ అలీ కూడా 40 బంతుల్లో 48 పరుగులు చేసి సపోర్ట్ ఇచ్చాడు. జట్టుకు నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెస్టిండీస్ ఆరంభంలోనే బ్రెండన్ కింగ్ (9), ఎవిన్ లూయిస్ (16) వికెట్లను కోల్పోయింది. అయితే కెప్టెన్ షై హోప్ (86) తన పట్టును నిలబెట్టుకుని రూథర్‌ఫోర్డ్‌తో కలిసి భాగస్వామ్యాన్ని చక్కగా కొనసాగించాడు. రూథర్‌ఫోర్డ్ తన అద్భుతమైన ప్రదర్శనతో 80 బంతుల్లో 113 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 7 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. హోప్, జస్టిన్ గ్రీవ్స్ (41 నాటౌట్) మధ్య జరిగిన భాగస్వామ్యం వెస్టిండీస్‌ను విజయతీరాలకు చేర్చింది. షై హోప్ తన ఆత్మవిశ్వాసంతో జట్టును ముందుకు నడిపాడు, అలాగే గ్రీవ్స్ అవసరమైన వేగాన్ని జోడించాడు.

## వాణిజ్యం

# పర్సనల్ లోన్ రీ-ఫైనాన్స్‌తో ప్రయోజనాలు!

**ముంబై, డిసెంబరు 10:** పర్సనల్ లోన్ రీఫైనాన్సింగ్ అంటే ఇప్పటికే ఉన్న లోన్ స్థానంలో కొత్త లోన్ ఇవ్వడం. కొత్త రుణం సాధారణంగా కొత్త నిబంధనలు, షరతులతో వేరే బ్యాంకు లేదా సంస్థ నుండి తీసుకోబడుతుంది. కొత్త రుణం నుండి పాత రుణం చెల్లించబడుతుంది. మీరు కొత్త నిబంధనలతో రీఫైనాన్స్ చేసిన రుణాన్ని చెల్లించడం ప్రారంభిస్తారు. సాధారణంగా రుణగ్రహీతలు మెరుగైన వడ్డీ రేటును పొందడానికి, తిరిగి చెల్లించే వ్యవధిలో మార్పు లేదా ఆర్థిక భారాన్ని మెరుగైన మార్గంలో నిర్వహించడానికి ఈ ఎంపికను ఎంచుకుంటారు. రీఫైనాన్సింగ్ ఎలా పని చేస్తుంది? రీఫైనాన్సింగ్ అనేది మీ ఫైనాన్స్‌ను ఆప్టిమైజ్ చేయడానికి కఠినమైన పరిశీలన ఉంటుంది. పరిస్థితులు, ఖర్చులు మొదలైన వాటిపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. మీప్రస్తుత రుణాన్ని అంచనా వేయండి. రీఫైనాన్సింగ్ ఆప్షన్లను సెర్చ్‌చేయండి. అలాగే నిర్ణయం తీసుకునే ముందు పొదుపులను లెక్కించండి. సరైన వ్యూహంతో రీ ఫైనాన్సింగ్ మీకు ఆర్థిక సౌకర్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు మీ ఆర్థిక సలహాదారులను సంప్రదించడం మర్చిపోవద్దు. రీఫైనాన్సింగ్ ఆప్షన్ బ్యాంకుల వడ్డీ రేట్లను సరిపోల్చండి. రేట్లు లేదా ప్రాసెసింగ్ ఫీజుల ను తగ్గించే ప్రమోషనల్ ఆఫర్‌ల కోసం చూడండి. కొత్త రుణ దాతను ఎంచుకున్న తర్వాత, రీఫైనాన్సింగ్ కోసం మీ దరఖాస్తును సమర్పించండి. ఇందులో సాధారణంగా మీరు మీ ప్రస్తుత లోన్ వివరాలు, ఆదాయ పత్రాలు, క్రెడిట్ చరిత్ర, గుర్తింపు మొదలైన వాటి గురించి సమాచారాన్ని అందించాలి. దరఖాస్తు ఆమోదించబడినట్లయితే, కొత్త రుణదాత మీ ప్రస్తుత రుణాన్ని నేరుగా చెల్లిస్తారు లేదా పాత రుణాన్ని సెటిల్ చేయడానికి నిధులను అందిస్తారు. దీని తర్వాత ప్రస్తుత నిబంధనల ప్రకారం కొత్త రుణాన్ని చెల్లించడం ప్రారంభించండి. మీ పాత రుణ ఖాతా క్లోజ్ చేసినట్లు నిర్ధారించుకోండి. మీ మునుపటి బ్యాంకు రుణం పూర్తిగా చెల్లించినట్లయితే ఎన్‌ఓసీ సర్టిఫికేట్ తీసుకోవడం మర్చిపోవద్దు. అన్ని బకాయిలు చెల్లించినట్లు ఈ రుణ దాతలు కొత్త లోన్‌లపై ప్రాసెసింగ్ రుసుములను వసూలు చేయవచ్చు. మీప్రస్తుత లోన్ ప్రీపేమెంట్ పెనాల్టీకి సదుపాయాన్ని కలిగి ఉండవచ్చు. రీఫైనాన్సింగ్ నుండిపొదుపు ఈ ఖర్చులను అధిగమించలేదని నిర్ధారించుకోండి. రీఫైనాన్సింగ్ కోసం దరఖాస్తు చేసిన తర్వాత మీక్రెడిట్ నివేదికను చాలా పరిశీలిస్తుంది బ్యాంకు. ఈ అవసరాలను తీర్చడానికి మీక్రెడిట్ స్కోర్ తగినంత ఎక్కువగా ఉందని ముందుగానే నిర్ధారించుకోండి. ఎందుకంటే క్రెడిట్ స్కోర్ తక్కువఉండి ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే రిజెక్ట్ అయిన తర్వాత మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది.





# 32 యేళ్లుగా చలామణిలో అతిపెద్ద నోటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రస్తుతం భారతదేశంలో రూ.500 నోటు అతిపెద్ద నోటు. అయితే దేశంలో రూ.10,000 నోటు చెలామణిలో ఉన్న సమయంఉంది. అది కూడా స్వాతంత్ర్యానికి ముందు. 1938 సంవత్సరంలో రూ.10,000 నోటును విడుదల చేశారు. ఈ నోటు భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద నోటు. నోటు ఎందుకు తెచ్చారు? స్వాతంత్ర్యానికి ముందే ఇంత పెద్ద నోటును చలామణిలోకి తీసుకురావడం గొప్ప విషయమనే చెప్పాలి. ఇంత పెద్ద నోట్లు చలామణిలోకి రావడానికి కారణం ఏంటో తెలుసా? ఈనోటు ప్రధానంగా వ్యాపారులు, వ్యాపారవేత్తల కోసం అధిక విలువైన లావాదేవీల కోసం ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. 1957లో దేశంలో 25పైసలు, 50పైసలు ప్రవేశపెట్టారు. అయితే బ్రిటిష్ ప్రభుత్వం 1954లో ఈనోటు చలామణిని నిలిపివేసింది. హోర్డింగ్‌ను ఎదుర్కోవడం, బ్లాక్‌మార్కెట్ కార్యకలాపాలను అరికట్టడమే దీనిని మూసివేయడం ఉద్దేశ్యమని ప్రభుత్వం పేర్కొంది. నిజానికి, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తర్వాత, దేశవ్యాప్తంగా హోర్డింగ్ సంఘటనలు పెరుగుతున్నాయి. అయితే, 1946 జనవరిలో, ప్రవేశపెట్టిన ఎనిమిది సంవత్సరాల తర్వాత, బ్రిటిష్ ప్రభుత్వం రూ.10,000 నోటును ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో పెరిగిన హోర్డింగ్, బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలపై ఆందోళనల మధ్య ఈ చర్య తీసుకుంది. అధిక విలువ కలిగిన నోట్ల రద్దు ఈ సమస్యలను అరికట్టేందుకు దోహదపడుతుందని ప్రభుత్వం భావించింది. దీనితో పాటు రూ.5000 నోటు కూడా చెలామణిలోకి తీసుకువచ్చారు. అయితే ఇది 1978లో మరోసారి నిలిపివేశారు. ఈసారి కూడా బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టాలన్నదే ప్రభుత్వం ఉద్దేశం. అందుకే ఆ నోట్లను రద్దు చేసింది ప్రభుత్వం. పెద్ద నోట్లు కావడంతో సాధారణ ప్రజలు వీటిని వినియోగించలేరు. ప్రధానంగా వ్యాపారులు వీటిని వినియోగించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం, ఆ సమయంలో ఈ నోట్ల మొత్తం విలువ సుమారు రూ.7,144 కోట్లు.దేశంలో ఈ నోట్లను మళ్లీ చలామణి చేసే అంశాన్ని పరిశీలించారు. రఘురామ్ రాజన్ కమిటీ వారిని వెనక్కి తీసుకురావడాన్ని పరిశీలించాలని సూచించింది. అయితే భారత ప్రభుత్వం ఈ సూచనను అంగీకరించలేదు.




# పెరిగిన విద్యుత్ వినియోగం..

**ముంబై, డిసెంబరు 10:** గత సంవత్సరంతో పోలిస్తే నవంబర్‌లో భారతదేశ విద్యుత్ వినియోగం 5.14 శాతం పెరిగి 125.44 బిలియన్ యూనిట్లకు (బియు) చేరుకుంది. నవంబర్ 2023లో ప్రభుత్వ డేటా ప్రకారం విద్యుత్ వినియోగం 119.30 గిగావాట్లు. ఒక రోజులో అత్యధిక సరఫరా (పీక్ పవర్ డిమాండ్ మెట్) కూడా 2024 నవంబర్‌లో 204.56 గిగావాట్ల నుండి 207.42 జిడబ్ల్యూకి స్వల్పంగా పెరిగింది. గరిష్ట విద్యుత్ డిమాండ్ ఈ ఏడాది మేలో ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 250 గిగావాట్లకు చేరుకుంది. రాత్రి సమయంలో ఆల్ టైమ్ హై పీక్ పవర్ డిమాండ్ 243.27 గిగావాట్లు సెప్టెంబర్ 2023లో నమోదైంది. ఈసంవత్సరం ప్రారంభంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ మే నెలలో పగటి పూట 235 గిగావాట్ల సాయంత్రం వేళల్లో 225 గిగావాట్ల జూన్‌లో పగటిపూట 240 జీడబ్ల్యూ, సాయంత్రం వేళల్లో 235 గిగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను అంచనా వేసింది. ఈ వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 260 గిగావాట్లకు చేరుకోవచ్చని మంత్రిత్వ శాఖ అంచనావేసింది. అయితే,మంచివాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు ఉష్ణోగ్రత తగ్గడం వల్ల రాబోయే రోజుల్లో విద్యుత్ వినియోగానికి డిమాండ్ స్థిరంగా ఉంటుందని వారు చెప్పారు.



# సిఎన్‌జి కార్లకు యమా డిమాండ్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఇప్పటికే ఇవికార్లు ప్రజాదరణ పొందినా సీఎన్‌జీ కార్ల అమ్మకాలు కూడా బాగా పెరిగాయి. సీఎన్‌జీ అనేది ఐసీఈశక్తితో నడిచే వాహనాలలో మరింత పర్యావరణ అనుకూలమైన ఎంపిక. అయితే సీఎన్‌జీ కార్లు పెట్రోల్ కార్లల్లా సులభంగా అందుబాటులో లేవు. భారతీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్‌లో కొన్ని ఎంపికలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎన్‌జీ పెట్రోల్, డీజిల్ కార్ల మధ్య ప్రధాన తేడాలను తెలుసుకుందాం. ఉద్గారాలు, మైలేజ్, ఇంజిన్ జీవితకాలం తక్కువ ఉద్గారాల విడుదలతో పాటు మెరుగైన మైలేజీ సీఎన్‌జీ వాహనాలను యూజర్లకు మరింత చేరువ చేస్తున్నాయి. ఇది మార్కెట్లో అత్యంత పరిశుభ్రమైన శిలాజ ఇంధనం, పెట్రోల్ లేదా డీజిల్ వంటి ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల కంటే చౌకగా వస్తుంది. సగటున పెట్రోల్ కార్ల కంటే సమానమైన ఇంధనంతో సీఎన్‌జీతో నడిచే కార్లు 25 శాతం ఎక్కువ దూరం ప్రయాణించగలవు. క్లీనర్ బర్నింగ్ ఇంధనం కారణంగా పెట్రోల్ కార్లతో పోల్చినప్పుడు సీఎన్‌జీ కార్లు ఎక్కువ ఇంజిన్ జీవితకాలాన్ని అందిస్తాయి. దీని వల్ల ఇంజన్ తక్కువ అరిగిపోతుంది. నిర్వహణ పెట్రోలు ఇంజిన్లు సాధారణంగా సీఎన్‌జీ ఇంజిన్ల కంటే తక్కువ ఖర్చుతో ఉంటాయి. సీఎన్‌జీ ఇంజన్లు ఉన్న కార్లను రిపేర్ చేయడానికి ప్రత్యేక పరికరాలు అవసరం. సీఎన్‌జీ ట్యాంకులు అదనంగా తనిఖీ చేయాలి. అందువల్ల సీఎన్‌జీ కార్లకు నిర్వహణ సమస్యలు ఎక్కువ. పెట్రోల్ కార్ల నిర్వహణకు మెకానిక్‌లు ప్రతిచోటా అందుబాటులో ఉంటారు. అయితే సీఎన్‌జీ మెకానిక్‌లు అంతలా ఉండదు. అందువల్ల నిర్వహణ అనేది భారం అవుతుంది.




# ఫ్రెషర్లకు ఆఫర్ లెటర్ల వెల్లువ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** దేశంలోని పలు టెక్ కంపెనీలు యువ నిపుణుల (ఫ్రెషర్లు) నియామకానికి ఆసక్తి కనబరుస్తున్నాయి. పెరుగుతున్న సాంకేతిక అవసరాల నేపథ్యంలో ఈట్రెండ్ ఊపందుకుంది. దాదాపు 74 శాతం కంపెనీలు ఇదే విధానం అనుసరిస్తున్నాయి. దీనివల్ల చదువుకున్న పూర్తయిన వెంటనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. తద్వారా జీవితంలో స్థిరపడటానికి, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం కలుగుతుంది. ఇటీవల విడుదలైన ఓ సర్వేలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

దేశంలోని పలు కంపెనీలలో యువ నిపుణుల నియామకాలు జోరుగా జరుగుతున్నాయి. దాదాపు 74 శాతం కంపెనీల యజమానులు వీరిపై ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఏటా ఈ నియామకాల శాతం పెరుగుతోంది. గతేడాదితో పోల్చితే ఈ సారి నాలుగు శాతం పెరిగింది. ఇ-కామర్స్, రిటైల్, ఇంజినీరింగ్ తదితర రంగాలలో ఉద్యోగాల కోసం ఎదురు చూసే యువతకు మంచి అవకాశాలు పెరిగాయి. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వివిధ నైపుణ్యాల కలిగిన ఉద్యోగుల అవసరాలు కంపెనీలకు పెరిగాయి. వాటికి అనుగుణంగా నిపుణులను నియమించుకునేందుకు వివిధ కంపెనీలు ఎదురు చూస్తున్నాయి. దీంతో కళాశాలనుంచి బయటకు వచ్చే యువతకు స్వాగతం పలుకుతున్నాయి, బెంగళూరు, ముంబై, చెన్నై తదితర నగరాల్లో ఈ వరుసలో ముందున్నాయి. స్టాక్ డెవలప్‌మెంట్, ఎస్ఈవో నైపుణ్యం, డిజిటల్ సేల్స్ తదితర ఆదునిక డిజిటల్ నైపుణ్యాలు కలిగిన వారికి అవకాశాలు విపరీతంగా పెరిగాయి. యువ నిపుణులకు ఉద్యోగాలు కల్పించేవాటిలో ఇ-కామర్స్ సంస్థలు, టెక్ స్టార్టప్ లు ముందున్నాయి. ఈ రంగాలకు సంబంధించిన దాదాపు 62శాతం యజమానులు తమ కంపెనీలలో ఫ్రెషర్లకు అవకాశాలు కల్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇంజినీరింగ్, రిటైల్ రంగాల్లో యువతకు అవకాశాలు పుష్కలంగాఉన్నాయి. వీటిలో దాదాపు 54శాతం యజమానులు యువ నిపుణుల కోసం ఎదురుచూస్తున్నారు.



# ఎటిఎంల నుంచి పిఎఫ్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత నిరంతర ఆదాయం కోసం వారి ఉపాధితో పాటు ఇపిఎఫ్ఒలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. ఇపిఎఫ్ఒలో పెట్టుబడి పెట్టిన మొత్తంలో కొంత భాగాన్ని పదవీ విరమణ తర్వాత పెన్షన్‌గా అందుకుంటారు. ఇప్పుడు ఇపిఎఫ్ఒ నియమాలు మారవచ్చు. ఈ మార్పు తర్వాత పెట్టుబడిదారులు చాలా ప్రయోజనం పొందుతారు. ఇపిఎఫ్ఒ 3.0ని తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇదిఅమలులోకి వచ్చిన తర్వాత ఇపిఎఫ్ఒ నియమాలలో చాలా మార్పులు ఉంటాయి. ఈ మార్పుల తర్వాత పెట్టుబడి దారులు ప్రావిడెంట్ ఫండ్స్ నుండి ఉప సంహరించుకోవడం, పెట్టుబడి పెట్టడంలో మరింత సులభతరం కావచ్చు. ప్రస్తుతం ఉద్యోగులు తమ జీతంలో 12శాతాన్ని మాత్రమే ఇపిఎఫ్ఒకు చేరుతుంది. నివేదికల ప్రకారం ఇపిఎఫ్ఒ 3.0 ప్రాజెక్ట్ అమలు చేస్తే ఉద్యోగులు తమ సహకారం వాటాను కూడా పెంచుకోవచ్చు. అంటే అతను 12శాతం కంటే ఎక్కువ పెట్టుబడి పెంచుకోవచ్చు. చాలామంది ఇపిఎఫ్ఒ ఉద్యోగులు 12 శాతం కంటే ఎక్కువ పెంచుకోవాలని భావిస్తుంటారు. కానీ పరిమితి కారణంగా అలా చేయలేకపోతున్నారు. అయితే ఇపిఎఫ్ఒ 3.0 ప్రారంభించిన తర్వాత వారి కోరిక మేరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రావిడెంట్‌ఫండ్ నుండి పాక్షిక ఉపసంహరణలు చేయడంలో ఇబ్బంది ఎదుర్కొంటున్న వారి కోసం ఇపిఎఫ్ఒ 3.0 అమలు తర్వాత ఉద్యోగులు ఏటీఎంల ద్వారా ప్రావిడెంట్‌ఫండ్ నుండి డబ్బునుతీసుకోవచ్చు. ఈనిబంధన అమలులోకి వచ్చిన తర్వాత పీఎఫ్ ఖాతా నుంచి డబ్బును విత్‌డ్రా చేయడం సులభం అవుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.